01-07Pg1fVRS.qxd:01-07Pg1fVRS.qxd 1/1/02 7:22 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
1-7-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 150 పేజీలు: 16 వెల: 6.50

'సార్క్'కు ప్రత్యామ్నాయ కూటమికి యత్నం
2029కి 52 మిలటరీ ఉపగ్రహాలు నింగిలోకి
5లో

## చార్జీల మోత



### వందేభారత్ సహా అన్ని ఎక్స్‌ప్రెస్‌ల రైలు చార్జీలు పెంపు

### ఎసి, జనరల్ క్లాసు రేట్లు మార్పు
### సబర్బన్, సీజన్ టిక్కెట్లు యధాతథం
### నేటి అర్థరాత్రినుంచి అమలులోకి

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 30 ప్రభాతవార్త :** భారతీయ రైల్వే టికెట్ల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. పెంచిన టికెట్ల ధరలు జులై ఒకటి అర్థరాత్రి నుంచి అమలులోకి రానున్నాయి. టికెట్ల ధరల పెంపుపై రైల్వే బోర్డు అన్ని జోన్లకు సర్క్యులర్‌ను సోమవారం జారీ చేసింది. రైలు చార్జీల పెంపు మెయిల్, ఎక్స్‌ప్రెస్, సూపర్ఫాస్ట్ రైళ్లకు వర్తించనున్నది. పెరిగిన ధరలు జులై ఒకటి నుంచి అమలులోకి వస్తాయని ఇప్పటికే రైల్వే బోర్డు ప్రకటించింది. రైల్వే మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం. పెరిగిన ఛార్జీ జనరల్, స్లీపర్, ఏసీ క్లాసులకు వర్తించనున్నది. ఎసి చైర్ క్లాస్, ఎసి త్రీ టైర్, త్రీ టైర్ ఎకానమీ, ఎసి టూ టైర్, ఎసి ఫస్ట్ క్లాస్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లలో కిలోమీటరుకు 2 పైసలు పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది.

నోటిఫికేషన్ ప్రకారం, ఎసి కోచ్‌లతో పాటు, నాన్ ఏసీ కోచ్‌ల ఛార్జీ కూడా పెరిగింది. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సెకండ్, స్లీపర్, ఫస్ట్ క్లాస్ నాన్‌ఎసి కోచ్‌ల ఛార్జీని కిలోమీటరుకు ఒక పైసా పెరిగింది. జనరల్ క్లాస్‌లో కిలోమీటరుకు అర పైస పెంపు ఉంటుంది. జనరల్ కోచ్‌ల్లో సెకండ్ క్లాస్ ఆర్డినరీలో 500 కిలోమీటర్ల వరకు చార్జీల పెంపు ఉండదని రైల్వేశాఖ తెలిపింది. 501 కిలోమీటర్ల నుంచి 1500 కిలోమీటర్ల వరకు రూ.5. ఇక 1501 కిలోమీటర్ల నుంచి 2055 >>2

## సిలికాన్ తరహాలో అమరావతి క్వాంటం వ్యాలీ

### • 2026 జనవరినాటికి ఆవిష్కరణ • డీప్‌టెక్నాలజీ, ఎఐ, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు ఎపిలో విస్తృత అవకాశాలు • వ్యాలీకి అనుబంధంగా ఎకోసిస్టం ఏర్పాటు • భవిష్యత్తు అంతా ఐటిదే: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ ప్రారంభం అవుతుందని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో ప్రతీది ఐటీతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ఐటీ వృద్ధి చెందితేనే మనం అభివృద్ధి చెందగలమని చెప్పారు. అమరావతి క్వాంటం వ్యాలీ నేషనల్ వర్క్ షాప్‌కు సోమవారం ఉదయం సిఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఐబిఎం, టిసిఎస్, ఎల్ అండ్ టి భాగస్వామ్యంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. క్వాంటం వ్యాలీ జాతీయ సదస్సులో భాగంగా క్వాంటం వ్యాలీ వర్క్ షాప్‌లో స్టార్టప్ కంపెనీల ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు.వర్క్ షాప్‌లో ఐబిఎం సంస్థ ప్రదర్శించిన ప్రోటోటైప్ క్వాంటం కంప్యూటర్‌ను ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి సిఎం చంద్రబాబు పరిశీలించారు.ఈ క్వాంటం వ్యాలీ నేషనల్ వర్క్ షాప్‌కు ఐబిఎం ఇండియా ఎండీ సందీప్ పటేల్, ఐబిఎం ఇండియా వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ టీసీఎస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ వి.రాజన్న మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీ రాజీవ్ కుమార్, ఏటీ అండ్ టీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సిద్ధు, తదితరులు క్వాంటం వ్యాలీ వర్క్ షాప్‌లో పాల్గొన్న భారత్ బయోటెక్ వ్యవస్థాపకురాలు సుచిత్రా కె. ఎల్లా, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జె.బి.వి.రెడ్డి, తదితరులు హాజరు క్వాంటం వ్యాలీ వర్క్ షాప్‌లోని వివిధ సెషన్లకు హాజరైన కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి అభయ్ కరాండికర్, కేంద్ర ప్రభుత్వ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్, నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి నేషనల్ వర్క్ షాప్‌లో భాగంగా వివిధ సాంకేతిక సెషన్లలో పాల్గొన్న రెడ్డి ల్యాబ్స్, అస్ట్రాజెన్కా, అమెజాన్ , హెచ్ సీఎల్, ఎల్ అండ్ టి, ఐఐటి మద్రాస్, తిరుపతి, బ్యాంక్ ఆఫ్ అమెరికా తదితర సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అమరావతిలో ఏర్పాటుచేసే క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నేషనల్ వర్క్‌షాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఇక వర్క్‌షాపు ప్రారంభ సూచకంగా సీఎం చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసారు..ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడాతూ నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను అడిగాం. వారు ఓకే చెప్పారు ఎలా ముందుకు వెళ్లాలని కూడాఅడిగాం. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, >>2



సోమవారం జ్యోతి ప్రజ్వలనతో క్వాంటం టెక్నాలజీ వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

## బనకచర్లకు అనుమతి ఇవ్వలేం

### • తిరస్కరించిన కేంద్ర పర్యావరణ కమిటీ • సిడబ్ల్యుసిని సంప్రదించాలని సూచన

**విజయవాడ, జూన్30, ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అభ్యంతరాలు తెలిపింది. ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు దీనిపై అనేక అభ్యంతరాలు వచ్చాయని పేర్కొంది. ఒకవేళ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రైబ్యునల్ అవార్డు పరిశీలించాలని సూచించింది. పర్యావరణ అనుమతులకు సిడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని వెల్లడించింది.

బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఎపి సర్కార్ ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టు ప్రతిపాదకులు కేంద్ర జల సంఘం సహాయంతో వరద నీటిలభ్యతపై సమగ్ర అధ్యయనం చేయాలి., ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు1980కి విరుద్ధంగా ఉందన్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకోవాలి. టిఒఆర్ తయారీకి ముందు రాష్ట్రాల మధ్య జల పంపిణీపై క్లారిటీ కోసం కేంద్ర జల కమిషన్ అనుమతి తీసుకోవాలి. సముద్రంలో కలిసే గోదావరి నది మిగుల జలాలను మళ్లించి.. రాయలసీమ జిల్లాలకు అందించాలని చంద్రబాబు ప్రభుత్వం భావించింది. అందుకోసం బనకచర్ల ప్రాజెక్ట్‌ను నిర్మించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. అయితే ఎపి చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తమ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ తెలంగాణలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఆ క్రమంలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశాయి. పలువురి అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. అనంతరం ఈ వ్యవహారంపై కేంద్ర జలశక్తితోపాటు పలు శాఖల మంత్రులకు సిఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో వివరించినట్లు సమాచారం. ఎపి సిఎం చంద్రబాబునాయుడు పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై మంచి నమ్మకంతో ఉన్నారు.సముద్రంలోకి వృధా పోయే నీటి సద్వినియోగం చేయడమే ప్రాజెక్ట్ లక్ష్యమని తెలంగాణకు అవగాహన కలిగించాలని సీఎం చంద్రబాబు నిన్న తన మంత్రి వర్గ సహచరులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఇప్పుడు పర్యావరణ నిపుణుల కమిటీ అభ్యంతరాలపై సీఎం చంద్రబాబు ఎలా స్పందిస్తారో ఎదురు చూడాల్సి ఉంది.

## రాష్ట్ర బిజెపి సారథిగా మాధవ్



### ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు
### ప్రస్తుతం బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు

**విజయవాడ, జూన్30,పభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఎపి విభాగం నూతన అధ్యక్షునిగా పోకల వంశీ నాగేంద్ర మాధవ్ మాధవ్ ఖరారయ్యారు,ఆ మేరకు ఆ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్ వేసేందుకు బిజెపి రాష్ట్ర కార్యాలయానికి మాధవ్ ఒక్కరే వెళ్లారు. ప్రస్తుతం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాధవ్ ఉన్నారు. గతంలో శాసన మండలిలో బిజెపి ఫ్లోర్ లీడర్‌గా మాధవ్ పనిచేశారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటలవరకు నామినేషన్ల స్వీకరణజరిగింది. విజయవాడలోని బిజెపి >>2

## టేకాఫ్ అయిన వెంటనే కుప్పకూలిన విమానం

### ఆరుగురు దుర్మరణం

**ఒహాయో(అమెరికా),జూన్ 30:** అమెరికాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఒహాయో రాష్ట్రంలో ఒక చిన్న విమానం కూలిపోయిన ప్రమాదంలో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు మరణించారు. విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఈ దుర్ఘటన సంభవించింది.ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌ఎఎ) అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, యంగ్స్‌టౌన్‌వారెన్ ప్రాంతీయ విమానాశ్రయం నుండి ఆదివారం ఉదయం ఆరుగురు ప్రయాణికులతో బయలుదేరిన సెస్నా 441 విమానం గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని వెస్టర్న్ రిజర్వ్ పోర్ట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంతోనీ ట్రెవెనా ధ్రువీకరించారు. మృత దేహాలను ట్రంబుల్ కౌంటీ కరోనర్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన వెల్లడించారు. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కాకినాడ, అన్నవరం మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

### రూ. 1042 కోట్లతో నిర్మాణం

**రాజంపేట, జూన్ 30 ప్రభాతవార్త:** సముద్ర ప్రాంతానికి, బీచ్‌లకు ప్రసిద్ధి చెందిన కాకినాడ తీర ప్రాంతంలో మరో జాతీయ రహదారికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భారత మాల పరియోజన ప్రాజెక్టు ఫేజ్ 1 కింద 1042 కోట్ల అంచనా వ్యయంతో జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ టెండర్లు పిలిచింది. వాకలపూడి కాకినాడ లైట్ హౌస్ నుంచి అన్నవరం వరకు 40.621 కిలోమీటర్ల దూరం నాలుగు వరుసల రహదారిని నిర్మించనున్నారు. పిఠాపురం కత్తిపూడి మీదుగా ప్రస్తుతం రహదారి నిర్మాణం ఉంది. కొత్త రహదారి రెండు బీచ్‌లు దాటుకుంటూ ఓ రైల్వే వంతెన కూడా ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించనున్నారు. జూన్ 27 నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఆగస్టు 18న ఈ టెండర్ల బిడ్లు ఓపెన్ చేస్తారు. ఈ సీడ్ యాక్సెస్ రోడ్డు పర్యాటకులకు వరంగా మారనుంది. సముద్రతీర ప్రాంతాన్ని ఆహ్లాదంగా చూస్తూ, బీచ్ అందాలను రోడ్డు పక్కన చూసేలా నిర్మించనున్నారు.

## మరో నాలుగు రోజులు వర్ష సూచన

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి, తెలంగాణ రాష్ట్రాలు సహా దక్షిణ భారత్ అంతటా.. ఓ వారం పాటూ.. ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ చెప్పింది. గాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు ఉంటుందని తెలిపింది. అలాగే జూన్ 30, జులై 1న కోస్తాంధ్ర, యానాంలో వేడి, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుంది అని చెప్పింది. ఇక కేరళలో జులై 3, 4 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయనీ,కర్ణాటకలో జులై 2నుంచి 5 వరకూ >>2

## తిరుమలేశుని దర్శన సేవలపై అభిప్రాయ సేకరణ

### క్యుఆర్ కోడ్ యాప్ అందుబాటులోకి
### సాంకేతిక నిఘా పెంచిన టిటిడి
### 16 అంశాలపై భక్తుల స్పందనలకు అవకాశం

**తిరుమల,జూన్ 30 ప్రభాతవార్తప్రతినిధి:** వ పరిస్థితులకు అనుగుణంగా హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం సామాన్యభక్తులకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతోబాటు వసతి కల్పనలో మరింత మెరుగైన మార్పులు తీసుకు రావడానికి వీలుగా భక్తుల నుండి అభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం టిటిడి సాంకేతికంగా నిఘా పెట్టింది. తిరుమలలో జరిగే పొరబాట్లు, తప్పులు,వసతి సౌకర్యం ఎలా ఉంది...స్వామివారి దర్శనం బాగా జరిగిందా అనే ప్రశ్నలు శ్రీవారి సేవకులు భక్తులను అడిగి వారినుండి అభిప్రాయం సేకరిస్తున్నారు. ఈ ఫీడ్‌బ్యాక్‌ను టిటిడి ఐటి విభాగానికి చేరవేస్తే ఏదేని తీవ్ర సమస్యలు ఉంటే అక్కడ నుండి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందుతుంది. క్షేత్రస్థాయిలో ఇఒ,అదనపు ఇఒ చేపట్టాల్సిన మార్పులు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కార్యాచరణ అమలుచేస్తారు. కొండకు చేరుకున్న భక్తులు తొలుత వసతి కోసం, ఆ తరువాత స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షించే సమయంలో ఎదురయ్యే సమస్యలు, సౌలభ్యంగా ఉన్న సేవలు విధానం ప్రశ్నల రూపంలో శ్రీవారిసేవకులకు తెలియజేసే వీలుకలిగింది. లడ్డూప్రసాదాల నాణ్యత,రుచి, తరిగొండవెంగమాంబ అన్నప్రసాదంలో అన్నప్రసాదాలు వడ్డన, ఇంకా మార్పులు తదితర అంశాలపై సూచనలు,సలహాలు తీసుకుంటున్నారు. భక్తులు కూడా నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కలిగింది. ఐవిఆర్ఎస్, వాట్సాప్ (93993 99399), ఈ సర్వే, శ్రీవారిసేవకుల ద్వారా అభిప్రాయ సేకరణ తీసుకోవడమేగాక 16 అంశాలపై భక్తులు తమ అభిప్రాయాలు చెప్పడానికి వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ కోసం ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కోడ్‌యాప్‌ను తిరుమలకొండపై ప్రధాన కూడళ్లలో, వసతికల్పన విచారణ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేశారు. భక్తులు ఈవిధానంలో అభిప్రాయాలు, ఫిర్యాదులు, సలహాలుఇస్తే టిటిడి ఉద్యో గులు, అధికారుల్లో బాధ్యతను పెంపొందించే >>2








క్వాంటం టెక్నాలజీ వర్క్‌షాప్‌కు హాజరైన జాతీయ, అంతర్జాతీయ ఐటి కంపెనీల దిగ్గజాలు

# అమరావతి క్వాంటం వ్యాలీ

>> ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానిక ఎకోసిస్టం క్రియేట్ చేయాలి.

ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని చెప్పారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ తెస్తానని చెప్పానన్నారు. ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్ని ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి 1వ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టీసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తుందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు. పిపిపి మోడల్‌లో హైటెక్ సిటీ కట్టాలని ఎల్‌అండ్‌టీని కోరానని, తర్వాత బెంగళూరు, గుర్గామ్‌లోనూ ఐటీ భవనాలు కట్టిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఐటీకి అతిపెద్ద హబ్‌గా భారత్ మారుతుందని ఆనాడే చెప్పానన్న చంద్రబాబు, మ్యాథ్స్‌లో నిపుణులైన యువత మనకు ఉన్నారని తెలిపారు. తర్వాత ఇంజినీరింగ్ కళాశాలలు అనేకం వచ్చేలా చూశామని వెల్లడించారు.

**క్వాంటం టెక్నాలజీలో పెట్టుబడులు, స్టార్టప్‌లకు ఆహ్వానం**

క్వాంటం రంగంలో స్టార్టప్‌లు రావడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణకు ఆకాశమే హద్దు అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటుచేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు సూచించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఈ మూమెంటంలో బహుళజాతి కంపెనీలు భాగస్వాములు కావాలి. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. భారత్‌లోనే ఉత్పత్తులు తయారు చేసి ఇక్కడి మార్కెట్‌ను వినియోగించుకోవాలి. ఏపీలోనూ వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌ను తయారుచేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. పాలనలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం తీసుకురావడానికి ఐటీ ఒక్కటే మార్గమని బలంగా విశ్వసించాను. హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించడం ద్వారా ఒక బలమైన ఐటీ ఎకో సిస్టమ్‌ను సృష్టించాం. ఫలితంగా ఇప్పుడు సైబరాబాద్ ప్రపంచ ఐటి కేంద్రంగా మారిందని గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి మార్గనిర్దేశనం చేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**క్వాంటం టెక్నాలజీ విజన్ లక్ష్యాలను మంత్రి లోకేష్ సాధించాలి**

కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో చదువుకున్న నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రిగా ఉండటం సంతోషదాయకమని గతంలో ఈ శాఖను గ్రాడ్యుయేషన్ చదువుకున్నవారు నిర్వర్తించారని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. లోకేష్‌కు క్వాంటం వ్యాలీ ద్వారా ఒక విజన్ లక్ష్యాలను సాధించే బాధ్యతను అప్పగించానని ముఖ్యమంత్రి తెలిపారు. తాను నిత్య విద్యార్థినని, భవిష్యత్ టెక్నాలజీని పాలనకు, అభివృద్ధికి ఎలా సమ్మిళితం చేయాలన్నదే తన లక్ష్యమని సిఎం స్పష్టం చేశారు. ఈ లక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం సహకారంతో సాధిస్తామని ఆయన అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ప్రోటోటైప్‌ను ఐబిఎం నేషనల్ వర్క్ షాప్‌లో ప్రదర్శించింది. నేషనల్ వర్క్ షాప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన క్వాంటం టెక్నాలజీ స్టార్టప్‌లను మంత్రి లోకేష్‌తో కలిసి సిఎం పరిశీలించారు

**సరైన నాయకుడు దేశాన్ని పరిపాలిస్తున్నారు**

గ్రీన్‌ఎనర్జీ రంగానికి ఆంధ్రప్రదేశ్ అనుకూలమని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ మెత్తం ఎఐ, డీప్‌టెక్నాలజీ రంగాలదే హవా అని, ఎపిలో సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే అందిస్తున్నామని వెల్లడించారు. ఆగస్టు నాటికి 100 శాతం సర్వీసులు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా సర్వీసులు అందిస్తామన్న చంద్రబాబు, చాట్‌జీపీటీ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా శ్రమ, సమయం తగ్గుతుందని, గతంలో వినియోగదారులుగా ఉండేవాళ్లమని ప్రస్తుతం తయారీదారులుగా మారామన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు దేశాన్ని పరిపాలిస్తున్నారని మోడీని కొనియాడారు. సంపద సృష్టిస్తామని, సృష్టించిన సంపాదనను ప్రజలపై ఖర్చు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆవిష్కరణలకు ఆకాశమే హద్దని అని, అమరావతిలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ప్రతి ఇంట్లో ఒక ఐటీ నిపుణుడు ఉండాలనేది తన నినాదమన్న చంద్రబాబు, ప్రస్తుతం ప్రతి ఇంట్లో ఒక ఆవిష్కర్త ఉండాలనేదే తమ లక్ష్యమని చెప్పారు. ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తీసుకురండని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్క్‌షాప్‌లో ప్రముఖ ఐటీ, బహుళజాతి సంస్థల ప్రతినిధులు, కేంద్రప్రభుత్వంలోని ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న స్పీకర్ ఓంబిర్లా తదితరులు

# రాష్ట్ర బిజెపి సారథిగా మాధవ్

>> రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం అధ్యక్ష ఎన్నిక నిర్వహించనున్నారు. కర్ణాటక ఎంపి మోహన్ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. ఇప్పటికే ఈ పదవి కోసం అనేక మంది ఆశావహులు తమ వంతుగా తమకు అధిష్టానంతో ఉన్న పరిచయాలతో ప్రయత్నాలు చేశారు. పార్టీ అధిష్టానం అధ్యక్ష మార్పు చేయకపోతే ప్రస్తుత అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కొనసాగుతారని అంతా అంచనా వేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి, మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పూర్వ అధ్యక్షులు సోము వీర్రాజు, విర్రీ మాజీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధనరెడ్డితోపాటు పలువురి పేర్లు ప్రచారం జరిగాయి. చివరికి పివిఎన్ మాధవ్ పేరును ఖరారు చేస్తూ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. సుదీర్ఘ కాలం నుంచి బిజెపి లోనే ఉంటూ వస్తున్న మాదవ్‌ను ఎంపిక చేయడం ద్వారా పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చినట్టు అవుతుందన్నది అధిష్టానం ఆలోచనగా కనిపిస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నియోజకవర్గాల నుండి శాసన మండలి సభ్యునిగా మాధవ్ పనిచేశారు. 1973 ఆగస్టు 10న జన్మించిన మాధవ్ తల్లిదండ్రులు పివి చలపతిరావు, రాధాచలపతి. గుడిలోవ విజ్ఞాన విహార్, శ్రీ కృష్ణ విద్యా మందిర్, డాక్టర్ వీఎస్ కృష్ణ కాలేజ్‌లలో విద్యాభ్యాసం చేశారు. బీకాం చేస్తూనే కాస్ట్ అకౌంటెంట్ పూర్తి చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. చిన్న తనంలోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో స్వయం సేవక్‌గా చేరారు. ఆర్ఎస్ఎస్ విశాఖ నగర కార్యదర్శిగా, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా సేవలందించారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. విభిన్న సామాజిక, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. స్వదేశీ దేశీ జాగరణ్ మంచ్‌లో పూర్తికాలం కార్యకర్తగా చేరి దేశమంతా పర్యటించారు. మాధవ్ తన కుటుంబంలో రెండవ తరం బిజెపి నాయకుడు. ఆయన తండ్రి కుడా సీనియర్ బిజెపి నేత. గతంలో ఆరేళ్లపాటు ఎపి బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారు. మాధవ్ బిసి నేత కావడం మరో కారణం. అన్నిటికీ మించి సౌమ్యుడు. రాజకీయ వివాదాలకు దూరంగా ఉంటారు. ఎపిలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఆ పార్టీలతో కూడా సమన్వయం చాలా అవసరం.

# రేపటి నుంచి ప్రధాని 5 దేశాల పర్యటన

**న్యూఢిల్లీ,జూన్ 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జులై 2వ తేదీ నుంచి ఎనిమిది రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి వివరాల ప్రకారం, ప్రధాని మోదీ తన పర్యటనను జులై 2న ఆఫ్రికా దేశం ఘనాతో ప్రారంభిస్తారు. జులై 3 వరకు అక్కడే ఉంటారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. అనంతరం జులై 3, 4 తేదీల్లో కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం కూడా ఇదే ప్రథమం. అక్కడి నుంచి ప్రధాని నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు వెళ్తారు. జులై 4,5 తేదీల్లో ఆ దేశంలో పర్యటిస్తారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో మోడీ విస్తృతంగా చర్చిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలు దృష్టిసారిస్తారు.

ఈపర్యటన ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అర్జెంటీనా పర్యటన ముగిశాక, ప్రధాని మోదీ జులై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో పర్యటిస్తారు. రియో డి జనీరో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు.

ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సు వినియోగం, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. చివరగా, జులై 9న నమీబియాకు చేరుకుని ఆ దేశంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రధాని నమీబియా పార్లమెంటులోకూడా సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తారు.

# చార్జీల మోత

>> కిలోమీటర్ల వరకు రూ.10 పెరగనుండగా.. 2501 కిలోమీటర్ల నుంచి 3వేల కిలోమీటర్ల వరకు రూ.15 చార్జీ పెంచింది. మరో వైపు ఫస్ట్ క్లాస్, స్లీపర్ క్లాసుల్లో కిలో మీటర్‌కు అరపైసా వైపు ఫస్ట్ క్లాస్, స్లీపర్ క్లాస్లో కిలోకు మీటరుకు అరపైసా పెరిగింది. అయితే, స్థానిక, సీజనల్ టికెట్లపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది. స్థానిక రైళ్లు, ఎంఎస్టీ హోల్డర్ల ప్రయాణికులకు రైల్వే ఉపశమనం కల్పించింది. రైల్వేలు సబర్బన్, సీజన్ టిక్కెట్ల ఛార్జీలను పెంచలేదు. ఎంఎస్టీ, క్యూఎస్టీ ప్రయాణికులపై పెరిగిన చార్జీల ప్రభావం ఉండదని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రైల్వే పరిధిలోని అన్ని ప్రీమియం రైళ్లలో టికెట్ల ధరలు పెరిగాయి. తేజస్, రాజధాని, శతాబ్ది, దురంతో, వందే భారత్, హమ్సఫర్, అమృత్ భారత్, మహామన, గతిమాన్, అంత్యోదయ, గరీబ్ రథ్, జన శతాబ్ది, యువ ఎక్స్‌ప్రెస్ తదితర రైళ్లలో సాధారణ సర్వీసుల (నాన్‌సబర్బన్), అనుభూతి కోచెస్, ఎసి విస్టాడోమ్ కోచ్‌ల్లో తరగతి వారీగా చార్జీలను సవరించింది. ఈ చార్జీలు జులై ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, జూన్ 30వ తేదీ వరకు బుక్ చేసుకున్న టికెట్ల ధరలపై ఎలాంటి ప్రభావం ఉండదని.. ఒకటి తర్వాత ప్రయాణం చేసినా ఎలాంటి అదనపు చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని రైల్వేశాఖ వర్గాలు తెలిపాయి.

# అభిప్రాయ సేకరణ

>> విధంగా మారింది. ఇలా ప్రతిరోజూ తిరుమలకు వచ్చిన భక్తుల ద్వారా అభిప్రాయాలు తీసుకుని ఏ విభాగంలోనైనా లోటుపాట్లు, మార్పులు చేపట్టే విషయంలో చర్యలు తీసుకునే వెసలూబాటు కలిగింది.

**90వేలమందిభక్తుల నుండి అభిప్రాయం:**

కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశం నలుమూలలనుండేగాక విదేశాల నుండి రోజుకు సరాసరి 90వేలమంది వరకు భక్తులు కొండపైకి వస్తున్నారు. సుమారుగా 80వేలమంది వరకు యాత్రికులు ఇష్టదైవాన్ని దర్శించుకుంటున్నారు. వారాంతం శని, ఆదివారాల్లో ఈ రద్దీ మరింతగా పెరిగి 1.20లక్షలమంది వరకు చేరుకుంటున్నారు. అదనంగా మరో పదివేలమంది వరకు భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. ఈ నేపధ్యంలో సాధారణరోజుల్లోకూడా దేవదేవుని దర్శనానికి 10గంటలు సమయం వేచివుండాల్సిన అవసరం ఉంది. గంటల తరబడి వెలుపల క్యూలైన్లలో వేచివుండటం, వైకుంఠమ్ 1,2క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి నిరీక్షణ తప్పడంలేదు. రోజుకు అన్నప్రసాదాలు కూడా లక్షమందికిపైగా భక్తులు స్వీకరిస్తున్నారు. ఇక తిరుమలలో సామాన్యభక్తుల కోసం ఆఫ్‌లైన్‌లోనూ గదులు కేటాయింపు సిఆర్‌ఓ కార్యాలయం, ఎంబిసి, పద్మావతివిచారణ కార్యాలయం వద్ద పారదర్శకంగానే జరుగుతోంది. ప్రపంచంలోనే పెద్ద ధార్మికసంస్థ టిటిడి ఇప్పుడు భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అభిప్రాయసేకరణ కూడా ఒక కీలకంగా మారింది. ఐవిఆర్ఎస్ ద్వారా భక్తులు తిరుమలలోని అన్నప్రసాదం, కల్యాణకట్ట, వసతికోసం, దర్శనం, లడ్డూకౌంటర్లు, లగేజీకౌంటర్లు, క్యూలైన్ల వద్ద ఉన్న సేవలపై తమ అభిప్రాయాలను, సూచనలు చెప్పే వెసలుబాటు కలిగింది. ప్రస్తుతం శ్రీవారిసేవకుల ద్వారా మాన్యువల్‌గా అభిప్రాయాలు తీసుకుంటున్నారు.

**త్వరలో టిటిడి మొబైల్‌యాప్, బుకింగ్‌పోర్టల్:**

తిరుమల, తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై త్వరలోనే టిటిడి మొబైల్‌యాప్, టిటిడి బుకింగ్ పోర్టల్ నుండి భక్తులు విలువైన సలహాలు ,సూచనలు తీసుకోవడానికి అప్లికేషన్ రూపొందించబడుతున్నది. భక్తుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ సేవలను మరింత మెరుగుపరచడంకోసం ఈ సర్వేల ద్వారా వారి ప్రత్యక్ష అనుభవాలను సేకరించడం జరుగుతోంది. ఈ విధానాల ద్వారా భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేసి ఆన్‌లైన్ సేవలను మెరుగుపరిచేందుకు తోడ్పాటునివ్వాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# దేశవ్యాప్తంగా వచ్చే వారంరోజులపాటు భారీ వర్షాలు

**న్యూఢిల్లీ,జూన్ 30:** దేశవ్యాప్తంగా వచ్చే వారం రోజుల్లోతూర్పు, మధ్యభారత్‌లతోపాటు వాయవ్యభారత్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. జార్ఖండ్, హిమాలయన్ పరీవాహక ప్రాంతం, పశ్చిమబెంగాల్; సిక్కిమ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లలో సోమవారంనుంచి జులై ఆరో తేదీవరకూ ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురస్తాయని తెలిపింది. అలాగే బీహార్, ఒడిశా రాష్ట్రాలకు నాలుగో తేదీవరకూ భారీ వర్షాలు తప్పవని హెచ్చరించింది. విదర్భ ప్రాంతం, పశ్చిమబెంగాల్‌లోని సముద్ర తీరప్రాంతం మొత్తం భారీ వర్షం కురుస్తుందని తేల్చింది. జులై 6వ తేదీవరకూ ఇదేతీరు వర్షాలు కురుస్తాయి. ఇక మధ్యప్రదేశ్ తూర్పుప్రాంతంలోను, ఛత్తీస్‌ఘర్‌లోను నాలుగోతేదీవరకూ భారీ వర్షాలు ఉంటాయి. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్లవేగంతో ఈదురుగాలులతోపాటు తీవ్రస్థాయి మేఘావృతం అయిన రాష్ట్రాలు ఎకునకవగా ఉన్నాయి. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉతనతరప్రదేశ్, పంజాబ్, తూర్పురాజస్థాన్ ప్రాంతాలకు జులై 6వ తేదీవరకూ ఒకమోస్తరునుంచి భారీ అతిభారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ అంచనావేసింది. హర్యానా, ఛండీఘర్‌ప్రాంతాల్లోకూడా అదే తీరులో వర్షాలుంటాయని తెలిపింది. ఇక పశ్చిమరాజస్థాన్‌ప్రాంతంలో కూడా ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు జులై ఆరువరకూ కురుస్తాయని వెల్లడించింది. ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానాల్లో 30 నుంచి జులై ఐదోతేదీవరకూ వర్షాలుంటాయి. ఉరుములు మెరుపులతోపాటు దట్టమైన మేఘాలతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలుంటా యని తేల్చింది. ఇక పశ్చిమభారతావని కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర లోని ఘాట్‌ప్రాంతాలు, గుజరాత్‌లలో కూడా వచ్చే వారంరోజులపాటు రుతుపవనాలు అధికంగానే ఉంటాయి. ఈశాన్యప్రాంతంలోకూడా వర్షాలు ఒకమోస్తరునుంచి భారీగా ఉంటాయని ఐఎండి అంచనా. అరుణాచల్‌ప్రదేశ్, అస్సామ్, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్; మిజోరమ్, త్రిపుర, అస్సాం ప్రాంతాల్లో జులై ఆరువరకూ కూడా ఒకమోస్తరునుంచి కుంభవృష్టి వర్షాలుంటాయి. ఇక ఆంధ్రప్రదేశ్ కోస్తాప్రాంతం, తెలంగాణల్లో ఒకమోస్తరగా వర్షపాతం ఉంటుంది. కేరళ, మాహే ప్రాంతాల్లో జులై నాలుగువరకూ భారీ వర్షాలుంటాయని, అలాగే కర్ణాటక కోస్తా, కర్ణాటక గ్రామీణప్రాంతాల్లో ఐదో తేదీవరకూ వర్షాలుంటాయి. అలాగే గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా ఉంటాయని తేల్చింది.

**వారం - వర్జ్యం**

తేది : 01-07-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
షష్ఠి ఉ.10.23
పూర్వఫల్గుణి ఉ.8.55
వర్జ్యం సా.4.47-6.32
దు.ఉ.8.16-9.08, 2) రా.11.59-12.51
రాహుకాలం - మ.3.00-4.30

**వార్తాఫలం**

మేషం : కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంతానం నూతన విద్యావకాశాలు పొందుతారు

వృషభం : ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధన,వస్తు లాభాలు..

మిథునం: ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

కర్కాటకం: ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ, పారి శ్రామిక కళారంగాలలోని వారికి కొంత అనుకూలం.

సింహం : భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహనసౌఖ్యం.

కన్య : పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు

తుల : గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

వృశ్చికం: పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

ధనుస్సు: కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలకు హాజరుతారు.

మకరం:గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

కుంభం : శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు. స్వల్పధనలాభం.

మీనం : షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నాలుగు రోజులు వర్ష సూచన

>> భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం పూర్తి మంగుగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉపగ్రహ అంచనాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం రోజంతా మేఘాలు ఉంటాయి. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తూ ఉంటుంది. కొన్ని చోట్ల భారీగా కూడా పడుతుంది. ఉత్తరాంధ్రపై సుడి గాలులు వీస్తున్నాయి. అందువల్ల అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాయలసీమలో ఇవాళ పొడి వాతావరణం ఉంటుంది. ఎపిలో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.

# బుడమేరు ముంపు నివారణకు ముందు జాగ్రత్త

## రికార్డు స్థాయిలో పనులు పూర్తి: మంత్రి నిమ్మల రామానాయుడు

**సచివాలయం,జూన్ 30,ప్రభాతవార్త :** గత ఏడాది విజయవాడ నగరాన్ని ముంచెత్తిన బుడమేరు వరదకు సంబంధించి బుడమేరు గట్టుకు ఏర్పడ్డ మూడు గండ్లను కలుపుతూ 365మీటర్ల పొడవునా చేపట్టిన సీసీ వాల్ నిర్మాణం పూర్తయినట్లు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. సోమవారం ఈ పనుల పరిశీలన అనంతరం మంత్రి మాట్లాడారు. సీసీ వాల్ నిర్మాణానికి సంబంధించిన పనులకు ఏప్రిల్ నెలలో ఆర్థిక ఆమోదం లభించగా మే నెలలో టెండర్లు పిలిచి సీజన్ ప్రారంభం కాకుండానే రికార్డు స్థాయిలో పూర్తి చేయగలిగామన్నారు. సీసీ వాల్‌తో పాటు 7కిమీ పొడవున బుడమేరు ఎడమ గట్టు అర మీటర్ ఎత్తు పెంచి నిర్మిస్తూ బలోపేతం చేస్తున్నామని ఆయన చెప్పారు. అదేవిధంగా వెలగలేరు రెగ్యులేటర్‌కి సంబంధించి గత ఏడాది వరద వచ్చినప్పుడు గేట్లు ఓపెన్ కాలేదు. అందుకు కారణం గత ఐదేళ్ళ పాలనలో కనీసం వారు గ్రీజు కూడా పెట్టలేదు. మెయింటెనెన్స్ పనులు చేయలేదు. దీంతో అప్పట్లో స్థానిక రైతుల సహకారం తీసుకొని జేసిబిలు ఉపయోగించి ఆ గేట్లను తెరవడం జరిగింది. ఇప్పుడు వెలగలేరు రెగ్యులేటర్‌కు సంబంధించి మొత్తం 12గేట్లను 1.8కోట్ల రూపాయలు ఖర్చుచేసి కొత్తవి అమర్చినట్లు మంత్రి చెప్పారు. అదేవిధంగా విజయవాడకు సంబంధించి బుడమేరు పాత ఛానల్, ఏనికేపాడు యూటి ప్రస్తుత సామర్థ్యం 4వేల క్యూసెక్కులు ఉంది. దాన్ని 20వేల క్యూసెక్కులకు పెంచుతున్నామన్నారు. దీనితోపాటు, ఎనికేపాడు నుండి కొల్లేరు కు వెళ్ళేటువంటి బుడమేరు డ్రైన్ 57కిమీ పొడవునా మొత్తం డిసిల్టింగ్ చేసుకుంటూ సాఫీగా నీరు ప్రవహించేలా పనులు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కొల్లేరు కు వచ్చే నీటిని కూడా ఉప్పుటేరు మీదుగా సముద్రంలోనికి వెళ్ళేలా రూ.9కోట్ల నిధులతో టెండర్లు పిలిచి, అక్కడ పూడిక తీత పనులు కూడా చేస్తున్నామన్నారు.

ఆపరేషన్ బుడమేరు శాశ్వత ప్రాతిపదికను పూర్తి చేయడానికి మరో మూడు నాలుగు ఏళ్ళు పట్టవచ్చు, ఆర్థికపరమైన ఆమోదాలు, కేంద్రప్రభుత్వం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, వీటన్నింటి సహకారంతో, సమన్వయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరితగతిన పూర్తి చేయడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు.

ఆయన సూచన మేరకు అప్పటి వరకు వేచి చూడకుండా నగరానికి భద్రత కోసం తక్షణ ప్రాతిపదికన చేపట్టిన పనులన్నీ పూర్తి చేసినట్లు మంత్రి చెప్పారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎం.వేంకటేశ్వ రరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, కృష్ణా డెల్టా సిఇ రాంబాబుతో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పర్యాటకరంగంలో ప్రైవేటు భాగస్వామ్యం

## 30 హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌ల నిర్వహణలో సమూల మార్పులు

## త్వరలో ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనలు ఆహ్వానించనున్న పర్యాటకాభివృద్ధి సంస్థ

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థకు చెందిన హోటళ్ళు, రిసార్టులు, రెస్టారెంట్‌లకు ఒకసారి వెళ్ళిన వారు రెండో సారి మళ్ళీ అటువైపు వెళ్ళట్లేదు. వాటి నిర్వహణ అత్యంత అధ్వాన్నంగా తయారైంది. ఈ పరిస్థితుల్లో మార్పు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. హోటళ్ళు, రిసార్ట్‌లు పర్యాటకులను ఆకర్షించేలా వాటి నిర్వహణలో ప్రైవేటు సంస్థలను భాగస్వాములను చేయనుంది. దాదాపు 30 యూనిట్లలో మెరుగైన వసతులు, చక్కటి ఆతిథ్యం పర్యాటకులకు లభించేలా చూడాలి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రపర్యాటకాభివృద్ధి సంస్థ ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనలు ఆహ్వానించనుంది. హోటళ్ళు, రిసార్టుల్లో ఏటా రూ.70 కోట్ల వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. ఇందులో సంస్థకు రూ.7-8 కోట్ల ఆదాయం వస్తోంది. 30 యూనిట్లలో నిర్వహణకు ప్రైవేటుకు అప్పగించడం ద్వారా లీజుల క్రింద ఏటా రూ.12-15 కోట్లు వస్తుందని భావిస్తున్నారు. విశాఖపట్నంలో యాత్రినివాస్, విజయవాడలో బెర్మ్ పార్క్, భవానీద్వీపం, దిండి, శ్రీశైలం ,నెల్లూరు, కర్నూలులో పర్యాటక హోటళ్ళు, రిసార్ట్‌ల నిర్వహణకు అనేక ప్రైవేట్ ఆతిథ్య సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. వీటిలో పనిచేస్తున్న 700 మంది ఉద్యోగులు నైపుణ్యాలు పెంచుకునేలా శిక్షణనిచ్చి ఆ మేరకు ప్రైవేటు సంస్థలు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ మన్యం లోని అరకు, లంబసింగి తదితర ప్రాంతంల్లో పర్యాటకాభివృద్ధి సంస్థ రిసార్ట్‌లను ప్రైవేటుకు లీజుకు ఇవ్వడం 1/70 చట్టం ప్రకారం సాధ్యం కానందున అక్కడ ప్రాజెక్ట్ నేజ్‌మెంట్ కాంట్రాక్ట్ (పీఎంసీ) విధానం అమలు చేసే యోచనలో ఉంది.

# ఒకేఒక్క స్కాన్‌తో 9 రకాల అల్జీమర్స్ వ్యాధులు గుర్తింపు

**వాషింగ్టన్,జూన్ 30:** వైద్య రంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. అల్జీమర్స్ వంటి మతిమరుపు వ్యాధులను (డిమెన్షియా) అత్యంత కచ్చితత్వంతో, వేగంగా గుర్తించేందుకు అమెరికా పరిశోధకులు ఒక కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్‌ను అభివృద్ధి చేశారు. స్టేట్‌వ్యూయర్ అని పిలిచే ఈ టూల్, కేవలం ఒకే ఒక్క స్కాన్‌తో ఏకంగా తొమ్మిది రకాల డిమెన్షియాలను గుర్తించగలదు. ఇది మెదడు పనితీరును దెబ్బతీసే వ్యాధుల న్యూరోడిజనరేటివ్ నిర్ధారణలో ఒక విప్లవాత్మక ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత మేయో క్లినిక్‌కు చెందిన పరిశోధకులు ఈ ఏఐ టూల్‌ను రూపొందించారు. ఈ టూల్ పనితీరు అమోఘమని, సుమారు 88 శాతం కేసులలో ఏ రకమైన డెమెన్షియానో కచ్చితంగా చెప్పగలిగిందని వారు తెలిపారు. వైద్యులు అనుసరిస్తున్న పద్ధతులతో పోలిస్తే, ఈ టూల్ సహాయంతో మెదడు స్కానింగ్‌లను రెట్టింపు వేగంతో విశ్లేషించవచ్చని, రోగ నిర్ధారణలో కచ్చితత్వం మూడు రెట్లు పెరిగిందని వెల్లడించారు. ఈ పరిశోధన వివరాలను ప్రఖ్యాత న్యూరాలజీ జర్నల్‌లో ప్రచురించారు. సాధారణంగా అందుబాటులో ఉండే ఫ్లోరోడీఆక్సీ గ్లూకోజ్ పాజిట్రాన్ ఎమిషన్ టోమోగ్రఫీ స్కాన్‌ను ఈ ఏఐ టూల్ విశ్లేషిస్తుంది. ఈ స్కాన్ ద్వారా మెదడు శక్తి కోసం గ్లూకోజ్‌ను ఎలా వినియోగించుకుంటుందో తెలుసుకోవచ్చు. 'స్టేట్‌వ్యూయర్', రోగి స్కాన్‌ను దాదాపు 3,600కు పైగా ధ్రువీకరించబడిన స్కాన్‌ల డేటాబేస్‌తో పోల్చి చూస్తుంది. ఈ డేటాబేస్‌లో వివిధ రకాల డెమెన్షియా రోగుల స్కాన్‌లతో పాటు, ఆరోగ్యవంతుల స్కాన్‌లు కూడా ఉంటాయి. తద్వారా, ఏ రకమైన డిమెన్షియాకు సంబంధించిన నమూనాలు రోగి మెదడులో ఉన్నాయో ఇది గుర్తిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి మెదడులోని జ్ఞాపకశక్తి, సమాచార ప్రాసెసింగ్ ప్రాంతాలపై ప్రభావం చూపుతుంది.

# పురావస్తు తవ్వకాల్లో బయటపడిన ప్రాచీన నదీమార్గం

**జైపూర్,జూన్,30:** రాజస్థాన్‌లోని దీగ్‌జిల్లా బహాజ్ గ్రామంలో భారత పురావస్తు శాఖ జరిపిన తవ్వకాల్లో సుమారు 4,500 ఏళ్ల నాటి నాగరికతకు సంబంధించిన ఆధారాలు బయటపడ్డాయి. ఈ ఆవిష్కరణలు మహాభారత కాలం, హరప్పామహెంజోదారో తర్వాతి కాలం, మౌర్యుల కాలం, కుషాణుల కాలం, గుప్తుల కాలం సహా 5 విభిన్న చారిత్రక యుగాలకు సంబంధించినవి. ఈ తవ్వకాలు రాజస్థాన్ చరిత్రలో అత్యంత లోతైనవి. ఇవి 23 మీటర్ల లోతు వరకుజరిగాయి. ఈ తవ్వకాల్లో రుగ్వేదంలో ప్రస్తావించిన సరస్వతీ నదికి చెందిన పురాతన నదీ ప్రవాహ మార్గం (పాలియో ఛానల్)ని గుర్తించారు. ఈ నదీ మార్గం మధుర, బ్రజ్ ప్రాంతాలతో సాంస్కృతిక సంబంధాల్ని కలిగి ఉండవచ్చని సైట్ హెడ్ పవన్ సారస్వత్ తెలిపారు. మన దేశంలో గంగ, యమున, సరస్వతి నదులుకలిసే ప్రాంతాన్ని త్రివేణీ సంగమం అంటారు. ఐతే అక్కడ గంగ, యమున నదులు మనకు కనిపిస్తాయి. సరస్వతి అంతర్వాహినిగా ప్రవహిస్తోందని చెబుతారు. ఇలాంటి నది ఏదీ లేదని కొందరు చెబుతుంటారు. తాజా తవ్వకాల అన్వేషణతో సరస్వతీ నదిఉనికిని సైంటిఫిక్‌గా ధృవీకరించడమే కాకుండా, ఈ ప్రాంతంలో తొలి మానవ ఆవా సాల ఉనికినికూడా గుర్తించారు. ఈ తవ్వకాల్లో 800కు పైగా కళాఖండాలు బయటపడ్డాయి, వీటిలో బ్రాహ్మీ లిపి ముద్రలు, రాగి నాణేలు, యజ్ఞ కుండాలు, శివపార్వతి విగ్రహాలు, ఎముకలతో చేసిన సూదులు, దువ్వెనల వంటి పనిముట్లు ఉన్నాయి.

1-7Pg3exHMNWJQBEKPT.qxd:1-7Pg3exHMNWJQBEKPT.qxd 1/1/02 7:33 AM Page 1



# మైనింగ్ కబంధ హస్తాలలోని భూములను పేదలకు పంచాలి

## పేదలపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తేయాలి, ఏఐకెఎంఎస్ జాతీయ కార్యదర్శి బి.భాస్కర్




**గూడూరు, జూన్ 30, ప్రభాతవార్త:** గూడూరు మైనింగ్ కబంధ హస్తాల్లోని బంజరు మిగులు భూములను పేదలకు పంచాలని డిమాండ్‌తో అడవిలాగా వున్న బంజరు భూమిలో దిగి చెట్టు పుట్ట తొలగించుకొని నిరుపేదలు సాగు చేసుకోవాలని దిగితే సంబంధం లేని వెంకట క్రిష్ణ మైనింగ్‌తో పోలీస్ ద్వారా 50 మంది దళితులు పైఅక్రమ కేసు బనాయించడం దారుణమని తక్షణమే పేదల పై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ కార్యదర్శి బి భాస్కర్ డిమాండ్ చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు లోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో మైనింగ్ కబంద హస్తాలలోని మైనింగ్ మిగులు భూములను పేదలకు పంచాలని డిమాండ్‌తో జిల్లా సదస్సు కు ఏ ఐ కె ఎం ఎస్ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు డి పి పోలయ్య అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా బి భాస్కర్ మాట్లాడుతూ కేంద్రం లో మోదీ 3.0 ప్రభుత్వం అధికారం చేపట్టాక బడా కార్పోరేట్ కంపెనీలకు అదానీ అంబానీలకు దానోహం అయిందనీ విమర్శించారు. నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్నీ సైతం కార్పోరేట్ శక్తులకు కట్ట బెట్టడానికిపూనుకుందని ఆరోపించారు. ఈ నూతన వ్యవసాయ విధానం ఆ కోవలోనీ దేనన్నారు. అఖిలభారత రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీలకు వందలవేల ఎకరాలు అప్పనంగా కట్టబెడుతున్నాయనీ ఆరోపించారు. పారిశ్రామిక వాడలు సెజ్‌లు హైవేలు పేరుతో వ్యవసాయ భూములను సముద్ర తీర ప్రాంతాలను కార్పొరేట్ల పరంచేస్తున్నారన్నారనీ విమర్శించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు డి పి పోలయ్య మాట్లాడుతూ సైదాపురం మండలంలోని ఊటుకూరు గ్రామ సర్వే నంబర్356,359 లో 400 ఎకరాలలో ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. సర్వే నంబర్ 356లో 215.65 ఎకరాలు మేత పోరంబోకు భూములను ఆగ్రామంలోని భూస్వాములు పెత్తందారులు అక్రమంగా ఆక్రమణ చేసి ఒక్కొక్కరు 5 నుండి 10 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారన్నారు. భూ స్వాముల ఆక్రమణలోని భూముల పట్ల రెవిన్యూ యంత్రాంగం కళ్ళున కబోధిలా వ్యవహరిస్తుం దన్నారు. 359 పి 2లోని 50 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలు ఆక్రమించుకుని చెట్టు పుట్ట తొలగిస్తే మాత్రం రెవిన్యూ అధికారులకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. మార్చి 29న సైదాపురం పోలీస్ స్టేషన్‌లో 14 మంది పై మరి కొందరి పై అక్రమ కేసులను పెట్టారన్నారు. కొంతమంది మైనింగ్ యాజమాన్యాలతో రెవి న్యూ యంత్రాంగం పోలీస్‌లు కుమ్మక్కై పేదలపై అక్రమ కేసులను పెట్టీ భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా పేదలకు ప్రభుత్వ భూముల ను దక్క కుండా కుట్ర చేస్తున్నారన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న 50 ఎకరాల భూములకు హక్కులు కల్పించాలని సైదాపురం మండలం తహశీల్దారు నెల్లూరు ఆర్ డి ఓ జిల్లా కలెక్టర్ కు మొర పెట్టుకున్నా అరణ్య రోదన గా మిగిలిపోయిందన్నారు. అసైన్మెంట్ చట్టం అనేక సవరణలకు గురైందన్నారు. అసైన్మెంట్ చట్టం అమలులో ఉన్నప్పుడే సుమారు 25 లక్షలకు పైగా అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయినట్లు కోనేరు రంగారావు కమిషన్ తేల్చిందన్నారు. అన్యాక్రాంతం అయిన అసైన్మెంట్ భూములను లబ్ధిదారులకు దళితులకు పేదలకు ప్రభుత్వం స్వాధీనం చేయాలనీ డిమాండ్ చేశారు. ఐ ఎఫ్ టియు జాతీయ అధ్యక్షులు ఆరేళ్ళ కృష్ణయ్య మాట్లాడుతూ అఖిల భారత రైతు కూలిసంఘం నాయకత్వంలో భూమి కోసం భుక్తి కోసం అనే నినాదంతో మైనింగ్ కబంధ హస్తాలలో ఉన్న భూములను పోరాడి విడిపించి పేదలకు ఆ భూములను పంచేదాకా వెన్ను చూపకుండా పోరాటాలు సాగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కె రమేష్, ప్రగతి శీల మహిళా నాయకురాలు బి మమత, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు డి నవ కోటి, కె చెంగల్ రావు, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం అంకయ్య పాల్గొన్నారు.

# దుత్తలూరులో దారుణం..

# అత్త,మామలను హత్యచేసిన అల్లుడు

## భార్యపై కూడా దాడి, పోలీసులు విస్తృత గాలింపు

**దుత్తలూరు,( నెల్లూరు) జూన్ 30, ప్రభాతవార్త :** కన్న తల్లి, దండ్రుల్లా చూసుకోవలసిన అల్లుడే మానవమృగంగా మారి స్వయాన పిల్లనిచ్చిన అత్తమామలపై కత్తితో దాడిచేసి హతమార్చిన సంఘటన మండలకేంద్రమైన దుత్తలూరు ఎసి కాలనీలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల మేరకు చలంచర్ల కల్లయ్య (65), జయమ్మ (60) అనే దంపతులు తన కుమార్తె అంకమ్మను అదే కాలనీకి చెందిన ఏలూరి వెంగయ్యకిచ్చి వివాహం చేశారు. వారికి ముగ్గురు సంతానం.అయితే వారు కూలినాలి చేసుకొని జీవనం సాగించేవారు. మద్యానికి బానిసైన వెంగయ్య తొలినుంచి భార్యను వేదింపులకు గురి చేసేవాడని కుటుంబసభ్యులు బంధువులు పలు మార్లు హెచ్చరించినా అతనిలో ఏమాత్రం మార్పు రాలేదు. ఈ తరుణంలో ఆదివారం కాలనీలోని కొంతమందితో కలసి అంకమ్మ సమీప గ్రామంలోని చెరువువద్దకు చేపల వేటకు వెళ్ళింది. తిరిగి ఆమె ఇంటికి రాగ తనను అడగ



హత్యకు గురైన చలంచర్ల కల్లయ్య,జయమ్మ(ఫైల్)

కుండా ఎందుకు చేపలవేటకు వెళ్ళావంటూ అతను వాదనకు దిగాడు.ఈనేపథ్యంలో ఇరువురు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆవేశానికి గురైన అతను బజారుకు వెళ్ళి మద్యంసేవించి నివాసానికి చేరుకున్నాడు. ఆసమయంలో భార్య ఇంటివద్ద లేక పోవడంతో కోపోద్రికుడై ఇంట్లోవున్న కత్తిని తీసుకొని తన భార్యగూర్చి ఆరా తీస్తు అత్త,మామల ఇంటికి వెళ్ళిందని తెలుసుకొని ఆవేశంతో అక్కడకి వెళ్ళి భార్యపై ఒక్కసారిగా కత్తితో దాడికి పల్పడ్డాడు. ఆసమయంలో అక్కడేవున్న అత్త,మామలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీనంతటికి కారణం మీరేనంటు వారిపైన కూడా విచక్షణారహితంగ దాడికి పాల్పడడంతో ఇరువురు అక్కడికక్కడే మృతిచెందారు. భార్యసైతం తీవ్ర గాయాలతో భయాందోనకు గురై ఆమె అక్కడనుంచి పరుగులు తీసింది.ఆపై అత్త, మామలు మృతిచెందారని నిర్ధారించుకున్న అతను ఎవ్వరికి కనపడకుండా కత్తితో అక్కడ నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఆదిలక్ష్మి సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన అంకమ్మను చికిత్సనిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాల్ని సైతం వైద్యశాలకు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండడంతో పాటు నిందితుడికోసం గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉదయగిరి సిఐ వెంకట్రావు పరిశీలించారు.

# కేరళ డిజిపిగా తెలుగు అధికారి రావాడ చంద్రశేఖర్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్ర డిజిపిగా తెలుగు అధికారి రావాడ చంద్రశేఖర్ (59) నియమితులయ్యారు. ఆయన నియామ కాన్ని యుపి ఎస్‌సి సోమవారం నాడు ఖరారు చేసింది. సోమవారం నాడే పదవీ విరమణ చేసిన డిజిపి షేక్ దర్వేష్ సాహెబ్ స్థానంలో చంద్ర శేఖర్ రెండు రోజుల్లో బాధ్య తలు చేబట్టనున్నారు. ప్రస్తుతం కేంద్ర ఇంటె లిజెన్స్ బ్యూరో (ఐబి)లో సీని యర్ అధికారిగా వున్న చంద్రశేఖర్ 1991 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఆయన స్వస్థలం ఎపిలోని పశ్చిమ గోదావరి జిల్లా. డిజిపి ఎంపిక కోసం కేరళ సిఎం పినరయి విజయన్ చంద్రశేఖర్‌సహా ఐదుగురు సీనియర్ అధికా రుల పేర్లను కేంద్రానికి పం పగా అందులో నుంచి



చంద్రశేఖర్ సహా ముగ్గరి పేర్లను యుపిఎస్‌సి ఎంపిక చేసింది. ఈ ముగ్గరి నుంచి చంద్రశేఖర్ పేరును డిజిపిగా ఎంపిక చేస్తూ కేరళ సర్కారు సోమవారం అధికారికంగా నిర్ణయించింది.

చంద్రశేఖర్ పదవీ బాధ్యతలు చేబట్టేవరకు శాంతి భద్రతల అదనపు డిజిగా వున్న మరో తెలుగు అధికారి హెచ్. వెంకటేష్ ఇఛార్జి డిజిగా వ్యవహరిస్తారు. వెంకటేష్ స్వస్థలం హైదరాబాద్.

# దోస్త్-2025 సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు పెంపు

## 3వ తేదీ వరకు అవకాశం.. కాలేజీల్లో 5 లోపు చేరాలి

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం లో ప్రవేశాల నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలం గాణ(దోస్త్) సెల్ఫ్ రిపోర్టింగ్ గడువును పొడిగించారు. అలాగే కాలేజీల్లో చేరడానికి సైతం గడువును ఈ నెల 5 వరకు పెంచారు. దోస్త్ ద్వారా ఇప్పటి వరకు మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి గడువు సోమవారంతో ముగియగా దానిని కాస్త ఈ నెల 3 వరకు పొడిగించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చిన వారు కాలేజీల్లో చేరడానికి నేటి(మంగళవారం) వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 5 వరకు పొడిగిస్తున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు మూడు విడతలుగా డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియ నేటితో ముగియనుండగా గడువును పొడిగించారు. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు. ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని .. నేటి వరకు కాలేజీల్లో చేరాలని ఉత్తర్వులు జారీ చేశారు. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును శనివారం విడుదల చేశారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 64,181 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 21,499 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. మూడో విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 35,402 మందికి కేటాయించారు. లైఫ్ సైన్సెస్ 16,099 మందికి, ఫిజికల్ సైన్స్‌లో 20,890 మంది ఉన్నారు. మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి ఈ నెల 30 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు మూడు విడతల్లోనూ సీట్లు పొంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని వారు ఈ నెల 3లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని.. ఈ నెల 5 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఢిల్లీలో ఘనంగా బోనాలు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** సింహవాహిని మహంకాళి అమ్మవారి ఉత్సవాలు జూన్ 30 నుంచి జూలై 2వ తేదీ వరకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఢిల్లీలో ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లోఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగా. జూలై 1న (మంగళవారం) ఇండియా గేట్ నుంచి తెలంగాణభవన్ వరకు మహంకాళి అమ్మవారి ఊరేగింపు ఉంటుంది. గత పదేళ్ల నుంచి ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఢిల్లీలో ఉన్న తెలుగువారంతా పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని ప్రభుత్వం ఆహ్వానం పలికింది


pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

బ్రాంచ్ కార్యాలయం : ప్లాట్ నం. 39-3, 2వ అంతస్తు, ఎం.జి రోడ్, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010, ఆంధ్రప్రదేశ్

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

| రుణ అకౌంట్ నెం.(లు) | రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/హామీదారు(లు)/చట్టవారసులు | డిమాండ్ నోటీసు తేదీ | డిమాండ్ నోటీసులో తేదీ నాటి మొత్తం | స్వాధీనం చేసుకున్న తేదీ & రకం | తనఖా ఆస్తి/లు యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| HOU/ VJWD/ 1121/ 928200 B.O:: విజయవాడ | శ్రీ చొక్కాపు వెంకటేశ్వరరావు S/o రామ్మోహనరావు చొక్కాపు 3 125, సత్రంపాడు, షిర్డి నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఏలూరు పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534007. [illegible] శ్రీమతి చొక్కాపు నాగ మల్లేశ్వరి W/o చొక్కాపు వెంకటేశ్వరరావు, 3 125, సత్రంపాడు, షిర్డి నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఏలూరు పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534007. M/s [illegible] 93, వెంకటాపురం గ్రామం, ఏలూరు బ్లాక్ నం.1, ఇ.నం.24-78 వద్ద, KK రాజా గ్రీన్ సిటీ దగ్గర, ఏలూరు, బ్లాక్-1, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534001. | 07-ఏప్రిల్-2025 | రుణ మొత్తం రూ. 35,40,755/- [illegible] 07.04.2025 నాటికి బకాయి | 27.06.2025 (సింబాలిక్) | పశ్చిమగోదావరి జిల్లా యొక్క పిన్: 534006 ఏలూరు S.R.O పరిధిలో వెంకటాపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న బ్లాక్-1 ఏలూరు, ఇ.నం.24-78 దగ్గర, R.S. నం. 134/1, 134/2లో ప్లాట్ నం.93 పార్ట్ కలిగి ఉన్న 128 చ.గ. లేదా 107.02 చ.మీ. యొక్క విస్తీర్ణంలో నిర్మించబడిన ఒక R.C.C. [illegible] సరిహద్దులు ఈ విధంగా: [illegible] దక్షిణం: ప్లాట్ నం.93లో [illegible] పడమర: 26 అ.వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నం.92. |

ప్రదేశం:- విజయవాడ, తేదీ:- 30.06.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



UNION PUBLIC SERVICE COMMISSION

PROGRAMME OF EXAMINATIONS/RECRUITMENT TESTS (RTs) -2026

| Sl. No. | Name of Examination | Date of Notification | Last Date for receipt of Applications | Date of commencement of Exam | Duration of Exam |
|---|---|---|---|---|---|
| 1. | **Reserved for UPSC RT/ Examination** | | | **10.01.2026 (Saturday)** | **2 Days** |
| 2. | **Reserved for UPSC Examination** | | | **17.01.2026 (Saturday)** | **2 Days** |
| 3. | Combined Geo-Scientist (Preliminary) Examination, 2026 | 03.09.2025 | 23.09.2025 | 08.02.2026 (Sunday) | 1 DAY |
| 4. | Engineering Services (Preliminary) Examination, 2026 | 17.09.2025 | 07.10.2025 | 08.02.2026 (Sunday) | 1 DAY |
| 5. | CBI (DSP) LDCE | 24.12.2025 | 13.01.2026 | 28.02.2026 (Saturday) | 2 DAY |
| 6. | CISF AC(EXE) LDCE-2026 | 03.12.2025 | 23.12.2025 | 08.03.2026 (Sunday) | 1 DAY |
| 7. | N.D.A. & N.A. Examination (I), 2026 | 10.12.2025 | 30.12.2025 | 12.04.2026 (Sunday) | 1 DAY |
| 8. | C.D.S. Examination (I), 2026 | | | | |
| 9. | Civil Services (Preliminary) Examination, 2026 | 14.01.2026 | 03.02.2026 | 24.05.2026 (Sunday) | 1 DAY |
| 10. | Indian Forest Service (Preliminary) Examination, 2026 through CS(P) Examination 2026 | | | | |
| 11. | **Reserved for UPSC RT/ Examination** | | | **06.06.2026 (Saturday)** | **2 DAYS** |
| 12. | I.E.S./I.S.S. Examination, 2026 | 11.02.2026 | 03.03.2026 | 19.06.2026 (Friday) | 3 DAYS |
| 13. | Combined Geo-Scientist (Main) Examination, 2026 | | | 20.06.2026 (Saturday) | 2 DAYS |
| 14. | Engineering Services (Main) Examination, 2026 | | | 21.06.2026 (Sunday) | 1 DAY |
| 15. | **Reserved for UPSC RT/ Examination** | | | **04.07.2026 (Saturday)** | **2 DAYS** |
| 16. | Central Armed Police Forces (ACs) Examination, 2026 | 18.02.2026 | 10.03.2026 | 19.07.2026 (Sunday) | 1 DAY |
| 17. | Combined Medical Services Examination, 2026 | 11.03.2026 | 31.03.2026 | 02.08.2026 (Sunday) | 1 DAY |
| 18. | **Reserved for UPSC Examination** | | | **08.08.2026 (Saturday)** | **2 DAYS** |
| 19. | Civil Services (Main) Examination, 2026 | | | 21.08.2026 (Friday) | 5 DAYS |
| 20. | N.D.A. & N.A. Examination (II), 2026 | 20.05.2026 | 09.06.2026 | 13.09.2026 (Sunday) | 1 DAY |
| 21. | C.D.S. Examination (II), 2026 | | | | |
| 22. | **Reserved for UPSC RT/ Examination** | | | **26.09.2026 (Saturday)** | **2 DAYS** |
| 23. | **Reserved for UPSC RT/ Examination** | | | **10.10.2026 (Saturday)** | **2 DAYS** |
| 24. | **Reserved for UPSC RT/ Examination** | | | **31.10.2026 (Saturday)** | **2 DAYS** |
| 25. | Indian Forest Service (Main) Examination, 2026 | | | 22.11.2026 (Sunday) | 7 DAYS |
| 26. | S.O./Steno (GD-B/GD-I) LDCE | 16.09.2026 | 06.10.2026 | 12.12.2026 (Saturday) | 2 DAYS |
| 27. | **Reserved for UPSC RT/ Examination** | | | **19.12.2026 (Saturday)** | **2 DAYS** |

**Note: The dates of notification, commencement and duration of Examinations/ RTs are liable to alteration, if the circumstances so warrant.**

CBC-55101/14/0002/2526




# తీవ్ర ఉత్కంఠ మధ్య వన్ బ్యూటిఫుల్ బిల్లుకు సెనేట్ ఆమోదం

**వాషింగ్టన్, జూన్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పాలకవర్గం తీసుకువచ్చిన బిల్లుపై సెనేట్‌లో ఆమోదం పొందింది. పన్ను విరామంతో పాటు, ప్రభుత్వ వ్యయంలో కోతలు అక్రమ వలసదారులను వెనక్కిపంపే కార్యక్రమాలకు నిధులను కేటాయిం చేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రవేశపెట్టిన'వన్ బ్యూటిఫుల్ బిల్'కు భారీ ఉత్కంఠ నడుమ అర్ధరాత్రి సెనేట్ ఆమోదించింది. వాదనల అనంతరం ఉపాధ్యక్షుడు జెడివాన్స్ సమక్షంలో బిలులకు 51-49తేడాతో సెనేట్ ఆమోదం తెలిపింది. ఉత్కంఠ తీవ్రస్థాయిలో ఉండటంతో ఓటింగ్ 3 గంటలపాటు నిలిచిపోయింది. ఇద్దరు రిపబ్లికన్లు బిల్లుకు వ్యతిరేకంగా ఓటువేసారు. బిల్లులోని మెడికల్ ఎయిడ్‌ను, ఆహార కూపన్లను తగ్గించేప్రతిపాదనలు, 3.8 ట్రిలియన్ డాలర్ల పన్ను విరామాన్ని పలువురు రిపబ్లికన్లు వ్యతిరేకించారు. బిల్లుపై ఓటింగ్ సమయంలో ట్రంప్ వర్జీనియాలోని గోల్ఫ్ కోర్స్ గెస్ట్‌హౌస్‌లోనేగడిపారు. బిల్లు వ్యతిరేకించినవారిలో నార్త్ కరోలినా సెనేటర్ థామ్ టిల్లిస్‌కూడా ఉన్నారు. తన రాష్ట్రంలో మెడికల్ ఎయిడ్‌కోతలవల్లనష్టం కలుగుతుం దన్నారు. బిల్లును మరోసెనేటర్ కెంటకీకి చెందిన రాండ్‌పాల్ వ్యతిరేకించారు. 940 పేజీల ఈ బ్యూటిఫుల్ బిల్లును ముందురోజు రాత్రే సెనేటర్లకు అందించారు. సెనేట్ ఆమోదం పొందడంతో ఈబిల్లు ప్రతినిధుల సభకు వెళుతుంది. అక్కడ ఆమోదం పొందాకఅధ్యక్షుడు ట్రంప్ వద్దకు చేరుతుంది. ఈ బిల్లును ముందునుంచి వ్యతిరేకిస్తున్న ఎలాన్ మస్క్ మరోసారి తీవ్రంగా విమర్శించారు. తాజా బిల్లు అమెరికాలో లక్షలమంది ఉద్యోగాలను నాశనంచేస్తుందని, దేశానికి తీవ్రనష్టం కలిగిస్తుందన్నారు. పాతపరిశ్రమలకు చేయూతనిచ్చినా కొత్తసంస్థలను దారుణంగా దెబ్బతీస్తుందని, రిపబ్లికన్‌పార్టీకి రాజకీయ ఆత్మహత్య అని మస్క్ తన సోషల్‌మీడియా పోస్టులతో ధ్వజమెత్తారు.

# భారీ వర్షాలకు కుప్పకూలిన భవనం

## హిమాచల్‌ప్రదేశ్‌లో పది జిల్లాలకు వరద హెచ్చరికలు

**సిమ్లా, జూన్ 30:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈవర్షాలకు హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో ఐదంతస్తుల భవంతి కుప్పకూలిపోయింది. అయితే, భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో అందులోని నివాసితులను ముందుగానే ఖాళీ చేయించినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాణనష్టం తప్పింది. భవనం పేకమేడలా కుప్పకూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని 10 జిల్లాలకు భారత వాతా వరణ శాఖ వరద హెచ్చరికలు అంటే రెడ్ అలర్ట్ జారీ చేసింది. బిలాస్‌పూర్, సోలన్, సిమ్లా, సిర్మౌర్, హమీర్‌పూర్, మండి, కాంగ్రా జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. 'కులు, ఉనా, చంబా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది' అని తెలిపింది.

# ద.మ.రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్‌కు ఘనంగా వీడ్కోలు

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 30, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ తన పదవీ విరమణ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే అనేక గొప్ప విజయాలు సాధించడానికి వీలు కల్పించిన అధికారుల అవిశ్రాంత కృషి, విధి పట్ల అంకిత భావానికి బృందాన్ని ప్రశంసించారు. అరుణ 'కుమార్‌జైన్ పదవీ విరమణచేసిన సందర్భంగా ఆయనకు దక్షిణ మధ్య రైల్వే బృందం హృదయపూర్వక వీడ్కోలు పలికింది. దక్షిణ మధ్య రైల్వేలో ఎక్కువ కాలం పనిచేసిన జనరల్ మేనేజర్‌గా ఆయన గుర్తింపు పొందారు. ఆయన చురుకైన నాయ కత్వం, మార్గదర్శక త్వంలో, దక్షిణ మధ్య రైల్వే అపూర్వమైన వృద్ధి సాదించిందిని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం అరుణ్‌కుమార్‌జైన్‌కు సికిందరాబాద్‌లోని రైల్ నిలయంలో జీఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి ఆయనను జ్ఞాపిక, శాలువా, పూల దండలతో సత్కరించారు.

దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌జె. వినయన్, ఇతర సీనియర్ అధికారులు తమ అనుభవాన్ని పంచు కున్నారు. అంతకు ముందు తెల్లవారు జామున, దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్) హైదరాబాద్ లోని మోలాలీలోని ఆర్.పి.ఎఫ్ శిక్షణ కేంద్రంలో జనరల్



వీడ్కోలు సందర్భంగా గౌరవ వందనం స్వీకరిస్తున్న అరుణ్‌కుమార్‌జైన్

మేనేజర్ విలువైన మద్దతు, డైనమిక్ నాయకత్వం, మార్గదర్శక త్వానికి గౌరవం మరియు కృతజ్ఞతా చిహ్నంగా ప్రత్యేక ఉత్సవ వీడ్కోలు పరేడ్‌ను నిర్వహించారు. సికిందరాబాద్, హైదరాబాద్ డివిజన్ల ప్రధాన విభాగాధిపతులు, డివిజనల్ రైల్వే మేనేజర్లు, ఇతర సీనియర్ అధికారులు, జోన్ వ్యాప్తంగా ఉన్న ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జనరల్ మేనేజర్ అరోమాసింగ్ ఠాకూర్ మాట్లాడుతూ దార్శనిక నాయకత్వం, కరుణా స్వభావాన్ని, ఆర్.పి.ఎఫ్‌కు అవిశ్రాంత మద్దతును ప్రశంసించారు. తన వీడ్కోలు ప్రసంగంలో అరుణ్‌కుమార్‌జైన్ ప్రయాణీకులను రక్షించడంలో, జాతీయ భద్రతను కాపాడడంలో ఆర్.పి.ఎఫ్ అసాధారణమైన పనితీరుపై ప్రశంసలు వ్యక్తం చేశారు. పోలీసింగ్ విధులతో పాటు, ఆపదలో ఉన్న పిల్లలను రక్షించడంలో ఆర్.పి.ఎఫ్ యొక్క మానవీయ దృక్పథాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. మోలాలీలోని ఆర్‌పిఎఫ్ శిక్షణా కేంద్రం సైబర్ నేరాల దర్యాప్తు కేంద్రంగా గుర్తింపు పొందడం పట్ల అరుణ్ కుమార్ జైన్ గర్వాన్ని వ్యక్తం చేశారు. గౌరవం, కృతజ్ఞతతో వీడ్కోలు పలికేందుకు సికిందరాబాద్‌లోని రైల్ నిలయంలో అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

వార్త

జీవితంలో సంతృప్తిపడడం నేర్చుకున్న వ్యక్తి ఎప్పుడూ ఆనందంగానే ఉంటాడు.

-జార్జ్ ఇలియట్

# తొక్కిసలాటలు తప్పవా?

తొక్కిసలాటల దుస్సంఘటనల పరంపరలో మరో ఉదంతం చేరింది. ఈసారి పూరీ జగన్నాథస్వామి ఆలయం ఆ వరుసలోకి వచ్చింది. జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట జరిగి ముగ్గురు భక్తులు మరణించగా 50 మందికిపైగా భక్తులు గాయపడ్డారు. ఇలాంటివి ప్రభుత్వ అసమర్థత, దేవాలయ యాజమాన్య నిర్లక్ష్యం వలన చోటు చేసుకున్నాయని భావించడం సహజం. విశేషమేమిటంటే అంత పెద్ద రథయాత్రలోనూ ప్రాణనష్టం అదీ లేకుంటే బాగుండేది. జగన్నాథ రథచక్రాలొస్తున్నానగానే జగన్నాథుడు మనల్ని రక్షించేందుకు వస్తున్నాడు భక్తులంతా కదలిరండని ఓ అర్థం స్ఫురిస్తే అంతటి భక్తజన సందోహంతో జగన్నాథ రథ చక్రాలు వడివడిగా లాగబడ్తున్నాయి.కనుక జాగ్రత్తగా ఉండండని హెచ్చరికగా కూడా భావించవచ్చు. ఈ రెండూ నిజమే. ఎందుకంటే పూరీ జగన్నాథ స్వామి రథానికి 16 చక్రాలుంటాయి. తాళధ్వజానికి 14 చక్రాలు, సుభద్ర రథానికి 12చక్రాలుంటాయి. ఆ రథయాత్రలో భక్త శిఖామణులు ఆధ్యాత్మిక తన్మయత్వంతో ఏ చక్రం కింద పడతారోనని అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అయినా జనం ఊహించనంత మంది వచ్చినప్పుడువారిని నియంత్రించడం సాధ్యం కానప్పుడు ఇలాంటి దుర్ఘటనలే చూడాల్సి వస్తుంది. తొక్కిసలాట దుర్ఘటనలు పునరావృతం కాకూడదని ఎప్పటికప్పుడు తగుజాగ్రత్తలు తీసుకుంటున్నా మళ్లీ మళ్లీ జరగడం యాదృచ్ఛికమే అయినా వాంఛనీయం కాదు.భద్రతా నిర్లక్ష్యం క్షమించరానిదని ముఖ్యమంత్రి మాంఝి బాధ్యులపై కఠినచర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. తొక్కిసలాట దురదృష్టకరమని పూరీ రాజు గజపతి మహారాజ దివ్యసింగ్ దేవ్ విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భాలలో ముందుజాగ్రత్త చర్యగా అంబులెన్స్‌లు కూడా అందుబాటులో ఉంచకపోవడంతో ప్రణాళికలో లోపమని భక్తులు ఆందోళన చెందుతున్నారు. తొక్కిసలాట జరిగినా జరుగకపోయినా జాగ్రత్తలు తీసుకోవడం కూడా ప్రణాళికలో భాగమే. అలాంటి సంప్రదాయ జాగ్రత్తలు పాటించడంలో ప్రభుత్వం వైఫల్యమైంది. సమయానికి రథాలకు బయలుదేరకపోవడం వల్లనే భక్తుల సంఖ్య బాగా పెరిగిపోయి ఈ ప్రమాదానికి కారణమయ్యిందని విపక్షాలు, కొందరు భక్తులు కూడా దేవాలయ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఇదంతా భయంకర గందరగోళంగా మారిందని, దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బిజెపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ విమర్శించారు. ఏమైతేనేం గుండిచా ఆలయానికి నిర్ణీత సమయానికే రథాలు చేరుకున్నాయని బిజెపి సరిపెట్టుకుంటోంది. ఎవరెలా విశ్లేషించినా,సమయాసమయ నిర్ణయంలోనూ, రథయాత్రలో సమయాలు పాటించడంలోనూ ఎక్కడో అంతుపట్టని మానవ నిర్ణయలోపం జరిగిందని అనుమానం రాకమానదు. ఇవన్నీ ఇలా ఉండగా రథయాత్ర నిర్వహణలో తప్పిదాలు గతంలోనూ జరిగాయని ప్రభుత్వ పెద్దలు సర్దిచెబుతున్నారు. 1977 నుంచి రథాలు ఏటా రెండో రోజునగుడించా ఆలయానికి చేరుకుంటాని ఒడిశా న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ వివరిస్తున్నారు. సరైన ముహూర్తసమయానికి బయలుదేరి ఎలాంటి తొక్కిసలాటలు జరుగకుండా భక్తజన సందోహంతో గుడించా ఆలయానికి ఎప్పుడు చేరినా దాని ఉత్సవం విజయవంతంగా జరిగిందనే చెప్పుకోవాలి. అంతే తప్పగందరగోళం మధ్య భక్తులలో అలజడి ఏర్పడి సమయానికి గుడించా ఆలయానికి చేరడం అందులోనూ తొక్కిసలాటల జరిగి ముగ్గురు మృతి, వందమందికిపైగా క్షతగాత్రులు అయ్యారనగానే 'ఎక్కడో తేడా జరిగిందన్న విషయం' తేటతెల్లమే. 1993లో గురుగళ జ్ఞాపకాయణ (నాగార్జున పూజ) సందర్భంలో ఆరుగురు, 2006 నవంబరు 4న శ్రీవారి మంగళహారతి సమయంలో జగమోహన్‌లో తూటపై తొక్కిసలాట జరిగి ముగ్గురు మరణించారు. 2008 జులై 4,5 తేదీలలో రథయాత్ర తొక్కిసలాటలో ఆరుగురు, 2008 సెప్టెంబరు 30న దేవాలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో నలుగురు, 2010 జులై 19 రథయాత్ర తొక్కిసలాటలో బలభద్ర రథం పక్కన భక్తులు ఎక్కువగా పోగవడం వల్ల జరిగిన రద్దీలో ఇద్దరు ప్రాణం కోల్పోయారు. 2015లోనూ రథయాత్ర తొక్కిసలాటలో ఇద్దరు, 2023లో నవంబరు 10న గుడిలో ఏడడుగుల ద్వారం సప్తాహచ వద్ద రద్దీతో 30 మంది క్షతగాత్రులయ్యారు. తాజాగా రథయాత్రలో రద్దీని నియంత్రించలేక జరిగిన వైఫల్యంతో సరైన ప్రణాళిక లేకపోవడమేనని చెప్పుకోవాలి. ప్రమాదాలు జరగడమూ మామూలే, కష్టనష్టాలూ మామూలే అయినా గుణపాఠాలు నేర్వకపోవడమూ అతి సాధారణంగా మారినపరిస్థితిని హర్షించలేము. ఆదివారం తెల్లవారుఝామున 4.20 గంటలకు తొక్కిసలాట జరిగింది. దేవతామూర్తులను ప్రత్యక్షంగా చూడాలని రథాల దర్శనానికి వేచి ఉన్నభక్తులు రథాలపై సేవాయత్‌లు 'పహుదా' తెర తొలగించిన వెంటనే ఒక్కసారిగా భక్తులు ముందుకు కదలడంతో తోపులాట మొదలైంది. ఆ రోజు సాయంత్రం జరిగే పోహండి వేడుకకోసం తెచ్చినచారమాలల (కలప)తో ఉన్నలారీలు అడ్డుగా ఉండటంతో తోపులాట ఎక్కువైంది. దాంతో నియంత్రణ చాలా కష్టమైంది. అక్కడ కలప లారీలు ఉండకపోతే ఎట్లుండేదో? ఇలాంటి సమయాల్లో భక్తుల మార్గానికి మధ్యలో కలప లారీలను ఉంచకుండా చూస్తే ఇంత తొక్కిసలాట తప్పేదని జరిగే పరిస్థితి ఉండేదికాదు. ఏమయితే ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి జగన్నాథ భక్తులను క్షమాపణలు కోరి విషాదాంతానికి ముగింపు పలికారు.

మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తము, సింహబలము వాటంతట అవే సమకూరుతాయి.



థామస్ ఫుల్లర్

అధికారంలో ఉన్న వారికి చదవడానికి తీరిక ఉండదు. అయితే చదవడానికి తీరిక లేనివారు అధికారానికి అనర్హులు.



ఆస్కార్‌వైల్డ్

# పాక్, చైనాతో వ్యవహరించడం ఎలా?

**శ్రీలంక, నేపాల్ దేశాలను కూడా ఆర్థిక సహాయం పేరుతో భారత్‌కు వ్యతిరేకంగాచైనా రంగంలోకి దింపాలని చూస్తున్నది కానీ, ఆ రెండు దేశాలు ప్రస్తుతానికి పూర్తిగా పాకిస్థాన్, చైనాల వైపు మొగ్గటం లేదు. ఏదిఏమైనా భారత్ నిరంతరం ఈ దేశాలతో అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత్ టెర్రరిజంను అణచి వేసేందుకు దక్షిణ ఆసియా దేశాల సహాయ సహకారాలను అభ్యర్థిస్తున్నది. అలాంటి నేపథ్యంలో చైనా, పాకిస్థాన్‌ల చర్యలు అడ్డుకట్టలుగా మారొచ్చు. భారతదేశం వెనక్కి తగ్గకుండా ఆదేశాలతో సత్సంబంధాలు కొనసాగించకతప్పదు. భారత్ బలాన్ని తప్పుగా అంచనా వేసి ఏ దేశం పాకిస్థాన్‌కూ, చైనాకూ తోడ్పడి టెర్రరిజం లాంటి సమస్యలు సృష్టిస్తే తగు రీతిలో భారత్ ఆపరేషన్ సిందూర్‌లా తిరుగులేని జవాబు ఖాయం. ఆర్థిక, మిలటరీ రాజకీయ సమస్యలు ఎదుర్కోకతప్పదు అని ఆదేశాలకు సంకేతాలు అందుతే అటువైపు మొగ్గుచూపకపోవచ్చు.**



రావులపాటి సీతారాంరావు

భారత్, పాకిస్థాన్‌తో సంఘర్షణలో కానీ, రాజ్యాంగేతర టెర్రరిజంతో పోరాటం అప్పుడుకానీ పక్కలో బెల్లంలా చైనా వ్యవహరిస్తూనే ఉంది. 1962 యుద్ధం తర్వాత చైనా పాకిస్థాన్‌ను నిజమైన మిత్రుడిగా మల్చుకుంది. చైనా అవసరాల కోసం పాకిస్థాన్ నమ్మకమైన స్నేహితుడిగా, భారత్ మీద ఉన్న ద్వేషం వల్ల అనాదిగా వస్తున్న శత్రుభావాల వల్ల సిద్ధంగా ఉండటం జగమెరిగిన సత్యమే. దీనివల్ల పాకిస్థాన్‌కు ఆర్థికంగా చైనా చేయూత, ఆయుధ సామాగ్రి అందచేత సత్వరంగా ఏర్పడిన లాభాలు! ఆపరేషన్ సిందూర్ తర్వాత ఎవరు నమ్మటానికి సిద్ధంగా ఉన్నా లేకపోయినా, పాక్ మరింత బలహీనపడింది. ఆ మాత్రం భారత్‌తో నిలవగలిగిందంటే చైనా అరమరికలు లేని ఆయుధ సహాయంతో పాటు అమెరికా అందించిన మాటసాయం వల్లనే. ప్రస్తుత యుద్ధ వాతావరణంలో పశ్చిమాసియా దేశాలు దినమొక గండంగా కాలం గడుపుతున్నాయి. గతకాలంలో యుద్ధంవస్తే మిత్ర దేశాలు, శత్రుదేశాలూ ఉండేవి. ఈ ఆధునిక సాంకేతిక యుగంలో శాశ్వతంగా ఎవర్నీ మిత్రులుగా ఉంచుకోవాల్సిన అవసరం కానీ, శత్రువులుగా దూరంగా పెట్టటం కానీ అవసరం లేదని, ఇప్పటి రాజకీయ నిపుణులూ, అధినేతలూ కొత్త యుద్ధశాస్త్రాలు చెలామణిలోకి తెచ్చారు. రష్యా, అమెరికాతో స్నేహం నటిస్తూనే ఉక్రెయిన్ ఖనిజ సంపదను దోచుకోటానికి, కాసేపు యుద్ధ విరమణ, మరికాసేపు యుద్ధంలో విజృంభణ పాటిస్తూ ఉక్రెయిన్ లాంటి చిన్నదేశాలను చికాకులపాలు చేస్తున్నది. అమెరికాను నమ్మటం కష్టమైనా, ఇష్టంలేని నమ్మకాన్ని ఉక్రెయిన్ స్వీయరక్షణ కోసం ప్రదర్శించక తప్పటం లేదు. ఖనిజసంపద తాకట్టుపెట్టయినా, ఖరీదైన శాంతిని కొనటానికి సిద్ధంగానే ఉండక తప్పటం లేదు. కొన్ని కొత్త ఎలయన్సులు తెరమీదికి వస్తున్నాయి. చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు చైనాలోని కుమ్మింగ్‌లో కలిసాయి. చైనా, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌లు కూడా అటు తర్వాత కొద్ది కాలానికే (మే నెలలో) చైనా, పాకిస్థాన్ కారిడార్‌ను పొడిగించే పేరుతో సహకారం మరింతగా పెంపొందించుకోవటానికి కలవటం భారత్ దేశమే కాదు పశ్చిమాసియా దేశాలు కూడా గమనించి ఉండవచ్చు. ఇండియాతో యుద్ధం తర్వాత పాకిస్థాన్ నిర్వీర్య పరిస్థితితోపాటు, అఫ్ఘానిస్థాన్ భారత్‌కు దగ్గరవుతుందేమోనన్న దుగ్ధతో చైనా ఈ సమావేశాలను ఏర్పాటు చేసిందన్న విషయం అందరికీ తెలిసిందే!

చైనాకు రెండు ఆలోచనలు నిరంతరం వెంటాడుతూనే ఉంటాయి. ఒకటి పాకిస్థాన్ బలహీనపడకూడదు. పాకిస్థాన్ మీద ప్రేమవల్లో స్నేహభావంతోనో కానేకాదు. చైనా, తన దౌత్యావసరంలో ఒక భాగంగా ఇండియాను బలపడనివ్వకూడదు. అందుకే పాకిస్థాన్‌ను బలంగా ఉంచాల్సిన అగత్యం తనకు ఉందని చైనా నమ్మిన ఆలోచన. రెండవది జనాభా విషయంలో మొదటిస్థానానికి ఎగబాకింది. చైనాకు తెలుసు మానవ వనరులు దేశానికి ముఖ్యమని. భారత్ ఏ విషయంలోనూ తనను అధిగమించటం చైనాకు ఇష్టం ఉండదు. అమెరికా, రష్యాలు క్రమంగా బలహీనపడుతున్నాయి. చైనా, భారత్‌లు బలాన్ని పుంజుకుంటున్నాయి. ఇప్పటివరకూ చైనా అన్ని విషయాల్లో ఒక్క జనాభా విషయంలో తప్ప భారత్‌కు ముందుగానే ఉంది. పాకిస్థాన్ ఈ రోజున పూర్తిగా చైనా మీదనే ఆధారపడి ఉంది. దాదాపు 80 శాతం పాకిస్థాన్ ఆయుధాలు చైనా నుంచి వచ్చినవే. 2024 చివరి వరకూ దాదాపు 29 బిలియన్ డాలర్ల అప్పు చైనా ఇచ్చిందే. అంతేకాదు యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్‌లో కానీ, ఇతర అంతర్జాతీయ వేదికలపైనా పాకిస్థాన్‌ను ఉగ్రవాదం విషయంలో నిర్మొహమాటంగా సమర్థించేది చైనాయే! భారత్‌కు అఫ్ఘానిస్థాన్ దగ్గర కానివ్వకూడదని, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లను తన ప్రక్కన ఉంచుకొని భారత్‌ను అంతర్జాతీయ ప్రముఖస్థానానికి రానివ్వకుండా సరిహద్దు సమస్యలతోనో, ఉగ్రవాదుల చర్యలతోనో ఎంగేజ్ చేయటమే చైనా లక్ష్యంగా కనపడుతున్నది. ఇతర అగ్రదేశాలు కూడా భారత్ ఎదుగుదలను సహించలేని పరిస్థితికి వచ్చాయి. ఇరాన్, ఇరాక్, టర్కీ లాంటి ఇస్లామ్ దేశాలు ఇజ్రాయిల్‌తో సతమతమవుతున్నాయి. రష్యా ఒకప్పుడు, సిద్ధాంతాలు ఏవైనప్పటికిని,పశ్చిమాసియా దేశాల విషయంలో స్పష్టమైన అవగాహనతో సానుకూల దృక్పథంలో వ్యవహరించేది. యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ విచ్ఛిన్నమైన తర్వాత రష్యన్ ఫెడరేషన్‌గా బలహీనపడి పూర్వవైభవాన్ని కోల్పోయింది. రష్యాగా ప్రస్తుతం ఒక దేశంగా వెలిసింది. అమెరికాను కానీ, మరే ఇతర పెద్ద దేశాన్ని కానీ ఆర్థికంగా మిలటరీపరంగా సమాన స్థాయి హోదా ప్రదర్శించే అవకాశం కోల్పోవటంతో నిర్మాణాత్మకంగా, నిర్ణయపరంగా బలహీనపడింది. అందుచేత చైనా, పహెల్గాం ఘటనలో భారతదేశాన్నే తప్పుపట్టింది. భారత్‌కు గట్టి సపోర్ట్ సెక్యూరిటీ కౌన్సిల్ కానీ, మరే ఇతర అంతర్జాతీయ వేదికల్లో కానీ లభించటం దుర్లభంగా మారింది.



బాలెన్స్ ఆఫ్ పవర్ ఒకవిధంగా ఊగిసలాడుతున్నది.భారత్ ఈ రెండు దశాబ్దాల నుంచి అనేకరంగాల్లో స్వయం కృషితో అభివృద్ధి సాధించటంతో ఎవరి సహారం లేకుండానే సంకట పరిస్థితులను విజయవంతంగా ఎదుర్కోగల్గుతున్నది. భారతదేశం బలంగా ఈమధ్య పోరాటాలు చేసి బలమైన దేశంగా నిరూపించుకోవటం పాకిస్థాన్‌కూ, చైనాకు మింగుపడటం లేదు. పాకిస్థాన్ వెనుక ఉండి చేయించిన ఉగ్రవాదచర్యలు, యురిలో (2016) పూల్వామాలో (2019) పహెల్గాం ఘటన తర్వాత ఆపరేషన్ సిందూర్‌తోసహా భారతదేశం సమర్థవంతంగా తిప్పికొట్టిన తీరు చైనానే ఇరుకులో పడేసింది. పాకిస్థాన్ ప్రతిసారీ కాశ్మీర్ సమస్యను లేవనెత్తటం ఆపు చేయడానికి కాశ్మీర్ కాదు సమస్య (పి.ఒకె)పాకిస్థాన్ ఆక్యుపైడ్ కాశ్మీరు సమస్య! దానిని మేము పరిష్కరించుకోవాల్సిన తప్పని పరిస్థితులు ఉన్నాయి. అంతేకాక ఇండస్ వాటర్ ట్రీటీని కూడా ఉగ్రవాద చర్యల వల్ల సస్పెండ్ చేస్తున్నాం అని చెప్పటంతో పాకిస్థాన్ నిర్వీర్యమైపోయింది. అమెరికాను బతిమిలాడుకోవటంతో పాకిస్థాన్ వైపు మొగ్గినట్లు ఒక ప్రకటన ట్రంప్ ఇచ్చాడు కానీ ఎంతవరకు ట్రంప్ ఒకే మాట మీద స్థిరంగా ఉండగలడో ఎవరూ చెప్పలేని పరిస్థితి. అందుకే చైనా రంగంలోకి దిగి ఏదోవిధంగా బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లు పాకిస్థాన్‌ను బలపరచడానికి చైనా ఈ దేశాలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. శ్రీలంక, నేపాల్ దేశాలను కూడా ఆర్థిక సహాయం పేరుతో భారత్‌కు వ్యతిరేకంగాచైనా రంగంలోకి దింపాలని చూస్తున్నది కానీ, ఆ రెండు దేశాలు ప్రస్తుతానికి పూర్తిగా పాకిస్థాన్, చైనాలవైపు మొగ్గటం లేదు. ఏదిఏమైనా భారత్ నిరంతరం ఈ దేశాలతో అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత్ టెర్రరిజంను అణచి వేసేందుకు దక్షిణ ఆసియా దేశాల సహాయ సహకారాలను అభ్యర్థిస్తున్నది. అలాంటి నేపథ్యంలో చైనా, పాకిస్థాన్‌ల చర్యలు అడ్డుకట్టలుగా మారొచ్చు. భారతదేశం వెనక్కి తగ్గకుండా ఆదేశాలతో సత్సంబంధాలు కొనసాగించకతప్పదు. భారత్ బలాన్ని తప్పుగా అంచనా వేసి ఏ దేశం పాకిస్థాన్‌కూ, చైనాకూ తోడ్పడి టెర్రరిజం లాంటి సమస్యలు సృష్టిస్తే తగు రీతిలో భారత్ ఆపరేషన్ సిందూర్‌లా తిరుగులేని జవాబు ఖాయం. ఆర్థిక, మిలటరీ రాజకీయ సమస్యలు ఎదుర్కోకతప్పదు అని ఆదేశాలకు సంకేతాలు అందుతే అటువైపు మొగ్గుచూపకపోవచ్చు. •

# రైతు సౌభాగ్యమే దేశాభివృద్ధికి మూలం

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రతి సంవత్సరం జూలై 1న నిర్వహించే ప్రపంచ వ్యవసాయ దినోత్సవం, మానవ జాతి జీవనాధారమైన వ్యవసాయ రంగ ప్రాముఖ్యతను గుర్తుచేసే సందర్భం. ఈ రోజు అన్నదాతల కృషిని గౌరవించడం, వ్యవసాయ రంగానికి అంకితభావంతో పని చేసే ప్రతి ఒక్కరికి అభినందన తెలిపే ఉదాత్త సందేశాన్ని ప్రసారం చేస్తుంది. ఇది కేవలం ఒక దినోత్సవం మాత్రమే కాదు భవిష్యత్తు ఆహారభద్రతకు, పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి, సమాజ సమతుల్యతకు మూలమైన వ్యవసాయాన్ని మనస్ఫూర్తిగా ఆలోచించే రోజు. వ్యవసాయం కేవలం పంటలు పండించడం అనే అర్థానికి మాత్రమే పరిమితమయ్యే రంగం కాదు. ఇది ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, కోట్లాది మందికి ఉపాధిమార్గం, సమాజ సంస్కృతికి ప్రాణనాడి, పర్యావరణ సమతుల్యతకు నిర్ధారక శక్తి. గ్రామీణ జీవితానికి పునాది వేసే వ్యవసాయం మన సంస్కృతి, ఆచారాలతో సైతం జతపడి ఉంది.పండుగలు, పంటల కట్టుబాట్లు, వర్షాకాలపు వేడుకలు అన్నీవ్యవసాయ దశల ఆధారంగా రూపుదిద్దుకున్నవే. వ్యవసాయ రంగం ప్రపంచ జనాభాలోదాదాపు 26శాతం మంది ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండు బిలియన్ మందికి పైగా ప్రజలు నేరుగా వ్యవసాయ సంబంధిత రంగాల్లో పనిచేస్తున్నారు. భారతదేశంలోనే సుమారు 54 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2023-24 గణాంకాల ప్రకారంభారత దేశంలో వ్యవసాయ రంగం జాతీయ స్థూల ఉత్పత్తిలో సుమారు 18.3 శాతం వాటా కలిగిఉంది. ఈరంగంద్వారా ముడిసరుకులు, ఆహారం, జాతికి జీవనాధారం లభించడమే కాకుండా, పలు పరిశ్రమలకు మౌలిక మద్దతు లభిస్తోంది. ఉదాహరణకు, పత్తి, చెరకు, నూనె గింజలు, ధాన్యాలు వంటి పంటల ద్వారా వస్త్ర, చక్కెర, నూనె పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో వాతావరణ మార్పులు కీలకంగా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పంటల దిగుబడిపై దుష్ప్రభావం పడుతోంది. ఐపీసీసీ నివేదికల ప్రకారం 2050 నాటికి వర్షాధారిత సాగు ప్రాంతాలలో 10-25 శాతం దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. భారత దేశంలో తూర్పు రాష్ట్రాల నుంచి పశ్చిమ ప్రాంతాల దాకా వాతావరణ అస్థిరతలు రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. నీటి కొరత, భూసార హీనత, వ్యవసాయ రుణ భారం, మార్కెటింగ్ లో అసమతుల్యత, మధ్యవర్తుల వలయంలో రైతు ఆదాయం తగ్గిపోవడం వంటి అంశాలు రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇంకా, భారత దేశంలో రైతు ఆదాయం నామమాత్రంగా పెరుగుతోంది. 2017 నుండి 2023 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా రైతుల సగటు నెలవారీ ఆదాయం రూ. 8,000-10,000 మధ్యగానే ఉందని ఎన్‌ఎస్‌ఎస్‌ఓ నివేదికలు సూచిస్తున్నాయి. ఈ ఆదాయంతో కుటుంబ ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు మిళితం చేస్తే వ్యవసాయాన్ని కొనసాగించటం చాలా కష్టమైనదిగా మారింది. ఫలితంగా యువత వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉద్యోగాల కోసం వలస బాట పడుతున్నారు.ప్రపంచ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తు ఆహార అవసరాలను తీర్చాలంటే వ్యవసాయ రంగం సామర్థ్యాన్ని గణనీయంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగానికి ఆధునికతను చేర్చడం అత్యవసరమవుతోంది. స్మార్ట్ ఫార్మింగ్, డ్రోన్ సాంకేతికత, భూసార పరీక్షా పద్ధతులు, మైక్రో ఇరిగేషన్ పద్ధతులు, డిజిటల్ మార్కెట్ ప్లాట్‌ఫామ్‌లు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (నీశిప్పీ) వంటి ఆధునిక విధానాల ద్వారా వ్యవసాయాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దవచ్చు. •

# ప్రజావాక్కు



## పునరావృతం కాకుండా చూడాలి

**కోల్కతాలోని** ప్రముఖ లాకళాశాలలో ఓ విద్యార్థినిపై జరిగిన అత్యంత పాశవికమైన అత్యాచార ఘటన సమాజంలోనిసురక్షితతపై తీవ్రమైనప్రశ్నలు రేపుతోంది. న్యాయాన్ని అధ్యయనం చేసే స్థలంలోనే ఇలా ఘోరమైన నేరం చోటుచేసుకోవడం భారత దేశం మొత్తం తలవంచుకునే విషాదకరమైన పరిణామం.ఇదికేవలం ఒకవ్యక్తిపై జరిగిన నేరం మాత్రమేకాదు, ఇది మనవిద్యాసంస్థల విశ్వాసంపై జరిగినదాడి.ఈఘటనపై పూర్తిగా స్వతంత్రంగా, వేగంగా విచారణ జరగాలి. నిందితులకు న్యాయపరంగా అత్యంత కఠినమైన శిక్షలు విధించాలి. విచారణపై న్యాయస్థానం లేదా మహిళా కమిషన్ పర్యవేక్షణ ఉండాలి. ఇలాంటి ఘటనల పునరావృతం నిరోధించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ముసుగుంటేగా తొలగించేందుకు?

**గాంధీనెహ్రూ** కుటుంబ పైశాచికత్వానికి ప్రతీక రాహుల్ గాంధీ ఈ ప్రకటన. భారత రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన రాజ్యాంగాన్ని అమలుచేయాలని అడగడం మనుధర్మాన్ని అమలు చేయమని అడగడమా?అంటే, మనుధర్మం అంటే ఏంటో తెలియని ఈ ఉన్మాది ఆ పేరుతో హిందూదేశంలో హిందువుల్నివిభజించి బలహీనపరచాలనే ఆలోచనతోనే రాజ్యాంగానికి సంబంధం లేని మనువాదంఅనేపదాన్ని వాడాడేమో.ఇప్పటికే 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976 లో రాజ్యాంగంలో చేర్చి నిర్వచించిన లౌకికవాదానికి పూర్తి భిన్నంగా హిందూధర్మాన్ని మాత్రమే ద్వేషిస్తూ, కొన్ని మతస్తుల కొమ్ముకాస్తున్న పరిస్థితుల్లో లౌకికవాదాన్ని,రాజ్యాంగపీఠికలో బలవంతంగా చేర్చిన లౌకికసామ్యవాద పదాలని తొలగించాలనడం సహేతుకం, సమర్థనీయం.

- వీరుభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

## పసుపు బోర్డు అభివృద్ధికి కంకణం

**తెలంగాణకు** పసుపుబోర్డ్ రావడం గొప్పవిషయం దానిని అందరూ ఆహ్వానించవలసిందే. దానితోపాటు కనీస మద్దతుధర 15వేలవరకు ఉంటే రైతులకు లాభసాటిగా ఉండగలదు.అలాగే పసుపురీసెర్చ్ సెంటర్‌పట్టుకొని వస్తే నిజామాబాదుకుతిరుగుండదు అభివృద్ధికికంకణం కట్టుకోవాలి.

- భారత అవినాష్, జనగామ

## సెన్సార్‌బోర్డు చర్య తీసుకోవాలి

**సినిమాలు** సంఘంలో ఎంత అత్యంత ప్రభావం చూపుతాయో మనకు తెలుసు. ఎందరో స్టూడెంట్స్, కుర్రాళ్ళు తమ హీరో వేష భాషలను విపరీతంగా అనుకరిస్తారు. అటువంటి చిత్రాలు తీసే డైరెక్టర్లు గాని, ప్రొడ్యూసర్స్‌గాని ఒళ్ళు, కళ్ళు, బుర్ర దగ్గర పెట్టుకుని తియ్యాలి. డబ్బులు మావే కదా అని ఏదో కులాన్ని, పనులను, వృత్తులను వెటకారం చేస్తూ, అసహ్యంగా చూపిస్తూ తీసి దాన్ని మళ్లీ సమర్థించుకునేందుకు ఏవో కాకమ్మ కారణాలు చెబితే సరిపోదు. ఇది ఇప్పుడేకాదు పేరున్న డైరెక్టర్లు ప్రొడ్యూసర్లకి కూడా చాలా కాలంనుంచి వస్తున్న పెద్ద జబ్బు. దీనికి వాళ్ల దరిద్రపుగొట్టు జవాబు ఏమిటంటే ' సినిమాను సినిమాగా చూడాలి'.అని.దీనిని సెన్సార్‌బోర్డు వారే మార్చాలి. కచ్చితమైన రూల్స్ ఉండి అమలు పరిచే వారిని వెయ్యాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## కాంగ్రెస్ ప్రజా సంక్షేమం అడుగులు

గత పదేండ్ల పాలన గురించి మళ్లీ ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం లేదు.ఇనుప కంచెలతో లోపలికి పోవడానికే వీలులేని అధికార దర్పాన్ని బిఆర్ఎస్ ప్రదర్శించింది. ప్రజాయుద్ధనౌక గద్దర్‌ను కనీసంగా ఆ ప్రదేశంలోకి రాకుండా నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు. గంటల తరబడి ఆయన అక్కడ వెయిట్ చేసినా పట్టించుకోలేదు.ఆగోడలను హస్తంపార్టీ సర్కారు బద్దలుగొట్టింది. ఏ స్థలమైతే సామాన్యులకు ప్రవేశం లేకుండా నిషేధింపబడిందో అదేచోట (ప్రజాభవన్)లో సామాన్యుల గోడు వినడానికి ప్రతీ మంగళవారం, శుక్రవారం ప్రజావాణి అనే ప్రోగ్రామ్ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ప్రజాసంక్షేమం కోసం బలమైన అడుగులు వేస్తోంది.

- మద్దుల ప్రశాంత్, హైదరాబాద్

## లింగ సమానత్వం ఆందోళనకరం

వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2025 దేశంలో లింగసమానత్వాన్ని వేలెత్తి చూపుతోంది. ప్రపంచంలో లింగ సమానత్వంలో మొత్తం 148 దేశాల్లో మన దేశం 131 స్థానంలో నిలిచింది. భారత్ కంటే పొరుగు దేశాలైన బంగ్లాదేశ్,భూటాన్ నేపాల్, శ్రీలంక ముందున్నాయి. లింగ సమానత్వంలో ఐస్‌ల్యాండ్ అగ్రస్థానంలో ఉంది. భారత్ మహిళల విద్యలో పురోగతి సాధించడం, జనన సమ యంలో లింగ నిష్పత్తి కూడా మెరుగుపడటం ఈ రిపోర్టులో సానుకూల అంశాలు.పార్లమెంటులోమహిళలసంఖ్య13.8శాతానికి తగ్గింది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భాషా పరిశోధకులకు కల్పతరువు ఆచార్య దొణప్ప



డాక్టర్ టి. గౌరీ శంకర్

ఈ లోకం ఒక వ్యక్తిని నూరేళ్ల దాకా గుర్తుపెట్టుకొని ఆ వ్యక్తికి వందేళ్ల పండుగ చేస్తోంది అంటే? ఆ వ్యక్తి ఈ సమాజానికి ఎంతో విలువైనది ఏదైనా అందించి ఉండాలి. అది ఏ రంగమైనా కావచ్చు. ఆ వ్యక్తి ఎవరైనా కావచ్చు. ఆ రకంగా సాహిత్య రంగానికి సంబంధించి అపూర్వసాహిత్యాన్ని సృష్టించిన వారైనా అనితర సాధ్యమైన పరిశోధనా కృషిని సలిపిన వారైనా తన తరువాతి తరానికి విజ్ఞాన భాండాగారాన్ని అందించిన వారైనా, విలువలతో కూడిన విద్యానిధిని పంచిన వారైనా అటువంటి వారికి శతజయంతి మూర్తుల పేరిట ఉత్సవాలు నిర్వహించి, వారి సేవలు స్మరించుకొని వారి నుంచి స్ఫూర్తిని పొందడం ఆనవాయితీ. ఆ సంప్రదాయ పరంపరలో భాగంగా ఈయేడాది కొందరు తెలుగు కవి పండితుల శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా 2025 జులై ఒకటవ తేదీ నుంచి 2026 జులై ఒకటో తేదీ వరకు దివంగత ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా వారి గురించి కొన్ని విశేషాలు. పండిత పరిశోధకులు, విమర్శ కాగ్రేసరులు, భాషాశాస్త్ర నిపుణులైన ఆచార్య తూమాటి దొణప్ప 1926 జులై ఒకటవ తేదీన జన్మించినట్లు వారి పాఠశాల రికార్డులలో నమోదై ఉంది. కానీ 1926 కార్తీక మాసంతో పౌర్ణమినాడు పుట్టారని అంటారు. అనంతపురం జిల్లా, ఉరవకొండ మండలం, రాకట్ల గ్రామంలో పుట్టిన వీరి తల్లిదండ్రులు కీ.శే. తిమ్మక్క, కీ.శే. సంజీవప్ప. వీరి అసలు పేరు దొణ తిమ్మారాయ చౌదరి. అది క్రమేణ దొణప్పగా స్థిరపడింది. ఇంటిపేరు 'తూమాటి' జతపడి తూమాటి దొణప్పగా తెలుగు సాహితీ విద్యారంగాలలో లబ్ధప్రతిష్ఠులయ్యారు. పన్నెండేళ్ల వరకు వీరి చదువు సంప్రదాయ రీతిలో కొనసాగింది. ఆ తర్వాత 1948లో అనంతపురంలో ఇంటర్మీడియేట్ చదివారు. 1949-53లలో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో బిఏ (ఆనర్స్) చేశారు. అదే విశ్వవిద్యాలయంలో 1954లో ఎం.ఎ(తెలుగు) పూర్తిచేసి అదే ఏడు పూణేలోని దక్కన్ కాలేజీలో భాషాశాస్త్రంలో శిక్షణ పొందారు. 1965లో 'వైకృత పద స్వరూప నిరూపణం' అనే అంశంపై ఆచార్య గంటి జోగి సోమయాజులు పర్యవేక్షణలో పరిశోధన చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి,డాక్టరేట్ పట్టా పొందారు. ఈ పరిశోధనకు విశ్వవిద్యాలయం ఉత్తమ పరిశోధన అవార్డును ప్రకటించింది. 1982లో వీరు రచించిన 'తెలుగు హరికథా సర్వస్వం' గ్రంథానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం డి.లిట్ ప్రదానంచేసింది. విద్యార్థి దశ నుంచే వీరు చదువులన్నింటిలో ఉత్తమ శ్రేణిలో నిలిచారు. 1958లో ఆంధ్రవిశ్వవిద్యాంలోని తెలుగు శాఖలో లెక్చరర్‌గా వీరి ఉద్యోగ జీవితం ప్రారంభమైంది. అక్కడ తెలుగు శాఖ చేపట్టిన తెలుగు వ్యుత్పత్తి కోశ నిర్మాణంలో ఒకపుష్కర కాలం క్రియాశీలంగా పనిచేశారు. 1970లో నాగార్జున విశ్వవిద్యాలయం స్థాపించిన తొలి రోజులలో అక్కడికి వెళ్లి తెలుగుశాఖాధిపతిగా, రిజిస్ట్రార్‌గా, ప్రిన్సిపాల్‌గా వివిధ హోదాలలో సేవలందించి, ఆ శాఖను పటిష్ఠం చేశారు. పాతికేళ్లకుపైగా బోధన రంగంలో పనిచేసి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. ప్రొఫెసర్ స్థాయిలో పరిశోధక విద్యార్థులకు పర్యవేక్షకునిగా వ్యవహరించారు. వీరి పర్యవేక్షకత్వంలో 20 మంది ఎంఫిల్, 40 మంది పిహెచ్‌డి పట్టాలు పొందారు. ఆచార్య తూమాటి దొణప్ప విద్యార్థి దశ నుంచే రచనలు చేయడం ప్రారంభించారు. తొలి రోజులలో ఆశువుగా కవిత్వం చెప్పేవారు. అలవోకగా పద్యాలు అల్లేవారు. ఇది గమనించిన కొందరు ఆయనను అవధానాలు చేయమని కూడా ప్రోత్సహించారు. ఎనిమిదవ తరగతి చదివేటప్పుడు చిత్రగుప్తఅనే పేరుతో ఒక కథ రాశారు. ఆ తరువాత వర్ణాంతర వివాహం ఇతివృత్తంగా 'చంద్రుడు కలువ' కథ, 'ఆదర్శశిఖరాలు' అనే ఏకాంకిక, 'అన్వేషణ' అనే గేయం దేశచరిత్రకు పేరడ్‌గా, హాస్టల్ చరిత్ర, మొదలైన రచనలు చేశారు. వీటితో పాటు అనంతర కాలంలో అనేక సృజనాత్మక, పరిశోధనాత్మక, విమర్శనాత్మక రచనలు ఎన్నో చేశారు. ఇవి ఆనాటి 'వినోదిని' 'రూపవాణి' 'ఆనందవాణి' 'ఢంకా', 'సూర్యప్రభ' వంటి పలు పత్రికలలో అచ్చయ్యాయి. ఆనాటి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమివారి 'వృత్తి పదకోశాల' నిర్మాణంలోమొదటిదైన 'వ్యవసాయవృత్తి పదకోశం'లో ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తికి సహాయకునిగా పనిచేశారు. ఆ తరువాత 'మత్స్యపరిశ్రమ' నౌకా నిర్మాణానికి సంబంధించిన వృత్తిపదకోశాలకు సంపాదకునిగా పనిచేశారు. సాహితీవేత్తగా, పండిత పరిశోధకునిగా, భాషాశాస్త్రి నిపుణునిగా వీరికి అత్యంత కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టిన గ్రంథాలు. 'ఆంధ్ర సంస్థానములు సాహిత్య పోషణము' 'భాషాచారిత్రక వ్యాసావళి 'తెలుగులో కొత్త వెలుగులు'జానపద కళాసంపద, తెలుగు హరికథా సర్వస్వం, 'వైకృత పద స్వరూపనిరూపణము, (పిహెచ్‌డి, సిద్ధాంత గ్రంథం)ఆకాశ భారతి, బాలల శబ్ద రత్నాకరం (నిఘంటువు) వీరికి సంప్రదాయ వ్యాకరణాల మీద, ఆధునిక భాషాశాస్త్రం మీద ప్రత్యే కాభిమానం. ఇటు శిష్ట సాహిత్యం, జానపద వాఙ్మయంపై కూడా మంచి పట్టుఉంది. ఒకప్పుడు ఆయన రాయలసీమ జానపదగేయాలను స్వయంగా పాడి అలరింపచేసేవారట. ఆనాటి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ద్వారా దొణప్ప మూడుసార్లు అవార్డు అందుకొన్నారు.1965-66లో 'ఆంధ్ర సంస్థానములు సాహిత్య పోషణము' 1975-76లో తెలుగులోహరికథా సర్వస్వం, 1978లో జానపద కళాసంపద, గ్రంథాలకుగాను వీరికి ఈ అవార్డులు లభించాయి.1980లో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయ' అవార్డును కూడా అందుకొన్నారు.1985లో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా స్థాపించిన తెలుగువిజ్ఞాన పీఠానికి వీరిని ప్రత్యేకాధికారిగా నియమించింది. అదే సంవత్సరం అంటే 1985సెప్టెంబర్‌లో ప్రభుత్వం తెలుగు విజ్ఞాన పీఠాన్ని చట్టబద్ధంగా తెలుగు విశ్వవిద్యాలయంగా మార్చింది. తెలుగు విజ్ఞాన పీఠానికి ప్రత్యేకాధికారిగా కొనసాగుతున్న ఆచార్య తూమాటి దొణప్పనే ప్రభుత్వం తెలుగువిశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమించింది. దాంతో వీరు 1986 జనవరి 8వ తేదీనుంచి మూడేళ్లపాటు 1989 జూన్ 20వ తేదీవరకు తెలుగువిశ్వవిద్యాలయ మొదటి వైస్ ఛాన్సలర్‌గా కొనసాగారు. అపూర్వమైన, అపారమైన సాహిత్యకృషి సలిపిన వీరు1996 సెప్టెంబరు 6వ తేదీన కన్నుమూశారు. భౌతికంగా దూరమైనా, వారందించిన జ్ఞాన కోశంలోని ప్రతి అక్షరంలో చిరంజీవిగా నిలిచి ఉన్నారు.పది కాలాలు నిలిచే ప్రామాణికమైన గ్రంథరచన చేయాలంటే సర్వతోముఖమైన పాండిత్యం కావాలి.నవనవోన్మేషమైన ప్రతిభ కావాలి.పరిశోధనలో పాటవమూ, సత్యాన్వేషణలో తత్పరతా పరిశ్రమలో ఉత్సాహమూ,నిజాయితీతో కూడిన అవగాహనా,ప్రగతిదృక్పథమూ, పక్షపాతం లేని తీర్పుకావాలి. ఇదిగో ఇన్నీ మూర్తీభవించిన ఆచార్యులు డాక్టర్ దొణప్పగారు అంటూ ప్రముఖ కవిపండితుడు పురిపండా అప్పలస్వామి కితాబునిచ్చారు. •



ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి

01-07Pg5.qxd:01-07Pg5.qxd 1/1/02 6:01 AM Page 1



# 'సార్క్'కు ప్రత్యామ్నాయ కూటమి!

## చైనా, పాక్, బంగ్లాదేశ్ కొత్త కుట్ర?



**బీజింగ్,జూన్ 30:** దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంస్థ (సార్క్) కూటమిలో భారత్ పాటు భాగస్వాములుగా ఉన్న చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ క్రమంగా మన దేశానికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు వ్యతిరేకంగా కొత్త కూటమి ఏర్పాటు చేసే దిశగా అడుగులేస్తున్నాయి. ఇప్పటికే ఉన్న సార్క్ కూటమిలో పాకిస్థాన్ ఉందన్న కారణంతో భారత్ దూరంగా ఉంటున్న నేపథ్యంలో ఈ ప్రత్యామ్నాయ కూటమిని తెరపైకి తెస్తున్నాయి. సార్క్ కూటమిలో కీలక సభ్య దేశంగా ఉన్న భారత్ తీవ్రవాదానికి మద్దతిస్తుందన్న కారణంతో గతంలో 2016లో పాకిస్తాన్ ఆతిథ్యమిచ్చిన సమావేశానికి గైర్హాజరైంది. అప్పటి నుంచి సార్క్ కూటమి కార్యకలాపాలు గాడితప్పాయి. తాజాగా అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో చైనా, పాకిస్తాన్ ఉమ్మడిగా కుట్రకు తెరలేపాయి. ఇప్పటికే భారత్‌తో సంబంధాలు అంతంత మాత్రంగా ఉన్న బంగ్లాదేశ్‌ను కూడా కలుపుకుని సార్క్ స్థానంలో కొత్త కూటమి ఏర్పాటుకు అడుగులేస్తున్నాయి. ఈ కొత్తకూటమిలో భారత్‌తో పాటు దక్షిణాసియా దేశాలను సైతం ఆహ్వానించబోతున్నారు.

ఈ నెలలో చైనాలోని కున్మింగ్‌లో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్తాన్, ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ ప్రతినిధులు చైనా ఆధ్వర్యంలో జరిగిన త్రైపాక్షిక సమావేశంలోపాల్గొన్నారు. ఇందులో ఈ కొత్త కూటమిపై మూడు దేశాలూ చర్చించినట్లు పాక్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ కున్మింగ్‌లో జరిగిన సమావేశం ముఖ్యఉద్దేశం సార్క్‌లోని ఇతర దక్షిణాసియా దేశాలను కొత్త కూటమిలో చేరమని ఆహ్వానించడమే అని తెలుస్తోంది. ఈ ఏడాది మే నెలలో చైనా, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ మధ్య త్రైపాక్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్‌ను విస్తరించడం, తాలిబాన్ పాలిత ఇస్లామిక్ ఎమిరేట్‌లో ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడంపై చర్చించారు. అయితే ఈ కొత్త కూటమిపై ఇంకా క్లారిటీ రాకపోవడంతో దీనిపై స్పందించిన బంగ్లాదేశ్.. భారత్‌కు వ్యతిరేకంగా తాము ఎలాంటి కూటమి ఏర్పాటు చేయడం లేదని ప్రకటించింది.

# సముద్రంలో ఆయిల్ టాంకర్‌లో మంటలు

### సిబ్బందిని కాపాడిన భారత్ నౌక

**మస్కట్, జూన్ 30:** గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో భారీ అగ్నిప్రమాదానికి గురైన ఒక ఆయిల్ ట్యాంకర్‌కు భారత నౌకాదళం అండగా నిలిచింది. ప్రమాదంలో చిక్కుకున్న 14 మంది భారతీయ సిబ్బందిని రక్షించేందుకు వేగంగా స్పందించి, సహాయక చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో ఉన్న ఐఎన్ఎస్ తబార్ నౌక, అత్యవసర సందేశం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది. వివరాల్లోకి వెళ్తే, పలావు దేశానికి చెందిన 'ఎంటీ యీ చెంగ్ 6' అనే ఆయిల్ ట్యాంకర్, భారత్‌లోని కాండ్లా పోర్టు నుంచి ఒమన్‌లోని షినాస్‌కు బయలుదేరింది. ఈ నౌక గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ప్రయాణిస్తుండగా దాని ఇంజిన్ రూమ్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదం కారణంగా నౌకలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ట్యాంకర్ సముద్రంలో నిస్సహాయ స్థితిలో ఆగిపోయింది. ఆ సమయంలో ట్యాంకర్‌లో 14 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు.ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ట్యాంకర్ సిబ్బంది అత్యవసర సహాయం కోసం సందేశాలు పంపారు. అదే సమయంలో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మిషన్‌లో ఉన్న భారత నౌకాదళానికి చెందిన స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తబార్‌కు ఈ సమాచారం అందింది. ప్రమాద తీవ్రతను గ్రహించిన ఐఎన్ఎస్ తబార్ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ ట్యాంకర్ ఉన్న ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ఘటనపై భారత నౌకాదళం అధికారికంగా స్పందించింది. "గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో విధుల్లో ఉన్న మా ఐఎన్ఎస్ తబార్ నౌక నిన్న ఎంటీ యీ చెంగ్ 6 నుంచి వచ్చిన అత్యవసర సందేశానికి స్పందించింది" అని నేవీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. భారత్ నుంచి ఒమన్ వెళ్తున్న ఈ నౌకలో 14 మంది భారత సిబ్బంది ఉన్నారని, ఇంజిన్ రూమ్‌లో మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగిందని వివరించింది. ఐఎన్ఎస్ తబార్ నౌక సకాలంలో స్పందించి, ట్యాంకర్‌లోని సిబ్బందికి అవసరమైన సహాయాన్ని అందించిందని వెల్లడించింది.

# 2029కి 52 మిలటరీ ఉపగ్రహాలు నింగిలోకి!

## రూ. 26వేల కోట్ల నిధులు కేటాయింపు

## ఇస్రో నుంచి 21 శాటిలైట్ల ప్రయోగం



**న్యూఢిల్లీ,జూన్ 30:** ఆపరేషన్ సిందూర్ తర్వాత సైనిక పరంగా మరింత బలోపేతమయ్యేందుకు భారత్ చర్యలు వేగవంతం చేసింది. పాకిస్థాన్, చైనాతో పాటు హిందూ మహాసముద్రంపై నిఘా కోసం 52 రక్షణ ఉపగ్రహాలను ప్రయోగించాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే రూ.26 వేలకోట్లకు పైగా నిధులను కేంద్రం కేటాయించింది. 2029 నాటికి మిలిటరీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు భవిష్యత్తులో నిఘా మిషన్ల కోసం భారత వైమానిక దళం హై ఆల్టిట్యూడ్ ప్లాట్‌ఫామ్ సిస్టమ్ విమానాలపై దృష్టి సారించింది. స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్ అంటే అంతరిక్ష ఆధారిత నిఘా వ్యవస్థను అమలుచేస్తోంది. మూడోవిడత కార్యక్రమంలో భాగంగా ఇస్రో 21 ఉపగ్రహాలను ప్రయోగించనుంది. మిగిలిన 31 శాటిలైట్స్‌ను మూడు ప్రైవేటు సంస్థలు అభివృద్ధి చేసి కక్ష్యలోకి చేరనున్నాయి. తొలి ఉపగ్రహాన్ని 2026 ఏప్రిల్ నాటికి కక్ష్యలో ప్రవేశపెట్టాలని ఇస్రో భావిస్తోంది. 2029 చివరికల్లా మొత్తం మిలిటరీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇస్రో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ టెక్నాలజీని ప్రైవేటు సంస్థలకు బదలాయించి వాటికి ఈ ప్రాజెక్టులో కీలక భాగస్వామ్యం ఇవ్వనుంది.

అత్యవసర సమయాల్లో వేగంగా ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఇది ఉపయోగపడనుంది. లోఎర్త్, జియో స్టేషనరీ కక్ష్యలపై దృష్టిపెట్టే ఈ ప్రాజెక్టును ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ పర్యవేక్షించనున్నారు. చైనా యాంటీ శాటిలైట్ సామర్థ్యానికి కౌంటర్‌గా కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడనుంది. భారత్ వద్ద 9 నుంచి 11 మిలిటరీ ఉపగ్రహాలు ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇస్రో వీటినుంచి డేటాను నిరంతరం సైనిక బలగాలకు చేరవేసింది. దీంతో పాటు ఓ కమర్షియల్ గ్లోబల్ ఆపరేటర్ నుంచి చిత్రాలను సేకరించింది. ఇస్రో సొంతంగా వాడే కార్టోశాట్ సిరీస్‌ను కూడా రంగంలోకి దించింది. వీటి సాయంతోనే మన దళాలు పక్కా ప్రణాళిక రచించి, పాక్ సైనిక స్థావరాలను దెబ్బతీశాయి. అమెరికాకు చెందిన మ్యాక్సర్, ఐరోపాకు చెందిన సెంటినెల్ సేవలు కూడా భారత్ వినియోగించుకుంది. వీటి ద్వారా రోజుకు ఒకసారి అయినా చిత్రాలను డౌన్‌లోడ్స్ చేసుకునే వీలు ఉంటుంది. ఇక మన దేశానికి చెందిన ఉపగ్రహాలు పీరియాడిక్ డేటాను 14 రోజులకు ఒకసారి తీసుకొనే అవకాశం ఉంది. తాజాగా చేపట్టిన ప్రాజెక్టు పూర్తయితే భారత్ చేతికి యుద్ధరంగంలోని రియల్‌టైమ్ డేటా వేగంగా అందే అవకాశం ఉంది.

# ఇరాన్ అణు కార్యక్రమం నెలల్లోనే పుంజుకొంటుంది

## ఐఎఇఎ అధిపతి రఫేల్ గ్రాసీ

**టెహ్రాన్, జూన్ 30:** ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా చేసిన దాడుల ప్రభావం కొన్ని నెలలు మాత్రమే ఉంటుందని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ) అధిపతి రఫేల్ గ్రాసీ పేర్కొన్నారు. ఇరాన్ అణు కేంద్రాలను నుజ్జు నుజ్జు చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనకు ఇది పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. టెహ్రాన్ మరికొన్ని నెలల్లోనే అణు ఇంధనం శుద్ధి చేయడాన్ని ప్రారంభించగలదని చెప్పారు. ఈ వ్యాఖ్యలు దాడి అనంతరం వెలువడిన పెంటగాన్ ఇంటెలిజెన్స్ నివేదికలో ఇచ్చిన సమాచారానికి మరింత బలం చేకూర్చేలా ఉన్నాయి.

'నిజం చెప్పాలంటే.. అంతా మాయమైపోయిందని, అక్కడేమీ మిగల్లేదని ఎవరూ చెప్పలేరు. అమెరికా రెండు అణుకేంద్రాలపై 14 బంకర్ బస్టర్ బాంబులు వేసింది. తీవ్రంగా నష్టం వాటిల్లింది. కానీ, పూర్తిగా నాశనమైపోలేదు' అని రాఫేల్ గ్రాసీ పేర్కొన్నారు. ఆ రెండు కేంద్రాల్లో 18,000 సెంట్రిఫ్యూజ్‌లు ఉండొచ్చని గతంలో ఆయన అంచనా వేశారు.

వాస్తవానికి డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ రిపోర్టు పూర్తిగా బంకర్ బస్టర్ బాంబులు ప్రయోగించిన యురేనియం శుద్ధి కేంద్రాలపైనే ఉంది. కానీ, ఇతర గ్రూపుల నుంచి వచ్చిన విశ్లేషణల ప్రకారం ఇరాన్‌కు అతిపెద్ద దెబ్బ ఇస్ఫహాన్‌లో తగిలింది. ఇక్కడ శుద్ధి చేసిన యురేనియంను లోహంగా మార్చేందుకు అవసరమైన ల్యాబ్ అమెరికా దాడిలో ధ్వంసమైంది. ఇది మాత్రం టెహ్రాన్‌కు ఇబ్బందికర విషయమే. అణ్వాయుధం తయారీకి ఈ ప్రక్రియ చాలా కీలకం.

మరోవైపు ఇరాన్ ఉన్నతాధికారుల సంభాషణలను ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టి విశ్లేషించాయి. వారు ఊహించినంత నష్టం వాటిల్లలేదని దీనిని బట్టి తెలుస్తోంది. ట్రంప్ మాత్రం ఇంటెలిజెన్స్ నివేదికలు లీక్ చేసిన సిఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌ను కోర్టుకు లాగాలని నిర్ణయించుకొన్నారు.

ఈ విషయాన్ని ఆయన ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. తాము చట్ట ప్రకారం వెళ్లి.. 'జాతీయ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని వారికి ఎవరు ఇచ్చారో వెల్లడించాలి' అన కోరతామన్నారు. మరోవైపు ఇరాన్ దౌత్యవేత్త అమిర్ సయిదీ ఇరావని కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ యురేనియం శుద్ధి ప్రక్రియ ఎప్పటికీ ఆగదని తేల్చి చెప్పారు. శాంతియుత అణుకార్యక్రమం కోసం ఇలా చేసే హక్కు ఇరాన్‌కు ఉందన్నారు.

# భోపాల్ గ్యాస్ వ్యర్థాల తొలగింపు ప్రక్రియ పూర్తి!

## భూగర్భగదుల్లో వ్యర్థాల అవశేషాలు నిక్షిప్తం



**భోపాల్,జూన్ 30:** దేశ చరిత్రలో పెను విషాదాన్ని మిగిల్చిన భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు సంబంధించిన కీలక ప్రక్రియ ముగిసింది. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో దశాబ్దాలుగా పేరుకుపోయిన అత్యంత ప్రమాదకరమైన 337 టన్నుల రసాయన వ్యర్థాలను అధికారులు ఎట్టకేలకు పూర్తిగా దహనం చేశారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత ఈ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్మూలించడంతో ఆ దుర్ఘటనకు సంబంధించిన ఒక అధ్యాయం ముగిసినట్టయింది. మధ్యప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారి ద్వివేది ఈ వివరాలను వెల్లడించారు. పీథాంపుర్‌లోని ప్రత్యేక డిస్పోజల్ ప్లాంట్‌లో ఈ వ్యర్థాల దహన ప్రక్రియను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మార్చి 27న హైకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డుల సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో ఈ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టారు. తొలుత ప్రయోగాత్మకంగా 30 టన్నుల వ్యర్థాలను కాల్చివేయగా, మిగిలిన 307 టన్నులను మే 5 నుంచి జూన్ 30 మధ్య విజయవంతంగా దహనం చేశారు. ఈ వ్యర్థాలను దహనం చేస్తున్న సమయంలో పర్యావరణంపై ఎలాంటి ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని ద్వివేది స్పష్టం చేశారు.

ప్లాంట్ నుంచి వెలువడే వాయువులను, కాలుష్య కణాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ యంత్రాంగం ద్వారా పర్యవేక్షించారు. పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా నిర్దేశిత పరిమాణంలోనే వ్యర్థాలను కాల్చివేసినట్లు ఆయన వివరించారు. దహన ప్రక్రియ పూర్తయ్యాక మిగిలిపోయిన బూడిద, ఇతర అవశేషాలను అత్యంత సురక్షితంగా ప్రత్యేక సంచుల్లో ప్యాక్ చేసి, లీకులు లేని కంటైనర్లలో ప్లాంట్‌లోని స్టోరేజ్ షెడ్‌కు తరలించారు. ఈ బూడిదను భూమిలో శాశ్వతంగా పాతిపెట్టేందుకు ప్రత్యేకంగా ల్యాండ్‌ఫిల్ సెల్స్ అంటే భూగర్భ గదులు నిర్మిస్తున్నామని, నవంబర్ నాటికి నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. ప్రణాళిక ప్రకారం అంతా సజావుగా సాగితే ఈ ఏడాది డిసెంబర్ నాటికి బూడిదను శుద్ధి చేసి ఈ సెల్స్‌లో పాతిపెట్టే ప్రక్రియ కూడా పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

1984 డిసెంబర్ 2వ తేదీ అర్ధరాత్రి భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ కర్మాగారం నుంచి మిథైల్ ఐసోసైనేట్ విషవాయువు లీకైన ఘటనలో అధికారిక లెక్కల ప్రకారం 3,787 మంది మరణించగా, 5 లక్షల మందికి పైగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. ఆ దుర్ఘటన ప్రభావం తరతరాలపై పడిందని, బాధితులు నేటికీ ఆరోగ్య సమస్యలతో పోరాడుతూనే ఉన్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



# ప్రతిభావంతుల శాశ్వతనివాసంకోసం కెనడా కొత్తవీసాలు!

**టొరంటో,జూన్ 30:** విదేశాల నుంచి ప్రతిభావంతులు, ఆర్థిక వలసదారుల శాశ్వత నివాసానికి సంబంధించి కెనడా త్వరలోనే కొత్త విధానాన్ని అమలు చేయనుంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఎకనామిక్ మొబిలిటీ పాత్‌వేస్ పైలట్‌లో మార్పులు చేస్తోంది. దీనివల్ల నైపుణ్యం కలిగిన శరణార్థులు, విదేశీ వ్యక్తులు కెనడాలో శాశ్వత నివాసం, ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు. డిసెంబర్ 31తో ముగియబోతున్న పాత పాలసీకిముందే దీనిని ప్రారంభించనున్నట్లు పేర్కొంది. ఇఎంపీపీ విధానాన్ని 2018లో కెనడా ప్రారంభించింది. ఈ విధానం ద్వారా ఈ ఏడాది మార్చి వరకూ సుమారు 970 మంది శరణార్థులు కెనడాలో శాశ్వత నివాసం పొందారు. అమెరికా, కెనడాలు వీసాల విషయంలో కఠిన ఆంక్షలు, నిబంధనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇమ్మిగ్రేషన్. రెఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ కెనడా (ఐఆర్‌సిసి) విధానంలో భాగంగా విదేశీ కార్మికులు, వ్యవసాయం, మత్స్య పరిశ్రమల్లో పని చేసే వారికి, విద్యార్థులకోసం ఉద్దేశించిన పిజి వర్క్ పర్మిట్, భాగస్వామి ఓపెన్ వర్క్ పర్మిట్ విధానంలోనూ మార్పులు చేయనున్నారు. విదేశీ కార్మికులు, అంతర్జాతీయ విద్యార్థుల జీవిత భాగస్వాములకుకూడా ఇది వర్తిస్తుంది. హెల్త్‌కేర్, ట్రేడ్ వర్కర్లు, ఎడ్యుకేషన్ వర్కర్లు, ఫ్రెంచ్ మాట్లాడే వ్యక్తులకు ఎక్స్‌ప్రెస్‌ఎంట్రీద్వారా ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పటికే కెనడాలో తాత్కాలిక నివాసితులగా ఉన్నవారిలో కనీసం 40శాతం మందికి శాశ్వత నివాసం కల్పించనున్నారు. భారతీయులకు కెనడా, అమెరికా, యూకేలపై క్రమంగా మోజు తగ్గిపోవడం గనమార్హం. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో మొత్తం 8,34,010 తాత్కాలిక వీసా దరఖాస్తులను కెనడా ఆమోదించగా.. ఇందులో భారతీయులే అధికం 3,82,055 మందివరకూ ఉన్నారు.

# ఐదేళ్లు సిద్ధరామయ్యే సిఎం

## మేం కలిసేఉన్నాం.. ఉంటాం..: డికె



**బెంగళూరు,జూన్ 30:** కర్ణాటక కాంగ్రెస్‌లో విభేదాలున్నాయనే ఊహాగానాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొట్టివేశారు. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరంగా ఉంటుందని స్పష్టం చేశారు. చేతులుకలిపి ఐక్యతను చాటుకున్నారు. సోమవారంనాడు మీడియా సమావేశంలో ఇద్దరు నేతలూ కలిసి పాల్గొన్నారు.మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు దృఢంగా ఉంటుంది. మేము కలిసికట్టుగా ఉన్నాం, కలిసే పనిచేస్తామని సిద్ధరామయ్య తెలిపారు. కర్ణాటక కాంగ్రెస్‌లో గొడవలు ఉన్నాయనే ఊహాగానాలను ఆయన కొట్టివేశారు. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, రాష్ట్ర ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా రాష్ట్రానికి రావడంపై మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంపై సూర్జేవాలా దృష్టి సారించనున్నట్టు చెప్పారు. పార్టీని పటిష్టం చేయడం కోసం వచ్చారని, ఆయన పని ఆయన చేస్తారని తెలిపారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలను సిద్ధరామయ్య ప్రారంభించడం లేదంటూ విపక్ష నేత ఆర్.అశోక చేసిన వ్యాఖ్యలపై సిద్ధరామయ్య మండిపడ్డారు. బీజేపీ ఒక అబద్ధాల పుట్ట. వాళ్ల పని అదే. డీకే శివకుమార్, నేనూ కలిసే ఉన్నాం. ఈ ప్రభుత్వం ఐదేళ్లు స్థిరంగా పనిచేస్తుంది. బీజేపీ కామెంట్లను మేము పట్టించుకునేది లేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవిఅనేది అధిష్ఠానం నిర్ణయం పైనే ఆధారపడి ఉంటుందని కాంగ్రెస్‌అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే సోమవారం మీడియాతో చెప్పారు.





# ట్రంప్, నెతన్యాహుపై ఇరాన్ 'ఫత్వా'!

## పశ్చాత్తాపపడేలా చేయాలి : ఇరాన్ పిలుపు

**టెహ్రాన్, జూన్ 30:** తమ దేశం విషయంలో అమెరికా, ఇజ్రాయెల్‌ల వైఖరిని ఇరాన్ తీవ్రంగా ఖండిస్తున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలోనే ఇద్దరు నేతలపై ఇరాన్‌లో 'ఫత్వా' జారీ అయ్యింది. ట్రంప్, నెతన్యాహులను శత్రువులుగా పేర్కొన్న మత పెద్ద అయతుల్లా నాసర్ మకరెం షిరాజీ ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వాన్ని బెదరిస్తున్న ఈ ఇరుదేశాల నాయకులను ఓడించాలని నాసర్ మకరెం షిరాజీ పిలుపునిచ్చారు. ఇస్లామిక్ దేశాలు వారికి సహకారం అందించడం నిషిద్ధమని, వారి తప్పులకు పశ్చాత్తాపపడేలా చేయడం అవసరమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వానికి వ్యతిరేకులుగా పరిగణించిన వారికి ఇరాన్ చట్టాల ప్రకారం మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉంటుంది.

**ఇరాన్‌పై అవలీలగా దాడి చేశాం : యుఎస్ అధ్యక్షుడు ట్రంప్**

ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలే లక్ష్యంగా అమెరికా ఇటీవల వాటిపై విరుచుకుపడింది. బి2 బాంబర్ల ద్వారా 'బంకర్ బస్టర్'లను జారవిడిచింది. ఈ దాడులపై ట్రంప్ మరోసారి స్పందించారు. తాము అత్యంత సులభంగా ఫోర్డో అణుస్థావరంపై దాడి చేసినట్లు తెలిపారు. బాంబులు ప్రవేశించకుండా ఇరాన్ ఏర్పాటు చేసుకున్నా.. ఆ ప్రయత్నాలేవీ ఫలించలేదని వ్యాఖ్యానించారు. ఫోర్డో సహా మూడు అణు కేంద్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని పునరుద్ఘాటించారు.

# 8వతేదీ కంటే ముందే భారత్-యుఎస్ వాణిజ్య ఒప్పందంపై ప్రకటన!

**వాషింగ్టన్, జూన్ 30:** భారత్-అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు జోరుగా జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కీలక ప్రకటన జూలై 8 కంటే ముందే వెలువడవచ్చని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్న వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వాషింగ్టన్‌లో ఉండి తుదివిడత సంప్రదింపులు మొదలు పెట్టారు. ఇప్పటికే ట్రంప్ విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ జూలై 9వ తేదీ వరకు మాత్రమే అమలులో ఉంటుంది. ఎందుకంటే ఈ డెడ్ లైన్‌ను మరోసారి పొడిగించే ఉద్దేశం తనకు లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫాక్స్ న్యూస్‌కు వెల్లడించారు. అతిత్వరలోనే టారిఫ్‌లు అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.

ట్రంప్ భారత్ నుంచి చేసుకొనే దిగుమతులపై విధించిన 26 శాతం టారిఫ్‌లకు జూలై 9 వరకు అమలులోకి రావు. ఇక బేస్‌లైన్ టారిఫ్ 10 శాతం మాత్రమే వర్తిస్తోంది. ఈ చర్చల సందర్భంగా భారత్ 26 శాతం పన్నుపై రాయితీ కోరుతోంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయం, ఆటోమొబైల్, ఇండస్ట్రియల్ గూడ్స్, లేబర్ ఇంటిన్సివ్ ప్రొడక్టుల పైనే దృష్టి పెట్టింది.

ముఖ్యంగా వ్యవసాయం, డెయిరీ రంగాల విషయంలో ఇరు దేశాల మధ్య చిక్కుముడులు నెలకొన్నాయి. భారత్ పాల ఉత్పత్తుల మార్కెట్‌ను విదేశీ సంస్థల కోసం తెరిచేందుకు సిద్ధంగా లేదు. మరోవైపు అమెరికా కొన్ని రకాల ఇండస్ట్రియల్ గూడ్స్‌కు, ఆటో మొబైల్ రంగంలో కన్‌సెషన్లను కోరుతోంది. విద్యుత్ కార్లు, వైన్స్, పెట్రోకెమికల్స్, డెయిరీ, యాపిల్,నట్స్, జన్యు పరమైన మార్పులు చేసిన పంటల విషయంలో లబ్ధి కోసం పట్టుబడు తోంది. గత శుక్రవారం ట్రంప్ మాట్లాడుతూ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనే అవకాశాలున్నాయని సూచన చేశారు. దీనిని అతిపెద్ద ఒప్పందంగా ఆయన పేర్కొన్నారు.



# నిరసనకారుల కాళ్లు విరగ్గొట్టండి.. బహుమతి తీసుకోండి

### పోలీసులకు భద్రత విధుల్లో ఉన్న ఎసిపి విచిత్ర ఆదేశాలు

**పూరి,జూన్ 30:** ఒడిశాలో ఓ సీనియర్ పోలీసు అధికారి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి నివాసం వద్ద నిరసన తెలుపుతున్న ఆందోళనకారుల 'కాళ్లు విరగ్గొట్టండి' అంటూ ఆయన తన సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై విమర్శలు వెల్లువెత్తడంతో వెంటనే స్పందించి తన మాటలను వక్రీకరించారని ఆరోపించారు. ప్రసిద్ధ పూరీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మరణించిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. రద్దీని నియంత్రించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ నివాసం సమీపంలో సోమవారం నిరసనకు దిగారు. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఓ పోలీసు అధికారి, ఆందోళనకారులను అడ్డుకోవాలని తన సిబ్బందికి సూచిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. వైరల్ అయిన వీడియోలో భువనేశ్వర్ అదనపు పోలీసు కమిషనర్ (ఏసిపి) నరసింహా భోల్ తన సిబ్బందితో మాట్లాడుతూ.. "ఎవరైనా ఇక్కడికివస్తే కాళ్లు విరగ్గొట్టండి. వాళ్లను పట్టుకోవద్దు, కేవలం కాళ్లు విరగ్గొట్టండి చాలు. వారిని పట్టుకోవడానికి మేం కొంచెం దూరంలోఉన్నాం. ఎవరైతే కాలు విరగ్గొడతారో, నాదగ్గరికి వచ్చి బహుమతి తీసుకోండి" అని చెప్పడం స్పష్టంగా వినిపించింది. ఈ వీడియోపై దుమారం చెలరేగడంతో ఎసిపి నరసింహా భోల్ స్పందించారు. తన మాటలను వక్రీకరించారని, పూర్తి సందర్భాన్ని చూడకుండా కేవలం కొన్ని మాటలను మాత్రమే ప్రచారంచేస్తున్నారనిఆరోపించారు. "ప్రతిదానికీఒక సమయం, సందర్భం ఉంటాయి. ఆ వీడియోను పూర్తిగా చూస్తే, నిరసనకారులను అరెస్టు చేయడానికి మేం సిద్ధంగా ఉన్నామని సిబ్బందికి చెబుతున్న విషయం అర్థమవుతుంది" అని తెలిపారు.

# భారత్ నిషేధంతో పాక్‌నుంచి నిలిచిపోయిన ఎగుమతులు

### ఓడరేవుల్లో లంగరువేసుకున్న భారీ నౌకలు

**కరాచి,జూన్ 30:** పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత.. మే 2 నుంచి పాకిస్థాన్‌పై భారత్ విధించిన నిషేధంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతోంది. ముఖ్యంగా భారతీయ పోర్టుల్లో పాకిస్థానీ నౌకలను నిషేధించడంతో ఎగుమతులు, దిగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోంది. పాకిస్థాన్ నౌకలపై నిషేధం విధించడంతో భారీ నౌకలు కరాచీ పోర్టులోనే లంగర్ వేసుకుని, ఎదురు చూస్తున్నాయి. భారత పోర్టుల్లో అనుమతి లేకపోవడంతో సాధారణంగా జరగాల్సిన ఎగుమతులు, దిగుమతుల్లో 30 నుంచి 50 రోజుల మేర ఆలస్యం నమోదవుతోంది. భారత్ విధించిన నిషేధంతో లాజిస్టిక్స్ ధరలు గణనీయంగా పెరిగాయని, బీమా ఖర్చులు కూడా పెరిగినట్లు కరాచీకి చెందిన వస్త్రాల ఎగుమతిదారుడు ఆమిర్ అజీజ్ వాపోయారు. ఫలితంగా షిప్పింగ్ ధరలు భారీగా పెరిగినట్లు వివరించారు. భారత్ నిషేధం విధించిన తొలినాళ్లలో పాకిస్థాన్ దొడ్డిదారిలో సరుకు రవాణాకు సిద్ధమైంది. భారత్‌లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఈ తరహా దిగుమతులు, ఎగుమతులపై కొరడా ఝుళిపిస్తోంది. యూఏఈ, శ్రీలంక, సింగపూర్ వంటి దేశాల నుంచి పాక్ పంపే సరుకులను కట్టడి చేసేందుకు 'ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్'ను ప్రారంభించింది. ఫలితంగా 39 కంటైనర్లలోని రూ.9 కోట్ల విలువ చేసే 1,100 మెట్రిక్ టన్నుల సరుకు సీజ్ అయ్యింది. పాక్ ఈ సరుకును యూఏఈలో తయారైనట్లు తప్పుడు రికార్డులను సృష్టించి, భారత్‌కు తరలించింది. కరాచీ, కాసీం పోర్టులు పాక్ ఎగుమతులు, దిగుమతులకు అత్యంత కీలకం. వీటికి దన్నుగా గ్వాదర్ పోర్టు ఉంది. ఈ మూడు పోర్టులు ఆ దేశ జీడీపీకి 0.5 వాటాను అందజేస్తున్నాయి.

1-7Pg6exHMNWJQE.qxd:1-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:04 AM Page 1



## తిరుమల సమాచారం

# వేడుకగా బోగ్‌బండార్

### హాథీరాంజీమఠంలో బంజారాలతో టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,జూన్30ప్రభాతవార్తప్రతినిధి:** బంజారాల కులగురువు హాథీరాంబావాజీ 596వ జయంతి వేడుకలను తిరుమలలోని హాథీరాంజీమఠంలో 'బోగ్‌బండార్' పేరుతో వేడుకగా జరుపుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో తెలుగురాష్ట్రాల నుండి తరలివచ్చిన బంజారాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారాల మహంత్ రమేష్ గిరిజీ మహారాజ్ మాట్లాడుతూ హాథీరాం బావాజీ జయంతి వేడుకలను మఠంలో నిర్వహించామని, ఇందులో బంజారాలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని కోరారు. ఈ సందర్భంగా బంజారాలు సంప్రదాయం ప్రకారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బంజారాలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం వేణుగోపాలస్వామి ఆలయాన్ని సందర్శించి బంజారాలు మొక్కులు తీర్చుకున్నారు.

### మొదటిఘాట్‌లో ప్రమాదం

## నెల్లూరు భక్తురాలు అరీఫా మృతి , మరో ఇద్దరికి గాయాలు

**తిరుమల,జూన్30ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంతో కలసి ద్విచక్రవాహనంపై వచ్చి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణం లో ఘాట్‌దిగుతుండగా ఆర్టీసి బస్సు ఢీకొనడంతో భక్తురాలు సయ్యద్‌ఆరీఫా(41)మృతి చెందింది. భర్త సురేష్, కుమారుడు షామీర్ గాయాలకు గురయ్యారు. నెల్లూరు బుచ్చిరెడ్డి పాళెంకు చెందిన సురేష్ కుటుంబంతో కలసి ద్విచక్రవాహనంపై సోమవారం ఉదయం తిరుమలకు వచ్చి, శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. తిరుగుప్రయాణంలో మొదటిఘాట్‌లో (డౌన్ రోడ్డులో)24వ మలుపువద్ద వీరిని ఆర్టీసిబస్సు ఢీకొంది. క్రిందపడిన ఆరీఫా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ద్విచక్రవాహనం నడుపుతున్న సురేష్, మధ్య కూర్చున్న షామీర్ క్షతగాత్రులయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే విజిలెన్స్ సిబ్బంది, తిరుమల ట్రాఫిక్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తిరుపతి రూయాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



### వృత్తినైపుణ్య శ్రీవారి సేవకులకోసం నెలరోజుల్లో ప్రత్యేక అప్లికేషన్

## టిటిడిలో పది విభాగాల్లో సేవలకు ఆహ్వానం

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వ రస్వామి దర్శనానికి రోజుకు సరాసరి 90వేలమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుండటంతో వారికి ఇతోధికంగా సేవలందించేందుకు ఇప్పటికే ఉన్న శ్రీవారిసేవకుల స్థానంలో నిష్ణాతులైన వారిని రంగంలోకి దించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధంచేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలకనుగుణంగా శ్రీవారిసేవను మరింత విస్తృతం చేసేదిశగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తినిపుణుల సేవలను వినియోగించుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలందించేలా కృషి చేస్తున్నామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. వృత్తినిపుణులను శ్రీవారిసేవద్వారా టిటిడిలో ముఖ్యమైన 10 విభాగాల్లో వారి సేవలను ఉపయోగించుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, స్విమన్స డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి రవికుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, టిటిడి సిఇ సత్యనారాయణ, ఐటి జిఎం శేషారెడ్డి, సిఎంఒ నర్మద, డిప్యూటీ ఇఒలు లోకనాథం, రాజేంద్ర, డిఇఒ వెంకటసునీల్, ఎస్వీ గోశాల డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్‌డిపిపి కార్యదర్శి రఘునాథ్ తదితరులతో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తినైపుణ్య శ్రీవారిసేవకుల కోసం నెలరోజుల్లో ప్రత్యేక అప్లికేషన్ రూపొందిస్తామన్నారు. సాంకేతిక విభాగాల్లోనూ సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించామన్నారు. ప్రతి విభాగంలో అవసరాన్ని బట్టి శ్రీవారి సేవద్వారా వృత్తినైపుణ్య సేవకుల సేవలను వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తినైపుణ్యుల సేవలను వినియోగించుకుని భక్తులకు మరింత నాణ్యంగా మెరుగైన సేవలందించేలా కృషి చేస్తామన్నారు. ప్రయోగాత్మంగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టి తరువాత పూర్తిస్థాయిలో అమలుచేస్తామని చౌదరి తెలిపారు. త్వరలోనే దీనిపై నిర్దిష్టవిధానాన్ని రూపొందించి సుస్థిర వ్యవస్థగా మార్చేందుకు కృషి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు తెలిపారు. మారుతున్న కాలం, అవసరాలు ,అత్యవసర సమయాల్లో కూడా సేవలందించేలా శ్రీవారి సేవకులకు శిక్షణ ఇచ్చి అత్యుత్తమ సేవకులుగా తీర్చిదిద్దాలని అదనపు ఇఒ తెలిపారు.

## టిటిడి వినూత్న ఆలోచన ఆచరణ సాధ్యమేనా!?

### ఉచిత బీమా సౌకర్యం అమలుకు ముందే తర్జనభర్జనలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకు వస్తున్న లక్షమందివరకు భక్తులకు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని టిటిడి తీసుకుంటున్న వినూత్న ఆలోచన ఆచరణ సాధ్యమవుతుందా?అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ ఆలోచన టిటిడిపై ఆర్థికంగా భారంపడుతుందనేది టిటిడి ఉద్యోగవర్గాల్లోనూ చర్చగా మారింది. సాధారణ సర్వదర్శనంలోనూ నేరుగా కొండకు చేరుకున్న భక్తులు కిలోమీటర్ల దూరం విస్తరించిన ఆలయం వెలుపల క్యూలైన్లనుండి వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ మీదుగా శ్రీవారి దర్శనానికి వచ్చే వారి పరిస్థితి ఏంటనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా భక్తులు కాలినడకన వచ్చే సమయంలో వన్యప్రాణులు దాడిచేసినా, మరణించినా, రద్దీ సమయంలో క్యూలైన్లలో తొక్కిసలాటలు వంటి కారణాలతో ప్రమాదాలు జరిగితే బాధితులకు పరిహారం చెల్లించేవిధంగా పథకం రచిస్తున్నారు. అయితే అసలు ఏ హిందూ ఆలయంలో అమలులో లేని వినూత్న ఆలోచన టిటిడి పాలకమండలి చర్చించి బీమా ప్రతిపాదనపై తర్జనభర్జనలు మొదలయ్యాయి. ఈ ప్రతిపాదనలపై కూడా భక్తుల నుండి ,మేధావుల నుండి అభిప్రాయసేకరణ మొదలైంది. అమలుచేసే విషయంలో మాత్రం అనేక సందిగ్ధతలు, సంశయాలు వినిపిస్తున్నాయి. దేశవిదేశాల నుండి తిరుమలకు రోజుకు లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. సాధారణరోజుల్లోనే 80వేలమంది వరకు భక్తులకు దర్శనం చేయిస్తుంటే వారాంతంలో 90వేలమందివరకు దర్శనం చేసుకోగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో భక్తులు దర్శనం టిక్కెట్, టైమ్‌స్లాట్ టోకెన్ లేని వారికి బీమా ఎలా అమలుచేయాలనేది అనుమానంగా మారింది. తిరుమలకు వచ్చిన భక్తులు అనారోగ్యంబారిన పడినా, గాయపడినా ఇప్పటివరకు టిటిడినే సొంత ఖర్చులతో వైద్యసదుపాయాలు అందిస్తుంది. ఎవరైనా కాలినడకమార్గాల్లో, ప్రమాదాల కారణంగా మరణిస్తే ఆర్థికసాయం అందిస్తుంది. తిరుమలకు వస్తున్న భక్తులు ఘాట్‌రోడ్లపైగానీ, కాలినడక మార్గాల్లో చేరుకుంటున్నారు. ఇలాంటి



పరిస్థితుల్లో ఘాట్‌రోడ్లపై ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతే, నడకమార్గాల్లో వన్యప్రాణుల వల్ల ప్రమాదాలు జరిగి మరణిస్తే ఆ భక్తులకు ఆర్థికసాయం టిటిడి అందిస్తున్న విషయం తెలిసిందే. ఇదేగాక సాధారణంగానే ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో బీమా సౌకర్యం కలిగిఉంటారు. అయినా వారికి ఇతోధికంగా ఆర్థికసాయం అందించాల్సి ఉందనే అభిప్రాయాలను ప్రస్తుత పాలకమండలి గట్టిగానే నిర్ణయించింది. ఇందుకు బీమా సదుపాయం కల్పించడమే ప్రధానమని ఆలోచనకు వచ్చేసింది. రోజుకు 80వేలమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరందరికీ బీమా సదుపాయం కల్పించడం సాధ్యమేనా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.భక్తులకు బీమా సంస్థలకు టిటిడి నే ఏ విధంగా ప్రీమియం చెల్లిస్తుందనేది కూడా సమాధానాలు లేని ప్రశ్నలే. భక్తుల వివరాలను వారి కుటుంబంలోని నామినీతోసహా సేకరించాల్సిన అవసరం ఉంది. అసలు ఏ ప్రాతిపదికన టిటిడి భక్తులకు బీమా సదుపాయం కల్పిస్తుందనేది ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్న అనుమానాలు. ఇప్పటికే తిరుమలకు వస్తున్న 80వేలమంది భక్తుల్లో ఆన్‌లైన్‌లో పలు రకాల దర్శనాలు 25-30వేల మంది భక్తులు, ఆఫ్‌లైన్‌లో 20వేలమంది, ఆర్జితసేవలు ఐదారువేలమంది, ఇదేగాక పలురకాల సిఫార్సులేఖల ద్వారా వస్తున్న భక్తులు మరో ఐదువేలమంది వరకు ఉంటున్నారు. వీరందరికీ ఎలా వర్తింపజేస్తారనేది ఇప్పుడు సందిగ్ధం. అయితే ఇప్పుడు ఈ బీమా సదుపాయం మాట పాలకమండలి బ్రాండ్‌కోసం ప్రాకు లాటనా?లేక భక్తులకు అమలుచేసేదిశగా ఆర్థికభారమేనా అనేది ముందు ముందు తేలిపోనుంది.

# ఏపిలో రానున్న సాంకేతిక అద్భుతాలు

### కేంద్ర శాస్త్ర, సాంకేతికశాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్

**విజయవాడ,జూన్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే సాంకేతికరంగంలో అద్భుతాలు ఏపీలో రానున్నాయని కేంద్రశాస్త్ర సాంకేతిక శాఖ సహాయమంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. అమరావతిలో ప్రతిష్టాత్మకమైన క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు నడుంబిగించిన సీఎం చంద్రబాబుకు, ఏపీ ప్రభుత్వానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఆంధ్రప్రదేశ్ మధ్య కుదిరినది కేవలం సాంకేతిక సయోధ్య మాత్రమే కాదు. భావి భారత సాంకేతిక సారథ్యానికి వ్యూహాత్మక పెట్టుబడిగా భావించాలన్నారు. సోమవారం విజయవాడలో జరిగిన క్వాంటం వ్యాలీ నేషనల్ వర్క్ షాప్‌కు వీడియో కాన్ఫరెన్సు



ద్వారా జితేంద్ర సింగ్ హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని 4 ప్రాంతాల్లో క్వాంటం పరిశోధనా కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. 17 రాష్ట్రాల్లో 152 సంస్థలు ఈ సాంకేతికతపై పనిచేస్తున్నాయని అన్నారు. ఏఐసీటీఈ ద్వారా బీటెక్ క్వాంటం టెక్నాలజీలో అందిస్తున్నట్లు వివరించారు. నేషనల్ క్వాంటం మిషన్ డిజిటల్, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను పర్యవేక్షిస్తోందని చెప్పారు. టెక్నాలజీ ఇండియాను సాధించటంలో క్వాంటం వ్యాలీ కూడా భాగస్వామి అవుతుందని స్పష్టం చేశారు. 9 జాతీయ మిషన్లలో క్వాంటం టెక్నాలజీ విప్లవం ఒకటని అందుకే నేషనల్ క్వాంటం మిషన్ ఏర్పాటు అయిందన్నారు.

### రేపటి నుంచి

## కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 30,ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ మీదుగా కన్యాకుమారికు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 07230 ఎక్స్‌ప్రెస్ జూలై 2,9,16,23వ తేదీల్లో ప్రతి బుధవారం సాయంత్రం 5.20గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి శుక్రవారం తెల్లవారుజామున 2.30గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07229 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూలై 4,11,18,25వ తేదీల్లో ప్రతి శుక్రవారం తెల్లవారుజామున 5.15గంటలకు కన్యాకుమారి నుంచి బయలుదేరి శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లో సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ,మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరుతో పాటు తమిళనాడులోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## పంచాయతీల్లోనూ స్మార్ట్ సేవలు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ పంచాయతీల్లోనూ స్మార్ట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. పంచాయతీల్లో వివిధ సేవలకు సంబంధించిన లింక్‌ను వాట్సప్ మన మిత్ర సేవలకు ప్రభుత్వం అనుసంధానిస్తోంది. ఈ నేపథ్యంలో ఇక నుంచి స్మార్ట్‌ఫోన్ నుంచే ఆస్తి పన్ను, తాగునీటి కుళాయి కనెక్షన్లపై రుసుములు, వ్యాపార లైసెన్స్ ఫీజులను చెల్లించొచ్చు. రాష్ట్రంలో 13,326 పంచాయతీల్లో ఉన్న ఇళ్లు, భవన యజమానుల్లో చాలా మంది రాష్ట్రం బయటే ఉంటున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. వాట్సప్ సేవల చెల్లింపులతో పంచాయతీల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం పంచాయతీల ద్వారా ఏటా రూ.822.46 కోట్ల ఆస్తి పన్ను వసూలు కావాలి. కొందరు కార్యదర్శులు, సిబ్బంది ప్రజల చేతిలో రశీదులు పెడుతున్నా చెల్లింపుల వివరాలు రికార్డుల్లో నమోదు చేయట్లేదు. ఇలాంటి అక్రమాల నియంత్రణకు ప్రభుత్వం గత ఏడాది 'స్వర్ణ పంచాయతీ పోర్టల్' ప్రారంభించింది. డైనమిక్ సిస్టంలో చెల్లింపులకు క్యూఆర్ కోడ్ జనరేట్ చేసి స్మార్ట్ ఫోన్ల ద్వారా స్కాన్ చేయించి చెల్లింపులు చేయిస్తున్నారు. ఈ విధానంతో 2024-25లో ఆస్తి పన్నువసూళ్లు రూ.486.10 కోట్లకు పెరిగాయి.

## అరోఇన్‌ఫ్రా పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్రాజెక్టు రద్దు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలోని నంద్యాల జిల్లాల్లో అరోఇన్‌ఫ్రా పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది. 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును నిర్మాణ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. డీపీఆర్ పూర్తి చేయడంలో జాప్యం దృష్ట్యా కేటాయింపులు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు సత్యసాయి జిల్లాల్లో 83 మెగావాట్ల విండ్ సోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. కనగానపల్లి మండలంలో బెర్రీ అలైస్ సంస్థ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించింది. అంతేకాకుండా అదానీ గ్రూప్‌నకు చెందిన 2 హైడ్రో పవన్ ప్రాజెక్టుల సామర్థ్యం పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతిచ్చింది. అల్లూరి జిల్లా పెదకోటలోని అదానీ ఎనర్జీ-4 అభ్యర్థన మేరకు ప్రాజెక్టు సామర్థ్యాన్ని వెయ్యి నుంచి 1800 మెగావాట్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విజయగనం అనకాపల్లి జిల్లాల పరిధిలోని రైవాడ పంప్డ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంచింది. అదానీ హైడ్రో ఎనర్జ వన్ లిమిటెడ్ అభ్యర్థనను కూడా ప్రభుత్వం ఆమోదించింది. కడప జిల్లా గండికోట అదానీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచింది.దీని సామర్థ్యాన్ని కూడా వెయ్యి నుంచి 1800 మెగావాట్లకు పెంచేందుకు అనుమతిచ్చింది. అదానీ రెన్యూవబుల్ ఎనర్జీ 51 ప్రతిపాదనను ఇంధన శాఖ ఆమోదించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# సిట్ అదుపులో చెవిరెడ్డి పిఎలు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పీఏలు బాలాజీ, నవీన్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఏపీ సరిహద్దుల్లోకి వస్తున్న రూ.8 కోట్ల 20 లక్షలసొమ్మును బాలాజీ తీసుకొచ్చినట్లు అభియోగాలు ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా శివారుల్లో పట్టుబడిన భారీ సొమ్ము ఉన్న వాహనాన్ని ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకుంది.ఈ సొమ్ము ఎవ్వరిదనే అంశంలో అనుమానాలు వచ్చినప్పటికి సిట్ విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. మద్యం కుంభకోణం పరిధిలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఈ సొమ్మును తరలిస్తున్నట్లు గుర్తించింది.వీటిని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పీఏలు బాలాజీ, నవీన్‌ను తరలిస్తున్నట్లు ఆధారాలతో సహాతెలుసుకుంది.వారి గురించి గాలిస్తుండగా, సిట్ బృందం వెంటాడుతుందనే భయంతో వీరిద్దరూ ఇండోర్ పారిపోయారు. ఇండోర్ నుంచి ఏపీలో వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు ఫోన్ చేస్తుండడంతో లోకేషన్ ఆధారంగా ఇండోర్‌కు వెళ్లాయి సిట్ బృందాలు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా ఇద్దరిని సిట్ బృందం ఇండోర్‌లో అదుపులోకి తీసుకుంది.గతంలో బాలాజీని పోలీసులు అరెస్టు చేశారని కోర్టులో వైసీపీ నేతలు హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. తమ అదుపులో లేరని అప్పట్లోనే సిట్ బృందం కోర్టుకు తెలిపింది. ఇక అప్పటి నుంచి బాలాజీ, నవీన్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసిన సిట్ ఎట్టకేలకు ఇండోర్‌లో అదుపులోకి తీసుకున్నారు.

## వాయిదా పడిన డిఎస్సీ పరీక్షలు నేటి నుంచి

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మెగా డీఎస్సీ ఆన్‌లైన్ రాత పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ పరీక్షలు ఈ నెల 6వ తేదీ నుంచి మొత్తం 154 పరీక్ష కేంద్రాల్లో జరుగుతున్నాయి. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 30వ తేదీ నాటికి ఈ పరీక్షలు పూర్తి కావల్సి ఉంది. అయితే జూన్ 20,21 తేదీల్లో నిర్వహించవల్సిన పరీక్షలను అంతరాజతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం వాయిదావేసారు. ఈ పరీక్షలను జులై 1, 2వ తేదీల్లో నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అప్పట్లో తెలిపింది. దీంతో మారిన ఈ రెండు రోజుల డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను తాజాగా విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 20, 21 తేదీల్లో జరగాల్సిన పరీక్షల తేదీలతోపాటు, పరీక్ష కేంద్రాలలోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ రెండు తేదీల్లో పరీక్షలు ఉన్న విద్యార్థులు మారిన కొత్త హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని అభ్యర్థులకు సూచించింది. ఈ మేరకు పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలు మార్చిన హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.


## జాతీయ క్రీడాపోటీల విజేతలకు ప్రోత్సాహకాలు

**విజయవాడ జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీకి చెందిన జాతీయ క్రీడాపోటీల విజేతలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో జరిగిన 38 వ జాతీయ పోటీల్లో గెలుపొందిన 15 మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ అథారిటీ, ప్రభుత్వం ప్రోత్సాహకాలు విడుదల చేసింది. మొత్తం రూ.91.75 లక్షలు విడుదల చేసింది.ఈ అంశాన్ని క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మీడియా సమావేశంలో ప్రస్తావిసూయ్త క్రీడాకారులకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతును ఇస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపును తీసుకుని వచ్చిన టెన్నిస్ ఆటగాడు మైనేని సాకేత్ ప్రభుత్వంలో డిప్యూటీ కలెక్టరు ఉద్యోగం ఇచ్చిన విషయం గుర్తు చేసారు.పీవీ సింధు కూడా డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్నారన్నారు.క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు డిమాండ్ చేసారు.ఇళ్లకు బిగిస్తున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు వల్ల వినియోగదారులకు, ప్రజలకు కలిగే లాభం ఏమిటని నిలదీశారు. వినియోగదారుల గొంతు కోయడానికి, అదానీ, షిర్డీసాయి కంపెనీలను ఉద్ధరించడానికే వీటిని అమరుస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, బిగించిన వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఒక్కో స్మార్ట్ మీటర్ రూ.12వేల నుంచి రూ.18 వేల వరకు ఖర్చవుతుందని, ప్రతినెలా ఇచ్చే విద్యుత్ బిల్లులో దీనిని కలుపుతారని చెప్పారు. రాష్ట్రంలోని వినియోగదారులపై ఏడాదికి భారం రూ.50వేల కోట్లు



ఉంటుందన్నారు. ఈ అంశంపై కరపత్రాలు ద్వారా తాము ప్రజలకు వివరిస్తున్నామని, ప్రజలు అంగీకరించి వీటికి వ్యతిరేకంగా దరఖాస్తులపై సంతకాలు చేస్తున్నారని చెప్పారు. కేంద్రం ఆదేశాలకు లొంగకుండా ప్రజల క్షేమం కోరుకుంటే వెంటనే స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేసేందుకు వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సం ఘాలతో భవిష్యత్ కార్యక్రమంపై చర్చిస్తామన్నారు.

## సార్వత్రిక సమ్మెకు వామపక్షాల మద్దతు: రామకృష్ణ

**విజయవాడ జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ చెప్పారు. విజయవాడలోని దాసరి భవన్‌లో 10 వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ పరిశ్రమల కోసం ఉలవపాడు వద్ద చేపట్టిన బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు చేపట్టిన నిరసనకు వామపక్ష పార్టీలు సంఘీభావం ప్రకటించాయన్నారు. జులై 2న ఆ గ్రామాల్లో పర్యటించి వారికి మద్దతుగా ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొంటామని చెప్పారు. ప్రజలపై భారంపడే అదానీతో సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను నిలిపివేయాలని వామపక్ష పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఇండోసోల్, గ్రీన్‌కో కంపెనీలు జగన్ బినామీలని ఆరోపించారు. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక ఆ కంపెనీలకే భూములు కట్టబెట్టాలని చూడటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

## చేనేతలకు సముచిత న్యాయం చేయాలి

### ప్రభుత్వానికి అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం నేతల విజ్ఞప్తి

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత కులాలకు సముచిత సామాజిక న్యాయం చేయాలని,జనభాలో 6శాతం పైగా వున్న చేనేత కులాల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు వెయ్యాలని అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రవికుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని బ్రాంచి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికంగా వెనుకబడిన చేనేత కులాలను ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలిచ్చి ఆదుకోవాలన్నారు. అలాగే పద్మశాలి కార్పొరేషన్కి తగనన్ని నిధులు మంజూరు చేయాలని, దాంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరించే విధంగా కఠినంగా అమలు చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ చేనేత కులాల వారు



**సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రవికుమార్**

ఆర్థిక వెనుకబాటుతనం వల్ల ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనే పరిస్థితులు లేనందున వారికి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు, శాసనమండలి, రాజ్యసభల్లోనూ, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన పద్మశాలి, ఇతర చేనేత కులాల వారికి అవకాశం కల్పించి సముచిత సామాజిక న్యాయం చేయాల్సిందిగా కోరారు. అమరావతి మరియు సింహాచలం దేవస్థానాలలో పద్మశాలి అన్నసత్రాలకు స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.





### తిరుపతి-చిక్కమగళూరు

## మధ్య కొత్త రైలు

### రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్

**గుంతకల్లు రైల్వే, జూన్ 30,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ తిరుపతి నుంచి నైరుతి రైల్వే మైసూరు డివిజన్ చిక్కమగళూరు మధ్య కొత్త రైలు సర్వీసులను నడిపేందుకు రైల్వే బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.రాష్ట్రంలోని రాయలసీమ, కర్ణాటక ప్రాంతాల మధ్యత్వరలో ప్రారంభం కాబోతున్న ఈ రైళ్ల నిర్వహణకు సంబంధించి రైల్వే బోర్డు కోచింగ్ విభాగం సంయుక్త సంచాలకులు వివేక్ కుమార్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి నుంచి చిక్కమగళూరు వెళ్లే నెంబర్ 17423వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి గురువారం రాత్రి 9గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 10.30గంటలకు చిక్కమగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చిక్కమగళూరునుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17424వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు చిక్కమగళూరు నుంచి ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి శనివారం ఉదయం 7గంటలకు తిరుపతి చేరుకుంటుంది. త్వరలో పట్టాలెక్కబోతున్న ఈ రైళ్లు మార్గమధ్యంలో పాకాల, చిత్తూరు,కాట్పాడి, జోలార్‌పేట్, కుప్పం, బంగారుపేట, వైట్ ఫీల్డ్,క్రిష్ణారాజాపురం, బెంగళూరు, చిక్‌భన్వరా, తుముకూరు, తిప్తూరు, అరిసికెర, దేవనూరు, బిరూర్, కడూర్, బసిలేహళ్లి, సకరాయపట్టణం స్టేషన్లలో నిలుస్తాయి.

## అన్నమయ్య జిల్లా రోడ్డు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు వైఎస్ జగన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్నమయ్యజిల్లాల్లో సోమవారం తెల్లవారుజామున టెంపో వాహనాన్ని లారీ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై జగన్ స్పందించారు. శ్రీవారి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదానికి గురి కావడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రంలో అరాచక పాలన

### వైఎస్సార్సీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వైకాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగంచేపట్టాల్సిన కార్యాచరణపై సోమవారం జరిగిన కార్యక్రమంలో సజ్జల మాట్లాడుతూ పార్టీకి నిజమైన బలం కార్యకర్తలే అన్నారు. మన నాయకుడు జగన్ శక్తి కూడా కార్యకర్తలే. పార్టీ తన ప్రస్థానంలో అనేక రికార్డులు సృష్టించింది. సంక్షేమానికి నిజమైన అర్థం చెప్పిన పాలన మనది. అదే కూటమి ప్రభుత్వంపై ఏడాది పాలనతోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని,అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రశ్నించే గొంతులు నొక్కుతోంది. ఎక్కడికక్కడ అణిచివేసిన ధోరణితో పని చేస్తోందని, ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందన్నారు. పార్టీలో అన్ని కమిటీల నియామకం పూర్తయితే 18లక్షల మంది క్రియాశీలక సభ్యులవుతారు. అప్పుడు చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలు, రాష్ట్రానికి చేస్తున్న నష్టాలను ఇంకా గట్టిగా ప్రచారం చేయగలమన్నారు. అందుకే ఎన్నికలు ఎప్పుడొచ్చినా మైనారిటీలంతా మన వెంటే ఉండేలా మీరంతా కృషి చేయాలన్నారు.

### తిరుచానూరులో విషాదం

## కారులో యువకుల మృతదేహాలు

**తిరుపతి,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగరం సమీపంలోని తిరుచానూరులో విషాదం జరిగింది. ఈ విషాద సంఘటన సోమవారం మధ్యాహ్నం వెలుగు చూసింది. తిరుపతి జిల్లాకేంద్రానికి సమీపంలోని తిరుచానూరు రంగనాథంవీధిలో ఆదివారం సాయంత్రంకారులో వినయ్,దిలీప్ (30)ఇద్దరూ మద్యం సేవించారు. బీర్లుతాగిన మత్తులో కారులోనే అలానే నిద్రించారు. ఏసి ఆగిపోవడంతో కారులో ఊపిరాడక ఇద్దరూ ప్రాణాలుకోల్పోయారు. కారులో నాలుగు బీరు సీసాలు కూడా ఉన్నాయి.సోమవారం మధ్యాహ్నం వరకు కూడా కారు అలాగే ఉండటంతో అనుమానంతో స్థానికులు తిరుచానూరు పోలీసులకు సమాచారం అందించగా కారు అద్దాలు పలగలగొట్టి యువకుల మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. తిరుచానూరు ఎస్ఐ సాయినాథ్ చౌదరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు యువకులు తిరుచానూరు వాసులుగానే పోలీసులు గుర్తించారు.కాగా కారు ఢిల్లీ రిజిస్ట్రేషన్‌గా ఉండటాన్ని పోలీసులు కనుగొన్నారు. కాగా కారుపైభాగాన్ని పూర్తిగా కవర్‌తో కప్పి ఉంచారు. దీన్ని బట్టిపలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మద్యం సేవించడం ఎవరైనా చూస్తారేమోనని ముందుగానే ఊహించి ఇలా చేశారా అనే అనుమానాలు పోలీసులు వ్యక్తం చేస్తున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 1, జూలై 2025




# ఎమ్మెల్యేలూ.. పారాహుషార్

**నాన్ సీరియస్ ఎమ్మెల్యేల లెక్క తీస్తున్న చంద్రబాబు**

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త

ఇంతవరకూ ఒక లెక్క...ఇకపై మరో లెక్క. విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎమ్మెల్యేల భరతం పట్టేందుకు రంగం సిద్ధం అయింది. పలువురు ఎమ్మెల్యేల ఆగడాలపై ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబుకు నివేదిక అందింది. కొన్ని నియోజకవర్గాల్లో ఏడాది పాలనలో చెడ్డపేరు రావడాన్ని ఆయన సీరియస్‌గానే తీసుకున్నారు. ఎమ్మెల్యేలలో నాన్ సీరియస్ కేటగిరిని చంద్రబాబు రెడీ చేస్తున్నారు. ప్రజల పనులు, పార్టీ పనులు, ఎమ్మెల్యేగా 8వ పేజీలో

# విశాఖకు ప్రత్యేక గుర్తింపు

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షునిగా పల్లా -బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా మాధవ్ -పెద్ద పీట వేసిన కూటమి ప్రభుత్వం -హర్షం వ్యక్తం చేస్తున్న విశాఖ వాసులు**





8లో

## అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు

# ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా

# పి.వి.ఎన్.మాధవ్



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త

సమర్ధత...కార్యదక్షత...వెరసి... పివిఎన్ మాధవ్. ఏ వ్యక్తి అయినా సమాజంలో ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే.. కృషి, పట్టుదలతో బాటు...క్రమశిక్షణ, అంకితభావం.. ఉన్నతమైన వ్యక్తిత్వం అనే మూడు లక్షణాలు కూడా అవసరం.అందునా రాజకీయం వంటి క్లిష్టమైన రంగంలో రాణించడం అంత సులభం కాదన్నది వాస్తవం. అటువంటి రాజకీయ రంగంలో కూడా తన ప్రతిభా పాటవాలతో రాణిస్తున్న నాయకుడే మాజీ ఎమ్ ఎల్ సీ, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌గా పిలువబడే పోకల వెంకట నాగ మాధవ్. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ తొలి అధ్యక్షుడిగా పేరుగాంచిన మాజీ ఎమ్మెల్సీ పివి చలపతిరావు కుమారుడిగా మాధవ్ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, భారతీయ జనతా పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్నారు. సీనియర్ బిజెపి నాయకులు పివి చలపతి రావు తనయునిగా రాజకీయ అరంగేట్రం చేసినా...కేవలం వారసత్వాన్ని మాత్రమే నమ్ముకోకుండా... తండ్రి చాటు తనయునిగా వుండిపోకుండా...తన సమర్ధతతో తండ్రికి తగ్గ తనయునిగా ఎదిగి... బిజెపి అధిష్టానం దృష్టిలో కూడా గుర్తింపు పొందిన నాయకుడు పివిఎన్ మాధవ్. విద్యార్దినాయకునిగా రాజకీయ అరంగేట్రం చేసిన మాధవ్ గుడిలోవ విజ్ఞాన విహార్ సంఘ్ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం, భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ అరంగేట్రం చేశారు. ఆ తర్వాత భారతీయ జనతా యువ మోర్చాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా అనేక కీలక పదవులను సమర్ధవంతంగా నిర్వహించారు. 2017 నుండి 2023 మార్చి వరకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పనిచేసిన మాధవ్, ప్రజల మనసును గెలుచుకున్నారు. సాధారణంగా ఎమ్ఎల్‌సి అంటే ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధం లేని పదవిగా అపోహ వుండేది. కానీ.. మాధవ్ ఆ అపోహను చెరిపేసి, ఎమ్ఎల్‌సి పదవిని ఎమ్ఎల్ఏ పదవితో సమానంగా వ్యవహరించేలా చేశారు. నిత్యం ఉత్తరాంధ్ర ప్రజలతో మమేకమవుతూ...వారి సమస్యలను వింటూ... వాటి పరిష్కారానికి తనవంతు 8వ పేజీలో



**ఉత్తరాంధ్రకు దక్కిన గుర్తింపు**

# 50 మెగావాట్ల సామర్ధ్యంతో 15 వేల సోలార్ ప్లాంట్లు



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని వినియోగదారులకు 50 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 15 వేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసామని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో సబ్సిడీపై గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఏపీఈపీడీసీఎల్ గృహ వినియోగదారుల నుంచి స్పందన రోజురోజుకి పెరుగుతుందని సీఎండి తెలిపారు. 2024 నుంచి 2025 ఏప్రిల్ నెలాఖరు నాటి వరకు 10 వేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయగా మే, జూన్.. కేవలం ఈ రెండు నెలల్లోనే మరొక 5 వేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసామని, ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్లాంట్లు ఏర్పాటు 8వ పేజీలో

**పృథ్వీతేజ్ ఇమ్మడి, సీఎండి, ఏపీఈపీడీసీఎల్ -కేవలం రెండు నెలల్లో మరొక 5 వేల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు -వర్చువల్ నెట్ మీటరింగ్‌పై అపార్ట్‌మెంట్ వాసుల ఆసక్తి -వినియోగదారులకు 115 కోట్ల రూపాయల లబ్ధి -విద్యుత్ బిల్లుల్లో గణనీయమైన తగ్గుదల**

## ప్రజా దర్బార్‌కి వచ్చే వినతులు

# సత్వరమే పరిష్కరించాలి

**వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్**



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఏ ప్రజాదర్బార్‌కి వచ్చే వినతులు ఎక్కువగా భూ సంబంధితమైనవి వస్తున్నాయని, వీటి పరిష్కార విషయంలో నిశిత పరిశీలన అవసరమని, న్యాయబద్ధంగా ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని విఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటిన్ కమిషనర్ విశ్వనాధన్‌లు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం విఎంఆర్‌డిఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కి బాధితుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్‌లో విఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాధన్‌లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారిద్దరూ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులు సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. ఒకసారి వినతి ఇచ్చిన వారు పదే పదే కార్యాలయం చుట్టూ తిరగకూడదని, బాధితులకు సత్వర న్యాయం చేయాలని సూచించారు. వినతుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూసేకరణకి చెందిన ఫిర్యాదులను లోతుగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యాయ పరమైన వాటిని మినహా మిగిలిన ఫిర్యాదులు, వినతులు గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. బాధితుల సమస్యలు స్వయంగా విని ఆయా అంశాలపై సంబంధిత అధికారులకి పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజా దర్బార్‌కి మొత్తం ఫిర్యాదులు- 11 వచ్చాయి. వీటిలో ప్లానింగ్ -5, ఎస్టేట్ - 3, సాంకేతిక విభాగం-2, ఇతర విభాగం-1 చొప్పున ఫిర్యాదులు అందాయి. జాయింట్ కమిషనర్ కె.రమేష్, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన గణాంక అధికారి హరి ప్రసాద్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పనికి పైసా వసూళ్లు..!

**వీఎంఆర్డీఏలో పెరిగిన అవినీతి -దృష్టి సారించాలని కూటమి ప్రభుత్వంకి విజ్ఞప్తి**

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త

విశాఖ మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్మెంట్ ఆథార్టీ ప్లానింగ్ విభాగం నేడు అవినీతి విమర్శలకు అడ్డగా మారింది. ఇక్కడ కాసుల ఇస్తేనే పనులు చేసే పరిస్థితి మారింది. అనుమతుల పేరుతో అడ్డగోలగా వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వచ్చి పడుతున్నాయి. మాస్టర్న్ పునఃపరిశీలనను అడ్డంపెట్టుకొని భారీగా దండుకుంటున్నారు. పలువురు ఎల్డీపీ (లైసెన్స్ టెక్నికల్ పర్సన్)లు కీలక అధికారులతో కలిసి తెరవెనుక ఉండి కథ నడిపిస్తున్నారనే విమర్శలు 8వ పేజీలో



## జూలై 2 నుంచి

# నౌకా విహార యాత్రలు



8లో

## గంజాయి కేసులో

# నిందితుడికి 14 ఏళ్ల జైలు

**తీర్పు వెల్లడించిన విశాఖపట్నం మెట్రోపాలిటన్ ఒకటవ అదనపు జిల్లా కోర్టు -అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గంజాయి కేసులో నిందితుడు నెల్ల తేజమూర్తికి 14 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్షా 49 వేలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం మెట్రోపాలిటన్, ఒకటవ అదనపు జిల్లా కోర్టు తీర్పు వెలువరించినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

**కేసు వివరాలు ఇలా ఉన్నాయి..**

2019 ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 2:30 గంటలకు యలమంచిలి టౌన్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై జి.నారాయణరావు సారథ్యంలో పోలీసులు ఏంహెచ్-16 వద్ద బిపిసిఎల్ పెట్రోల్ బంక్ సమీపంలో వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సమయంలో తుని నుండి అనకాపల్లి వైపు వస్తున్న ఐచర్ వ్యాన్ (ఏపీ 31టిడబ్ల్యూ 7888)ను ఆపి 8వ పేజీలో



# 50 మెగావాట్ల సామర్థ్యంతో 15 వేల సోలార్ ప్లాంట్లు

7వ తరువాయి ..

చేయనున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో అపార్ట్మెంట్ నివాసాలు ఎక్కువగా ఉన్నందున అపార్ట్మెంట్లపై వ్యక్తిగత సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అవకాశం లేనందున ఆదే డివిజన్ పరిధిలో వేరొక ప్రాంతంలో వినియోగదారునికి మరొక సొంత ఇల్లు ఉన్నట్లయితే ఆ ఇంటి మిద్దెపైన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని అక్కడ ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్ యూనిట్లను వర్చువల్ నెట్ మీటరింగ్ పద్ధతి ద్వారా ఈపీడీసీఎల్ గ్రిడ్ కు ఎక్స్ పోర్ట్ చేసి అపార్ట్మెంట్ నివాసంలో వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ రకమైన వర్చువల్ నెట్ మీటరింగ్ పద్ధతికి వినియోగదారుల నుంచి మరింత ఆసక్తి పెరిగిందని తెలిపారు. ఒక్కసారి పెట్టుబడితో 20 ఏళ్ల వరకు ఇంటికి సరిపడా విద్యుత్ వినియోగించడంతో పాటు, మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు పంపించి ఆదాయం పొందే అవకాశాలు ఉండడంపై దీనికి ఆదరణ పెరుగుతోందన్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటున్న వారిలో 80శాతం 3 కిలోవాట్ల సామర్థ్యం తో రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటివరకు 50,002 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన 15,120 రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను గ్రిడ్ కు అనుసంధానించడం ద్వారా వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సెంట్రల్ ఫైనాన్స్ అసిస్టెన్స్ (సబ్సిడీ)గా 115 కోట్ల రూపాయలు లబ్ది చేకూరిందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 1650 మంది వినియోగదారులకు 5054 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లు, పార్వతీపురం మన్యం 289 మందికి 880 కిలోవాట్లు, విజయనగరం 1549 మందికి 4845 కిలోవాట్లు, విశాఖపట్నం 2056 మందికి 7511 కిలోవాట్లు, అనకాపల్లి 1239 మందికి 3827 కిలోవాట్లు, అల్లూరి సీతారామరాజు 9 మందికి 30 కిలోవాట్లు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ 943 మందికి 3022 కిలోవాట్లు, కాకినాడ 1676 మందికి 5815 కిలోవాట్లు, తూర్పుగోదావరి 1716 మందికి 5818 కిలోవాట్లు, పశ్చిమగోదావరి 1794 మందికి 5898 కిలోవాట్లు, ఏలూరు 2199 మందికి 7298 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లను గ్రిడ్‌కు అనుసంధానించామని వివరించారు. ఈ పథకాన్ని వినియోగ దారులకు మరింత చేరువ చేసేందుకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు తమ ఇంటి మిద్దెపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకొనే అవకాశాన్ని వినియోగించుకోవాలని సీఎండి విజ్ఞప్తి చేసారు. ఈ పథకంలో భాగంగా ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలనుకొనే వినియోగదారులు తమ ఇంటి పైకప్పుపై కనీసం 100 చదరపు అడుగుల స్థలం కలిగి ఉండాలన్నారు. ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొన్నవారికి 30,000 రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేలు, 3 కిలోవాట్లకు గరిష్టంగా 78,000 రూపాయల వరకు సబ్సిడీ లభిస్తుందని బి సి లకు అదనంగా 20,000 రూపాయల సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. 3 కిలోవాట్లు ఏర్పాటు చేసుకొన్న ఇంటికి నెలకు కనీసం 360 యూనిట్ల వరకు ఉత్పత్తి అవుతుందని, ఇంటి అవసరాలకు వాడుకోగా మిగిలిన అదనపు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చన్నారు. అపార్టుమెంట్లలోని కామన్ సర్వీస్‌కు ఉన్న కాంట్రాక్టు లోడుకు అనుగుణంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. 500 కిలోవాట్ల వరకు కిలోవాట్‌కు 18,000 రూపాయల చొప్పున సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేసుకొనేందుకు ఈఎంఐ పద్ధతిలో చెల్లించేందుకు అతి తక్కువ వడ్డీకి బ్యాంకులు రుణాలను సమకూరుస్తున్నామన్నారు. వినియోగదారులు పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని, అందులో ఎంపానల్ అయిన 503 మంది వెండర్స్ లో తమకు నచ్చిన వారివద్ద నుంచి సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు గానీ, నెట్ మీటర్ కోసం గానీ ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని స్పష్టం చేసారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ ను సందర్శించవచ్చని తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగదారులకు చేరువ చేసేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ సీఎండి అభినందనలు తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేయవచ్చని సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

# ఎమ్మెల్యేలూ.. పారాహుషార్

7వ తరువాయి ..

బాధ్యతల నిర్వహణ విషయంలో సీరియస్ నెస్ లేకుండా సొంత పనులతో పాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడపడానికి అలవాటు పడిన వారికి ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రెండో తేదీ నుంచి టీడీపీ నిర్వహించనున్న.. ఏడాది పాలన విజయాల ప్రచార కార్యక్రమంపై చంద్రబాబు ప్రత్యేక సమావేశం పెట్టారు. కానీ ఈ సమావేశానికి పదిహేను మంది ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. మొత్తం ఆహ్వానించిన వారిలో యాభై మంది రాలేదు. వీరిలో కొంత మంది వచ్చి సంతకాలు చేసి వెళ్లారు. కొంత మంది కాసేపు ఉండి వెళ్లారు. వీరందరి జాబితాలను చంద్రబాబు సేకరించారు. అదే విషయాన్ని ముగింపు సందర్భంగా చెప్పారు. కొంత మంది గుళ్లకు వెళ్లామని.. మరికొంత మంది విదేశీ పర్యటనలకు వెళ్లామని సమాచారం ఇస్తున్నారని.. పార్టీ కార్యక్రమం కంటే అవే ముఖ్యమనుకుంటే చేసుకోవచ్చన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లేవాళ్లు.. నాటా, టాటా సభలకు టిక్కెట్లు బుక్ చేసుకున్న వారి గురించి కూడా తెలుసని.. అలాంటి వారికి టాటా చెప్పేస్తానని హెచ్చరించారు. పార్టీ పరమైన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేస్తే సహించకూడదని నిర్ణయించుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండని వారిని వదులుకునేందుకు కూడా సిద్ధమని చెబుతున్నారు. ఇప్పటికి ఏడాదే అయింది కాబట్టి.. హెచ్చరికలు జారీ చేస్తున్నానని, సీరియస్ గా తీసుకోని వారి విషయంలో.. తర్వాత ఎంత ఒత్తిడి చేసినా ప్రయోజనం ఉండదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం.

# ప్రతి పనికి పైసా వసూళ్లు..!

7వ తరువాయి ..

వెల్లువెత్తుతున్నాయి. వీఎంఆర్డీఏకు కూతవేటు దూరంలోని ఓ ప్రైవేటు కార్యాలయంలో అక్రమాలకు వ్యూహ రచన సాగిస్తున్నారు. లేఅవుట్ల క్రమబద్ధీకరణ, అనుమతులకు ఇక్కడే బేరాలు సాగిస్తున్నారు. అన్ని సక్రమంగా ఉన్న దస్త్రాలకూ ఈ బెడద తప్పడం లేదు. తాజాగా బృహత్తర ప్రణాళికలో మార్పులకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఇందులో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి.. దరఖాస్తుదారులతో మాట్లాడు కుంటున్నారు. ముఖ్యంగా భూవినియోగ మార్పిడి, రోడ్ల వెడల్పు తగ్గించడం, పెంచడం వంటి అంశాలపై లావాదేవీలు సాగిస్తున్నారు. విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పట్టాలెక్కించేందుకు శ్రమిస్తోంది. బృహత్తర ప్రణాళిక రోడ్లు, మెట్రో రైలు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ అనుసంధాన రోడ్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటిలో వీఎంఆర్డీఏది క్రియాశీలక పాత్ర. ఇంతటి ముఖ్య సమయంలో ఆ విభాగంలో పనిచేసే పలువురు అధికారులు కొన్ని అనుమతుల విషయంలో సంబంధంలేనట్లు వ్యవహరిస్తున్నారు. సమస్యలకు పరిష్కారమార్గాలు చూపకపోవడం అభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తోంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అవినీతి అధికారుల పనితీరుపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

# గంజాయి కలిగి ఉన్న వ్యక్తికి 12 ఏళ్ల జైలు

## - రూ.లక్షా 20 వేలు జరిమానా




విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

గంజాయి కలిగి ఉన్న యువకునికి 12 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నగరంలోని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎం వెంకటరమణ సోమవారం తీర్పు చెప్పారు. జైలు శిక్షతోపాటు లక్ష ఇరవై వేలు జరిమానా చెల్లించాలని లేని పక్షంలో అదనంగా ఆరు నెలలు సాధారణ శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవీఎస్ఎన్ ప్రసాద్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు దేవర శివ(28) అల్లూరి సీతారామ రాజు జిల్లా కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొలిగొండ మండలం రావాల పల్లి నివాసి. వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్. 2017 ఫిబ్రవరి రెండవ తేదీన ముందస్తు సమాచారం మేరకు కొయ్యూరు పోలీసులు పచింత గ్రామం శివారులోని తారు రోడ్డు దగ్గర పోలీసులు కాపుకాశారు. అక్కడ రోడ్డు దగ్గర ఇద్దరు వ్యక్తులు నాలుగు గోని మూటలతో నిల్చుని ఉన్నారు. అక్కడికి వెళ్లి పోలీసులు తమ దగ్గర ఏమున్నాయని ప్రశ్నించగా వారు సరైన సమాధానం చెప్పలేదు. ఇంతలో నిందితులు పారిపోతుండగా రెండో నిందితుడైన దేవర శివను పోలీసులు పట్టుకున్నారు. నాలుగు గోన్ సంచుల్లో 96 కేజీల గంజాయిని గుర్తించారు. గంజాయికి సంబంధించి నిందితుడు శివుని ప్రశ్నించగా తాము ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి మైదాన ప్రాంతం ద్వారా తునికి చేర్చి అక్కడి నుండి వివిధ మార్గాల ద్వారా తమిళనాడుకు పంపిస్తామని సమాధానం ఇచ్చాడు. కొయ్యూరు పోలీసులు నిందితునిపై ఎన్‌డిపిఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి నేరాభియోగాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తిపై విధంగా తీర్పునిచ్చారు.

# వాలంటరీ కుటుంబ సభ్యుడు వైద్యంకి కోడిగుడ్ల చేయూత

## రూ. 5000తో పాటు ఉచిత వైద్యం అందించిన కార్పొరేటర్ పూర్ణిమ

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త



వార్డు ప్రజలు తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ సొంత నిధులతో చేయూతనందిస్తున్న ప్రజా బంధువు, నిస్వార్థ సేవకులు 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, 41వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ మరో పేద కుటుంబం వైద్యానికి చేయూత అందించారు. వాలంటరీ కుటుంబ కుటుంబ సభ్యుడు లివర్ సమస్యతో బాధపడుతున్న మజ్జి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 5000 సొంత నిధులను మెడికల్ ఖర్చులకు అందజేశారు. అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకుని, ఆసరా లేని కుటుంబానికి ధైర్యాన్నిచ్చి ఏబీసీ ఆసుపత్రిలో పూర్తి వైద్యం అందించేలా కార్పొరేటర్ కోడిగుడ్ల దంపతులు ముందుకు వచ్చారు. వార్డు సమస్యల పరిష్కారంతోపాటు, ప్రజలకు అండగా ఉండటం తమ బాధ్యత అన్నారు. మురికివాడ ప్రాంతవాసులు, పేదలు అత్యధికంగా ఉన్న తమ వార్డు జ్ఞానాపురంలో అత్యధిక నిధులతోపాటు, ప్రజా సమస్యలు పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్, మేయర్, స్థానిక ఎమ్మెల్యే ను ఈ సందర్భంగా కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, కోడిగుడ్ల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, దళిత సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, ఈశ్వరి, దేవి, మురళి, శేఖర్, సాయి, ఆకుల, రత్నకుమారి, సింధు, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 2 నుంచి ..

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త :

3 ప్రయాణాల కోసం కార్డెలియా క్రూయిజ్‌లు విశాఖపట్నం చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర అధ్యక్షులు కె.విజయ్ మోహన్ తెలిపారు. ఇది ప్రతి సోమవారం చెన్నై నుండి బయలుదేరి బుధవారం విశాఖపట్నం చేరుకుంటుందని, ప్రతి బుధవారం విశాఖపట్నం నుండి బయలుదేరి పాండిచ్చేరి మీదుగా శనివారం చెన్నై చేరుకుంటుందని తెలిపారు. ఈ నౌకలో 796 క్యాబిన్లు ఉన్నాయని, 1800 మంది ప్రయాణీకులను తీసుకెళ్లవచ్చని అన్నారు. వాటిలో మొత్తం 311 క్యాబిన్లతో కూడిన ఇన్సైడ్ సైడ్ స్టేట్ రూమ్, ఓషన్ వ్యూలో 400 క్యాబిన్లు, బాల్కనీలో 63 క్యాబిన్లు, 3 సూట్ రూమ్‌లు మరియు 1 ఛైర్మన్ సూట్ ఉన్నాయని తెలిపారు. జూన్ 30న చెన్నై నుండి 2 రాత్రుల సముద్రయానంలో బయలుదేరి జూలై 02న వైజాగ్ చేరుకుంటుందని, జూలై 2న విశాఖపట్నం నుండి 3 రాత్రుల ప్రయాణంలో బయలుదేరి జూలై 5న చెన్నై చేరుకుంటుందని తెలిపారు. తిరిగి జూలై 7న చెన్నై నుండి 2 రాత్రుల సముద్రయానంలో బయలుదేరి జూలై 09న వైజాగ్ చేరుకుంటుందని, జూలై 9న విశాఖపట్నం నుండి 3 రాత్రుల ప్రయాణంలో బయలుదేరి జూలై 12న చెన్నై చేరుకుంటుందని తెలిపారు. జూలై 14న చెన్నై నుండి 2 రాత్రుల వాయేజ్‌లో బయలుదేరి జూలై 16న విశాఖపట్నం నుండి 3 రాత్రుల వాయేజ్‌లో జూలై 16న వైజాగ్ సెయిల్స్‌కు చేరుకుని జూలై 18న చెన్నై చేరుకుంటుందని తెలిపారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా..

7వ తరువాయి ..

కృషిచేస్తూ ప్రజానాయకునిగా పేరుగాంచారు. మరోవైపు బిజెపి నాయకులను, కార్యకర్తలను కలుపుకు పోతూ ఉత్తరాంధ్రాలో పార్టీ పటిష్ఠతకు ఎనలేని కృషిచేసి అధిష్టానంతో కూడా శభాష్ అనిపించుకున్నారు. బహుభాషాకోవిదుడు...చక్కని అనువాదకునిగా..మాధవ్ తెలుగుతోబాటు, హిందీ, ఆంగ్ల భాషల్లో కూడా తనకున్న ప్రతిభాపాటవాలతో సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో బాటు, అనేకమంది బిజెపి జాతీయ నాయకుల కోసం అనేక ప్రసంగాలను తెలుగులోకి అనువదించి జాతీయ స్థాయిలోసైతం గుర్తింపు పొందారు. ప్రసంగం చేసేవారి భావాన్ని గ్రహించి దానికి తగ్గట్టుగా అనువాదం చేయడంలో మాధవ్ ది అందెవేసిన చెయ్యి అనే చెప్పాలి. అందుకే ప్రధాని మోడీతోబాటు అనేకమందికి అనువాదకునిగా మొదటి ఛాయిస్ మాధవ్ అంటే అతిశయోక్తికాదేమో. మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా మాధవ్ ప్రత్యేక సేవలు అందించారు. మాధవ్ ప్రతిభాపాటవాలను గుర్తించిన బిజెపి అధిష్టానం ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు ప్రజలు ఎక్కువగా నివసించే అగ్లే ప్రాంతంలోని లాతూర్, బీడ్ జిల్లాలకు ఇన్‌చార్జిగా మాధవ్ ను నియమించింది. తనపై అధిష్టానం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అక్కడి ఎన్నికల ప్రచారంలో అహోరాత్రులు శ్రమించి బీజేపీ విజయానికి ముఖ్య భూమిక పోషించారు.

### ఫడ్నవీస్‌తో మాధవ్‌కు ఆసక్తికర అనుబంధం..

మాధవ్ కుటుంబ చరిత్రలో మరో ఆసక్తికర కోణం కనిపిస్తుంది. ఇందిరాగాంధీ కాలంలో అత్యవసర పరిస్థితుల్లో మాధవ్ తండ్రి పివి చలపతిరావు మహారాష్ట్రలో అజ్ఞాత జీవితం గడిపిన సమయంలో, చలపతిరావుకు భోజనం అందించడంలో ప్రస్తుతం మహారాష్ట్రలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ తన చిన్నతనంలో కీలక పాత్ర పోషించారట. ఇప్పుడు అదే ఫడ్నవీస్ ప్రభుత్వ ఏర్పాటు చేసే ప్రక్రియలో నాటి చలపతిరావు తనయుడు పివిఎన్ మాధవ్ కూడా తనవంతు పాత్ర పోషించడం విశేషం.

### మంచి భవిష్యత్తుగల నాయకుడు మాధవ్

క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేసే పివియన్ మాధవ్‌కు పార్టీ శ్రేణుల్లో మంచి గుర్తింపు ఉంది. ఇలాంటి నాయకులకు మరింత పెద్ద బాధ్యతలు అప్పగించబడతాయని, ఆంధ్రప్రదేశ్ బీజేపీ పునాది మరింత బలపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీకి పివియన్ మాధవ్ వంటి నాయకులు అందించిన సేవలు ప్రగతి పథంలో కీలకమని చెప్పడం ఎలాంటి సందేహం లేదు.

# గంజాయి కేసులో...

7వ తరువాయి ..

తనిఖీ చేశారు. ఈ మేరకు వాహనంలో ఐదు తెల్ల మూటల్లో 200 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దర్యాప్తును పూర్తి చేసిన తరువాత, అప్పటి సిఐ వి.నారాయణరావు అభియోగపత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం న్యాయమూర్తి ఎం.వెంకటరమణ నిందితునికి 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,40,000లు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించకపోతే మరో 6 నెలల సాధారణ జైలు శిక్ష విధించనున్నట్లు తెలిపారు. ఈ కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిఎస్ఎన్వి ప్రసాదరావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు మానిటరింగ్ సెల్, దర్యాప్తు బృందం సమన్వయంతో న్యాయస్థానంలో సాక్షులను సమయానికి హాజరుచేయడం ద్వారా నిందితుడికి శిక్ష పడేలా చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.

# అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ..

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక “పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్”లో వచ్చిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే వినతలకు ప్రజలు సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. క్షేత్రస్థాయి వెళ్లి అర్జీదారులతో సావధానంగా మాట్లాడి ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్యలను పరిష్కరించాలన్నారు. కేవలం క్రింది స్థాయి సిబ్బందిపై వదిలేయకుండా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తున్నందున ప్రజలు సంతృప్తే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. ఇకపై ప్రజల సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 402వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 159 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 21, జీవీఎంసీ సంబంధించి 84 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 138వినతులు వచ్చాయని కలెక్టరేట్ అధికారులు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉక్కు నిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని విశాఖ ఉక్కు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. తాను విఖలాంగురాలని 2022 మార్చ్ వరకు పెన్షన్ వచ్చిందని ఆ తర్వాత నుండి పెన్షన్ రావడం లేదని పెన్షన్ మంజూరు చేయమని సత్యవతి అనే మహిళ కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. కార్పొరేట్ పాఠశాలలో జర్నలిస్ట పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని, కార్పొరేట్ హాస్పిటల్లో జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేయించాలని కోరుతూ పలు జర్నలిస్ట్ సంఘ నాయకులు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.


# విశాఖకు ప్రత్యేక గుర్తింపు

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త

విశాఖ వెలిగిపోతోంది....నిజమే... విశాఖ అన్ని రంగాలలో దూసుకుపోతుంది. గత పాలకులు విశాఖను వాడుకున్నారు తప్ప అభివృద్ధి కానీ, విశాఖ నాయకులకు గుర్తింపు ఇవ్వడం కానీ చేసింది ఏమీ లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. విశాఖ ఉమ్మడి జిల్లాకు పెద్ద పీట వేసిందనే చెప్పాలి. పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఉమ్మడి విశాఖ జిల్లాకు తరలి రావడం పట్ల నిరుద్యోగ యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రాజకీయంగా చూస్తే కీలకమైన పదవులు ఉమ్మడి జిల్లాకు కేటాయించారు. స్పీకర్ పదవి అయ్యన్నపాత్రుడుకు, మరో కీలక పదవి హోం మంత్రి వంగలపూడి అనిత కు ఇచ్చారు. పలు కార్పొరేషన్ చైర్మన్ పదవులు కూడా ఉమ్మడి విశాఖ జిల్లాకు ఇచ్చారు. ముఖ్యంగా కీలకమైన తెలుగు దేశం రాష్ట్ర అధ్యక్ష పదవిని పల్లా శ్రీనివాసరావు కు ఇవ్వడం గొప్ప విషయం. తాజాగా మరో కీలక పదవైన బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా విశాఖ కు దక్కింది. జాతీయ స్థాయిలో కూడా విశాఖ కు పెద్ద పీట వేసారనే చెప్పాలి. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిని మాధవ్ కు కట్టబెట్టడం ద్వారా విశాఖ కు ప్రత్యేక గుర్తింపు ఇచ్చినట్లు అయింది. ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ప్రధాని మోడీ రాష్ట్రం పట్ల ముఖ్యంగా విశాఖ పట్ల పూర్తి సంతృప్తి తో ఉన్నారు. వైసీపీ హయాంలో విశాఖ తీవ్ర నిర్లక్ష్యానికి గురి అయింది. స్థానికేతరులు ఇక్కడ చక్రం తిప్పారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం స్థానిక నాయకులకు కీలక పదవులు ఇచ్చి గౌరవించడం పట్ల విశాఖ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సంబరంలా ఉపాధ్యాయులు అక్కులు పదవీ విరమణ కార్యక్రమం

పద్మనాభం, జూన్ 30, ప్రభాతవార్త



మండలంలో పాంద్రంగి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసిన కాళ్ల అక్కులు పదవీ విరమణ కార్యక్రమంను గ్రామ ప్రజలు, పెద్దలు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం సంబరంలా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి స్వాగతం పలికారు. అనంతరం అక్కులు దంపతులను బహుమతులు, శాలువలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత అక్కులు మాట్లాడుతూ తాను విద్యార్థి దశలో చదువుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకొని కన్నీరు పెట్టారు. అలాగే శిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్‌గ్రేడ్ చేయడంలో అక్కులు విశేషమైన కృషి చేశారని గ్రామస్థులు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామరాజు, బోని సన్యాసినాయుడు, అప్పలరమణ, అప్పారావు, నాగు, అప్పలనాయుడు, పాల్గొన్నారు.

# వరాహా అవతారంలో ఉన్న జగన్నాథునికి భక్తుల తాకిడి

విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త



టర్నర్ సత్రం వద్ద జరుగు తున్న శ్రీ జగన్నాథస్వామి వారి రథోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ స్వామి వారు భూదేవిని కాపాడిన “వరాహా” అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నుండి శ్రీ స్వామి వారికి విశేష అర్చనలు, సహస్రనామార్చనలు, ప్రత్యేక పూజలు జగన్నాథాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ వైభవ వేంకటేశ్వర దేవస్థానం తరపున ఈఓ బండారు ప్రసాద్, అర్చకులు, సేవా సంఘం వారు జగన్నాథ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నసమారా ధన, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదకరంగా నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణలతో టర్నర్ సత్రం ప్రాంగణం కిటకిటలాడింది.

# వారాహి అమ్మవారికి సారే సమర్పణ



జగదాంబ, జూన్ 30, ప్రభాతవార్త

పాత నగరంలోని చిలకపేట ప్రాంతంలో పూర్వపు లక్ష్మీటాకీస్ ఆవరణలో జరుగుచున్న శ్రీ వారాహిదేవి నవరాత్రుల్లో భాగంగా సోమవారం అమ్మవారిని వివిధ రకాల పూలతో అత్యంత అలంకరించి విశేష పూజాదికా లు నిర్వహించారు. సోమవారం సాయంత్రం అమ్మవారికి 50 రకాల తీపి పదార్థములు, వివిధ రకాల పండ్లుతో సారె సమర్పించారు. అనంతరం అమ్మవారికి సుమారు 20 కేజీల పసుపుతో అభిషేకం నిర్వహించారు. వారాహి దేవి నవరాత్రి మహోత్సవాల నిర్వాహకులు ఆర్.బి.బి కుమారశర్మ మాట్లాడుతూ యావత్ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ కొత్తలంక పల్లం రాజు చంద్రమౌళి ప్రభాకర సత్యనారాయణ శర్మ బ్రహ్మత్వంలో ముష్టి భీమశంకరారావు వేద ఆశీర్వచనములతో భువనేశ్వరి ట్రావెల్స్ అధినేత ఆర్‌బిబి కుమార్ శర్మ, ఎం రాము, సి.హెచ్.మల్లేశ్వర శర్మ, ఆర్ షణ్ముఖ శర్మ కొత్తలంక పండు శ్రీనివాసరావు అనిల్ కుమార్ శర్మ రాంబాబు శివ కామేశ్వరరావు ప్రసాదు మొదలగు ఋత్విక్కులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివరి రోజు శనివారం 5-7-25 తేదీ నాడు ఉదయం ఉద్వాసన మరియు మధ్యా హ్నం 12 గంటలకు మహా అన్నసంతర్పణ, సాయంత్రం మేళతాళాలతో ఊరేగింపు నిమజ్జన కార్యక్రమం ఉంటుందని కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు తీర్థ ప్రసాదములు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు.

# వర్షాలు వల్ల తొలకరి నువ్వుపంటకు అపారనష్టం

పద్మనాభం, జూన్ 30, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో తొలకరి సీజనులో వేసిన నువ్వుపంటకు గత నాలుగైదు రోజుల నుండి కురుస్తున్న వల్ల అపారమైన నష్టం వాటిల్లింది. ఏప్రిల్, చివరి వారం నుండి మే నెల రెండవ వారం వరకు నువ్వుపంటను వేసారు. మొక్కలు నాటిన తరువాత వర్షాలు వరుసగా మూడు రోజుల పాటు పడడంతో మొక్కలు కొంతమేరకు దెబ్బతిన్నాయి. మిగిలిన మొక్కలు పనికొచ్చి ప్రస్తుతం పంటదశకు చేరుకున్నాయి. దీంతో రైతులు పంటను కోస్తున్నారు. కోసిన పంటను దిబ్బలు వేసి కట్టలుకడుతున్నారు. అయితే ఈ వర్షాలు వల్ల చేను కుళ్లిపోవడం వల్ల పంట తీవ్రంగా దెబ్బతింది. దీంతో పంటకు పెట్టిన పెట్టుబడులు వర్షం పాలయ్యాయని రైతులు లబోదిబోమంటున్నారు. తక్కువ పెట్టుబడులతో పండే ఈ నువ్వుపంట బాగా పండితే రైతుకు అధిక లాభాలు వస్తాయి. ఈ పంట డబ్బులు దమ్ములకు సరిపోయేవని రైతులు వాపోయారు. ఈ సంవత్సరం రానున్న దమ్ముల పెట్టుబడులకి అప్పులు వాడల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పేట బీసీ బాలికల కళాశాల హాస్టల్‌లో అధ్వాన్నంగా మెనూ నిర్వహణ

## హాస్టల్ సిబ్బందిపై హెూం మంత్రి వంగలపూడి అనిత సీరియస్ -బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన హెూం మంత్రి -హాస్టల్ వార్డెన్ గైర్హాజరు పట్ల మంత్రి అనిత సీరియస్ -మెనూ నిర్వహణ ఆహార పదార్థాల తయారీలో నాణ్యత లోపంపై తీవ్ర అసహనం

పాయకరావుపేట, జూన్ 30, ప్రభాతవార్త



అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావు పేట పట్టణంలోని బీసీ బాలికల కళాశాలవా వసతి గృహాన్ని హెూం మంత్రి వంగలపూడి అనిత సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నియోజవర్గ ప్రత్యేక అధికారి, డిఆర్డిఏ ఇన్చార్జి పిడి డాక్టర్ సచిదేవి సహా సంబంధిత విభాగం అధికారులు కూటమి పార్టీ నాయకులతో కలిసి బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించిన ఆమె ముందుగా అక్కడ ఉన్న విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. హెూంమంత్రి అనిత వసతి గృహాన్ని సందర్శించిన సమయంలో హాస్టల్ వార్డెన్ గైర్హాజరు పట్ల సీరియస్ అయ్యారు. అలాగే వసతి గృహంలో మెనూ నిర్వహణ తీరుతెన్నులు, ఆహార పదార్థాల తయారీలో నాణ్యత లోపంపై కూడా అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె వసతి గృహం సిబ్బందిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ముందుగా హెూమ్ మంత్రి అనిత హాస్టల్ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించిన మీదట వసతి గృహంలో ఉన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అప్పటికే హాస్టల్ మెనూ సహా ఆహార పదార్థాల తయారీలో నాణ్యత లోపం తదితర సమస్యలపై విద్యార్థులు హెూం మంత్రి వద్ద ఏకరువు పెట్టట్టారు.హాస్టల్ లో మెనూ అమలు, ఆహార పదార్థాల నాణ్యత లోపం తదితర సమస్యలపై మంత్రి అనిత హాస్టల్ నిర్వాహకులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా కళాశాల వసతి గృహంలో సీసీ కెమెరాలు లేకపోవడం పట్ల మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహం నియమ నిబంధనల ప్రకారం హాస్టల్ వార్డెన్ గైర్హాజరు కావడంతో అనిత తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆమె మెనూ నిర్వహణతో పాటు ఆహార పదార్థాల తయారీలో నాణ్యత తక్కువగా ఉండడంతో సంబంధిత విభాగం అధికారులపై సిరియస్ అయ్యారు.

### తనిఖీ సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనిత

మెనులో ఉన్న ఆహార పదార్థాలను సరైన విధంగా అమలు చేయకపోవడాన్ని ఆమె గుర్తించారు.ప్రభుత్వ పసుతి గృహాలలో కూడా సన్న బియ్యాన్ని వాడాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనిత విద్యార్థుల బాగోగులు, వారి ఆరోగ్య స్థితిగతులు, వస్తు గృహం నిర్వహణ మెనూ విధానాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులు ధైర్యంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తక్షణమే హాస్టల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. బీసీ బాలికల కళాశాల వసతిగృహం నిర్వహణ సహా మెనూ అమలు తీరు తెన్నులు, ఆహార పదార్థాల నాణ్యత లోపం తదితర ప్రధాన అంశాలపై అసహనం వ్యక్తం చేసిన హెూం మంత్రి అనిత దీనిపై సమగ్ర విచారణ జరిపి, రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని సంబంధిత విభాగం ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సహా టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి,మండల పార్టీ అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు), పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను, గొర్లి రాజుబాబు, చింతకాయల రాంబాబు, మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్ సహా కూటమి పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# బొడ్డు సత్యనారాయణ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు

పాయకరావుపేట రూరల్, జూన్ 30, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాల్మెన్ పేట గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు హరిబాబు తండ్రి బొడ్డు సత్యనారాయణ ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. సత్యనారాయణ పెద్ద కార్యం కుటుంబ సభ్యులు సోమవారం ఆయన స్వస్థలం కొర్లయ్యపేటలో నిర్వహించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే, వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు విచ్చేసి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్, పాయకరావుపేట వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, ఎంపిపి ఇసరపు తాతారావు, పార్టీ సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబూరావు, పాయకరావుపేట పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ జగతా శ్రీను, పెంటకోట సర్పంచ్ చేపల తాతాజీ, తిరుమల రాజు నరసింహ రాజు, శ్రీరాంపురం ఎంపిటిసి పులగల రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు మైలపల్లి శివాజీ, సింగిరి గోవిందు, దైలపల్లి బాబ్జీ, మైలపల్లి కాసులు, గరికిన రమణ, సింగిరి రమణ, దూడ తాతారావు తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా రవాణశాఖ అధికారిగా కే.వి.ప్రకాషరావు పదవిబాద్యతలు స్వీకరణ

**హుకుంపేట, జూన్ 29, ప్రభాతవార్త**



నూతన అల్లూరీ జిల్లా రవాణశాఖ అధికారిగా కే.వి.ప్రకాషరావు సోమవారం పదవి బాద్యతలు స్వీకరించారు. గతంలో అనకాపల్లి ఆర్టీవో కార్యలయంలో విధులు నిర్వహించి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన రవాణా శాఖ అధికారి లీలప్రసాద్ అనకాపల్లిలో బదిలీపై వెల్లారు. రవాణా శాఖలో ఎటువంటి అవకతవకలు చోటులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహిస్తామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు మంచి సేవలు అందిస్తానన్నారు.వాహన దారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తు, లైసెన్సులు, వాహన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌గా జే.శ్రీధర్ బాధ్యతలు తీసుకున్నారు.

## మెడికల్ కాలేజ్ ఔట్సోర్సింగ్ కార్మికులు జులై 9న జాతీయ సమ్మెలోకి

**పాడేరు, జూన్ 30, ప్రభాతవార్త**



దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు జులై 9వ తేదీన జరిగే జాతీయ సమ్మెలోకి పాల్గొంటున్నట్లు పాడారు జిల్లా ప్రభుత్వాస్పటల్, మెడికల్ కాలేజ్ ఔట్సోర్సింగ్ సానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ తెలిపారు. ఈ మేరకు సోమవారం పాడేరు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ కి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం జిల్లా ఆస్పత్రి, ఇప్పటికి కాలేజ్ లో పనిచేస్తున్న కార్మికులతో సమావేశం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ సుందర్రావు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి కనీస వేతనం 26,000 చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో 8 గంటల పని 10 గంటలకి పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మిక చట్టాలు కనుమరుగు అయ్యే అవకాశం ఉన్నది. కార్మికులకు ఎటువంటి హక్కు లేకుండా పోతుందని తెలిపారు. తక్షణం కేంద్రం 4 లేబర్ కోడ్స్ అమ్ములు నిలిపివేయాలని రద్దు చేయాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా జులై 9న జరిగే సమ్మెను కార్మిక అంతా జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాగేష్, సింహాచలం, భూషణ్,సుధారాణి,రత్నాలమ్మ, మాధవి,సత్యనారాయణ, సింహాచలం,రాంబాబు మరియు శానిటేషన్ సెక్యూరిటీ కార్మికులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలోనే విద్యారంగం పూర్తిగా నాశనం

**- టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామ ర్లసత్యనారాయణ**

**పాడేరు,జూన్30, ప్రభాతవార్త**



వైసిపి పాలనలోనే విద్యారంగం పూర్తిగా నాశనమైందని ఈసెట్ కౌన్సిలింగ్ పై మాజీ సిఎం జగన్ ఎక్స్ ప్రకటన హాస్యాస్పదంగా ఉందని టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విలేకరుల తో అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ మాట్లాడుతూ గత వైసీపీ పార్టీ జగన్ రెడ్డి హయాంలో ఈసెట్ కౌన్సిలింగ్ 2022 సెప్టెంబరు,2023లో జులై ఆఖరుకు కౌన్సిలింగ్ పూర్తి చేశారు. గతంలో ఈసెట్ కౌన్సిలింగ్ ఎప్పుడు నిర్వహించారో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డికి తెలియదని ఏద్దేవా చేశారు, నేడు రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం ఈసెట్ కౌన్సిలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు.టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థ ను బలోపేతానికి విద్య వ్యవస్థను గాడిలో పెట్టడం జరిగిందని ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పనకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేయడం జరుగుతుందని వైసిపి పార్టీమాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం జగన్ రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని టి ఎన్ ఎస్ ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ అన్నారు.ఈకార్యక్రమంలో పాంగి పాండు రంగ స్వామి సర్పంచ్,డివిజన్ నాయకులు,విశ్వనాధం సూపర్ సర్పంచ్,రామ రావు టీడీపీ నాయకులు నాగేశ్వరావు,టీడీపీ ప్రధాన కార్యదర్శి,కొండబాబు బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు,అచ్చి బాబు టీడీపీ నాయకులు,త్రినాధ్ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్,తిరుపతి రావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## వైద్య సేవలపై ఆరా

**డుంబ్రిగుడ రూరల్, ప్రభాతవార్త**



పేద గిరిజనులకు మెరుగైన వైద్య సేవలను కల్పించి ఆరోగ్యాలను పదిల పరచాలని కేంద్ర వ్యవహారాలశాఖ సెక్షన్ అధికారి ఆదిత్య గోసైన్ స్పష్టం చేశారు.సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు అరమ పంచాయతీ పీటీజీ గ్రామం గొలంబోలో ఆయన పర్యటించారు. రూ. 6 లక్షలతో నిర్మితమవుతున్న బహుళ ప్రయోజన భవనాన్ని పరిశీలించారు. పీటీజీ తెగల జీవన విధానం, రేషన్, ధ్రువపత్రాలు, ఆధార్ కార్డులు, ఉచిత బియ్యం ఎక్కడ పొందుతున్నారని ఆరా తీశారు. 104 సేవలు, వైద్య శిబిరాల ఏర్పాటులో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారనే దానిపై గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికి 104 సేవలు, వైద్యశిబిరం ఏర్పాటు చేయలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ గ్రామస్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు, తాగునీరు, వీధి దీపాలు, పీఎం జన్మన్ గృహాలు మంజూరు చేయాలని, బీఎస్ఎన్ఎల్ సేవలు కల్పించాలని గిరిజనులు విన్నవించారు. త్వరలోనే బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేస్తామని, గృహాలు, వీధి దీపాల ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం అంజోడ సిల్క్ ఫాం పీనరిలో ఆయన సందర్శించి అక్కడి గిరిజనులు పొందుతున్న ఉపాధి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాల్ ను ఏర్పాటు చేశారు. దానిని పరిశీలించి పౌష్టికారము అందరికీ అందేలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.అనంతరం వైద్య శిబిరం పరిశీలించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ సహాయ అధికారి వెంకటేశ్వరరావు, పీఎంయూ అధికారి రాజేష్, ఎంపీడీఓ ప్రేమ్ సాగర్, తహసీల్దార్ ముజీబ్, గిరిజన సంక్షేమశాఖ ఏఈ అభిషేక్, పశుసంవర్ధక శాఖ వైద్య అధికారి రాజేశ్వరి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వరి, అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలపై చైతన్యం అవసరం: ఆదిత్యాగోషైన్

**హుకుంపేట,జూన్30, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై గిరిజనులను చైతన్యం చేస్తే గిరిజన అభివృద్ధి మరింత సాధ్యపడుతుందని.కేంద్ర గిరిజన వ్యవహారాల సెక్షన్ అధికారి ఆదిత్యా గోషైన్ అన్నారు. సోమవారం తడిగిరి గ్రామంలో జరిగిన పి. ఎం.డి ఏ జుగా కార్యాక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సంక్షేమ పథకాలు ఎంతవరకు గిరిజనులకు అందుతున్నాయో లేనిది ప్రత్యేక సమీక్ష సమావేశాలు అవసరమని అప్పుడే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా గిరిజనులకు చేరుతాయని తెలిపారు.ఈనెల 15 నుండి 30 వతేదీ వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై గిరిజనులను చైతన్యవం తం చేస్తున్నామన్నారు.గిరిజనాభివృద్ధికి పి. ఎంజ డి ఏ జుగా పై అవగాహన పెంచుకోవాలన్నారు. కొత్త గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు, కిసాన్ కార్డులు, కులధృవీకరణ పత్రాలు, ఉపాధి హామీ జాబ్ కార్డు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. పి ఎం జన్మన్ పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మిణాల గురించి అడిగితెలుసుకున్నారు. గృహాలు నిర్మించిన వారికి నిధులు విడుదల చేస్తామని చెప్పారు. గిరిజన సాంప్రదాయంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, సర్పంచ్ రంజిత్, ట్రైకార్ సహాయకులు ఎన్. సీతారామయ్య, పాల్గొన్నారు. పియంయు అధికారి రాజేష్ తదితరులు.

# ప్రాణాలు కాపాడటానికైనా రోడ్డు వేయండి

- రెండు జిల్లాలను కలిపే రహదారిపై నిరసనలు
- పదేళ్లకు పైగా నరకయాతన చూస్తున్నాం
- గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామారావు

**రాజవొమ్మంగి, జూన్ 30, ప్రభాతవార్త**






దశాబ్దకాలంగా రెండు జిల్లాలను కలిపే రహదారిపై ప్రయాణంలో నరకం చూస్తున్నామని, మా ప్రాణాలు కాపాడటానికైనా రహదారి వెయ్యాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం జె. అన్నవరం.. రమణయ్యపేట మధ్య ఆర్అండ్ బి రహదారి భారీ గోతులు ఏర్పడటంపై సి.పి.యం గిరిజన సంఘం, వినోద్ మిశ్రా సిపిఐ (ఎమ్ఎల్ ) సంయుక్తంగా భారీ గోతులు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రహదారి పనులపై ప్రజాప్రతి నిధులు, అధికారులు స్పష్టత ఇచ్చే వరకూ నిరసనలు ఆపే ప్రసక్తే లేదని లోతా రామారావు, లిబరేషన్ సోముల కుశల, రెడ్డి ఆనంద్ పాల్ భారీస్థాయిలో గిరిజన సంఘ సభ్యులు నిరసన చేపట్టారు. రోడ్డు కోసం ప్రభుత్వ అధికారులు స్పష్టత ఇవ్వాలని, పనులు అవ్వకుండా నిధులు కాజేసి ఉంటారని రెడ్డి ఆనంద్ పాల్ ఆరోపించారు. రామారావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఏ రోడ్డు ఇంత దారుణంగా ఉండదన్నారు. 5 మండలాలు, 700 గ్రామాలు,6 ప్రభుత్వ ఆసుపత్రులు, ఒక సీహెచ్సి పరిధిలో అత్యవసర కేసులు, గర్భవతులను ఈ రహదారిపై ప్రయాణ సందర్భంలో సకాలంలో వైద్యం అందక చనిపోతున్నారని అన్నారు. రహదారి ఇరు ప్రక్కల భారీగా వాహనాలు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అడ్డతీగల సిఐ నరసింహమూర్తి, అడ్డతీగల ఎస్.ఐ వినోద్, పోలీసులు రామారావును పోలీస్ స్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేసినా మరలా రామారావు బురదలో బైఠాయించారు. ఆర్అండ్‌బి ఎస్.ఇ తో సిఐ ఫోన్ లో మాట్లాడగా బిల్లుల అవ్వక కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని అన్నారు. ఈ విషయం రామారావుతో ఆర్. అండ్ బి ఎస్.ఇ వివరించారు. ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడే ఏర్పాటు చేస్తానని సిఐ హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, కుంజం జగన్నాదం, కొండ్ల సూరిబాబు, కాళ్ళ రాజబాబు, జర్తా రాజు, పాండవుల సత్యనారాయణ, జనుమూరి దొరబాబు, కాకర రాజబాబు, వినోద్ మిశ్రా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ సోమల కుశల, రెడ్డి ఆనంద్ పాల్, మాడెం బాబి, కొండయ్య, గండేటి నాగమణి, గుమ్మడి పాదాలమ్మ భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## సారాబట్టీపై పోలీసులు దాడులు

**రాజవొమ్మంగి, జూన్ 30, ప్రభాతవార్త**

కింధ్ర గ్రామ సమీపంలో గల అటవీ ప్రాంతంలో సారా బట్టీపై సోమవారం రాజవొమ్మంగి ఎస్. ఐ. నరసింహామూర్తి సిబ్బందితో కలిసి దాడి చేసారు. 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఆరు లీటర్ల సారా తో ఒకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారని ఎస్. ఐ నరసింహామూర్తి తెలిపారు. సారాత యారీ, రవాణా, అమ్మడం, సారా తయారీ వస్తువులు అమ్మడం కూడా నేరమని అన్నారు. సారా సమాచారం ఉంటే నేరుగా తెలుపవచ్చునని అన్నారు. సమాచారం చెప్పేవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్. ఐ.అన్నారు.

## అధికారులు లేని మొక్కుబడి పీవీటిజీ గ్రామసభలు ఎందుకు..?

**రాజవొమ్మంగి, జూన్ 30, ప్రభాతవార్త**



అధికారులు రాకుండా పీవీటిజీల కోసం ఈమొక్కుబడి గ్రామసభలు ఎవరికోసమని, సమస్యలు ఎవరికి చెప్పాలో తెలుపాలని వాతంగి పంచాయితీ ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్ ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావును ప్రశ్నించారు. సోమవారం వాతంగి గ్రామంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. వాతంగి పంచాయితీ పలు సమస్యలపై పలు అర్జీలను సర్పంచ్ సుబ్బలక్ష్మి,మాజీ ఎంపిపి రెడ్డి రమణ, ఉపసర్పంచ్ అర్జున్ లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అర్జీలను ఇచ్చారు.వాతంగి పంచాయితీ లో గల అన్ని గ్రామాల్లో గల కొండదొర బాలయ్య చెరువు,రామన్నదొర చెర్వు, నెమిలిపిట్టచెర్వు,బాతులుబంధ చెర్వు, నల్లచెరువుల సూయిజ్ లు పొర్లు నిర్మించాలని అర్జీ ద్వారా కోరారు. వాతంగి నుండి పెదరెల్లంగిపాడు మీదుగా చికిలింత గ్రామానికి గల లింక్ రోడ్, పోతురాజు గండి నుండి వయ్యాడ వరకు రోడ్ వేయించాలని, వాతంగి గ్రామంలో కమ్యూనిటీ భవనం కావాలని అర్జీలను ఇచ్చారు.జలజీవన్ మిషన్ ద్వారా కొమరాపురం గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉందని దాన్ని ఉపయోగించేలా చేయాలని, ఇదే గ్రామంలో చేనుమకాలలో నివాసం ఉంటున్న పీవీటిజీ కుటుంబాలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని అర్జీలను ఇవ్వగా, సమస్యలను సర్పంచ్ సుబ్బలక్ష్మి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి ఎంపిడిఓ కు వివరించారు. అంగన్ వాడీ పథకాలను సూపర్ వైజర్ అమ్మి రాజు వివరించారు. వర్కర్స్ రమాదేవి, కాంతం, వరలక్ష్మి, రాణి, కుమారి స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని హెచ్. వి నీలాద్రి లక్ష్మి వివరించారు. 104 వైద్య సేవలను అందించారు. ఐటిడి ఏ ఆధార్ సేవలను రమేష్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి,వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, మాజీ సర్పంచ్ జుర్రా జాన్ బాబు,ఏ. పి ఓ శ్రీనివాసరావు, ఏ. ఇ. ఓ, వీఆర్వో వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, హెచ్. వి. లక్ష్మి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఏ. ఎన్ యం లు కుమారి,లీలావతి,ఆశలు చంద్రకళ,లోవకుమారి, బాలమ్మ, మల్లేశ్వరి, అంగన్వాడీ వర్కర్స్ రమాదేవి, కాంతం, వరలక్ష్మి, రాణి, కుమారి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా పి.వి. ఎన్.మాధవ్ ఎంపిక పట్ల హర్షం

**పాడేరు,జూన్ 30, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమస్యల పట్ల అవగాహన, కార్యకర్తలు సూపరిచితులు సంస్థ గతంగా పట్టు ఉన్న నాయకులు పేదల పెన్నిధి నూతన ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు గా ఎన్నిక కాబోతున్న మా ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ మాజీ పట్టభద్రుల ఎమ్మెల్సీ పి వి ఎన్ మాధవ్ స్వర్గీయ పూర్వ బీజేపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ మొదటి అధ్యక్షులు పి.వి చలపతిరావు ఆశీస్సులు, బీజేపీ కేంద్ర అధిష్టానం మెండుగా ఉంటాయని ఆశిస్తూ ముందుగా శుభాకాంక్షలు,మరియు ఎస్సి ఎస్టీ బి సి వర్గాలు కు ఆయన అధ్యక్షుడు గా పదవీ బాధ్యతలు చేపట్టడం చాలా శుభ పరిణామం అని రవికుమార్ పెనుమాక అన్నారు,ఆయన ఎంపీక కి నాకు అవకాశం రావడం అదృష్టం గా భావిస్తున్నా నాని ఆయన అన్నారు.

## గిరి గ్రామాలలో రహదారుల కల్పనకు కృషి

**చింతపల్లి, జూన్ 30, ప్రభాతవార్త**



గిరి గ్రామాలలో రహదారుల కల్పనకు కృషి చేస్తున్నట్లు అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు అన్నారు. ఆ పంచాయతీలోని ఈదుల బయలు నుండి ధోని బంధ, ఈదుల బయలు నుండి కోటల గరువు గ్రామాల వరకు మెటల్ రహదారుల నిర్మాణానికి ఆ పంచాయతీ ఎంపీటీసీ, మండల వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలోని అనేక గ్రామాలలో రహదారి సమస్య ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి పంచాయతీలోని ఈదుల బయలు గ్రామం నుండి ధోని బంధ గ్రామం వరకు, అదే విధంగా ఈదులు బయలు నుండి కోటల గురువు గ్రామం వరకు మెటల్ రహదారి నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే కొన్ని గ్రామాల కైనా రహదారి సమస్య పరిష్కారం అయినట్లు అవుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిముడు ఉత్తర కుమారి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, కూటమి నాయకులు కిముడు పరమేశ్వర రావు, లకే రామస్వామి, పంచాయతీ వార్డు సభ్యులు వనగల మత్య కొండ, ఎస్ బాబురావు, కిముడు నారాయణరావు, లోచల బాబురావు సహ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నెల వ్యవధిలోనే ముగ్గురు చిన్నారుల మృతి

**హుకుంపేట, జూన్ 29, ప్రభాతవార్త**



మండలంలోగలబి.తాడేపుట్టు పంచాయతీ పరిధిలో నెల వ్యవధిలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో పంచాయతీ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ముల్కాయిపుట్టు గ్రామానికి చెందిన కొర్రా జీవన్ కుమార్, శాంతికుమారి దంపతుల మొదటి సంతానం, రెండు నెలల కుమారుడు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాగా, సోమవారం ఉదయం శ్మశానవాటికలో దహన సంస్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఇటీవలే తాడేపుట్టు పంచాయతీకి చెందిన దబ్బగరువు గ్రామంలో బోయిని చిరంజీవి అనే పాప, అలాగే పాడి బుంజిబాబు కుటుంబానికి చెందిన రెండు నెలల బాబు అనారోగ్యంతో మరణించడం తోస్థానికులను పిల్లల మరణాలపై తీవ్ర ఆవేదనకు అవుతున్నారు. ఉప్పు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నెల రోజుల వ్యవధిలో ముగ్గురు చిన్నారుల మరణించడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వారం వ్యవధిలో ఓ చిన్నారి చనిపోతుండడంతో గ్రామ ప్రజల్లో ఆందోళన పెరిగిపోయింది. పిల్లల మరణాలకు గల కారణాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని, ఆరోగ్య శాఖ తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాడేపుట్టు ప్రాంతంలో పలు గ్రామాల్లో పీహెచ్‌సీ సేవలు తక్కువగా ఉండడం, వైద్య సదుపాయాల లేమి, తగినంత వైద్య సిబ్బంది లేకపోవడం వంటి అంశాలు చర్చనీయాంశంగా మారాయి. చిన్నారుల మరణాలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, సమగ్రంగా పరిశీలించి తగిన నివేదికను జిల్లా ఆరోగ్య శాఖకు అందజేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారుల మరణాలకు గల నిజమైన కారణాలు తేల్చి, నిర్లక్ష్యముంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రజలు కోరుతున్నారు. వరుస మరణాలతో తాడేపుట్టు పంచాయతీ ప్రాంత ప్రజలు భయంతో జీవనం గడుపుతున్నారు.

## గంజాయి రవాణా కేసులో నిందితుడికి 12 ఏళ్ళు జైలు శిక్ష

**- లక్షా 20 వేల రూపాయలు జరిమానా- అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పు వెల్లడి**

**పాడేరు, గొలెగొండ, జూన్30, ప్రభాతవార్త**



గొలుగొండ గ్రామానికి చెందిన దేవర శివ 96 కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ కొయ్యూరు పోలీస్ స్టేషన్ పోలీసులకు పట్టుబడిగొలుగొండ అరెస్ట్ కాగా దీనిపై కేసు నమోదు చేసి సాక్ష్యాధారాలతో కోర్టులో కొయ్యూరు పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేసారు.ఈ అక్రమ గంజాయి రవాణాపై కోర్టులో నేరం రుజువు కావడంతో అనకాపల్లి జిల్లా గొలుగొండ గ్రామానికి చెందిన దేవర శివ(35) నిందితుడికి విశాఖ జిల్లా ప్రథమ అదనపు జిల్లా న్యాయమూర్తి నిందితుడికి 12 సంవత్సరాలు కారాగార శిక్షతో పాటు లక్షా 20 వేల రూపాయలు జరిమానా విధ్నిచినట్టు ఎడిషినల్.పి.పి. జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ పేర్కొన్నారు.పీ పీ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.2017 సంవత్సరం ఫిబ్రవరి 2 వ తేదీ కొయ్యూరు మండలం బచ్చింత గ్రామ పరిసరాల్లో 96 కేజీలు గంజాయి రవాణా చేస్తుండగా గొలుగొండ గ్రామానికి చెందిన దేవర శివ పోలీసులు అరెస్ట్ చేసి గంజాయి స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశారు.ఈ కేసుకు సంబంధించి కోర్టులో ఛార్జ్ షీట్ పొందుపరచడం జరిగింది.ఈ కేసుకు సంబంధించి కొయ్యూరు పోలీస్ స్టేషన్ అధికారులు నార్కోటిక్ నిబంధనలు అమలు పరచడంలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో న్యాయస్థానం విచారణలో మత్తుపదార్ధాల అక్రమ రవాణాలో నిందితుడి ప్రమేయం ఉందని స్పష్టం కావడంతో నిందితుడు శివ కు 12 సంవత్సరాలు కారాగార శిక్షతో పాటు లక్షా 20 వేల రూపాయలు జరిమానా విధిస్తూ సోమవారం విశాఖ జిల్లా ప్రథమ అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పు వెల్లడించినట్టు పీపీజి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ తెలియజేసారు. మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ఇటువంటి తీర్పులు దోహద పడతాయని పీ పీ ప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## విద్యుత్ కోతలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**కూనవరం, జూన్ 30, ప్రభాతవార్త**




కూనవరం మండలంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడారు. గ్రామాల్లో నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వర్షాకాలం కావడంతో ఒకవైపు దోమలు బెడద, మరోవైపు వారం రోజులుగా విద్యుత్ సరఫరా లేక కారు చీకట్లలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఉన్నతాధికారులకు ఎన్ని పర్యాయాలుగా తెలిపిన ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. అనంతరం స్థానిక విద్యుత్ శాఖ ఏ ఈ రాజ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏఈ మాట్లాడారు. సబ్ స్టేషన్ లో సాంకేతిక లోపం కారణంగా ఇలా జరుగుతుందన్నారు. ఒక ఫీడర్ ట్రాన్స్ఫర్మర్కు కాలిపోవడంతో ఎక్కువ లోడ్ పడి ట్రిప్ అవుతుందని వివరించారు. ఇందుకు సంబంధించిన కొత్త ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు మంజూరుకు ఎస్టిమేట్ వేసి పంపడం జరిగిందన్నారు. త్వరలోనే సమస్య పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, పాయం సీతారామయ్య, మురళి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గరికిబంద ఘాట్‌లో కలప లారీ బోల్తా

**పాడేరు,జూన్ 30, ప్రభాతవార్త**



పాడేరు నుంచి మైదానం ప్రాంతానికి సోమవారం మధ్యాహ్నం కలప లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి పాడేరు ఘాట్ గరికిబంద ఘాట్ మలుపులో బోల్తా పడింది.ఈ లారీ ప్రమాదంలో డ్రైవర్, లారీలో ఉన్న వ్యక్తులకు ఎటువంటి గాయాలు తగలకుండా సురక్షితంగా బయట పడ్డారు.

# ఇంజనీరింగ్ పనులు వేగవంతం చేయండి : కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,జూన్30, ప్రభాతవార్త**



రహదారులు, భవన నిర్మాణాలు పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ ఆదేశించారు. ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు త్వరతిగతిన పూర్తి చేయాలని చెప్పారు. సోమవారం కలెక్టరేట్ విసి హాలు నుండి గిరిజన సంక్షేమ శాఖ, రహదారులు భవనాల శాఖల ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలు, ఆర్టికల్ 275, అంగన్వాడీ భవనాలు, పి ఎం జన్మన్ పథకంలో మంజూరు చేసిన పనులు, సిసిడిపిలో చేపట్టిన పనుల పురోగతి రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాలల నిర్మాణాలు జూలై 15 నాటికి భవనాలు అప్పగించక పోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ బచ్చింత వయా పాలమామిడి మంజూరు చేసిన రహదారులు పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. రూ.2.50 కోట్లు బిల్లులు చెల్లించారని మిగిలిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. బిటి రోడ్డు వేసిన తరువాత మిగిలిన బిల్లులు చెల్లించాలని అన్నారు. బిటి పనులు ప్రారంభిస్తేనే బిల్లులు చెల్లించాలని ఐటిడిఏ పి ఓలకు సూచించారు. గ్రామాలను గోలకుం షెడ్డులు గోకుల షెడ్డు నిర్మించిన పరసర మ్యాపింగ్ చేయాలని చెప్పారు. అందుబాటులో ఉన్న పసువులను గుర్తించాలని పేర్కొన్నారు. గోకులం షెడ్డులు నిర్మాణాలు పూర్తి చేసి డైరీని అభివృద్ధి చేయాలని స్పష్టం చేసారు. స్త్రీ నిధి లో ఆసక్తి కలిగిన మహిళలకు పసువులను మంజూరు చేస్తామన్నారు. డిడి పశు సంవర్ధక శాఖ, ఐటిడిఏ పి ఓడి ఆర్ఆర్‌డిఏ పిడి సంయుక్తంగా చర్చించి గోకులం షెడ్డులు నిర్మాణాలు పూర్తి చేయడాకి చర్యలు చేపట్టాలన్నారు. రూ.60 లక్షల వ్యయంతో పి ఎం జన్ మన్ పథకంలో నిర్మాణాలు పూర్తి చేసిన మల్టీపర్పస్ భవనాలను వినియోగంలోకి తీసుకుని రావాలని స్పష్టం చేసారు. నిర్మాణ దశలో మల్టీ పర్పస్ భవనాలను వేగంగా ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలనిఆదేశించారు. బర్త్ వెయిటింగ్ హాలు భవనాల నిర్మాణాలు, విడివికె హాట్ బజార్లు పనుల పురోగతిపై ఆరా తీసారు. బర్త్ వెయిటింగ్ హాలు నిర్మాణాలకు ఐటిడి ఏ పి ఓల వద్ద ఉన్న నిధుల వివరాలపై ఆరా తీసారు. అంగన్వాడీ భవనాలకు నిధులు కొరత లేదని అంగన్వాడీ భవనాలు పూర్తి చేసి అప్పగించాలని చెప్పారు. పి.ఎం.డిఏ జుగాలో మంజూరైన పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రోడ్డు పనులు పూర్తి చేయని పనులు కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మాణపు పనులలో కాంట్రాక్టరు క్రిష్ణంరాజు టెండరు ప్రక్రియలో పాల్గొంటే తొలగించాలని సూచించారు. కొయ్యూరు బూదరాళ్లు, పి.కొత్తూరు, కొల్లివలస రహదారి పనులను తనిఖీ చేయాలని పాడేరు పి ఓ కు చెప్పారు. 2021 లో మంజూరై పనులు నేటికి పూర్తి చేయకపోతే ఇంజనీరింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. 202324 పనులు పూర్తి చేయని అధికారులకు షోకాజ్ నోటీస్ జారీ చేస్తామన్నారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం పి ఓ కె. సింహచలం, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, పశు సంవర్ధక శాఖ అధికారులు, డిఇలు, ఎ ఇలు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/1/2025 12:04 AM Page 1






## రూ.1.30 లక్షల కోట్ల పెట్టుబడులతో
# స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు లైన్ క్లియర్: మంత్రి అనిత

**పాయకరావుపేట, జూన్ 30, ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే రోల్ మోడల్ నియోజకవర్గంగా పాయకరావుపేటను తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అని తవెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి డాక్టర్ సచి దేవి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి అధికారులు సహా కూటమి పార్టీల నాయకులతో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో హోంమంత్రి అనిత ప్రధానంగా నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధి తదితర కీలక అంశాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధానంగా నియోజకవర్గంలోని నక్కపల్లిలో మండలంలో పరిశ్రమల కోసం ఏపీఐఐసీ సేకరించిన భూములలో రూ.1.30 లక్షల పెట్టుబడులతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నహాలు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలో భారీ టాయ్ పరిశ్రమ కూడా ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ఆమె తెలిపారు.టాయ్ పరిశ్రమ రాకతో 25 వేల మంది మహిళలకు ఉద్యోగావకాశాలు లభించే వీలుందన్నారు. దీనితో ప్రధానంగా పాయకరావుపేట నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారిపోయే వీలుందని హోం మంత్రి అనిత



స్పష్టీకరించారు. ఇందులో ఇంకా ఆమె జిల్లా సహా నియోజకవర్గ అభివృద్ధి సహా పలు అంశాలకు సంబంధించి భవిష్యత్ ప్రణాళికలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం హోం మంత్రి అనిత ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఆమె సంవత్సర కాలంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు జరిగాయనారు. రాష్ట్రంలో టెంపుల్ టూరిజంతో పాటు తీర ప్రాంతాలను కూడా పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు.రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేసి తీరుతుందన్నారు.పిల్లలు ఎంతమంది ఉన్నా అమ్మకు వందనం పథకం అమలు చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని చెబుతూ ఆమె ఉచిత బస్సు పథకం కూడా త్వరలోనే అమలోకి తీసుకురానట్లు వెల్లడించారు. ఇంకా దీంతోపాటు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వనున్నట్లు తెలియజేశారు.ఇంటింటికి కులాయి కనెక్షన్లు కూడా త్వరలోనే ఇస్తామన్నారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నందున అన్ని పార్టీలు కూడా అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు సహా ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కోటవురట్ల, ఎస్. రాయవరం, నక్కపల్లి,పాయకరావు పేట మండలాల నుంచి ఎంపీడీవోలు, తహసిల్దారులు మండల స్థాయి అధికారులు సహా టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి,మండల పార్టీ అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు), పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను, గొర్లి రాజుబాబు, చింతకాయల రాంబాబు, మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్ సహా కూటమి పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రభుత్వం కిట్లను అందజేసిన కార్పొరేటర్ వరలక్ష్మి

**అగనంపూడి, ప్రభాతవార్త**



అగనంపూడి పునరావస కాలనీ పెదమడక ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు బ్యాగు యూనిఫారం టెక్స్ట్ బుక్స్ వైట్ బుక్స్ కిట్లను అందజేయడం జరిగినది. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలకి దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని వనరులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ విద్యార్థుల సంఖ్య అనుకూలంగా పాఠశాలలో విజ్ఞాన చేసే న్యాయమైన విద్య ఎంతో ప్రతిభ గల ఉపాధ్యాయులచే విద్య బోధన చేపిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం మరియు తల్లికి వందనం పథకం కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి కూడా పథకం వర్తింపజేయడం జరుగుచున్నది ఈ పాఠశాల మోడల్ స్కూల్ అప్ గ్రేడ్ అయినందుకు అభినందనలు తెలిపారు. 85 వార్డు టిడిపి ఇన్చార్జ్ గంధవరపు అప్పారావు మాట్లాడుతూ పాఠశాలలకు ఎక్కువ విద్యార్థులను చేర్చి మోడల్ స్కూల్ కంటిన్యూ అయ్యే విధంగా కృషి చేయాలని పెదమడక స్కూల్ పరిధిలో అంగన్వాడి స్కూల్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ ని కోరడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ప్రసాద్ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ గ్రామ పెద్దలు ధర్మాల సుబ్బారావు అమరపెన్ని కొండలరావు కరణం పైడిరాజు బలిరెడ్డి అప్పలనాయుడు బలిరెడ్డి అర్జున్ ఉపాధ్యాయులు బి అనురాధ బి నిర్మల కే పార్థసారథి పాఠశాల పేరెంట్స్ కమిటీ మరియు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురికావద్దు
### - ఎస్ఐ తారకేశ్వరరావు

**గొలుగొండ, ప్రభాతవార్త**



మైనర్లకు వాహనాలు ఇచ్చి కుటుంబ పెద్దలు ప్రోత్సహించడం ప్రమాదాల కారణమని పోలీసులు నినాదాలు ద్వారా అవగాహన కల్పించారు. సోమవారం ఏ ఎల్ పురం సంతలో మైనర్ బాలలు వాహన వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబంలో మైనర్లకు వాహనాలు ఇచ్చి సొంత పనులకు అలవాటు చేయడంతో అదే అనరాగా చేసుకొని బయట కూడా వాహనాలు నడిపేందుకు ఉత్సాహం చూపుతున్నారని కృష్ణదేవిపేట ఎస్ ఐ తారకేశ్వరరావు అన్నారు. ముఖ్యంగా తమ పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు ఆనందపడి మరింత ఉత్సాహం పొందే అలవాటు మార్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం మైనర్లే వాహన ప్రమాదాలకు ఇరుక్కున్నారని తెలిపారు. పూర్తి అవగాహన, అందుకు తగ్గ అర్హత, లైసెన్స్, హెల్మెట్ తో పాటు వాహనం నడిపే సామర్థ్యం కూడా ఉండాలన్నారు. వాహనదారులంతా వాహన రికార్డులతో పాటు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాలని సురక్షితమైన ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదాలను ఎస్ఐ గుర్తు చేశారు. ఇప్పటికైనా పెద్దలు తల్లిదండ్రులు వహనాలు ఇచ్చే ముందు ఆలోచన చేయాలని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే ఫైన్ వేయడం జరుగుతుందని వంటి సిఫార్సులు స్వీకరించబడవని ఈ సందర్భంగా తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను సృష్టించడం, రోడ్లపై బళ్లను నిలిపివేయడం చేయరాదన్నారు. అధిక బరువు ప్రమాదాలకు దారితీస్తుందని యతేపలికారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లిలో రైతులతో హోం మంత్రి" అనిత "సమావేశం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి హోం మంత్రి క్యాంప్ కార్యాలయంలో నక్కపల్లి మండలానికి చెందిన అమలాపురం, కాగిత, వేంపాడు, డి.ఎల్.పురం, నెల్లిపూడి గ్రామాల రైతులు, మత్స్యకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులతో అనేక అంశాలపై మంత్రి అనిత చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముఖ్య అని, వారి శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. నేను ఎల్లప్పుడూ పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఆలోచిస్తున్నానని చెప్పారు. 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసామన్నారు. అప్పట్లో 4 వేల ఎకరాల భూమిని అభివృద్ధి కోసం సమీకరించాం అని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి అంతరాయం కలిగిందని, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నక్కపల్లి స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నట్లు తెలియజేశారు. స్టీల్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు, ఆర్థికాభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రైతులు 33 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం సమర్పించిన త్యాగం అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వం కాగిత, ఉద్దండపురం గ్రామాల్లో టౌన్ షిప్ నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, ప్రజల అమోదం తరువాతే భూములు తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, అందుకే రైతులు, మత్స్యకారులు సహకరించాలని హోం మంత్రి అన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ రమణ, ఏపీఐఐసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత ,నక్కపల్లి తహసిల్దార్ ఆర్. నరసింహామూర్తి, టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ లు పాల్గొన్నారు. అనంతరం డిఎల్ పురం మాజీ ఎంపీటీసీ గింజాల వెంకట రమణ భూములు ఇచ్చిన రైతుల సమస్యలు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి వినతి పత్రం అందజేశారు.

## రోడ్డులో చేపలు పడుతూ సిపిఎం నిరసన

**చోడవరం, జూన్ 30, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గ పరిధిలో గల బి.ఎన్ రోడ్డులో గుంతలు పూడ్చాలని కోరుతూ మేడివాడ కొత్తకోట రోడ్డులో సిపిఎం ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టి గుంతలలో చేపలు పడుతూ నిరసన తెలిపారు. వారం రోజుల్లో రోడ్డు గొయ్యిలు పూడ్చకపోతే మేడివాడ. కొత్తకోట. రోలుగుంట కేంద్రాల్లో రోడ్లు దిగ్బంధిస్తామని హెచ్చరించారు. చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండల కేంద్రంలో బి.ఎన్ రోడ్డుపై గొయ్యిలు పూడ్చాలని కోరారు. ఈ రోడ్డుపై చోడవరం నుండి వయా నర్సీపట్నం తుని వెళ్లే రోడ్డు మార్గంలో వేలాదిమంది ప్రయాణికులు విద్యార్థులు రోజు ప్రయాణిస్తూ ఉంటారన్నారు. నేడు ఈ గొయ్యిలకు భయపడి బైకులు కొవ్వూరు నుండి ఆస్పత్రికి వెళ్లే రోడ్డు మార్గాన్ని వెళ్తున్నాయన్నారు. దీనివల్ల కొవ్వూరు నుండి హాస్పిటల్ కి వెళ్లే జనాలు ముందు నుండి అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. బి.ఎన్ రోడ్డు మీద వెళ్లాలంటే బైక్ లకే నేడు అవకాశం లేదు.నేడు బిఎన్ రోడ్డుపై భారీ వాహనాలు ఆర్టీసీ బస్సులు ఎప్పుడు కూరుకు పోతాయని భయంతో ప్రయాణం సాగిస్తూ ఉన్నారన్నారు. వెంటనే మండల కేంద్రంలోని గొయ్యిలు వెంటనే పూడ్చాలని, ఆటోలు వెళ్లేటట్టుగా రోడ్డును నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు. ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు గెలిచిన వెంటనే మొట్టమొదటిసారిగా బి ఎన్ రోడ్డును వెంటనే నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోసిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈ చిరంజీవి. గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గేమిలి వాసు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కేసుల్లో నలుగురు అరెస్ట్- నగదు, బంగారం స్వాధీనం

**మాకవరపాలెం జూన్ 30 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలంలో నాలుగు కేసులు సంబంధించి పోలీసులు నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి 18 లక్షలు నగదు, 166.8 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం మాకవర పాలెం పోలీస్ స్టేషన్లో నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిందితను ప్రవేశపెట్టి వివరాలు తెలియజేశారు. డిఎస్పి అందించిన వివరాలు ప్రకారం 202324 సంవత్సరంలో మండలంలో జరిగిన నాలుగు కేసులకు సంబంధించి అదుపులో తీసుకొన్న నిందితులను ప్రశ్నించగా వారి నుంచి నగదు బంగారము,వెండి స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. మాకవరపాలెం గ్రామానికి చెందిన ముత్యాల సత్యనారాయణ ఇంటిలో చోరీ, అదేవిధంగా దుంగాలవానిపాలెం జంక్షన్ వద్ద 16 లక్షలు పింఛన్ నగదు చోరీకి ఈనిందితులే కారణమని డీఎస్పీ తెలిపారు. అదేవిధంగా చంద్రియ్యపాలెం సమీప మెయిన్ రోడ్ లో జరిగిన చోరీలో వీరే ప్రధాని నిందితులను ఆయన తెలిపారు. మాకవరపాలెం మండలం తామరం గ్రామానికి చెందిన దల్లి కామిరెడ్డి ప్రధాన నిందితుడుగా మరో ముగ్గురు కచ్చుల చిరంజీవి (చినరాచపల్లి) సఖి రెడ్డి సాయి (జంగాలపల్లి) తొండపర్తి రవీంద్ర (మాకవరపాలెం) ప్రాంతాల చెందిన వారిగా తెలియజేశారు. నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు, క్రైమ్ బ్రాంచ్ ఏఎస్ఐ మూర్తి రెండు బృందాలుగా ఏర్పడి గత కొంతకాలంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు పోలీస్ స్టేషన్లో ప్రధాన నిందితుడు దల్లి కామిరెడ్డిని అక్కడ పోలీసులు చేసిన విచారణతో చోరీ కేసు చేదించేందుకు అవకాశం కలిగిందన్నారు. దీంతో నిందితులను మాకవరపాలెం పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి విచారణ చేయగా నేరం అంగీకరించినట్లు డిఎస్పి తెలిపారు. వీరు నుంచి 18 లక్షల నగదు 166.8 గ్రాముల బంగారం, 706 గ్రాముల వెండి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి చోరీ కేసులో తనదైన సరళిలో విచారణ చేపట్టి కేసు చేదించిన సిఐ రేవతమ్మ ఎస్సై.దామోదర్ నాయుడు, క్రైమ్ ఏఎస్ఐ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, పోలీస్ సిబ్బంది నవీన్,నానాజీ, రమేష్ రామకృష్ణ,రమణ తదితరులను డీఎస్పీ శ్రీనివాస్ ప్రత్యేక బహుమతులు అందజేసి, అభినందించారు.

## రాంకో సిమెంట్ యూనిట్ 2ను ఆపివేయాలని కలెక్టరుకు ఫిర్యాదు

**కసింకోట, జూన్ 30, ప్రభాతవార్త**

కశింకోట మండలంలోని తాళ్లపాలెం వద్ద గల రాంకో సిమెంట్ కంపెనీ వారు నిర్మించ తలపెట్టిన యూనిట్ 2ను ఆపివేయాలని, గొబ్బూరు కు చెందిన బుద్ధ వెంకటరమణ అనే వ్యక్తి సోమవారం కలెక్టర్కు ఫిర్యాదు చేశాడు. ఇప్పటికే రాంకో సిమెంట్ కంపెనీ ద్వారా వెలువడు కాలుష్యం వలన పంటలకు నష్టం కలుగుతుందని, రోగాలు ప్రబలుతున్నయని, పంటలు ఎండిపోయి రైతులకు నష్టం కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా ఈ నకలు అనకాపల్లి ఆర్డీవో, కసింకోట తహసిల్దార్ కు, గొబ్బూరు పంచాయతీ కార్యదర్శి కు పంపినట్లు వెంకటరమణ పేర్కొన్నారు.

## నిర్వాసితులకు నగదు రూపంలో
## నష్టపరిహారం ఇవ్వాలి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా

**అనకాపల్లి, జూన్ 30, ప్రభాతవార్త**




:ఇల్లు, దుకాణాలు, షాపులు ఒకేసారి నగదు రూపంలో నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరావు మాట్లాడుతూ వి ఎంఆర్డీఏ నిర్వహించిన గ్రామ సభల్లో స్థలాలు, ఇల్లు, షాపులకు టీడీఆర్ లు వద్దని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని చేసిన తీర్మానాలను పక్కనపెట్టడం గ్రామ సభలకు విలువలేకుండా చేయడమేనని అన్నారు. నిర్మాణాలకు నష్టపరిహార జాబితాలు తయారుచేయడం, అనుయాయులతో టీడీఆర్ లకు ఒప్పించి నిర్వాసితుల ఐక్యతను దెబ్బతీయాలని ప్రభుత్వం చూస్తోందని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం నగదు కింద బ్యాంకులో జమచేయాలని గత ప్రభుత్వం గజానికి రూ. 15,000 నుండి రూ.25,000 ఇస్తామని నిర్వాసితుల సంతకాలు తీసుకుందని గుర్తుచేశారు. నిర్వాసితులకు గత ప్రభుత్వం కంటే ఎక్కువ ప్రయోజనం కల్పించకపోగా, మరింత నష్టం తెచ్చిపెడుతోందని అన్నారు. నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించకుండానే రోడ్డు విస్తరణ పనులు చేయడం అన్యాయమని అన్నారు. టీడీఆర్ బాండ్లు ఆలోచన మానుకొని నగదు చెల్లింపులు చేయకపోతే నిర్వాసితులతో కలిసి రోడ్డు విస్తరణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్. రాము, కో కన్వీనర్ కే. రామ సదాశివరావు, రైతు సంఘం నాయకులు కర్రి .అప్పారావు, ఎస్ .బ్రహ్మాజీ, బుద్ధ. రంగారావు, శరగడం. జగ్గారావు,ఆడారి, శివ, రామకృష్ణ, సరిస,శివ,ఎస్.కనుమనాయుడు పాల్గొన్నారు.

## మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: బోడపాటి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ రేషన్ డీలర్లకు హామీ ఇచ్చారు. ఆది వారం ,సోమవారం రెండు రోజులు పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న రేషన్ డిపోల ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన శివ దత్ రేషన్ డీలర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గస్థాయిలో ఉన్న రేషన్ డీలర్లతో సమావేశం అయ్యారు. రేషన్ డీలర్ల సమస్యలపై రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఏ విధంగా స్పందిస్తారు అనేది వారికి తెలియజేశారు. ప్రజలకు మంచి సేవలు అందించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. ఈ మేరకు జరిగిన సమావేశంలో మండలాలు వారిగా రేషన్ డీలర్ల సమస్యలను అడిగి తెలుసుకుని వారు అందిస్తున్న సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. ఎక్కడ కూడా అవినీతికి పాల్పడవద్దని అలా పాల్పడితే క్షమించేది లేదని హెచ్చరించారు. ఎన్నడు ఈ విధమైన కార్యక్రమం చూడలేదని, మా వద్దకు వచ్చే సమస్యలు అడిగి తెలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని భావించిన రేషన్ డీలర్ల సంఘం నాయకులు శివ దత్ ను ఘనంగా సన్మానించి వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. డీలర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు. తొలి నెలలోనే వృద్ధులతో సహా అందరికీ సకాలంలో సరుకులను అందజేయడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.

## జిల్లా అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**అనకాపల్లి, జూన్ 30, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా అధికారుల సర్వసభ్య సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చ అనంతరం, జిల్లా అధికారుల సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ముఖ్య ప్రణాళికాధికారి జి. రామారావు, గౌరవ అధ్యక్షులుగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి సందీప్, జనరల్ సెక్రటరీగా పీడి డి.ఆర్.డి.ఎ శచీదేవి, జాయింట్ సెక్రటరీగా పీడి డ్వామా పూర్ణిమాదేవి, కోశాధికారిగా జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా ఎస్.డి.సి రమామణి, డి.ఈ.ఓ అప్పారావు నాయుడు, ఏ.పి.సి ఎస్.ఎస్.ఏ సూర్యప్రకాష్ ఎంపికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ కె. విజయ కృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,"జిల్లా అధికారుల సంక్షేమం కోసం సమిష్టిగా పని చేయాలని, కార్యవర్గం కొత్త కార్యక్రమాలను ప్రారంభించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలి" అని సూచించారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**అనకాపల్లి, జూన్ 30, ప్రభాతవార్త**



యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని వన్ స్టాప్ సెంటర్ ఎస్ఐ పి. రాములమ్మ అన్నారు. సోమవారం స్థానిక డాక్టర్ హిమ శేఖర్ జూనియర్ కాలేజీ లో నిర్వహించిన అవగాహన సదస్సు కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ యువత గంజాయ్, డ్రగ్స్, కొకైన్, పాన్ పరాగ్, గుట్కాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అలాగే శక్తి యాప్ డౌన్లోడ్ వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. మానవ అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతున్న ఈ సమయంలో అపరిచిత వ్యక్తుల్ని ఎవర్ని గుడ్డిగా నమ్మి మోసపోవద్దని అన్నారు. ఆన్లైన్ ఫ్రాడ్స్ బెట్టింగ్లు ఆడొద్దు అని అట్లాంటివి జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. వన్ స్టాప్ సెంటర్ ఏ ఏ సేవలు ప్రజలకు అందిస్తుందన్నది వివరించారు. లీగల్ అడ్వైజ్‌గాని ఫ్యామిలీ కౌన్సిలింగ్‌లు గాని మెడికలు పరంగా పోలీస్ హెల్పింగ్ మొదలు సేవలను అందిస్తుందని అత్యవసర పరిస్థితుల్లో 112 ని 181 సైబర్ ఫ్రాడ్ 1930ని టోల్ ఫ్రీ నెంబర్లను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది సరస్వతి, సునీత పాల్గొన్నారు.

## ఒకప్పుడు 14 మంది నేడు 106 మంది విద్యార్థులు
### - ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈఓ సురేష్

**కసింకోట, జూన్ 30, ప్రభాతవార్త**



గత విద్య సంస్థ వరకు ప్రాథమిక పాఠశాలలో 14 మంది విద్యార్థులతో పాఠశాల నడిచింది. కానీ నేడు మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు, పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అంగనవాడి టీచర్లకు కృషి ఫలితంగా నేడు అదే పాఠశాలలో 106 మంది విద్యార్థులతో కలకలలాడుతుంది. విద్యార్థుల చేరికను చూసి ఉపాధ్యాయులు మురిసిపోయే వంతయింది. వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలో గల నెంబర్ 2 ప్రాథమిక పాఠశాలలో ఇంతవరకు 14 మంది విద్యార్థులే ఉండేవారు. కానీ నేడు ఈ పాఠశాలలో 16 మంది విద్యార్థులు చేరారు. కసింకోట మండల విద్యాశాఖ అధికారులు పీవీ సురేష్, కేఎస్ న్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేమాల రమణ, అంగన్వాడీ టీచర్ల పట్టుదలతో పాఠశాలలో అదనంగా 92 మంది విద్యార్థులు చేరారు. దీంతో మిగిలిన పాఠశాలలకు ఆదర్శమయింది. ఈ విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకుల చేతుల మీదుగా ఏకరూప దుస్తులు, పుస్తకాలు బ్యాగులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు, అంగన్వాడి టీచర్లను మండల విద్యాశాఖ అధికారులు పీవీ సురేష్, కె ఎస్ ఎన్ మూర్తి, కూటమి నాయకులు మాజీ వైస్ ఎంపిపి వేగి గోపి, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, తాకాసి కృష్ణ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బి శెట్టి ఆనంద్, ఐ ఈ ఆర్ టి టీచర్ బీవి రమణమ్మ, అంగన్వాడి టీచర్ సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారు: పి.ఆర్.టి.యూ జిల్లా ప్రతినిధి గోపీనాథ్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఆంగ్ల భాషా ఉపాధ్యాయుడుగా పనిచేసి సోమవారం పదవీవిరమణ అయిన కే.వీ.బీ.ఆర్. చౌదరి మాష్టారు ఉపాధ్యాయవృత్తికే వన్నె చేకూర్చారని పి.ఆర్.టి.యూ జిల్లా ప్రతినిధి డి.గోపీనాథ్ కొనియాడారు . పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గోపీనాథ్ మాట్లాడుతూ 42 సంవత్సరాలు సుదీర...కాలం చౌదరి సేవలందించిన చౌదరి మాష్టారు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి తనతో పనిచేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జె.ఎస్.ఎస్.శాస్త్రి, జగన్మోహన్ లతోపాటు తన సహచర ఉపాధ్యాయులు మాష్టారుతోగల అనుబంధాన్ని వివరించారు.అనంతరం పాఠశాల సిబ్బంది, తదితరులు ఘనంగా దుశ్శాలువా, జ్ఞాపికలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు మండల శాఖ అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి టి.వి.రమణ, శివాజీ, ప్రధానోపాధ్యాయురాలు పి.విజయ, రాణీలలిత పెదబోదుగల్లం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సత్యవతి,జే.లక్ష్మీనారాయణ, సుంద రరావు, ఝాన్సీరాణి, సత్తిబాబు, పద్మావతి, శ్రీదేవి తదితరులు మాష్టారు సేవలను కొనియాడారు.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/1/2025 12:03 AM Page 1



## ప్యాకేజీ పెంచాలని రోడ్డెక్కిన భూములు ఇచ్చిన నిర్వాసితులు

**- నిర్వాసితులకు హామీ ఇచ్చిన ఆర్డీవో వివి "రమణ"..**

**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులకు ప్యాకేజీ ఇరవై ఐదు లక్షలు పెంచాలని కోరుతూ సోమవారం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద భూములు ఇచ్చిన నిర్వాసితులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం హోం మంత్రి అనిత,ఆర్ అండ్ ఆర్ అధికారి, నర్సీపట్నం ఆర్డీఓ హోం మంత్రి క్యాంపు కార్యాలయం లో పరిశ్రమలకు రెండో విడత భూములు సేకరించడం కొరకు రైతులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుసుకుని నక్కపల్లి




తహశీల్దార్ కార్యాలయం వద్ద నుండి హోం మంత్రి క్యాంపు ఆఫీసు కు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిర్వాసితులు బయలుదేరి వెళ్ళడానికి ప్రయత్నించారు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులును వెళ్లనీయకుండా అడ్డు కున్నారు. దీంతో నిర్వాసితులు జాతీయ రహదారి నుండి తహశీల్దార్ కార్యాలయం కు వచ్చే రహదారిపై బైఠాయించారు.ఈ సందర్భంగా పోలీసులకు, నిర్వాసితులకు పెద్ద ఎత్తున తోపులాట చోటు చేసుకుంది. అనంతరం నక్కపల్లి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి జోక్యం చేసుకుని నర్సీపట్నం ఆర్డీఓ, నక్కపల్లి తహశీల్దార్ లను నిర్వాసితులు ఆందోళన చేస్తున్న ప్రదేశానికి రప్పించారు. ఈ సందర్భంగా నిర్వాసితుల నాయకులు వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ ఆర్ అండ్ ఆర్ అధికారి, నర్సీపట్నం ఆర్డీఓ కు నిర్వాసితులు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ ఎనిమిది లక్షల తొంబై ఎనిమిది వేలు మాకు అంగీకారం కాదని, ఇరవై ఐదు లక్షలు పెంచాలని, అవార్డు ప్రకటించిన అనంతరం వివాహం అయిన మహిళలకు కూడా ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత కుటుంబానికి ఆర్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ అండ్ ఆర్ అధికారి, నర్సీపట్నం ఆర్డీఓ మాట్లాడుతూ మీరు చెప్పిన సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి నిర్వాసితులు సమస్యలు వెంటనే పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు శరీం నరసింహ మూర్తి, వైస్ ఎం పి పి వీసం నానాజీ, నిర్వాసితుల నాయకులు తళ్ళ భార్గవ్ ,సూరకాసుల గోవింద్,గెడ్డ మూర్తి గోవింద్,వై.అప్పారావు,పద్మ, ఈశ్వరమ్మ ఉన్నారు.

## పాత కాంట్రాక్టర్‌కు చెందిన టెండర్లను రద్దు చేయండి...

**- కౌన్సిల్ సమావేశంలో ఏఈని నిలదీసిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా..**

**ఎలమంచిలి ,జూన్ 30 ,ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త మాట్లాడుతూ రెండు సంవత్సరాలు క్రితం టెండర్లు దక్కించుకుని ఎప్పటికీ పని ప్రారంభించలేని ఆ కాంట్రాక్టరు చెందిన టెండర్లు రద్దు చేయమని సంవత్సరం నుంచి అడుగుతున్న ఎందుకు కాలయాపన చేస్తున్నారంటూ ఏఈని గుప్తా ప్రశ్నించారు. దీనివలన 15వ పే కమిషన్ లోని ఫండ్స్ అలాగే ఉండిపోయాయని వాటిని మరల టెండర్ లోపు లో కొత్తవారికి పిలిచి వాటిని పని పూర్తయ్యేలాగని గుప్త ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ రమకుమారి మాట్లాడుతూ టెండర్లు వేసి ఎందుకు పనిచేయలేదు అంటూ సదరు కాంట్రాక్టర్లకు నోటీసు ఇవ్వాల్సిందిగా మున్సిపల్ ఏఈ డి కు ఆదేశించారు. పట్టణంలోని మెయిన్ రోడ్డుపై వీధి దీపాలు వెలగకపోవడంతో గాఢాంధకారంలో ఉండే పరిస్థితి నెలకొందని ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, పట్టణ ప్రజలకు ఏమి సమాధానం చెబుతూ ఎక్కడపడితే అక్కడ మరమతులైన లైట్లు మారుస్తున్నామని అలాకాకుండా కొత్త లైట్లు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు తయారు చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని గతం కంటే ఇప్పుడు ఎక్కువగా వీధి దీపాలు వెలగడం లేదంటూ ఫిర్యాదులు అందుతున్నాయని కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ సమావేశంలో చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై చైర్ పర్సన్ ఏఈని వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.

## జి. కోడూరు రాళ్ల క్వారీ రద్దుచేయాలని ధర్నా

**నర్సీపట్నం,జూన్ 30,ప్రభాతవార్త**



నర్సీపట్నం డివిజన్ మాకవరపాలెం మండలంలోని జి. కోడూరులో 23 దళిత కుటుంబాలకు చెందిన సర్వే నెంబర్ 332లో గల సాగుభూముల పరిసరాల్లో అనుమతి పొందిన రాళ్ల క్వారీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు చట్టా నాగరాజు మాట్లాడుతూ రైతుల సాగు భూములకు అతి సమీపంలో రాళ్లను పేలుస్తుండటం వల్ల రైతులు తీవ్ర భయానికి గురవుతున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఎక్కుటిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఇది ఆ కుటుంబాల భద్రతకు ప్రమాదకరమని, వ్యవసాయం చేయడానికి భూములు ఉన్నాయని, పేలుళ్లతో నాశనం చేయడానికి కాదని మండిపడ్డారు. దళితులకు ఈ భూములే జీవనాధారం అని, ఈ కొద్ది భూమినే నమ్ముకొని బతుకుతున్నారని ఈ క్వారీ కారణంగా మట్టి, నీటి కాలుష్యంతో పాటు పంటలు కూడా నష్టపోతున్నాయని చెప్పారు. రైతుల ఆర్థిక, భౌతిక భద్రతలకు ఇది పెద్ద సవాలుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రైతుల పక్షాన నిలిచి వెంటనే ఈ క్వారీని రద్దు చేయాలని రైతుల హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకొని రైతుల బాధలను పరిష్కరించాలని రైతులు వేడుకుంటున్నామని తెలిపారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వద్ద తహసీల్దార్ రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి. కోడూరు, వెంకటాపురం, సుబ్రహ్మణ్యపురం గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## 23 వ వార్డు మున్సిపాలిటీ నుండి పంచాయతీగా తీర్మానం చేయండి

**- కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ**

**ఎలమంచిలి, జూన్ 30, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్లా రమకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో పిళ్లా రమకుమారి మాట్లాడుతూ యోగా దినోత్సవం సందర్భంగా ఒక నెలపాటు మున్సిపాలిటీ పరిధిలో యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఇదే కార్యక్రమాన్ని ప్రతి వారం శనివారం రోజు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని దీనికి కౌన్సిల్ సభ్యులందరూ కూడా ఆమోదం తెలపాలని అన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో జరగబోయే పలు కార్యక్రమాలపై కౌన్సిల్ ముందు అధికారులు పెట్టారు దీనిపై కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం 23వ వార్డు కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ మాట్లాడుతూ మా వార్డు లోని ఇప్పటి వరకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని గత ప్రభుత్వంలోను నేను తెలుగుదేశం కౌన్సిలర్గా ఒక్కడినే గెలవడంతో ఈ వార్డును ఎవరూ పట్టించుకోలేదని, కనీసం రోడ్డు కూడా వేయలేదని అభివృద్ధి అనేది దూరంగా ఉందని 23వ



వార్డులోని అభివృద్ధి లేనప్పుడు మున్సిపాలిటీ కంటే పంచాయతీలోనే ఉంటే అభివృద్ధి అనేది జరుగుతుందని కావున దయవుంచి మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్లా రామకుమారి మున్సిపల్ వైస్ చైర్మన్లు సభ్యులు 23వ వార్డును మున్సిపాలిటీ నుండి పంచాయతీగా ఏర్పాటు చేయడానికి తీర్మానం చేయాలనిఅని కోరారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ రమకుమారి మాట్లాడుతూ తీర్మానం చేసే అవకాశం లేదని అభివృద్ధి జరుగుతుందని దానికి అందరూ సహకరిస్తారని అన్నారు. కొత్తపేటలో కౌన్సిలర్ సంతోష్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం గురించి సంవత్సరం కాలం నుండి అడుగుతున్నామని కనీసం రోడ్డు వేయకపోతే ఎలాగంటూ మున్సిపల్ ఏఈని నిలదీశారు తక్షణమే రోడ్డు నిర్మాణం చేసేదిగా చర్యలు చేపట్టాలని కోరారు. టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు లోబడి ప్లానింగ్ ఇస్తున్నారా లేదా అంటూ రోడ్డు కానుకని ప్రహరీ నిర్మాణం చేపట్టిన ఎందుకు చర్యలు చేపట్టలేదని టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది ఏఈ నానాజీ, ఏఈ గణపతి సుబ్బారావు, శానిటేషన్ అధికారి పల్లా శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ విశాఖ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

**విశాఖపట్నం, జూన్ 31, ప్రభాతవార్త**



వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు కె కె రాజు అధ్యక్షతన కృష్ణ కాలేజ్ రోడ్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఈనెల 5వ తేదీన విశాఖపట్నం, వెంకజిపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో బాబు ష్యూరిటీ మోఆసం గ్యారెంటీ పేరుతో (చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ) కార్యక్రమం నిర్వహించాలి నిర్ణయం తీసుకున్నారు. అలాగే పార్టీని జిల్లా స్థాయి నుంచి వార్డు గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లి బాధ్యత మన అందరి పైన ఉంది. ఆ దిశగా పార్టీని వ్యవస్థీకృతం గా నిర్మాణం చేసి రాబోవు రోజుల్లో మనమందరం ముందుకు సాగాలి. ఈకార్యక్రమంలో సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్‌కుమార్ మెఉల్లి అప్పారావు, మాజీ శాసనసభ్యులు 2తెనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, డిప్యూటీ కటామురి సతీష్ , పార్టీ కార్యాలయంలో పర్యవేక్షకులు రవిరెడ్డి, రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ పెర్ల విజయ్ చంద్ర పోతిన శ్రీనివాసరావు, ఎన్ఎన్‌కె మహంతి పార్టీ ముఖ్య నాయకులు కోలా గురువులు, ఉరుకూటి అప్పారావు పివిఎస్ఎన్ రాజు డాక,ర్ట సివిఎస్ఎన్ రాజు, డాక్టర్ సిఎంఎ జహీర్ ,అహ్మద్ బానాల శ్రీనివాసరావు, గొలగాని శ్రీనివాస్, నడిపంపల్లి కృష్ణరాజు గంద్రెడి శ్రీనివాస్, ముర్వల సురేష్ ,ద్రోణంరాజు శ్రీ వాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## పైలా దివాకర్‌కి నివాళులర్పించిన కె కె రాజు

**విశాఖపట్నం, జూన్ 31, ప్రభాతవార్త**



సీనియర్ జర్నలిస్ట్ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా కార్యాలయం పిఆర్ఓ కీ.శే.పైలా దివాకర్ అనారోగ్యంతో స్వర్గస్థులయినారు. తాటిచెట్ల పాలెం, 80ఫీట్ రోడ్డులో ఆయన పార్థి దేహాన్ని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె కె రాజు సందర్శించి పార్టీ తరపున నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సమన్వయ కర్తలు మెఉల్లి అప్పారావు, మాజీ శాసన సభ్యులు 2తెనాల విజయకుమార్ పార్టీ కార్యాలయంలో లో పర్యవేక్షకుల రవిరెడ్డి రాష్ట్రా పారీ అనుబంధ విభాగాల అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ , పేర్ల విజయ్‌చంద్ర పార్టీ ముఖ్య నాయకులు పివెస్ఎన్ రాజు అల్లంపల్లి రాజబాబు, ద్రోణంరాజు శ్రీవాస్తవ కార్పొరేట్లు పివి సురేష్ శశికల , జిల్లా అధికార ప్రతినిది పళ్ళ దుర్గ, జిల్లా అనుబంధ విభాగం నాయకులు మారుతీ ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు, రాయపురెడ్డి అనిల్‌కుమార్, శ్రీదేవి వర్మ రాధ పార్టీ అధ్యక్షులు పైడిరమణ, పలువురు వైసీపి నాయకులు జర్నలిస్టులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఎఎస్ఐ కె.ఎస్.కె. సత్యనారాయణ సేవలు ఆదర్శనీయం

**- పెందుర్తి సీఐ సతీష్ కుమార్**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖ నగర పోలీస్ శాఖలో 35 సంవత్సరాల పాటు నిబద్ధత, కృషితో, ఆదర్శంగా ఏఎస్ఐ కె.ఎస్.కె. సత్యనారాయణ సేవలు అందించారని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ అన్నారు.. ఏఎస్ఐ సత్యనారాయణ సోమవారం పదవి విరమణ పొందిన సందర్భంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ లో ఆయనను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ పోలీస్ సేవలో చూపిన నిజాయితీ, శ్రద్ధ, క్రమశిక్షణకు ప్రత్యేకంగా శుభాశయాలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అందించిన సేవలు ఆదర్శంగా నిలిచాయన్నారు.పోలీస్ విభాగం తరపున, ఆయనకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా ఉండాలంటూ ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆయన సేవలకు మనఃపూర్వక వందనాలు తెలియజేస్తూ, భవిష్యత్తు జీవితం విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తం పాల్గొని, రిటైర్ అవుతున్న అధికారి పట్ల కృతజ్ఞతాభి వ్యక్తం చేశారు.

## ప్రతీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం

**గాజువాక,జూన్30,ప్రభాతవార్త**



ఎమ్మార్పీఎస్ స్థాపించి 30ఏళ్ళు పూర్తి చేసుకొని 31వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రతీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి,విశాఖజిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి ఎలేషియా మాదిగ పిలుపునిచ్చారు. పెదగంట్యాడ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి ఎలేషియా మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం జులై ఏడో తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో జరుపుకోనున్నట్లు తెలిపారు. ప్రతి మాదిగ గ్రామంలోను,ముఖ్య కూడలి లోను ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో మారిడిపూడి పరదేశి మాదిగ, అంజూరు దీపక్ మాదిగ, గంట్యాడ గోవిందరాజు,పెంటారావు,డాక్టర్ రాజారావు, పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ కుక్కల రాముపై హత్యాయత్నం

**- గంజాయి పేరిట రప్పించి మూకుమ్మడిగా దాడి**

**- ఐదుగురు నిందితులు అరెస్ట్..నిందితుల్లో ఇద్దరు రౌడీ షీటర్లు**

**- మీడియా సమావేశంలో త్రీ టౌన్ సీఐ పైడయ్య**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



తమ స్నేహితురాలిని వేధించిన రౌడీ షీటర్ పై హత్యయత్నం చేసిన నిందితులను మూడవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసారు. సోమవారం మీడియా సమావేశంలో సిఐ పైడయ్య వివరాలు తెలియజేసారు. జూన్ 22న కుందన్ అనే వ్యక్తి తన పుట్టినరోజును శివాజీ పార్క్ సమీపంలోని హోటల్ రాయల్లో జరుపుకున్నాడు. ఈ వేడుకకు చెన్నా లోకేష్ అలియాస్ లోకి (23),కర్రీ భాను ప్రసాద్ అలియాస్ భాను (23),సోమాదుల శివ కుమార్ అలియాస్ చిన్ను (19),కిల్లంపల్లి గోవిందరాజు అలియాస్ చిన్నాదుల తో పాటుగా మరో పదిహేడేళ్ల బాలుడు హాజరయ్యారు. అక్కడ అందరూ మద్యం సేవించి, కుందన్ పుట్టినరోజును జరుపుకున్నారు. అనంతరం లోకేష్, భాను ప్రసాద్ శివ కుమార్ లు రాత్రి సుమారు 1 గంటల సమయంలో పంది మెట్ట జంక్షన్ వద్ద తనకి తెలిసిన స్నేహితురాలిని కలిశారు. ఆమె తనని వాసుపల్లి రాము అలియాస్ కుక్కల రాము అనే రౌడీషీటర్ వెంటపడుతూ వేదింపులకు గురి చేస్తున్నాడని చెప్పింది. తర్వాత వారితో పాటుగా ఆమెను కూడా పుట్టిన రోజు వేడుకకు తీసుకువెళ్లారు,అక్కడ ఆమె మళ్లీ తనపై జరిగిన వేధింపుల గురించి స్నేహితులకు చెప్పింది. దీంతో మద్యం మత్తులో ఉన్న మొదటి ముగ్గురు రౌడీ షీటర్ రామును హత్య చేయాలని నిర్ణయించుకొని, ప్లాన్ ప్రకారం అతన్ని జె.ఎస్.ఎమ్ కాలనీ వెనుకనున్న నీటి ట్యాంక్ కొండపైకిరమ్మన్నారు. అందరూ కలసి వాసుపల్లి రామును కోసం ఎదురు చూస్తుండగా, తెల్లవారు జాము 3 గంటల సమయంలో వాసుపల్లి రాము, అతని మిత్రుడు యశ్వంత్ యమహా బైక్ పై అక్కడికి వచ్చారు. అక్కడ ఉన్న ఐదుగురు రాము పై దాడి బీడు సీసా,కర్రలతో దాడి చేసారు,. ఇది చూసిన రాము స్నేహితుడు యశ్వంత్ భయంతో అక్కడి నుండి పారిపోయాడు. ఆ తరువాత నిందితులు రాము వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్లు ,బైక్ను ,తీసుకుని అక్కడి నుండి పారి పోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను మూడవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల్లో ఇద్దరిపై రౌడీ షీట్స్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు .

## వార్త కథనాలతో కదిలిని యంత్రాంగం.. సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అవి వీధి రహదారుల నీటి గుంతల అనే కథను "ప్రభాతవార్త"లో ప్రచురితం కావడంతో ఒకసారిగా మండల స్థాయి అధికారుల బృందం కదిలింది. సోమవారం ప్రభాతవార్తలో వచ్చిన ఈ కథనానికి స్పందించిన ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పిఆర్‌డి మజ్జి శ్రీనివాస రావు,సర్పంచ్ ప్రగడ వీరబాబు, పంచాయతీ కార్యదర్శి జయ ప్రకాష్‌లు మండలంలోని ఉపమాక శివారు మన బాలవానిపాలెం గ్రామానికి చేరుకున్నారు. నీటితో ఉన్న రహదారులను పరిశీలించి తక్షణమే రహదారులపై నిలిచి ఉన్న నీటిని పోయేటట్లు చేశారు. కాలువల్లో ఉన్న మురుగు నీటిని తీసివేసి క్లోరినేషన్ చేశారు. స్పందించిన అధికారులు తీరు పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్ పూర్తిస్థాయిలో పర్యవేక్షించి గ్రామం మొత్తం రెండు రోజుల్లో శానిటేషన్ పూర్తి చేస్తామని తెలిపారు. టిడిపి నాయకులు జి .సత్తిబాబు ఉన్నారు.

## పది, ఇంటర్ టాపర్లకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త**



జగదాంబ జంక్షన్ లోని విజేత హాస్పిటల్‌లో 2024 25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన అఖిల గాండ్ల తెలికుల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేసారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు నరవ వివేక్ సాయి, గండేపల్లి పుష్ప కానంద్ వాండ్రాసి హేమంత్, అలాగే ఇంటర్లో విశాఖ జిల్లాకే కాక రాష్ట్ర టాపర్ గా నిలిచి విద్యా,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తో లాప్టాప్ బహుమతి పొందిన దూది రేష్మ, జామి సాయి చైతన్య, మొల్లేటి నికితలకు రాష్ట్ర సంఘం నగదు, మెడల్, సర్టిఫికెట్ల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేత హాస్పిటల్స్ ఎండీ జిల్లా ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కళ్లేపల్లి కూర్మనాథ్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి బోయిదాపు రామారావు, జిల్లా సంఘ పెద్దలు యెల్లేటి నరసింగరావు సి.టి.ఓ ధర్మవరపు కృష్ణ జిల్లా సంఘం న్యాయ సలహాదారులు గండేపల్లి త్రినాధ్ మూర్తి ఎన్ఏఎన్ రాజు సిటీ సంఘం అధ్యక్షులు రాజు, కెల్ల హరి తదితరులు పాల్గొన్నారు విద్యార్థులతో పాటుగా తల్లిదండ్రులను కూడా అభినందించారు.

## ఆకతాయిలు తస్మాత్ జాగ్రత్త

**- డ్రోన్ కెమెరాలతో ఇక ఆటకట్టు.. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా.. సిఐ జిడి బాబు**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ఆకతాయిలు, మందుబాబులు, జూదగాళ్లకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ జిడి బాబు హెచ్చరికలు జారీ చేశారు.. డ్రోన్ కెమెరాల ద్వారా ఇక ఆట కట్టు అనీ అల్లరి మూకలకు జాగ్రత్త చెప్పారు..! సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం డ్రోన్ కెమెరా ద్వారా డ్రోన్ బీట్ ను ఏర్పాటు చేశారు. ఈ డ్రోన్ నిఘా పద్ధతిలో పోలీసులు నేరస్తులు దాగి ఉండే ప్రదేశాలను, వారు పాల్పడుతున్న అసాంఘిక కార్యకలాపాలను గుర్తించగలుగుతున్నారు. డ్రోన్ కెమెరా సాయంతో పోలీసులు సిబ్బంది వెళ్లలేని లేదా సులభంగా గుర్తించలేని ప్రాంతాలను స్కాన్ చేసి, జుదరులు, మందుబాబులు, మహిళలను వేధించే వాళ్ళు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారి ఫోటోలు, వీడియోలు సేకరించి, చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుంది.ఈ సందర్భంగా సిఐ జి.డి. బాబు మాట్లాడుతూ"డ్రోన్ నిఘా వలన నేరాలు నిరోధించబడతాయన్నారు. ఇక అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆకతాయిలకు హెచ్చరించారు. డ్రోన్ నిఘా నుంచి ఎవరూ తప్పించుకోలేరన్నారు.

## 50వ వార్డులో బొడ్డేపల్లి రఘుకు ఘన సత్కారం

**మాధవధార, జూన్ 30.ప్రభాతవార్త**



జీవీఎంసీ 50వ వార్డులో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ ఐ పవర్ కమిటీ సభ్యుడిగా బొడ్డేపల్లి రఘును నియమించినందున 50వ వార్డు టిడిపి అధ్యక్షుడు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ బొడ్డేపల్లి రఘు సుదీర్ఘకాలం నుంచి వైద్యునిగా విశేష సేవలను ప్రజలకు అందిస్తున్నారని, అంతేకాకుండా ప్రత్యక్ష రాజకీయాల్లో బొడ్డేపల్లి రఘు ప్రజలకు విశేష సేవలు అందించారని ఆయన సేవలను గుర్తించి జనసేన పార్టీ అత్యుత్తమ మెడికల్ ఐ పవర్ కమిటీలో ఆయనకు చోటు కల్పించడం అభినందనీయమని,భవిష్యత్తులో బొడ్డేపల్లి రఘు మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఉన్నత పదవులను స్వీకరించాలని సనపల వరప్రసాద్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు,అభిమానుల సమక్షంలో సాల్వాతో సత్కరించి పలువురు అభిమానులు బొడ్డేపల్లి రఘుకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో 50 అవార్డు జనసేన అధ్యక్షుడు సనపల శివ సాగర్,బీజేపీ నాయకులు కెవి రమణ,ప్రముఖ న్యాయవాదులు సనపల నాగచంద్రుడు,సనపల ఉమా పతి,సనపల నరసింహస్వామి,వైశాకి స్పోర్ట్స్ పార్క్ సెక్రటరీ బిఎస్ఎన్ రాజు,ఇంటి ప్రసాద్,పొందూరు సూర్యనారాయణ,ఎం వి రమణ, ఆర్ పి లు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, మాధవ యువజన సమాజం సభ్యులు,బగాది శ్యామల, నాగన్న,గ్యాస్ నాయుడు,నంబాళ్ల రాము, పప్పల రామచంద్ర రావు, రాంగోపాల్,సురేష్, శంకర్, దవల కుమారి, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## డిపిఎస్‌లో తొలగించ బడిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**గాజువాక,జూన్ 30,ప్రభాతవార్త**



ఉక్కునగరం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో జరుగుతున్న,అక్రమాలు అవినీతి పై విచారణ చేపట్టి, తొలగించబడ్డ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని బాధిత ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. స్కూల్ లో జరుగుతున్న అవినీతి,అక్రమాలుపై ప్రశ్నిస్తున్నారన్న కోపంతో కొంతమంది పర్మినెంట్ టీచర్లను,అప్పటి పిటియే సెక్రెటరీని,అతని కుమార్తెను ఇబ్బంది పెట్టడం వంటి అనేక ఆరోపణలు పై పూర్తి విచారణ జరిపించాల్సిన స్కూల్ లోకల్ మేనేజ్మెంట్ కమిటీ ఎటువంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు ఉన్నాయి. కాగా,ప్రస్తుత ఎల్ ఎమ్ సి కమిటీ ప్రో వైస్ చైర్మన్ గా ఉన్న ఉక్కు హెచ్ ఆర్(పర్సనల్) విభాగంలో జనరల్ మేనేజర్‌గా ఉన్న అధికారి ఈ నెల జూన్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనుండగా శుక్రవారం ఉక్కు డి పి ఎస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సమీర్ కుమార్ పాండే ఆధ్వర్యంలో ప్రోవైస్ చైర్మన్ దంపతులకు స్కూల్ లోనే సన్మానం చేయడం,విలువైన బహుమతులు అందజేయడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రిన్సిపాల్ తనతోబాటు కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న తన భార్యను, వారితోబాటు మరో జూనియర్ కోఆర్డినేటర్ ను, ఇంగ్లీష్ టీచర్ ను మాత్రమే పిలవడం పలు అనుమానాలకు తావిస్తోంది. డిపిఎస్ ప్రిన్సిపాల్ పై అనేక ఆరోపణలు ఉన్నా ఎల్ ఎమ్ సి కమిటీ ప్రొవైస్ చైర్మన్ ఈ సన్మాన కార్యక్రమానికి అంగీకరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఈ వ్యవహారం పై ఉక్కు యజమాన్యం,విజిలెన్స్ విభాగాలు పూర్తిగా విచారణ చేపట్టి,నిజాలు బయట పెట్టాలని,తొలగించ బడిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని బాధిత టీచర్స్ కోరుతున్నారు.

## విద్యార్థులకు టీసీలు అందజేసిన గురుకుల పాఠశాల సిబ్బంది

**- వార్త ప్రభావం**

**ఆరిలోవ, జూన్ 30, ప్రభాతవార్త**




టీసీలు, సర్టిఫికెట్లు అందక శ్రీ కృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో టీసీల కోసం విద్యార్థులు అవస్థలు అనే వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి జిల్లా సమన్వయ అధికార నూక రామకృష్ణ సిబ్బందితో కలిసి సోమవారం విచారణ నిమిత్తం ఆకస్మికంగా గురుకుల పాఠశాలను సందర్శించారు. టీసీలు కొరకు వచ్చిన విద్యార్థులకు వెంటనే టీసీలను ఇవ్వవలసిందిగా గురుకులం ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా తల్లిదండ్రులతో మాట్లాడి టీసీలు అందించినట్లు అభిప్రాయాలు స్వీకరించబడినదని తెలిపారు.టీసీ కొరకు 700 రూపాయలు విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారు అన్న విషయంపై విచారణ జరిపి విచారణ నివేదికను వెంటనే రాష్ట్ర అధికారులకు సమర్పిస్తున్నామని తెలియజేశారు. ఏది ఏమైనా విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేయడం క్షమించరాని నేరమని,డబ్బులు వసూలు చేశారని విచారణలో తెలిస్తే సిబ్బందిపై తప్పక చర్యలు తీసుకుంటామన్నారు.



## డంపింగ్ యార్డ్ తరలించాలని కలెక్టర్‌కు వినతి

**గాజువాక,జూన్ 30,ప్రభాతవార్త**



జీ.వీ.ఎం.సీ 76వ వార్డు గంగవరం పోర్ట్ రోడ్డు లో ఉన్న డంపింగ్ యార్డును తక్షణమే తరలించాలి అంటూ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జే.ఏ.సీ కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ డంపింగ్ యార్డ్ ఆనుకుని 16 గ్రామాల ప్రజలు నివాసముంటు న్నారని అన్నారు. ఈ డంపింగ్ యార్డు వలన రోగాల బారిన పడుతున్నారని వివరించారు. గంగవ రం పోర్టు వలన వస్తున్న కాలుష్యం మరింత తలనొప్పిగా మారుతుందని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రంభా నారాయణ మూర్తి, రాంబాబు, సత్య నారాయణ, గోవింద రావు, అశోక్, నారాయణ రావు, రమణ, రమేష్, గిరి, కమలాకర్ పలు గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## 'మహిళా సాధికారతతోనే సుపరిపాలన సాధ్యం'

చీపురుపల్లి,జూన్ 30, ప్రభాతవార్త: మహిళా సాధికారత తోనే సుపరిపాలన సాధ్యపడుతుందని చీపురుపల్లి వైసీపీ సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. ఆర్ జి ఎస్ ఏ కార్యాచరణ ప్రణాళిక 2025-26 సంబంధించి సోమవారం నాడు చీపురుపల్లి మండల



పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులను ప్రారంభించారు.చీపురుపల్లి నియోజ కవర్గం లో గల మహిళా గ్రామ సర్పం చులు హాజరయ్యారు.. ఈ కార్యక్రమం లో స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, గరివిడి సర్పంచ్ పి. ప్రమీలకుమారి గుర్ల, మెరకముడిదాం సర్పంచ్లు ఎంపీడీఓ సురేష్, ఒటిటిలు యస్. అప్పలనాయుడు, వి.లక్ష్మి, సామర్లకోట, యం. పి. డి. ఓ లు మరియు డిప్యూటీ యం. పి.డి. ఒ లు ఎంపీడీఓ లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## 'మీసాల' విద్యా సేవలు ప్రశంసనీయం: జడ్పీ చైర్మన్ మజ్జి

గరివిడి,జూన్ 30, ప్రభాతవార్త: గరివిడి మండలం కె.పాలవలస ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన మీసాల వెంకట రమణకు సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా పౌర సన్మానం జరిగింది. రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, గ్రామస్థులు, విద్యార్థులు మధ్య మీసాల కు ఘనంగా సత్కారం జరిగింది. సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ లు టీచర్ వెంకట రమణ కు దుశ్శాలువ తో సత్కరించి సేవలను కొనియాడారు. ఉత్తమ గురువు గా కీర్తి గడించిన మీసాల సేవలు చిరస్మరణీయ మన్నారు. కార్యక్రమంలో గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను, చీపురుపల్లి జెడ్పిటిసి వలిరెడ్డి శిరీష,గరివిడి ఎంపిపి మీసాల విజయలక్ష్మి, మీసాల విశ్వేశ్వర రావు,పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్ల గోపాల రావు, ఎం ఈ ఓ పి.రామారావు, వలిరెడ్డి శ్రీను,ఇప్పిలి అనంత్ కె.వి సూర్యనారాయణ రాజు, మీసాల వరహాల నాయుడు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని మీసాల వెంకట రమణ,ఆయన సహధర్మచారిణి శారద లకు దుశ్శాలువతో సత్కరించి పూలమాలంకృతులను చేశారు. స్ఫూర్తి దాయక సేవలు అందించారని వక్తలు కీర్తించారు.



## ఎస్పీ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

పార్వతీపురం, జూన్ 30, ప్రభాతవార్త: తమకు జరిగిన అన్యాయానికి న్యాయం కోసం సామాన్య ప్రజలు పోలీసు వారిని ఆశ్రయిస్తారని, సమస్యలను సానుకూలంగా విని, చట్ట పరిధిలో విచారణ జరిపి, పూర్తిస్థాయి పరిష్కారం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం, ప్రేమ పేరుతో మోసం ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 11 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ ఆదామ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ సత్కారం

సాలూరు, జూన్ 30 ప్రభాతవార్త : సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అకౌంటెంట్ రాంగోపాల్ సోమవారం రిటైర్మెంట్ అవ్వడంతో ఆయన పదవీ విరమణ సన్మానసభ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది వేడుకగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక వెలంపేట సీతారామ కళ్యాణ మండపంలో రిటైర్మెంట్ సభకు ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ ఈశ్వరమ్మ , కమీషనర్ డీటీవి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మున్సిపల్ చైర్మన్ ,అధికారులు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అకౌంటెంట్ గా రాంగోపాల్ చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. అంతేకాకుండా 34 ఏళ్ల అతని సర్వీస్ లో అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ తన విధులను సక్రమంగా నిర్వహించే వారిని తెలియజేశారు. డి ఈ ప్రసాద్, రాజీవ్, దేవివరప్రసాద్, మెప్మా సిఎం పుష్ప,ఇంకా మున్సిపల్ సిబ్బంది కుటుంబసభ్యులు,బంధువులు స్నేహితులు,తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారాతో వ్యక్తి అరెస్ట్: ద్విచక్ర వాహనం సీజ్

సాలూరు, జూన్ 30 ప్రభాతవార్త : సాలూరు మండలం బాగువలస సమీపంలో నాటు సారా ప్యాకెట్లతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసామని రూరల్ ఎస్సై నర్సింహమూర్తి స్థానిక విలేకరులకు తెలిపారు. ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం బాగువలస దగ్గర వెహికల్ రెగ్యులర్ తనిఖీలలో భాగంగా అక్రమంగా నాటు సారా ప్యాకెట్లను తరలిస్తున్న సిరగడ రామ్మోహన్ అనే వ్యక్తిని అరెస్టు చేశామన్నారు. అతని వద్దనుండి 230 నాటు సారా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అలాగే ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసామన్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. అదేవిధంగా ఈ మూడు రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 4 నమోదు చేశామని అలాగే వారికి 10 వేలు చప్పున 40 వేలు ఫైన్ వేయడం జరిగిందని తెలియజేశారు. రూరల్ పోలీస్ సిబ్బంది కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### 'ఆక్రమణలను తొలగించండి'

మక్కువ, జూన్ 30, ప్రభాతవార్త: మండలంలోని ఎస్ఆర్ పురం పంచాయతీ పరిధిలో సింగం దొర వలస రెవెన్యూ పరిధిలో ఉన్న కోడి బంధ ఆక్రమణకు గురైందని బంద్ ఆయికట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. కవిరిపల్లి సంబర గ్రామానికి చెందిన కొంతమంది రైతులు బందను పూర్తిగా ఆక్రమించుకొని పంటలు సాగు చేసుకుంటున్నారని, మరొకరు పూర్తిగా తోటలు వేసుకుని సాగు చేసుకుంటున్నారని ఆయ కట్టు రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి కోడిబంద ను చెరువులా మారేలా చూడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## 'జనరల్ ఫండ్స్‌ను అన్ని వార్డులకు సమానంగా పంపిణీ చేయండి'

బొబ్బిలి, జూన్ 30, ప్రభాతవార్త ; బొబ్బిలిలోని 31 వార్డులకు జనరల్ ఫండ్ సమానంగా పంపిణీ చేయాలని వైసిపి కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ ఆఫీసులో పురపాలక సంఘ అత్యవసర సాధారణ సమావేశం చైర్మన్ ఆర్ శరత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తాగునీటి సమస్య పట్టణంలో అధికంగా ఉందని వైస్ చైర్మన్ మురళీకృష్ణ అధికారు అధికారులతో అన్నారు. ఒకటో వార్డు కౌన్సిలర్ చోడుగంజి రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చోట పబ్లిక్ టాయిలెట్స్ కట్టాలని విజ్ఞప్తి చేశారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యం పనులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ పక్కాగా చేపట్టాలని కౌన్సిలర్లు అందరూ చైర్మన్ అడిగారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. కౌన్సిలర్లు వారి పనుల నిమిత్తం ఏ సమయంలో వచ్చినా చైర్మన్ వాటికి సమాధానం, పరిష్కారం సూచించడానికి సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి పాల్గొన్నారు.



## 'రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్'పై శిక్షణ

బొబ్బిలి, జూన్ 30, ప్రభాతవార్త ; గ్రామీణ స్థాయి మహిళ సర్పంచులకు గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తగినంత శిక్షణ అవసరమని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు బొబ్బిలి మండలం నియోజకవర్గస్థాయి మహిళా సర్పంచులకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల ఎంపీడీవోలు అభివృద్ధి అధికారులు, సర్పంచులు తప్పనిసరిగా హాజరుకావాలని రవి కుమార్ కోరారు .

## శ్రీముఖ లింగేశ్వర స్వామి ఆలయ ఇఒగా వాసుదేవరావు



జలుమూరు, జూన్ 30. ప్రభాతవార్త ; శ్రీముఖ లింగేశ్వర స్వామివారి ఆలయ ఈవోగా వాసుదేవరావు నియమితులయ్యారు. ఇంతకు మునుపు పాతపట్నం ఈవోగా పనిచేసిన పి వాసుదేవరావుకు ఈ మేరకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సోమవారం దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఈవోగా పనిచేసిన ప్రభాకర రావు పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో వాసుదేవరావును నియమించారు.

## విద్యాదానం..గొప్పకార్యం: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, జూన్ 30, ప్రభాతవార్త:.విద్యాదానం మహాదానమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కెంగువ గ్రామంలో సుమారు రూ.55లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త కేశవ్‌కుమార్, రౌండ్‌టేబుల్ ఇండియా విఆర్‌టి 77 సంస్థను, ఇందుకు కృషి చేసిన వేద యువజన సంఘాన్ని, గ్రామస్తులను మంత్రి అభినందించారు.గ్రామస్తుల సుదీర్ఘ కలను నెరవేరుస్తూ, భవన నిర్మాణాన్ని ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీనివాస్‌ను కెంగువ గ్రామస్తులు మేళతాళాలు, మంగళవాద్యాలతో ఘనం గా



స్వాగతించారు. రెండు అంతస్తుల్లో ఆరుగదులతో నిర్మించిన ఈ భవనాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, అత్యంత దయనీయ స్థితిలో ఉన్న ఈ పాఠశాల భవనం స్థానంలో సామాజిక స్ఫూర్తి నింపిన సంస్థలు, వ్యక్తుల సహకారంతో మూడు నెలల్లోనే కొత్త భవనాన్ని నిర్మించడం గొప్ప విషయం అన్నారు. పాఠశాల భవన నిర్మాణానికి సహకరించిన వారి కీర్తి పదికాలాలపాటు నిలిచిఉంటుందని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నప్పుడే, వారి సహాయానికి అసలైన విలువ వస్తుందని సూచించారు. త్వరలో పాఠశాలకు ప్రహరీగోడను నిర్మిస్తామని చెప్పారు. పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అవసరమయ్యే క్రీడా సామగ్రి కొనుగోలుకు వ్యక్తిగతంగా రూ.50వేల ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. పాఠశాలలో గ్రంధాలయం ఏర్పాటుకు రూ.10లక్షలు విరాళం అందించడానికి ముందుకు వచ్చిన అచ్చెంనాయుడును, వ్యాపారవేత్తలు కేశవ్ కుమార్, కుప్పిలి శ్రీను, రౌండ్‌టేబుల్ ఇండియా చైర్మన్ దుష్యంత్, ప్రతినిధులు ఆనంద్‌కాల్, మక్సూద్, సరస్వతి విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన సుంకరి పాపినాయుడు, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన విఆర్‌టి 77 సంస్థను, వేద యువజన సంఘం ప్రతినిధులను, మంత్రి శ్రీనివాస్ సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రూ.లక్షా,50వేల విలువైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి మోహనరావు, ఎంఈఓలు ఎస్.విమలమ్మ, బి.సాయి చక్రధర్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రాపాక తవిటినాయుడు, మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, మజ్జి గోవింద్, అవినాష్ సీరం రెడ్డి రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలను బలోపేతం చేయండి

### ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి 'కొండపల్లి', కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

గజపతినగరం,జూన్ 30, ప్రభాతవార్త: నూతన పాలకవర్గం కలిసికట్టుగా పనిచేసి, మార్కెట్ కమిటీలను బలోపేతం చేయాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. సోమవారం స్థానిక ఏఎంసి ప్రాంగణంలో గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు హాజరయ్యారు. ముందుగా కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతు సంక్షేమ ,అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. రైతు పండించిన పంటకు మార్కెట్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రైతులు సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు, మూడు గంటల్లోనే రైతులు



ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ..కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ, వ్యవసాయము లాభదాయక వనరు కావాలన్నారు. రైతు సంక్షేమం కోసం నిరంతరం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలన వలన అభివృద్ధి కుంటుపడిందని, ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు తీయిస్తుందన్నారు. ప్రభుత్వాలకు మంచి పేరు, చెడ్డ పేరు తీసుకువచ్చేది అధికారులేనని, అధికారులు రాజ్యాంగానికి లోబడి, సమర్థవంతంగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ప్రమాణ స్వీకార అనంతరం నూతన అధ్యక్షులు పివివి గోపాలరాజు తొలి సంతకం చేస్తూ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, మాజీ మంత్రి పడాల అరుణ, మాజీ ఎంపీపీలు కొండపల్లి కొండలరావు, మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, జనసేన నాయకులు మర్రపు సురేష్, మండల పార్టీ అధ్యక్షులు, పలువురు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో నూతన ఎల్ఇడిలు

మక్కువ, జూన్ 30, ప్రభాతవార్త: మక్కువ మేజర్ పంచాయతీలో సర్పంచ్ ఒంటి రామలక్ష్మి నూతన విద్యుత్ దీపాలను సిబ్బందితో అమర్చే ఏర్పాటు చేశారు . నూతన విద్యుత్ దీపాలు గంట్యాడ వీధి , జంగాల వీధి, బల్లంకి వీధి, రామిరెడ్డి వీధి, కర్ణాల వీధి లో ఎల్ ఈ డి బల్బులు బిగించి గ్రామస్తులు వీధిలైట్ల ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. నూతన విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం వలన ఆ యా వీధి ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ దీపాలను స్థానిక ఈవో బెహరా శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది నారాయణ, అసిస్టెంట్ లైన్మెన్ ఏ శంకర్రావు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన సర్వేయర్‌కి సన్మానం

దత్తిరాజేరు, జూన్ 30, ప్రభాతవార్త ; మండల సర్వేయరుగా పనిచేసి గజపతినగరం బదిలీపై వెళ్లిన సర్వేయరు సుబ్బారావుకి తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ సర్వేయర్లు, మండల అధికారులు ఎమ్మార్వో విజయ భాస్కర్ ఏ ఎస్ ఓ జగన్నాథం చేతుల మీదుగా దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు.ఏ సమస్య వచ్చినా సుబ్బారావువెంటనే పరిష్కారం చేసేవారని ఆయన సేవలు మరువలేమని అన్నారు. 11 మంది గ్రామ సర్వేయర్లకు బదిలీ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రీ సర్వేయర్ డీటీ రత్నకుమారి ఆర్ ఐ నారాయణ రావు వీఆర్వోలు పాల్గొన్నారు

## కృష్ణాజీరావుకు పదవీ విరమణ సన్మానం

పాచిపెంట,జూన్ 30. ప్రభాతవార్త ; మండల కేంద్రమైన పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన నాన్ టీచింగ్ ఉద్యోగి పాంచాలి కృష్ణాజీరావుకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న సాలూరుపట్టణ ప్రముఖ, వైద్యులు, వాడాడ గణేశ్వరరావు మరియు ఆరిశెట్టి మోహనరావులు



మాట్లాడుతూ కృష్ణాజి రావు వాక్చాతుర్యంలో ప్రావీణ్యత కలవారని కొనియాడారు. అదే విధంగా విద్య వాకస్పతి , రామానుజన్ గణిత క్లబ్బు వ్యవస్థాపకులు అని అన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులతో పాటు కృష్ణాజీ శిష్య బృందం దుగ్గివలస భాను తదితరులు ఆయనను దుశ్శాలువతో సన్మానం సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీరామ్ మూర్తి మాజీ హెచ్ఎం ఎంపీటీసీలు పి ఉమామహేశ్వరరావు దండి ఏడుకొండలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి, జూన్ 30, ప్రభాతవార్త ; బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు అమ రావతిలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు.బొబ్బిలిలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ భూములు, అజ్జాడ , విజయనగరం లో ఉన్న భూముల వివరాలను దేవదాయ శాఖ పరంగా సర్వే చేసి ఎన్ని భూములు ఎంత విలువ ఉన్నాయో సంబంధిత వివరాలను తెలియచేయాలని మంత్రిని బేబీనాయన కోరారు. దేవాలయాలకు ధూప దీప నైవేద్య బిల్లులు చెల్లించాలని ఆయన ఆనం రామ నారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు. సి జి యఫ్ నిధులు మంజూరు చేయాలని కోరారు.దీనిపై మంత్రి ఆనం సానుకూలంగా స్పందించి త్వరలో వీటిపై చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## 'దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే మోదీయిజం'

గుర్ల, జూన్ 30, ప్రభాతవార్త: భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే మోదీ ఇజం అని. బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి తన మనసులోని మాట( మన్ కీ బాత్) 123వ ఎపిసోడ్ కార్యక్రమం ,పల్లిగండ్రేడు గ్రామం బూత్ నెంబర్ 217 లో రాజేష్ వర్మ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రాజేశ్ వర్మ మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నదే బిజెపి పార్టీ లక్ష్యమని కొనియాడారు.నరేంద్ర మోదీ పరిపాలన చూసి ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తోందన్నారు. భారతదేశాన్ని సుసంపన్న దేశంగా తీర్చిదిద్దుతూ మరోపక్క రక్షణ రంగాన్ని బలోపేతానికి మోదీ కృషి చేస్తున్నారని



తెలిపారు. మారుమూల గ్రామాల్లో కూడా సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో బీజేపీ కృషి చేస్తుందని అన్నారు. బిజెపి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే బాధ్యత ప్రతీ కార్యకర్త, నాయకుడిపై ఉందన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన విషయాలను రెడ్డి పావని, కోటగిరి నారాయణరావు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పాక రాణి నాగమల్లిక ,మండల అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు, మండల ప్రధాన కార్యదర్శులు ఆకుల మహేష్, కొర్రై వెంకటప్పల నాయుడు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మజ్జి రామారావు, సీనియర్ నాయకులు కొండపల్లి శ్రీనివాస్ ,నెల్లిమర్ల పతివాడ రాజేష్ , చింతాడ రాజేష్, ఎన్ ప్రదీప్ కుమార్, సిహెచ్ శ్రీనివాసరావు గ్రామ ప్రజలు, కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎ రహదారి అంటే.. అంత నిర్లక్ష్యమా?

వేపాడ, జూన్ 30, ప్రభాతవార్త: వేపాడ మండలంలోని అతి ప్రధానమైన సోంపురం అనందపురం ఆర్ అండ్ రహదారి పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులకు అంత నిర్లక్ష్యం ఎందుకంటూ సిపిఎం జిల్లా నాయకుడు చల్లా జగన్ మండిపడ్డారు. సోమవారం ఈ రోడ్డును సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సోంపురం జంక్షన్ నుండి వేపాడ మీదుగా అనందపురం వరకు ఉన్న 16. 6 కిలోమీటర్ల రోడ్డుకు 36 లక్షలు ఎండిబి నిధులు గతంలో కేటాయించడం , అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ ,చేతుల మీదుగా ప్రారంభించి ఏళ్లు గడుస్తున్న వేపాడ రోడ్డును పూర్తిచేయకపోవడం విచారకరమన్నారు.మండల కేంద్రానికి రావాలన్నా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపివేసి కాంట్రాక్టర్ వెళ్లిపోవడం తో మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అప్పటి జగన్ ప్రభుత్వంలో నిర్మాణం పూర్తి కాకపోయినా, కూటమి ప్రభుత్వం హయాంలోనైనా ఈ రోడ్డు అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపకపోవడంతో 29 పంచాయతీల ప్రజలు అనేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అధ్వాన్నంగా మారిన వేపాడ రహదారిని తక్షణమే అభివృద్ధి చేయాలని లేకుంటే ఉద్యమం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

## రామభద్రపురం మండలంలో
## గ్రీన్ అంబాసిడర్ల ఆకలి మంటలు!

రామభద్రపురం, జూన్, 30 ప్రభాతవార్త ; రాంభద్రపురం మండలంలో ఉన్నటువంటి గ్రీన్ అంబాసిడర్లకు బకాయున్న జీతాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బలస శ్రీను డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ దగ్గర సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బలస శ్రీను మాట్లాడుతూ గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్



కి సుమారుగా 6 నుంచి 15 నెలల వరకు జీతాలు బకాయి ఉంచడం చాలా అన్యాయం అన్నారు. ఇన్ని నెలలు జీతాలు బకాయి ఉంచితే వాళ్ల కుటుంబాన్ని వారు ఎలా పోషిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అది కాకుండా స్థానిక ఎంపీడీవోకి గ్రీన్ అంబాసిడర్లకు తక్కువ నెలలు జీతాలు ఇవ్వాలి అన్నట్టు అధికారులు సమాచారం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.

పది నెలలు జీతాలు బకాయి ఉంటే మూడు నెలలు లేదా రెండు నెలలు బకాయి ఉందని చూపించడం చాలా అన్యాయం అన్నారు. వెంటనే దీనిపైన సమగ్ర దర్యాప్తు చేసి బకాయి ఉన్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో గారికి ఈమేరకు వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరించారు. ఎంపీడీవో దీనిపై స్పందిస్తూ వచ్చే ఆర్థిక సంఘం నిధుల నుండి తప్పకుండా జీతా లు ఇస్తామని హామీ ఇచ్చారు. కాగా జీతాలు వెంటనే ఇవ్వక పోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిఐటియు నాయకులు, గ్రీన్ అంబాసిడర్లు హెచ్చరించారు. పోలిరాజు ,గంగ రాజు, రామకృష్ణ శ్రీరామ్, రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



1-7Pg7exHMNWJQE.qxd:1-7Pg7exHMNWJQE.qxd 1/1/02 7:48 AM Page 1





కొండచరియలు తొలగింపు పర్యవేక్షిస్తున్న ఇఒ శీనా నాయక్

# దుర్గమ్మవారి ఘాట్‌రోడ్డు వద్ద కొండచరియల తొలగింపు

**ఇంద్రకీలాద్రి, జూన్ 30, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయ ఘాట్‌రోడ్డు వద్ద వున్న కేశఖండన శాల ప్రాంతంలో వున్న కొండచరియలను సోమవారం ఇఒ వికె శీనా నాయక్ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ దారిలో వాహనదారులకు ఎటువంటి ఇబ్బ ంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే కనకదుర్గానగర్ ప్రాంతంలో తొలగించిన ఆక్రమణల ప్రాంతంలో జెసిబిలతో లెవలింగ్ చేయించిన ఇఒ పార్కింగ్‌కు అనుగుణంగా ఆ ప్రాంతాన్ని సిద్ధం చేయిస్తున్నారు.

**శాకంబరి ఉత్సవాలకు కూరగాయల సేకరణకు పర్యటన:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించబోయే శాకంబరి ఉత్సవాలకు కావాల్సిన కూరగాయల సేకరణకోసం ఆలయ సూపరింటెండెంట్ వందు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగుల బృందం పలు ప్రాంతాల్లో పర్యటించి రైతులను కలుస్తున్నారు. ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, కొత్తపేట, మడికి, సిద్ధాంత తదితర ప్రాంతాల్లో రైతులు, వ్యాపారులను కలిసి ఉత్సవాల గురించి వివరిస్తూ విరాళాల సేకరణకు చర్చిస్తున్నారు.

**దుర్గమ్మ సన్నిధిలో సేవ అవకాశం పూర్వజన్మసుకృతం:** దుర్గమ్మవారి ఆలయంలో ఉద్యోగ బాధ్యతలు చేస్తూ భక్తులను సేవించుకోవడం పూర్వజన్మ సుకృతమని ఇఒ వికె శీనా నాయక్ అన్నారు. సోమవారం పదవి విరమణ చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ రామకోటేశ్వరరావు కు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందించారు. అనంతరం ఇఒ మాట్లాడుతూ దేవస్థానం సిబ్బంది నిత్యం శ్రీ అమ్మవారి కనులముందే వుంటూ సేవలందించడం అదృష్టమైన అవకాశమన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, ఎఇఒలు ఎన్ రమేష్‌బాబు, వెంకటరెడ్డి, దా గంగాధర్, తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**భక్తులకు ఇబ్బంది కలిగిస్తే కాంట్రాక్టు రద్దు:** దుర్గమ్మవారి భక్తులను ఇబ్బంది పెడితే సదరు కాంట్రాక్టును రద్దు చేస్తామని ఇఒ వికె శీనా నాయక్ హెచ్చరించారు. సెక్యూరిటీ, శానిటేషన్, టోల్‌గేట్, క్లోక్‌రూం, కొబ్బరికాయ చెక్కల కాంట్రాక్టర్లకు ఈ నెలరోజుల్లో రు.25వేల చొప్పున జరిమాన విధించి వారి డిపాజిట్ల నుండి మినహాయించామని, వారికి రశీదులందించామని ఇఒ తెలిపారు.



రైతులు, వ్యాపారులకు శాకంబరి ఉత్సవాలపై వివరిస్తున్న ఆలయ బృందం

# హెచ్ఐవి బాధితులకు చేయూత

## కొత్తగా 14,084 మందికి పెన్షన్

## మంజూరు : తెలంగాణ మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** హెఐవి బాధితులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మానవీయంగా స్పందిం చింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం 14,084 మంది కొత్త హెచ్ఐవి బాధితులకు చేయూత పెన్షన్లు మంజూరు చేస్తూ ఫైల్‌పై సంతకం చేశారు. ఈ పెన్షన్లు జూలై నెల నుంచి లబ్ధిదారులు అందుకోనున్నారు.హెచ్ఐవి బాధితులు పూర్తి స్థాయిలో పని చేయలేని స్థితిలో ఉండటంతో పాటు, వారిపై నెలనెలా అధిక వైద్య ఖర్చులు కూడా పడుతు న్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పేదరికంతో బాధపడుతున్న హెచ్ఐవి బాధితుల జీవిత నాణ్యతను మెరుగుపరిచేందుకు చేయూత పథకం కింద ఈ సాయం అందించనున్నారు. ఇప్పటికే 34,421 మందికి నెలకు రూ.2016 చొప్పున పెన్షన్ అందుతోంది. ఇందుకోసం రాష్ట్రం నెలవారీగా రూ.6.93 కోట్లు ఖర్చు చేస్తోంది. 2022 ఆగస్టు తరువాత హెచ్ఐవి కేటగిరీలో కొత్తగా పెన్షన్లు మంజూర వ్వలేదు. అయితే తాజాగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టిజిఎస్ఏసిఎస్) ఆధ్వర్యంలో కొత్తగా నమోదు అయిన 14,084 మందికి అర్హతలు నిర్ధారించిన అనంతరం ఎస్ఈఆర్‌పి ద్వారా పెన్షన్లు మంజూరు అయ్యాయి.

**జిల్లాల వారీగా అర్హుల సంఖ్య**

హైదరాబాద్ - 3,019, నల్గొండ - 1,388, ఖమ్మం - 954, సూర్యాపేట - 931, కరీంనగర్ - 833, ఆదిలాబాద్ 482, భద్రాద్రి కొత్తగూడెం 556, హన్మకొండ 825, జగిత్యాల 306, జనగాం 228, కామారెడ్డి 702, మహబూబ్ నగర్ 452, నిజామాబాద్ 528, పెద్ద పల్లి 567, సంగారెడ్డి 1242, సిద్దిపేట 527, వికారాబాద్ 544. అయితే జయశంకర్ భూపాలపల్లి, గద్వాల్, మంచిర్యాల, మెదక్, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిర్మల్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో కొత్తగా ఒక్కరు కూడా నమోదు కాలేదని అధికారులు తెలిపారు.ఈ నూతన లబ్ధిదారులకు ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా వ్యయం రూ.28.40 కోట్లు కాగా, కావాల్సిన నిధులు ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నాయని అధికారవర్గాలు స్పష్టం చేశాయి. ఇప్పటికే 4020 మంది డయాలసిస్ పేషెంట్లకు ఈ మద్యే పింఛన్ మంజూరు చేయగా.. తాజాగా హెచ్ఐవి బాధితులకు పింఛన్ మంజూరు చేయడంతో ఈ వర్గాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపాయి.

# బిఆర్ఎస్ భవన్‌ను స్వాధీనం చేసుకోండి

## అధికారులకు ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ విజ్ఞప్తి


**హైదరాబాద్,జూన్ 30,ప్రభాతవార్త:** అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారిన బిఆర్ఎస్ భవన్‌ను యుద్ధప్రాతిపదికన స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులకు, సిఎంకి ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమ వారం గాంధీభవన్‌లో మీడి యాతో మాట్లాడుతూ 20 యేళ్లలో బిఆరెస్ భవన్లో ఎం జరిగింది అనే దానిపై ఆధారాలు రెడీ పెట్టామని ఆయన వివరిం చారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి తెలంగాణ సంప్రదా యం పెంపొందిస్తారని ఆనాడు ప్రభుత్వం భూమి కేటాయింపు చేసుకొందని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో అసాంఘిక కార్యకలా పాలు జరుగుతు న్నాయనీ, నేరస్తులకు, రౌడీమూకలకు అడ్డాగా బిఆరెస్‌భవన్ మారిందని ఆరోపించారు.రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు బిఆరెస్ ఆఫీస్ నుండి జరిగాయని ఆయన విమర్శించారు.

# ప్రతి బుధవారం వినియోగదారులతో ముఖాముఖి

## మెరుగైన సేవలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు

## డిటిఆర్‌ల స్థాయిలో నిరంతరం సరఫరా పర్యవేక్షణ

## టిజిఎస్‌పిడిసిఎల్ ముషారఫ్ ఫరూఖీ



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ, డైరెక్టర్లు శివాజీ, నర్సింహులు, చక్రపాణి, కృష్ణారెడ్డి తదితరులు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:**విద్యుత్ అధికారులు వినియోగదారులకు నిరంతరం అందు బాటులో ఉండాలని, ప్రతి బుధవారం బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలతో ముఖాముఖీ కార్యక్రమాలు చేపట్టాలని దక్షి ణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం మింట్ కాంపౌండ్ లోనిసంస్థ ప్రధాన కార్యాల యంలో చీఫ్ ఇంజి నీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డీఈ లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎండీ మాట్లాడుతూ ప్రస్తుతం సంస్థ పరిధిలో 8681 ,11 కేవీ ఫీడర్లు ఉండగా వాటిలో 6885 ఫీడర్ల పరిధిలో ఫీడర్ ఔటేజ్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా విద్యుత్ సరఫరా పర్యవేక్షణ జరుగు తుందని మిగతా ఫీడర్లను కూడా ఈ సిస్టమ్ పరిధిలోకి తీసుకు వస్తామన్నారు.

విద్యుత్ డిమాండ్, సరఫరా, అంతరాయాలు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి సంబంధిత ఇంజినీర్లను అప్రమత్తం చేసేందుకు డిస్ట్రిబ్యూషన్ స్థాయిలో ఎఐ ఆధారిత సేవలను అందుబాటులోకి తేను న్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో సరఫరా, లోపాలను గుర్తించి మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఏఐ ఆధారిత సేవలు దోహదం చేస్తాయని తెలిపారు.

అదే విధంగా, ప్రతి రోజు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ స్థాయిలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణ నిర్వ హించాలని, తరచుగా సమస్యలు ఎదుర్కొం టున్న ఫీడర్లపై, డిటిఆర్‌లపై డివిజనల్ ఇంజినీర్, సూపరిం టెండింగ్ ఇంజినీర్లు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు, అలాగే స్వయం గా క్షేత్ర స్థాయిలో పర్యటించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ డిమాండ్ ఏడాదికి ఏడాదికి భారీగా పెరుగుతుందని దానికి తగట్టుగా చేపట్టాల్సి న చర్యలపై ఆగస్టు 15 లోగా నివేదికలు రూపొందించాలన్నారు. కార్యక్రమం లో డైరెక్టర్ ప్రాజెక్ట్స్- వి.శివాజీ, డైరెక్టర్ ఆప రేషన్ డా. నర్సింహులు, డైరెక్టర్ కమర్షియల్- చక్రపాణి, డైరెక్టర్ ఫైనాన్స్-పి కృష్ణారెడ్డి, జోనల్ చీఫ్ ఇంజినీర్స్ సాయి బాబా, ఎల్ పాండ్య, యు.బాల స్వామి, ఏ కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, జూన్ 30,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కలిసి పోటీ చేసేందుకు చీకటి ఒప్పందం చేసుకోబోతున్నాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆరోపించారు. సిఎల్‌పి కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ కలయిక మరోసారి తేటతెల్లం అయిందని ఆయనబిజెపి రాష్ట్ర అధ్యక్షుడిఎంపికను ఎత్తి చూపారు. కెసిఆర్ ఆర్ ఎత్తుగడ ఫలించింది ఆయన సూచనల మేరకే బలహీనమైన నాయకుడు రామచంద్రరావు ను బిజెపి అధిష్ఠానం తెలంగాణఅధ్యక్షుడిగా నియమించిందని అన్నారు. భవిష్యత్తులో బిజెపి, బిఆర్ఎస్ విలీన ప్రక్రియ సాఫీ గా జరగడం కోసమే రామచంద్రరావు ఎంపిక జరిగిందని అన్నారు.బిసిలను మోసం చేసే పార్టీగా బిజెపి నిజ స్వరూపం బయటపడిందనిఆరోపించారు. బిజెపి అంటేనే అగ్రవర్ణాల పార్టీ అని బీర్ల బ్రాండింగ్ వేశారు. కెసిఆర్ ఆలోచనలు, డైరెక్షన్ లో బిజెపి పని చేస్తోందని దీనికి నిదర్శనమే రామచంద్రరావు ఎంపిక అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అవయవ దానం చేసి బీజేపీ కి ఎనిమిది ఎంపి సీట్లు వచ్చేలా చేసిందని అన్నారు. బిఆర్ఎస్ రుణం తీర్చుకునేలా బలహీనమైన నాయకుడు రామచంద్రరావు ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. గతంలో బిసి నేత బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుంచి బిజెపి తొలగించి కిషన్ రెడ్డిని పెట్టిందని ఆరోపించారు.!దేశంలో మొదట కులగణన చేసిన ఘనత మా ముఖ్యమంత్రి రేవంత్ దే అని అన్నారు. బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడిగా ఉన్నారని తెలిపారు.మంత్రివర్గ విస్తరణలో బిసికి అవకాశం ఇచ్చామని అన్నారు. పార్టీ కార్యవర్గంలో బిసి లకు చోటు కల్పించామని తెలిపారు. తెలంగాణలో బిసి లకు బిజెపి మొండి చేయి చూపించారుని ఆయన వ్యాఖ్యానించారు. కెసిఆర్ చెప్పు చేతల్లో బిజెపి నడుస్తోందని ఆరోపించారు. గతంలో కెటిఆర్, హరీష్ రావు ఢిల్లీ వెళ్లి బిజెపి పెద్దలతో అర్ధరాత్రి సమావేశాలు నిర్వహించారని ఆరోపించారు. బిజెపి లో బిఆర్ఎస్ ను విలీనం చేయడానికి కుట్ర జరిగిందని కవిత స్వయంగా బయటపెట్టింది.బిసిలను అణదొక్కే ప్రయత్నం బిజెపి, బీఆర్ఎస్ చేస్తున్నాయి.బిసిలకు అన్యాయం జరుగుతుందనే ఎమ్మెల్యే రాజాసింగ్ బిజెపి కి రాజీనామా చేశారని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను బతికించడానికి బిజెపి ప్రయత్నిస్తోందని అన్నారు. సామాజికన్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని ఆయన అన్నారు.మరో 10 యేళ్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారమని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని మోదీ, అమిత్ షా, నడ్డా బిసిలకు అన్యాయం చేశారని ఆరోపించారు.బిసి ద్రోహులు గా బీజేపీ నేతలను చూస్తున్నారు తెలంగాణ ప్రజలు బిజెపి, బిఆర్ఎస్ లను నమ్మరని అన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

## వామపక్షాల సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** దేశంలో ఈ నెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మెకు వామపక్షాల సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఇందుకు సంబంధించి వామపక్ష పార్టీల నేతలు సోమవారం సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్‌లో జరిగింది. జాన్ వెస్లీ(సిపి(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి), కూనంనేని సాంబశివరావు(సిపిఐ రాష్ట్ర కార్యదర్శి) సూర్యం (సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శి), జానకి రాములు (రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, రాష్ట్ర కార్యదర్శి), గాదగోని రవి(ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు), మామిండ్ల రమేష్ రాజా(సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రాష్ట్ర కార్యదర్శి), బి సురేందర్ రెడ్డి(ఫార్వర్డ్ బ్లాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) పాల్గొన్నారు. సమావేశంలో ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్టు సంఘాల నేతలు మీడియాకి తెలిపారు. 10 కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత స్థాయి రంగాలవారీగా స్వతంత్ర సమాఖ్యలు, సంస్థలతో కూడిన కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష పార్టీలు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. కార్మికుల మౌలిక ప్రజాస్వామ్య హక్కులను తీవ్రంగా కుదించడానికి ఉద్దేశించిన కార్పొరేట్ ఎజెండాలో కీలక భాగమైన లేబర్ కోడ్లను అమలుచేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుంటుందని వామపక్షాలు మండిపడ్డాయి. లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని నాయకులు తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం .. తన నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా అమలు చేయాలని చూస్తోందన్నారు. అందులో లేబర్ కోడ్లు ప్రధానమైన భాగంగా వున్నాయని.. కీలకమైన జాతీయ వనరులను ముఖ్యంగా రక్షణ, కమ్యూనికేషన్ వంటి వ్యూహాత్మక రంగాలను ప్రయివేటీకరించే దిశగా చాలా వేగంగా ప్రభుత్వం ముందుకెళుతోందని నాయకులు విమర్శించారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఉద్యమాలను అణచివేయాలని చూస్తోందని వామపక్ష నాయకులు మండిపడ్డారు. రైతాంగం, వ్యవసాయ కార్మికులతోపాటు విస్తృత స్థాయిలో ప్రజానీకం వ్యక్తం చేస్తున్న ఆందోళనలతో సహా కార్మిక సంఘాలు లేవనెత్తిన డిమాండ్లను ఈనెల 9 నాటి సార్వత్రిక సమ్మె ఎలుగెత్తి చాటుతుం దని.. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు మద్దతును ఇచ్చాయని తెలిపారు. సమ్మెను జయప్రదం చేసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరిం చాలని పార్టీల శాఖలన్నింటికీ పిలుపునిస్తున్నట్టు పార్టీల నాయకులు తెలిపారు.

# యాదవులకు మంత్రిపదవి ఇవ్వకుంటే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతాం

## జూలై రెండో వారంలో ఢిల్లీ జంతర్‌మంతర్‌లో మహాధర్నా

## బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్



ప్రసంగిస్తున్న బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి. రాజారాం యాదవ్ హెచ్చరించారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి అయినబోయిన రమేష్ యాదవ్ అధ్యక్షతన యాదవుల సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా హాజరై రాజారాం యాదవ్ మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కులపాలన, కుటుంబపాలన, రెడ్డి పాలన చేస్తున్నారని విమ ర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు ముఖ్యంగా యాదవులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. జూలై రెండో వారంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా చేపడుతున్నామని ప్రకటించారు. ఢిల్లీ మహాధర్నాలో రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని ఎండగడతామని స్పష్టం చేశారు. రాజకీయంగా యాదవులకు వాటా ఇవ్వకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాద వులంతా ఒక్కటై కాంగ్రెస్‌ను ఓడిస్తామని హెచ్చరిం చారు. యాదవ హక్కుల పోరాట జాతీయ అధ్యక్షులు మేకల రాముల యాదవ్ మాట్లాడుతూ యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింత రవీందర్‌యాదవ్ మాట్లా డుతూ రాష్ట్రంలో దాదాపు 40 లక్షలకు పైగా ఉన్న యాదవ కురుమలకు రాజకీయంగా న్యాయమైన వాటా ఇవ్వకపోవటం సరికాదని అన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ మ్యాచ్‌ఫిక్సింగ్.. కొత్త అధ్యక్షుడి ఎన్నిక

## భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** బిజెపి, బిఆర్ఎస్‌లు మ్యాచ్ ఫిక్సింగ్ తో ఉన్నాయని అందులో భాగంగానే నారపరాజు రామచందర్ రావు రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం చేపట్టారని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. న్యూఢిల్లీలో చామల కిరణ్ కుమార్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ గతంలో వర్చువల్ గా ప్రారంభించిన పసుపుబోర్డును మళ్ళీ అమిత్‌షా ప్రారంభించడానికి నిజామాబాద్‌కు రావడం హాస్యాస్పదంగా ఉందని ఎకసెక్కాలు చేశారు.

అస్సలు ఢిల్లీ నుంచి అమిత్‌షా ఎందుకు వచ్చారో తెలియదనీ కేవలం ఈ పర్యటన రాజ కీయం కోసం తప్ప, ప్రజాసంక్షేమం లేదని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నియామకం కోసమే పసుపు బోర్డు పేరుతో తెలంగాణలో చేసిన రాజకీయాలు చేయడానికి అమిత్‌షా వచ్చారనిఆయన అన్నారు. బిజెపి 8 ఎంపీ సీట్ల గెలుపుకోసం బిఆర్ఎస్ గత లోక్‌సభ ఎన్నికల్లో అయవదానం చేసిన విషయం అందరికీ తెలుసని రేపు రానున్న రోజుల్లోనూ అదే రూట్ మ్యాప్ లో వెళ్ళనున్నారని ఆయన జోస్యం చెప్పారు.

కాంగ్రెస్ తెలంగాణలో దోచుకోలేదని అంతా గత పాలకులు దోచేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి పాలకులు ఏమైనా నిధులు ఇస్తే రాష్ట్రప్రభుత్వం ప్రజా సంక్షే మానికి ఉపయోగిస్తుందని ఆయన వివరించారు. తెలంగాణకు వచ్చిన అమిత్ షా తప్పుడు వాఖ్యలు చేశారు. కొత్త అధ్యక్షుడు నియా మకం బిజెపి, బిఆర్ఎస్ లు కలిసి తీసుకున్న రూట్ మ్యాప్ హైదరాబాద్ లో మెట్రో కు పునాదులు వేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. కిషన్‌రెడ్డి తెలంగాణ, హైదరాబాద్ సమస్యల విషయంలో నోరు విప్పరని విమర్శించారు. హైదరాబాద్ నగర ప్రజలకు కిషన్ రెడ్డి చేసిందేంటి అని ప్రశ్నించారు. ఈ ఏడాది కేంద్రం నయా పైసా ఇవ్వలేదు అని ఆయన అన్నారు. విభజన హామీలు నెరవేరలేదు. హైద్రాబాద్ మెట్రో కోసం ఐదారు సార్లు సిఎం ఢిల్లీకి వచ్చారు,మనం కట్టిన ట్యాక్సు ల్లో మన వాటా వెనక్కి రావడం లేదని చామల ఆగ్రహం వ్యక్తంచేశారు. సిఎం రేవంత్ రెడ్డి తన ప్రయత్నం తాను చేస్తున్నారని కిషన్ రెడ్డి కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం పని చెయ్యాలి పిలుపునిచ్చారు. పాశ మైలారంలో కెమికల్ కంపెనీలో ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు.మృతి చెందిన వారికి సంతాపం తెలిపారు., క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# కేన్సర్ బాధితులకు నిమ్స్‌లో వైద్య సదుపాయాలకు సిఫార్సు

## 30 అభ్యర్థనలకు వెంటనే పరిష్కారం

## సాంస్కృతిక మండలి చైర్మన్ వెన్నెల

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** కేన్సర్ బాధితులకు నిమ్స్‌లో వైద్య సదుపాయాలు కలిగించి వారికి మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్‌లో వైద్యులకు సిఫార్సు చేశామని సాంస్కృతిక మండలి చైర్మన్ వెన్నెల తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో వెన్నెల ప్రజాసమస్యలపై విన్నపాలు స్వీకరిం చారు. ఆమెకు అనేకమంది వైద్యసదుపాయాలు కల్పించాలని, గత ప్రభు త్వం ధరణి కారణంగా గల్లంతైన భూముల హక్కులను పునస్థాపితం కల్పిం చేందుకు సహకరించాలని కోరుతూ విన్నపాలు చేశారని ఆమె తెలిపారు. కేన్సర్ పేషెంట్లు వస్తే నిమ్స్‌తో మాట్లాడామని తెలిపారు. అనేక సమస్యలపై 30 విన్నపాలు తనకు వచ్చాయని వాటిని మంత్రులకు ఇతర అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లి పరిస్కారం చేసేందుకు ప్రయత్నం చేశామని ఆమె తెలిపారు.

**ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీలో సీటు ఇప్పించాం సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి**

పదో తరగతి పాసైనా ఇంటర్ సీటు రాని అమ్మాయికి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సీటు ఇప్పించామని శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు.పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలు మేరకు గాంధీభవన్‌లో అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.



# ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సిపిఐ నేతలు

## కూనంనేని, నెల్లికంటి, పల్లా వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్30:** ప్రజాసమస్యల పరిష్కా రానికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమ వారం సాయంత్రం సీపీఐ నాయకులు కలిశారు. సీఎంను కలిసిన ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు. ప్రజా సమస్యలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ, ఆర్టీసీతోపాటు పలు ప్రజాసమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి నేతలు తీసుకెళ్లారు.



డిజిపి కార్యాలయంలో మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని శాలువతో సత్కరిస్తున్న డిజిపి జితేందర్. చిత్రంలో భద్రతల అదనపు డిజి మహేష్‌భగవత్ తదితరులు

# మల్టీజోన్-2 ఐజి సత్యనారాయణ పదవీవిరమణ

## డిజిపి కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** మల్టీ జోన్ 2 ఐజి, సీనియర్ ఐపిఎస్ అధికారి వి.సత్యనారాయణ సోమవారం నాడు పదవీ విరమణ చేశారు. పోలీసు శాఖలో 34 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన ఆయన 1991లో మొదట ఎస్ఐగా ఎంపికయ్యారు. ఆ తరువాత గ్రూప్ వన్‌లో ఉత్తీర్ణులై డిఎస్పిగా చేరారు. అప్పటి నుంచి ఆయన అంచలంచలుగా అనేక పదవులు చేబట్టారు. హైదరాబాద్‌లో దక్షిణ, పశ్చిమ మండల డిసిపిగా, కరీంనగర్ పోలీసు కమిషనర్‌గా రాచకొండ జాయింట్ పోలీసు కమిషనర్‌గా కూడా ఆయన పనిచేశారు. సత్యనారాయణ సేవలకు గుర్తింపుగా పలు అవార్డులు, రివార్డులు వరించాయి, సోమవా రం ఉదయం పటాన్‌చెరులోని పాశమైలారం పారిశ్రామిక వాడలో రసాయన పరిశ్రమలో జరిగిన భారీ అగ్ని ప్రమాదం ప్రాంతాన్ని ఆయన చివరి వరకు సమీక్షి ంచారు. పదవీ విరమణ రోజున ఆయన ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడ విధులు నిర్వహించడం పలువురి ప్రశంసలను అందుకుంది. కాగా పదవీ విరమణ సందర్భంగా సోమవారం సాయంత్రం డిజిపి కార్యాలయంలో సత్య నారాయణకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో డిజిపి జితేందర్ పదవీ విరమణ చేసిన సత్యనారాయణకు శాలువా కప్పి సన్మానించారు. డిజిపి మాట్లాడుతూ సత్యనారాయణ పోలీసు శాఖలో ట్రబుల్ షూటర్‌గా పేరొందారని, శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సమర్థవంతంగా వ్యవహరించి సమస్యలను చక్కదిద్దారని కొనియాడారు. సత ్యనారాయణ విశ్రాంత జీవితం సాఫీగా సాగాలని డిజిపి కోరారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఐజిలు రమేష్, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్‌నాయుడు, శ్రీనివాస్ హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎఐజి రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభం

## డిగ్రీ, పిజి కోర్సుల్లో చేరడానికి ఆగస్టు 13 తుదిగడువు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఓపెన్ యూనివర్సిటీ)లో డిగ్రీ, పిజి అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించారు. ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పిజి కోర్సుల్లో చేరడానికి ఆగస్టు 13 తుది గడువుగా వర్సిటీ ప్రకటించింది. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బిఏ/బికామ్/బిఎస్సీ) కోర్సులతోపాటు పిజి కోర్సులైన ఎంఎ/ఎంకామ్/ఎంఎస్సీ కోర్సులతోపాటు బిఎల్ ఐసి, ఎంఎల్ఐసి, పిజి డిప్లమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయినట్లు విశ్వవిద్యాలయ అధికారులు సోమవారం తెలిపారు. విశ్వవిద్యాలయం మొదటిసారి సెమిస్టర్ విధానంలో ఆర్ట్స్ సబ్జెక్టుల్లో ఆర్థికశాస్త్రం, చరిత్ర, ప్రజాపరిపాలన, రాజకీయశాస్త్రం, సామాజిక శాస్త్రం.. ఇంగ్లీష్ మీడియంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌ను ప్రవేశపెట్టిందని విద్యార్థి సేవ విభాగాధిపతి పేర్కొ న్నారు. అభ్యర్థులు రాష్ట్రంలోని అధ్యయన కేంద్రాల్లో మాత్రమే ఎంచుకోవాలన్నారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందొచ్చని అధికారులు తెలిపారు.

1-7 pg 9.qxd:1-7 pg 9.qxd 1/1/02 6:10 AM Page 1



# మనం తినేది విషమా.. ఆహారమా?



చాలామంది వండుకునే తీరిక లేక తరచూ బయట తింటారు. జ్వర వచ్చిందని ఆసుపత్రికి వెళ్తే కలుషితాహారం, నీటి వల్ల వ్యాధు బారిన పడతారు. ఇది తీవ్ర స్థాయిలో కిడ్నీలపైనా ప్రభావం చూపిస్తాయి. మనలో చాలామంది సాయంత్రమైతే చాలు వేడివేడిగా తినాలని బయటకు వెళ్తుంటాం, నచ్చిన వంటకాలను ఇంటికే ఆర్డర్లు పెట్టుకుంటాం. కానీ వాటి రుచి గురించే తప్ప నాణ్యత, శుభ్రతల్ని పెద్దగా పట్టించుకోం. ఫలితంగా తీవ్ర అనారోగ్యాలు కొనితెచ్చుకుంటున్నాం.

**కలుషిత ఆహారంతో...** బ్యాక్టీరియా, వైరస్, రసాయనాలు వంటి హానికరమైనవి ఆహార ఉత్పత్తుల్లోకి చేరితే అవి కలుషితం అవుతాయి. ప్రాసెసింగ్, రవాణా, స్టోరేజ్, వండేటప్పుడు, నిల్వ చేసేటప్పుడు.. ఇలా ఎప్పుడైనా సరే ఈ పరిస్థితి ఎదురుకావొచ్చు. సరైన పరిశుభ్రతా పద్ధతులు పాటించకపోవడం, పరుగు మందుల వినియోగ, రుచి కోసం వాడే రసాయనాలు ఇందుకు దారి తీయొచ్చు. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అధికారుల నివేదిక ప్రకారం– మన దేశంలో సుమారు 527 రకాల ఉత్పత్తుల్లో క్యాన్సర్ కారకమైన ఇథలీన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటోందట. వీటిల్లో నిత్యం మనం వాడే పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, గుడ్డు వంటివెన్నో ఉన్నాయి. ఇక, సరిగా ఉండకని మాంసం, సీఫుడ్‌లో ఉండే సాల్మోనెల్లా, కాంపీలోబ్యాక్టర్, ఈ–కోలీ వంటి బ్యాక్టీరియాలు జీర్ణాశయ ఆరోగ్యాన్ని పాడుచేస్తామయి. అలానే, ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ చేయడం వల్ల లేదా తేమతో వచ్చే బూజు (అఫ్లాటాక్సిన్) కొన్ని సార్లు ప్రాణానికి ప్రమాదకరంగా మారుతుంది. కాడ్మియం, సీసం.. వంటివి ఒంట్లో చేరితే, కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలతో పాటు రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. అవన్నీ మహిళల పునరుత్పత్తి సామర్థ్యంపైనా తీవ్ర ప్రభావం చూపుస్తాయి.

**వంటగది పాఠాలు...** ఫ్రిజ్‌లో పెడితే పదార్థాలు పాడైపోవు అనుకుంటారు చాలామంది. అందుకే కనిపించిందల్లా అందులోకి తోసేస్తారు . అవి చూడానడనికి రుచికీ బాగున్నా మన ఆరోగ్యాన్ని పాడు చేసే బ్యాక్టీరియా వాటిలో అభివృద్ధి చెదుతుంది. పాలు, పాల పదార్థాలు, మాంసం చేపలు.. వంటివాటిని బయట నుంచి తెచ్చిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ముఖ్యంగా గడ్డకట్టి పదార్థాలను చల్లటి నీటిలో/ మైక్రోవేవ్ అవెన్‌లో పెట్టి కరిగించడం సురక్షితం. అలాకాకుండా వాటంతటవే కరిగిపోతయానుకుంటే అది గది ఉష్ణోగ్రత వద్దకు చేరే సరికి ఆయా పదార్థాల్లోని బ్యాక్టీరియా రెండింతలవుతుంది. ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం.

- వండిన ఆహార పదార్థాలను గది ఉష్ణోగ్రతలో ఆరు గంటల కంటే ఎక్కువ సమయం ఉంచకూడదు. ఫ్రిజ్‌లో నాలుగు రోజుల కంటే ఎక్కువ పెట్టినవి తినొద్దు. వేడివి అరవై డిగ్రీల సెల్సియస్ అంతకంటే ఎక్కువగా, చల్లటివి నాలుగు డిగ్రీల కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి.
- అసలే వర్షాకాలం ఆకుకూరలపై చిన్న చిన్న



పురుగులూ, జీవలు గుడ్డుపెడతాయి. వండుకోవడానికి ముందు వాటిని ఉప్పు, పసుపు వేసి బాగా శుభ్రం చేసి ఆరబెట్టాకే ఫ్రిజ్‌లో పెట్టాలి. తరవాత మరోసారి కడిగి వండుకోవాలి. వంటకు శుభ్రమైన నీటినే వాడాలి. సురక్షిత మంచినీటి వ్యవస్థ లేనప్పుడు ఆ నీటిని మరిగించి వాడొచ్చు లేదంటే అతిసారం ముప్పు ముంచుకొస్తుంది.
- పచ్చి మాంసం, కోడిగుడ్లు, చికెన్, చేపలు, వంటివాటి నుంచి క్రిములు త్వరగా వ్యాపించే ప్రమాదం ఉంది. బాగా ఉడికించాకే తినాలి. వీటిని కోసేందుకు, వాడే కటింగ్ బోర్డులు, కత్తులు, పాత్రలు కడికి ఉంచాలి.
- వండకుండా నేరుగా తినే పండ్లు, ఇతర పదార్థాల పైకి బ్యాక్టీరియా, ఫంగస్ చేరితే ఆరోగ్యానికి చేటు కాబట్టి వంటకాలు, పండ్లూ విడివిడిగా పెట్టాలి. ప్యాకేజ్ ఫుడ్‌ని కొనుగోలు చేసినప్పుడు లేబుల్స్ పరిశీలించి తీసుకోవాలి.
- కోడిగుడ్లు కడిగి పెట్టకూడదు. కడిగితే పెంకులోని సన్నని రంధ్రాలనుంచి బ్యాక్టీరియా లోపలికి చేరి అపాయాన్ని తెచ్చిపెడుతుంది. కాబట్టి, వండే ముందే కడగాలి. □

# ఆదర్శ పంథాలో ఆమె..




చెప్పడమే కాదు.. చేసి చూపిస్తారు. ఆదేశాలివ్వడమే కాదు.. అవసరాన్ని బట్టి ఆచరణలోకి దిగుతారు. సేన సూచించడమే కాదు.. ఆ సూచనల్ని తూ.చ. తప్పకుండా పాటించడంలో ముందుంటారు.. ఇలా పలురకాల స్ఫూర్తి మంత్రాల్ని పఠిస్తూ ఆదర్శమైన మార్గాన్ని అవలంబిస్తున్నారు కరీంనగర్ కలెక్టర్ సమేలా సత్పతి తాజాగా కరీంనగర్ జిల్లా. ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్నారు.

ఎప్పటిలాగే కలెక్టరు కరీంనగర్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. ఆకస్మిక తనిఖీకి వచ్చారని ఆసుపత్రి వర్గాలంతా హడావుడిగా ఉన్నారు. సాదాసీదాగా వచ్చిన కలెక్టరు సైనస్‌తో ఇబ్బంది పడుతున్నా.. గతంలో పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చూపించుకుంటే. శస్త్రచికిత్స చేయాలన్నారు.. మీరు చేయగలరా? అంటూ ఈఎన్‌టి వైద్యులను అడిగారు. మొదట ఆశ్చర్యపోయిన వైద్యులు చేస్తామని చెప్పడంతో ఇన్ పేషెంట్ గా మారారు ముక్కుకు సంబంధించి నాసల్ సెస్టోప్లాస్టీ ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీని చేయించుకుని మూడురోజులు ఆస్పత్రిలో ఉండి కోలుకున్నాక ఇంటికి వెళ్లారు.



ఈ విషయమై తెలంగాణ ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. ఇదొక్కటి కాదు: గడిచిన ఏడాదిన్నరగా విధినిర్వహణలో భిన్నమైన పాత్రలను పోషిస్తున్నారీ కలెక్టర్. అన్నింటా ఆమే. జిల్లాలోని ఏ సర్కారు బడి లేదా అంగన్‌వాడీ కేంద్రానికి ప్రాథమిక దశలోని విద్యార్థులు ఎ ఫర్ ఆపిల్ బి ఫర్ బాల్ అని చదివరు. ఎ ఫర్ ఆక్టివ్ బి ఫర్ బ్రైట్.. సి ఫర్ క్రియేటివ్.. డి ఫర్ డిలైట్ అంటూ జడ్ వరకు అర్థవంతమైన పదాలను లయబద్ధంగా వల్లెవేస్తూ కనిపిస్తారు. ఇలా వినసొంపైన పాటను సమేలా సత్పతి స్వయంగా రాయడమే కాదు! పాడారు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచే కోణంలో రాసిన ఈ పాటకు సంగీతాన్ని జో 'డించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల నృత్యాలతో కలిపి ఆకట్టుకునే వీడియోను రూ పొందించారు. ఇటీవల లఖ్‌నవూలో ఉన్నతాధికారులకు నాయకత్వ లక్షణాలపై ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలోనూ ఈ వీడియోను ప్రదర్శించారు. మన కలెక్టరు స్ఫూర్తికి కితాబునిచ్చారు. తన కుమారుడు నైతిక్‌కు ఐదేళ్ల వయసున్నప్పుడు సరదాగా పాడిన ఆంగ్ల అక్షరాల పాటకు తనదైన సృజనాత్మకతను జడించారు. ఎన్నో విషయాల్ని తెలిపే పాఠంగా ఈ పాట మారిపోయింది.

**మహిళల ఆరోగ్యం కోసం...** ఇక్కడి ప్రజలతో మమేకమయ్యేందుకు తెలుగు భాషను రాయడమే కాదు వేగంగా చదివేలా శిక్షణ పొందారు. భద్రాచలంలో పనిచేసే సమయంలో కోయ భాషను నేర్చుకుని అక్కడి రచయితల్ని ప్రోత్స హించారు. కరీంనగరకు వచ్చిన మోలానా అబుల్ కలాం ఆజాద్ విశ్వవిద్యాలయం నుంచి ఉర్దూలో డిప్లొమాను పూర్తి చేశారు. ఇక జిల్లాలోని మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ 'ఆరోగ్య శుక్రవారం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. రక్తహీనత బారినపడ్డ వారిని ఎప్పటికప్పుడు గుర్తిస్తూ పోషకాహారాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు తన సొంత డబ్బుతో బూట్లు పంపిణీ చేశారు. ఈ విద్యాసంవత్సరంలో బడి బాటతోపాటు 'విద్యావాహిని' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఊరూరా వాహనాలను పంపించి బడి మానేసిన పిల్లలను ప్రభుత్వం బడుల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ విద్యావిధానాన్ని బలోపేతం చేస్తున్నారు. చేసే ప్రతి పనితో అన్ని విభాగాల అధికారులు సిబ్బంది, ప్రజల మన్ననల్ని అందుకుంటున్నారు.

**ప్రజాసేవ కోసమే ఐఎఎస్..** 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారికి పమేలా స్వస్థలం ఒడిశాలోని సునాబెడ కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఉద్యోగం సాధించి, ఇన్ఫోసిస్‌లో ఇంజినీర్ కొన్నాళ్లు పనిచేశారు. సోషియాలజీ, హ్యూమన్ రైట్స్‌ల్లో పేజీ చేశారు. శిక్షా ఓ అనుసంధాన్ యూనవర్సిటీలోని స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ప్రొఫెసర్‌గానూ కొన్నాళ్లు పనిచేశారు. ప్రజలకు సేవ చేయాలంటే ఉన్నతాదికారిగా ఉండాలంటే సంకల్పంతో సివిల్స్ వైపునకు దృష్టి మళ్లించి అనుకున్నది సాదించారు. నాలుగో ప్రయత్నంలో 51వ ర్యాంకు సాధించి భద్రాచలం సబ్‌కలెక్టరుగా తొలి పోస్టింగ్ అందుకున్నారు. తరువాత వరంగల్‌లో కమిషనర్‌గా, ఆపై యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టరుగా సేవలం దించారు. 2023 నవంబరు నుంచి కరీంనగర్ కలెక్టరుగా పనిచేస్తున్నారు. □

# కాఫీ, టీ ఎంత తాగాలంటే!

కాఫీ, టీ మంచిది కాదనే మాట అనేకసార్లు వింటుంటాం కదూ! అయితే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెనర్చ్ (ఐసిఎంఆర్) తాజాగా విడుదల చేసిన ఆరోగ్యసూత్రాలు ఇలా ఉన్నాయి.




- చాయ్ కానీ కాఫీ కానీ అదే మానేయ మనడం లేదు. కాకపోతే భోజన సమయంలో మంచిది కాదు. గంట ముందు లేదా తర్వాత తాగండి. కొందరు ఆహారం తీసుకునేటప్పుడు కాఫీ, టీలు తాగితే త్వరగా అరుగుతుందని, శరీరంలో పేరుకున్న నూనెను కరిగించేస్తుందని అనుకుంటారు అన్ని నిజం కాదు.
- అయితే కాఫీలో ఉండే టన్నిన్స్ ఐరన్స్ గ్రహించడగంలో తోడ్పడుతుంది. కనుక ఐరన్ లోపం ఏర్పడకుండా ఉంటుంది. ఎనీమియా రాదు. అయితే కాఫీ, టీల్లో కెఫిన్ ఉంటుంది కనుకన అది మోతాదు మించిన కొద్దీ మానసిక రుగ్మతలతో సహా అనేక అనారోగ్యాలువచ్చే అవకాశం ఉంది.
- పరగడుపున కాఫీ తాగడం చాలామందికి అలవాటు ఇది మంచిది కాదు, ఏమైనా తిన్న తర్వాతే తాగాలి. □

ఒక్కోసారి శరీరంలోని కొన్ని వ్యవస్థలు గాడి తిప్పితే ఆ ప్రభావం చర్మంపై కూడా ఉంటుంది. ప్రత్యేకించి రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే పలు రకాల చర్మ సమస్యలు ఉత్పన్నమవుతాయి. రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటే శరీరంలో ఆక్సిజన్ సరఫరా శాతం క్రమంగా పెరుగుతుంది. శరీరంలోని హానికారక పదార్థాలు, విషతుల్యాలు తొలిగిపోతాయి. ఫలితంగా చర్మం లోలోపలి నుంచే నిగారింపును సంతరించుకుంటుంది అని సూచిస్తున్నారు సౌందర్య నిపుణులు. మరి వారు సూచిస్తున్నట్లు రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుచుకుని, అందంగా మెరిసిపోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

# అందానికి అయిదు చిట్కాలు..

**వ్యాయామం చేయండి..** వ్యాయామాలు, వర్కవుట్లను జీవనశైలిలో భాగం చేసుకుంటే శరీర ఆరోగ్యంతో పాటు చర్మంసౌందర్యాన్ని సంరక్షించుకోవచ్చు. వ్యాయామాలు చేయడం వల్ల హృదయ స్పందనల రేటు పెరుగుతుంది. ఫలితంగా శరీరంలో రక్త ప్రసరణ భాగుంటుంది. రన్నింగ్, యోగా, హై ఇంటెన్సిటీ ఇంటర్వల్ ట్రైనింగ్.. లాంటి వ్యాయామాలను వారంలో 5 రోజులు చొప్పున కనీసం 30 నిమిషాల పాటు చేస్తే రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరు మెరుగవుతుంది.




**. హెల్దీ ఫుడ్....** చక్కెర ఉప్పు ఎక్కువగా ఉన్న పదార్థాలను ఆహారంగా తీసుకోకపోవడం ఎంతో ఉత్తమం. వీటి స్థానంలో ఆకుపచ్చని కూరగాయలు, సిట్రస్ పండ్లను డైట్‌లో భాగం చేసుకుంటే బాగుంటుంది. ఇందులో సమృద్ధిగా ఉండే ఫైబర్ రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంతోపాటు శరీరంలో రోగ నిరోధక శక్తి పెంచుతుంది.



**ఫ్లూయిడ్స్ ఎక్కువగా...** ఎలాంటి రసాయన ఉత్పత్తులు వాడకుండా సహజమైన పద్ధతుల్లో అందంగా మెరిసిపోవాలంటే మంచినీటికి మించిన సాధనం మరొకటి లేదు. చర్మ సౌందర్య నిపుణులు కూడా ఎక్కువగా ఇదే మాట చెబుతుంటారు. శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల విషతుల్యాలు, హానికారక పదార్థాలు పెరిగిపోతాయి. ఈ ప్రభావం ఉండేలా జాగ్రత్త పడాలి. ఈ క్రమంలో మంచి నీటితో పాటు కొన్ని రకాల ఫ్రూట్‌జ్యూస్‌లను తీసుకున్నా మంచి ఫలితముంటుంది.

**ఫేషియల్ మసాజ్..** కొన్ని రకాల ఫేషియల్ మసాజ్‌ల వల్ల కూడా చర్మం సహజంగా మెరుపును సంతరించుకుంటుంది. ఈ మసాజ్‌ల వల్ల ముఖం, చర్మంపై ఉండే లింఫ్ గ్రంథులపై మర్దన జరిగి ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. అంతేకాదు. శరీరంలోని అన్ని భాగాలకు సక్రమంగా ఆక్సిజన్ అందుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా, తాజాగా మారుతుంది. రోజూ కనీసం 10–15 నిమిషాల పాటు ఇలా ఫేషియల్ మసాజ్ చేసుకుంటే కొద్ది రోజుల్లోనే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మసాజ్ కోసం జేడ్ రోలర్ వంటి పరికరాలను కూడా వాడచ్చు.



**ఆ అలవాట్లను దూరం చేసుకోండి!...** స్మోకింగ్, మద్యపానం లాంటి అలవాట్లు ఉన్నవారు వీలైనంతవరకు వాటికి దూరంగా ఉండడం ఉత్తమం. ఇవి రక్త ప్రసరణ వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్రత్యేకించి పొగాకు సంబంధిత పదార్థాలు రక్త ప్రవాహానికి అడ్డుపడతాయి. ఫలితంగా రక్తపోటు గుండెపోటు లాంటి సమస్యలకు లోను కావడంతో పాటు చర్మం నిగారింపును కోల్పోతుంది. □



# ఆ అమ్మలకు వరం

అద్దెగర్భం ద్వారా బిడ్డను పొందినా..తమ బిడ్డ ఆలనాపాలనా చూసు కోవాలని కలలుకంటారు తల్లిదండ్రులు. వీరు ప్రభుత్వోద్యోగులైతే, వారికి ప్రసూతి సెలవులు మంజూరు చేసే నియమం గత 50 ఏళ్లుగా లేదు. తాజాగా చేసిన ఓ సవరణ ఇప్పుడు వాళ్ల పాలిట వరమైంది. సరోగసీ ద్వారా పిల్లలను కోరుకునే తల్లిదండ్రులను కమిషన్ పేరెంట్స్ అని పిలుస్తారు. అలా ఈ తల్లిదండ్రులకు కూడా ఇకపై ప్రసూతి సెలవులున్నాయి. ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటీసు ప్రకారం చైల్డ్ కేర్ లీవ్‌తో కూడిన కమిషన్ మదర్‌కు 180 రోజులు ప్రసూతి సెలవులు, ఆ కమిషన్ తండ్రికి 15 రోజుల పితృత్వ సెలవు మంజూరైంది. అయితే ఈ సవరణకు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అర్హులు అవుతారు. ఇప్పటి వరకు అద్దె గర్భంద్వారా బిడ్డను కన్న ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేసే నిబంధన లేదు. తాజాగా చేసిన ఈ సవరణతో కమిషన్‌కపుల్‌కు ఉపశమనం అందింది. అలాగే సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డకు కమిషన్ తండ్రి తన పితృత్వ సెలవును ప్రసవించిన ఆరునెలల వ్యవధిలోవినియోగించు కోవాల్సి ఉంటుంది. సరోగసీని ఎందుచుకునే మహిళలు సహజంగా ప్రసవించే వారితో సానమైన ప్రసూతి ప్రయోజనాలను పొందే అవకాశాన్ని ఈ సవరణ అందించింది. అలాగే ప్రస్తుత్తం ఉన్న నిబంధనల ప్రకారం–మహిళ, ఒంటరి ప్రభుత్వోద్యోగులైన మగవారు తమ మొత్తం పదవీ కాలంలో 730 రోజుల వరకు పిల్లల సంరక్షణ సెలవు తీసుకోవచ్చు. తమ ఇద్దరి పిల్లల విద్య, అనారోగ్యం వంటి వివిధ అవసరాల కోసం ఈ సెలవులను వినియోగించు కోవచ్చు. □

# మురికి పోవాలంటే..



కొత్త దుస్తులు వేసుకునేటప్పుడు వాటిని అపురూపంగా చూసుకుంటాం. కానీ రాన్రానూ వాటి విషయంలో శ్రద్ధ తగ్గిపోతుంటుంది. ఫలితంగా కొద్ది రోజులకే దుస్తులు పాతవాటిలా మారిపోతాయి. ఇలా జరగకుండా దుస్తులు ఎక్కువ కాలం మన్నాలంటే, కొత్తవాటిలా మెరపిపోవాలంటే వాటిని ఉతికేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు,

**చల్లని నీటిలోనే..** చాలామంది మురికి ఎక్కువగా ఉండే బట్టల ను వేడ నీళ్లలో నానబెట్ట ఉతుకు తుంటారు. బాగా మురికిగా ఉన్న వాటికి ఈ చిట్కా ఉపకరిస్తుంది. కానీ వాటితో పాటే మిగతా దుస్తుల్ని కూడా వేడనీటిలో ఉతకడం పొరపాటు. ఇలా చేయడం వల్ల వాటి నాణ్యత దెబ్బతింటుంది. కొన్ని దుస్తులకైతే దారాల పోగులు బయటకొచ్చేయడం, ముడుచుకు పోవడం. గమనించచ్చు. కాబట్టి రోజూ వేసుకునే దుస్తుల్ని చల్లటి నీటిలో నానబెట్టి ఉతకడం మంచిది.

**తిరగేసి ఆరేయాలి!** బట్ట ఉతికేటప్పుడు లోపల, బట్ట రెండువైపులా శుభ్రం చేయాలని గుర్తుంచుకోండి. అందుకే ముందు బయటి భాగం శుభ్రం చేసుకుంటే తర్వాత బట్టలు తిరగేసి లోపలి భాగం ఉతకచ్చు. అలాగే ఉతికిన బట్టల్ని తిరగేసి, ముడతల్లేకుండా ఆరేయాలి. ఇలా చేయడం వల్ల బట్టలు బాగా శుభ్రపడటమే కాకుండా ఎండకు రంగు కోల్పోకుండా ఉంటాయి. □

# బగలాముఖీ దేవి

ఆధ్యాత్మికం


బగలాముఖీ దేవి దశమహా విద్యలలో ఎనిమిదవ మహా విద్య. ఆమెను శత్రునిగ్రహ శక్తిగా, వాక్సంయమ శక్తిగా, సంకల్ప బలాన్ని బలపరచే శక్తిగా ఆరాధిస్తారు. "బగలాముఖీ" అనే నామం "దుశ్శక్తుల ఊపిరిని ఆపే" శక్తిగా వ్యాఖ్యానించ బడుతుంది. ఆమెను పీతాంబరా దేవి అని కూడా పిలుస్తారు, ఎందుకంటే ఆమె పసుపు రంగు వస్త్రాలను ధరించి పసుపుతో చేసిన పూజను ఆమోదిస్తారు. బగలాముఖీ రూపం అతి ప్రత్యేకమైనది. సాధారణంగా ఆమె కుడి చేతిలో శత్రువు యొక్క నాలుకను పట్టుకొని, ఎడమ చేతిలో గదను పట్టుకున్న విడిగా చిత్రించబడుతుంది. ఇది మాటల ద్వారానే చేసే దుష్టకార్యాలను అణిచే శక్తికి సంకేతం ఆమె రూపం హింసాత్మకంగా కనిపించి నా లోతైన అర్థం ఉన్న అధ్యాత్మిక శక్తిగా దర్శించాలి. బగళాముఖీ ఉపాసన ముఖ్యంగా న్యాయ పరమైన సమస్యలు, కోర్టు కేసులు, నిందలు, రాజకీయ అడ్డంకులు వంటి సమస్యల నుండి రక్షణ పొందేందుకు విశేషంగా ఆరాధించ బడుతుంది. ఆమెను పూజించడం వల్ల మనలో నిగ్రహశక్తి, ధైర్యం, చిత్తశుద్ధి పెరుగుతాయని విశ్వాసం ఉంది. వ్యాకరణశక్తి వాక్పాటవం, ధైర్యసాహసాల కలయిక ఆమె ఆశీస్సులతో కలుగుతాయని ఉపాసకులు నమ్ముతారు. బగలాముఖీ దేవికి ప్రత్యేక మంత్రోపాసనలు ఉన్నాయి. '**ఓం హ్రీం బగలాముఖీ సర్వదుష్టానాంవాచం ముఖం పదం స్తంభయ జిహ్వాం కీళయ బుద్ధిం వినాశయం హ్లీః ఓం స్వాహా**' అనే మంత్రం ద్వారా స్థంభనశక్తిని కోరుతారు. ఈ మంత్రం జనాన్ని గురువు మార్గ దర్శనంలో చేయడం శ్రీయస్కరం. ఆమెను నవరాత్రులలో ముఖ్యంగా అష్టమినాడు విశేషంగా పూజిస్తారు. బగలాముకీ యంత్రాన్నీ పూజించడం పసుపుతో హోమం చేయడం, పసుపు వస్త్రాలు, పసుపు నైవేద్యంతో అర్చన చేయడం పంచాంగ విధానంలో స్థిరంగా కొనసాగుతున్న సంప్రదాయం. బగలాముఖీ అనుగ్రహం వల్ల భయాలను అధిగమించగలగడం, ఆత్మ విశ్వాసంతో విజయాన్ని సాధించగలగడం, సాధ్యమవుతుంది. ఆమెను ఉపాసన కేవలం శత్రునినగ్రహానికి కాదు మనస్సు స్థిరత. భావోద్వేగ నియంత్రణ, జీవిత లక్ష్యసాధనకు మార్గదర్శిని. ఆమె అనుగ్రహం వాకినసద్ధిని ప్రసాదించండి మాత్రమే కాదు. వికారాలపై విజయం సాధించడానికి మార్గాన్ని కూడా చూపుతుంది. బగలాముఖీ అనేది అంతర్గత శక్తి బలపరిచే ఆధ్యాత్మిక సాధన.

**- సి.హెచ్. ప్రతాప్**

# పనిలో ఉన్నా ప్రేమగా !

**'బిజీ' ఎంత చిన్న పదం! కానీ ఇద్దరి మధ్యా దూరానికి కారణమయ్యే ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటంటే నమ్ముతారా? భార్యాభర్తలిద్దరూ సంపాదించక తప్పని రోజులివి. అలాగని పనిలోనే మునిగి తేలితే ప్రేమించిన వారు దూరమవుతారు. అలా కావొద్దంటే..**

ఇద్దరికీ రోజంతా పనితోనే సరిపోతుంది. క్షణం తీరిక దొరకదు అనే అనుకుందాం. సాయంత్రం కాసేపైనా మాట్లాడుకునే వీలు ఉంటుందిగా! ఆ సమయం భాగస్వామితో గడపండి. పనులు, ఆఫీసు, బంధువులు, స్నేహితుల సంగతులు అన్నీ పక్కన పెట్టేయండి. మీకు సంబంధించినవే మాట్లాడుకోండి. ఫోన్, టివిల జోలికీ వెళ్లొద్దు. ఒకరు మాట్లాడుతోంటే మరొకరు శ్రద్ధగా వినాలి. ఇది ఇద్దరి మధ్యా అన్యోన్యతను పెంచుతుంది. మనిషి ఎంత దూరంగా ఉన్నా.. టెక్నాలజీ మనసుల్ని దగ్గర చేస్తోంది కదాః దాని సాయం తీసుకోండి ఒక సమయం పెట్టుకోండి. వాయిస్ లేదా వీడియో కాల్‌లో తప్పక మాట్లాడు కోండి. కాస్త ఖాళీ దొరికినప్పుడు



తిన్నావా? ఈ రోజు చాలా పనుంది, నువ్వెలా ఉన్నావ్ ఇలా చిన్నదైనా మెసేజ్ లేదా వాయిస్ మెసేజ్ పంపండి. ఓ పువ్వు, మొక్క, పెయింటింగ్, భవనం.. ఆ రోజు చూసినవాటిల్లో ఏది నచ్చినా ఫొటో,న వీడియోల రూపంలో పంచుకోండి. ప్రతిక్షణం తన గురించి ఆలోచిస్తున్నారన్న భావన ఎందుటివారికి ఎంత భరోసానిస్తుందో!□

1-7-25 TERA PAGE 8.qxd:1-7-25 TERA PAGE 8.qxd 1/1/02 6:07 AM Page 1



# విజువల్ బ్యూటీ మూవీ 'తమ్ముడు'

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమ్ముడు సినిమా జులై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ శ్రీరామ్ వేణు. తమ్ముడు సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్‌లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్‌ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. కొత్తగా వచ్చిన సెన్సార్ ఆఫీసర్స్ స్ట్రిక్ట్‌గా ఉన్నారు. వాళ్లనూ తప్పు పట్టలేం. వారి గైడ్ లైన్స్ ప్రకారం వర్క్ చేస్తుంటారు. ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది తమ్ముడులో ఉండదు.




హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. విక్రమ్ లో కమల్ హాసన్ గారి క్యారెక్టర్ కథలో ఎలా ట్రావెల్ అవుతుందో అలా మా మూవీలోనూ ఉంటుంది. కథ ప్రకారమే తమ్ముడు టైటిల్ పెట్టాం. తమ్ముడు కథ విని దిల్ రాజు బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. అంతకుముందు మా కాంబోలో ఐకాన్ మూవీ కోసం వర్క్ చేసుకున్నాం. ఆ తర్వాత ఈ మూవీ స్టార్ట్ చేశాం. ఈ కథకు సెట్ అయ్యే హీరో కోసం సెర్చ్ జరిగింది. నితిన్ బాగుంటాడని తీసుకున్నాం. ఓ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ స్ఫూర్తితో తమ్ముడు కథను సిద్ధం చేసుకున్నా. లయ పాత్ర కోసం ఒకప్పటి స్టార్ హీరోయిన్ ఒకరికి కథ చెప్పాను. ఆమెకు స్టోరీ, క్యారెక్టర్ నచ్చింది కానీ తన పర్సనల్ రీజన్స్ వల్ల నటించలేదు. అయితే మరోసారి ఇలాంటి క్యారెక్టర్ వస్తే తప్పకుండా నటిస్తానని చెప్పింది. ఆ తర్వాత లయ ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. ఆమెది ఈ మూవీలో 90 డేస్ క్యారెక్టర్. తను బాగా సపోర్ట్ చేసి మూవీ ఫినిష్ చేసింది. మన సినిమాల్లో ఫైట్స్ త్వరగా వచ్చి వెళ్తుంటాయి. మా సినిమాలో ఫైట్స్‌ను ఎపిసోడ్స్ ఫీల్ ఉండేలా రూపొందించాం. ఈ ఫైట్ సీక్వెన్సులు మంచి ఇంపాక్ట్ ఉంటాయి. కథను కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించాలనే ప్రయత్నిస్తుంటాను.

# 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ పాత్ర సుపర్బ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీరమల్లు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ.దయాకర్ రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న విడుదల కానున్న హరి హర వీరమల్లు సినిమాపై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు విశేష స్పందన లభించింది. జూలై 3న ట్రైలర్ ఆవిష్కరణ జరగనుంది. హరి హర వీరమల్లు చిత్రా



నికి సంబంధించి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఇది పవన్ కళ్యాణ్ మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. అలాగే పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ కనిపించని విధంగా మొదటిసారి చారిత్రక యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇక యానిమల్ సినిమాలో తనదైన నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. హరి హర వీరమల్లులో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్ర పోషిస్తుండటం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. నిజానికి బాబీ డియోల్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ప్రారంభంలోనే చిత్రీకరించారు. కానీ, యానిమల్‌లో బాబీ నటనను చూసిన తర్వాత దర్శకుడు జ్యోతి కృష్ణ హరి హర వీరమల్లులో ఆయన పాత్రను పునః రచించాలని నిర్ణయించుకున్నారు. ఆ పాత్రను సరికొత్తగా తీర్చిదిద్ది, మరింత శక్తివంతంగా మలిచారు. యానిమల్ చిత్రంలో బాబీ డియోల్ నటన అద్భుతం. పాత్రకు సంభాషణలు లేకపోయినా, హావభావాల ద్వారానే భావోద్వేగాలను వ్యక్తపరిచిన ఆయన అసమాన ప్రతిభ ఆశ్చర్య పరిచింది. అందుకే మా సినిమాలో కూడా ఆయన పాత్ర కోణాన్ని మార్చి, పూర్తిగా సరికొత్త రూపం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను" అని జ్యోతి కృష్ణ అన్నారు. జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని విభాగాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. బాబీ డియోల్ పోషించిన ఔరంగజేబు పాత్ర విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బాబీ డియోల్ నటనలోని భావోద్వేగ లోతును తీసుకురావడం కోసం.. ఆ పాత్రను ఎంతగానో మెరుగుపరిచారు. జ్యోతి కృష్ణ దిద్దిన మెరుగులతో ఔరంగజేబు పాత్ర మరింత బలంగా, ఆకర్షణీయంగా మారింది. యానిమల్ తర్వాత బాబీ డియోల్ సరికొత్త స్టార్‌డమ్ చూశారు. ఆ స్టార్‌డమ్‌కి న్యాయం చేయడానికి మరియు ఆయనపై ఉన్న అంచనాలను అందుకోవడానికి ఔరంగజేబు పాత్రకు మరింత ఆకర్షణీ యమైన ఆర్క్ అవసరమని జ్యోతి కృష్ణ భావించారు. అందుకే ఆ పాత్ర వ్యక్తిత్వం, నేపథ్య కథ, ఆహార్యం వంటి అంశాల్లో కీలక మార్పులు చేశారు. నేను సవరించిన స్క్రిప్ట్‌ను చెప్పినప్పుడు, బాబీ చాలా ఉత్సాహపడ్డారు. ఆయన తనని తాను కొత్తగా ఆవిష్కరించుకోవ డానికి ఇష్టపడే నటుడు. హరి హర వీరమల్లులో బాబీ డియోల్ ఎంతో శక్తివంతంగా కనిపిస్తారు. ఆయనతో కలిసి పని చేయడం గొప్ప అను భవం అని దర్శకుడు జ్యోతి కృష్ణ పేర్కొన్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్న హరి హర వీరమల్లు చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయా గ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్‌లను రూపొందించారు.

# 'ఆంధ్రా కింగ్ తాలూకా' షూటింగ్ రాజమండ్రిలో..

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజా షూటింగ్ షెడ్యూల్ రాజమండ్రిలో ప్రారంభమైంది. రామ్ పోతినే, కన్నడ స్టార్ ఉపేంద్రలపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ ఆసక్తికరమైన కథాంశంలో రామ్ డై హార్డ్ అభిమాని పాత్రను పోషిస్తుండగా, ఉపేంద్ర సూపర్ స్టార్‌గా పాత్రలో కనిపిస్తారు. ఇటీవల విడుదలైన ఆంధ్రా కింగ్ తాలూకా టైటిల్ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే రామ్ సరసన కథానాయికగా నటిస్తోంది. టాప్ టెక్నిషియన్స్ తో ఈ ప్రాజెక్ట్ అత్యున్నత స్థాయి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. వివేక్‌మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ హరీష్ తుమ్మల. ట్యాలెంటెడ్ స్టార్ కాస్ట్, అద్భుతమైన కథాంశం, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో



ఆంధ్ర కింగ్ తాలూకా ఒక అద్భుతమైన ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది. తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, జుగిజు గణేష్, సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం: మహేష్ బాబు పి., నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్.

# 'ఆల్కహాల్' టైటిల్ ఖరారు

తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వైవిధ్యభరితమైన చిత్రాలతో సంచలన విజయాలను అందుకుంటోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రాలు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. ఇప్పుడు ఈ మూడు సంస్థలు కలిసి మరో విభిన్న చిత్రాన్ని ప్రేక్షకులకు అందించడానికి సిద్ధమవుతున్నాయి. హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. ఫ్యామిలీ డ్రామా ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని ఆల్కహాల్ అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో అల్లరి నరేష్ ఆల్కహాల్‌లో మునిగిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇది భ్రమ, వాస్తవికత మధ్య జరిగే కథలా కనిపిస్తోంది. రుహాని శర్మ కథానాయికగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త గిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. జిజు సన్నీ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆల్కహాల్ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి సహ నిర్మాత. నాగవంశీ వైవిధ్యభరితమైన చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ, వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఇప్పుడు ఆల్కహాల్‌తో మరో ఘన విజయాన్ని ఖాతాలో వేసుకోబోతున్నారనే నమ్మకాన్ని ఫస్ట్ లుక్ పోస్టర్ కలిగించింది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. తారాగణం: అల్లరి నరేష్, రుహాణి శర్మ, రచన, దర్శకత్వం: మెహర్ తేజ్, సంగీతం: గిబ్రాన్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సహ నిర్మాత: వెంకట్ ఉప్పుటూరి, ఛాయాగ్రహణం: జిజు సన్నీ కూర్పు: నిరంజన్ దేవరమానే కళా దర్శకుడు: విశాల్ అబానీ.



# జులై 17న 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' రిలీజ్

యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా మేఘాలు చెప్పిన ప్రేమ కథలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా ఖతూన్‌కథానాయిక. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు, సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. జూలై 17న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. హీరో నరేష్ అగస్త్యతో పాటు ప్రధాన నటులంతా కనిపించిన రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ పోస్టర్ చాలా ప్లజెంట్‌గా వుంది. జస్టిన్ ప్రభాకరన్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. మోహన కృష్ణ ఈచిత్రానికి సినిమా టోగ్రఫీని నిర్వహిస్తున్నారు, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. మేఘాలు చెప్పిన ప్రేమ కథ ఆడియన్స్‌కి మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతోంది. తారాగణం: నరేష్ అగస్త్య, రబియా ఖాతూన్, రాధిక శరత్‌కుమార్, తనికెళ్ల భరణి, వెంకటేష్ కాకుమాను, విద్యుల్లేఖ, సుమన్, ఆమని, తులసి, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ కార్తికేయ, మోహన్ రామన్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: విపిన్ నిర్మాత: ఉమాదేవి కోట, బ్యానర్: సునేత్ర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, సినిమాటోగ్రాఫర్: మోహన కృష్ణ సంగీతం: జస్టిన్ ప్రభాకరన్ ఆర్ట్: తోట తరణి ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్ పీఆర్వో: వంశీ శేఖర్.






# సురేష్ ప్రొడక్షన్స్, కల్ట్ సీక్వెల్ 'ఇఎన్ఇ రిపీట్'

ఈ నగరానికి ఏమైంది సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని, ముఖ్యంగా యువతను ఆకట్టుకుని సంచలనాత్మక విజయం సాధించి కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. సినిమా రీరిలీజ్ మరింత ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేసింది. సినిమాలో పాత్రలు, హ్యూమర్, లైఫ్‌కి కనెక్ట్ అయ్యే కథతో ఈ చిత్రం మ్యాసీవ్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇప్పుడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సీక్వెల్ అధికారికంగా అనౌన్స్ చేశారు. ఇఎన్ఇ రిపీట్ టైటిల్ తో ఈ ప్రాజెక్ట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మళ్ళీ అదరగొట్టబోతోందనే హామీ ఇస్తోంది. దాదాపు ఒరిజినల్ స్టార్ కాస్ట్, టెక్నికల్ టీంతో తిరిగి వస్తున్న ఈ సీక్వెల్ నోస్టాల్జియా ఫీలింగ్‌ని కలిగిస్తుంది. ఫస్ట్ పార్ట్‌లో అందరినీ అలరించిన గ్యాంగ్ విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాను మరోసారి మ్యాడ్‌నెస్ క్రియేట్ చేయబోతున్నారు. ఒరిజినల్‌ని క్రియేట్ చేసిన క్రియేటివ్ పవర్ హౌస్ తరుణ్ భాస్కర్ ఈ సీక్వెల్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ ఒరిజినల్స్, సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ల పై డి. సురేష్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మిస్తున్నారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ కూడా ఒక హిలేరియస్ ట్రీట్ లా వుంది. ఈ మూవీ టైటిల్ ఇఎన్ఇ రిపీట్. ఇది మరో యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ని ప్రామిస్ చేస్తోంది. టైటిల్ లోగో తెలుగు లెటర్స్‌ని తెలివిగా మిక్స్ చేస్తోంది. ఇక్కడ నివిని యొక్క మొదటి, చివరి అక్షరాలు తెలుగులో కనిపిస్తాయి, చివరి అక్షరాలు తిప్పబడి మూవీ ఆఫ్‌బీట్ టోన్‌ను ప్రజెంట్ చేస్తున్నాయి. ఏలనాటి శని పోయింది, కన్యారాశి టైమ్ ఒచ్చింది అనే ట్యాగ్‌లైన్, గాలిలో ఎగిరిపోతున్న బట్టలు, బ్రీఫ్‌కేస్, బీర్ బాటిళ్లు, సన్ గ్లాసెస్, విమాన టికెట్ ఇవన్నీ ఆకాశమంత సాహసాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఇది కేవలం కొనసాగింపునే కాదు, మ్యాడ్ నెస్‌ని మరింత పెంచుతుంది. ఎంటర్ టైన్మెంట్, ఎనర్జీని రెట్టింపు చేస్తుందని హామీ ఇస్తుంది. ఈ సీక్వెల్ ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఒరిజినల్ కంపోజర్ వివేక్ సాగర్ సంగీతం అందిస్తు సిరీస్ సిగ్నేచర్ వైబ్‌ను కొనసాగిస్తున్నారు. ఎజె ఆరోన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, రవితేజ గిరిజాల ఎడిటర్. సౌమిత్రి ఎన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పూర్తి స్థాయిలో జరుగుతోంది.



తారాగణం: విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమతం, వెంకటేష్ కాకుమాను రచన, దర్శకత్వం: తరుణ్ భాస్కర్, నిర్మాతలు: డి.సురేష్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి, ప్రొడక్షన్ హౌస్‌లు: ఎస్ ఒరిజినల్స్, సురేష్ ప్రొడక్షన్స్ సంగీతం: వివేక్ సాగర్.

# 'పవర్' మూవీ ప్రారంభం

టాలీవుడ్ స్క్రీన్ పైకి యంగ్ అండ్ డైనమిక్ హీరో రాబోతున్నాడు. సాయికృష్ణ హీరోగా, దర్శకుడు వెంకటరమణ పసుపులేటి రూపొందిస్తున్న మూవీ పవర్. ఈ మూవీ తాజాగా ఘనంగా ప్రారంభమైంది. నాది పొగరు కాదురా... నా జాతికి ఈ దేవుడు ఇచ్చిన పవర్... అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో సాయికృష్ణ సినీ ఎంట్రీ ఇచ్చారు. మంగళగిరి పరిధిలోని ఆత్మకూరులో వంగవీటి రంగా విగ్రహం వద్ద ముహూర్తం షాట్‌తో చిత్రీకరణ ప్రారంభ మైంది. ప్రారంభోత్సవంలో సాయికృష్ణ పర్సనాలిటీ, అభిన యం అతిథులను ఆకట్టుకుని ప్రశంసలు అందుకున్నాయి. ఈ చిత్రంలో అరుణ్ విజయ్, సుజన, భాగ్యశ్రీ, ప్రజు, ప్రియతో పాటు సీనియర్ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం యువతను ఆకట్టుకునే శక్తివంతమైన కథాంశంతో, అద్భుతమైన సాంకేతిక విలువలతో రూపొం దుతోంది. సాయికృష్ణ హీరోగా ఈ చిత్రం టాలీవుడ్‌లో కొత్త ఒరవడిని సృష్టిస్తుందని చిత్ర యూనిట్ భరోసా వ్యక్తం చేసింది. సాంకేతిక బృందం వివరాలు: సంగీతం: శంకర్ మహదేవన్, సినిమాటోగ్రఫీ: బి. ఎస్. కుమార్, మేకప్: కుమార్, ఎడిటింగ్: నందమూరి హరి., పీ.ఆర్.ఓ: కడలి రాంబాబు, దయ్యాల అశోక్, సమర్పణ: ఎస్.ఐ.ఎఫ్.ఏ.ఏ, కథ, స్క్రీన్ ప్లే మాటలు దర్శకత్వం: వెంకటరమణ పసుపులేటి.



# 'థాంక్యూ డియర్' టీజర్ లాంచ్

మహాలక్ష్మి ౹౹ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘు ముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్, నాగ మహేష్, రవి ప్రకాష్, ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించను న్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. కాగా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భం గా వివి వినాయక్ మాట్లాడుతూ, రియల్ స్టార్ శ్రీహరి కుటుంబం నుండి వచ్చిన ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖా నిరోషా హీరోయిన్లుగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. బాలాజీ నిర్మాతగా, శ్రీకాంత్ తోట దర్శ కత్వంలో ఈ చిత్రం రానుంది. శ్రీహరి ఆశీర్వాదాలతో ధనుష్ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో ధనుష్ రఘుమూర్తి మాట్లాడుతూ, మా థాంక్యూ డియర్ చిత్ర టీచర్‌ను విడుదల చేసిన డైనమిక్ డైరెక్టర్ వివి వినాయకకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆయన టీజర్‌ను లాంచ్ చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది అన్నారు. హీరోయిన్ రేఖ నిరోషా మాట్లాడుతూ, మా థాంక్యూ డియర్ సినిమా టీజర్ ను డైరెక్టర్ వి వి వినాయక లాంచ్ చేయడం అనేది ఎంతో సంతోషకరంగా ఉంది. అందరూ మా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అంటూ ముగించారు. నటీనటులు: హెబా పటేల్, ధనుష్ రఘుముద్రి, రేఖ నిరోషా, వీర శంకర్, నాగ మహేష్, రవి ప్రకాష్, ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు. బ్యానర్: మహా లక్ష్మి ౹౹ ప్రొడక్షన్స్, ప్రొడ్యూసర్: పప్పు బాలాజీ రెడ్డి, రైటర్: డైరెక్టర్ తోట శ్రీకాంత్ కుమార్ ఎడిటర్: రాఘవేంద్ర పెబ్బేటి మ్యూజిక్: సుభాష్ ఆనంద్ డి ఓ పి: పి ఎల్ కె రెడ్డి లైన్ ప్రొడ్యూసర్: బలిజ పునీత్ రాయల్ కో ప్రొడ్యూసర్: పి బి వి వి సత్య నారాయణ.



1-7pg10exH.qxd:1-7pg10exH.qxd 1/1/02 6:14 AM Page 1



# భారత్ 290 ఆలౌట్

## ఇంగ్లండ్‌తో అండర్19లో సూర్యవంశీ మెరుపు ఇన్నింగ్స్




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో అండర్19లో భాగంగా రెండో వన్డేలో భారత్ 49 ఓవర్లలో 290 పరుగులకు ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ బౌలర్ నాలుగు వికెట్లు పడగొట్టడంతో భారత్ 300 పరుగుల లక్ష్యాన్ని చేరుకోవాలనే ఆశలను దెబ్బతీసింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి భారత్‌ను తొలుత బ్యాటింగ్‌కు అహ్వానించింది. అధికారికంగా తొలి బందికే ఆయుష్ మాత్రే వికెట్ కోల్పోయిన భారత్ తదుపరి కుదురుకుంది. వైభవ్ సూర్యవంశీ 45 పరుగులు, విహాన్ మల్హోత్రా 49 పరుగులు, చవ్డా 22 పరుగులు, అభిగ్యాన్ కుందు 32 పరుగులు, రాహుల్ కుమార్ 47 పరుగులు, కనిష్క చౌహాన్ 45 పరుగులతో రాణించడంతో ఓ మోస్తరుకు మించి భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. తొలి వన్డేలో 19 బంతుల్లో 48 పరుగులు చేసిన అతడు నేటి రెండో వన్డేలో 45 పరుగులు చేసి ఔటయ్యాడు. దీంతో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో అర్హమైన అర్ధ సెంచరీలను మిస్ చేసుకున్నాడు. వైభవ్‌తో పాటు, ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఆయుష్ మాత్రే ఈ మ్యాచ్‌లో నిరాశపరిచాడు. మాత్రే తానెదుర్కొన తొలి బంతికే డకౌటయ్యాడు. అయితే చివరి వరుస ప్లేయర్లు వెంట వెంటనే ఔట్ కావడతో భారత్ ఇన్నింగ్స్ 9 ఓవర్లలో 290 పరుగుల వద్ద ముగిసింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఫ్రెంచ్ 4 వికెట్లు పడగొట్టగా, జాక్ హోమ్, అలెక్స్ గ్రీన్ తలో 3 వికెట్లు తీశారు. కాగా భారత్ అండ్ 19 జట్టు 5 వన్డేలు, 2 టెస్ట్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. హోవ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత్ ఇంగ్లండ్‌పై 6 వికెట్లు తేడాతో ఘన విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 42.2 ఓవర్లలో 174 పరుగులకే కుప్పకూలగా, భారత్ కేవలం 24 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

# సురుచి సంచలన విజయం

## పిస్టల్ ఈవెంట్‌లో మను ఓటమి



**న్యూఢిల్లీ:** గ్రూప్ ఎ షూటర్స్ జాతీయ సెలక్షన్ ట్రయల్స్‌లో సురుచి ఇందర్ సింగ్ ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్ మను భాకర్‌ను ఓడించి సంచలనం సృష్టించింది. మహిళల 10 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఇందర్ గెలుపుసాధించింది. అలాగే నేవీ షూటర్ నీరజ్ కుమార్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ పురుషుల ఈవెంట్‌లో అద్భుతంగా రాణించాడు. డెహ్రాడూన్‌లో సోమవారం స్టార్ స్టడెడ్ ఫైనల్‌లో, సురుచి 245.6 స్కోరు సాధించింది. ఇది మను భాకర్ కంటే 1.1 పాయింట్లు మెరుగ్గా ఉంది. ఈ ఓటమి మను భాకర్‌కు చాలా నిరాశ కలిగించింది. భాకర్ 244.5 స్కోరుతో రెండవ స్థానంలో, రాహి సర్నోబత్ 223.1 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచింది ఈ రోజు జరిగిన మొదటి ఫైనల్‌లో, సామ్రాట్ రాణా చివరి షాట్‌లో 10.5 స్కోరుతో మొదటి స్థానంలో నిలిచాడు, సౌరభ్ 9.6 మాత్రమే సాధించగలిగాడు. సామ్రాట్ 241.7 స్కోరుతో, సౌరభ్ మొత్తం 241.5 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచాడు. ఆదిత్య మల్రా 217.8 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3పి ఫైనల్‌లో నీరజ్ కుమార్ అద్భుతంగా రాణించి వరుసగా రెండు ట్రయల్స్ గెలిచాడు. ఈ నావికాదళ సైనికుడు 463 పాయింట్లు సాధించాడు, ఇది ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ కంటే రెండు పాయింట్లు మెరుగ్గా ఉంది. అలాగే ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేత అఖిల్ షెరాన్ 448.8 స్కోరుతో మూడవ స్థానంలో నిలవగా, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత స్వప్నిల్ సురేష్ కుసాలే 438.4 స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచాడు.

# యుఎస్ ఓపెన్ వరల్డ్ ఛాంపియన్‌గా ఆయుష్

## మహిళల విభాగంలో రన్నరప్‌గా తన్వీ




**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ ప్లేయర్ ఆయుష్ శెట్టి తొలి యుఎస్ ఓపెన్-2025 వరల్డ్ టూర్ టైటిల్‌ను దక్కించుకున్నాడు. అలాగే ఈ వరల్డ్ టూర్‌లో మహిళల విభాగంలో ఫైనల్‌కు చేరుకున్న అతి పిన్న వయస్కురాలైన తన్వి శర్మ రన్నరప్‌గా నిలిచింది. పురుషుల సింగిల్స్ ఫైనల్లో 20 ఏళ్ల ఆయుష్ మూడో సీడ్, కెనడా ఆటగాడు బ్రియాన్ యాంగ్‌ను 47 నిమిషాల్లో 21-18, 21-13 తేడాతో ఓడించాడు. అతను డెన్మార్క్‌కు చెందిన ప్రపంచ 85వ ర్యాంకర్ మాగ్నస్ జోహన్నెసెన్‌పై 21-17, 21-19 తేడాతో గెలిచి, ఆపై 16వ రౌండ్‌లో మన్నెపల్లి తరుణ్‌పై 21-12, 13-21, 21-15 తేడాతో విజయం సాధించాడు. క్వార్టర్ ఫైనల్స్‌లో ఆయుష్ ప్రపంచ 70వ ర్యాంకర్ కువో కువాన్ లిన్‌పై 22-20, 21-9 తేడాతో విజయం సాధించాడు. టోర్నమెంట్‌లో అతని అతిపెద్ద విజయం సెమీ ఫైనల్స్‌లో వచ్చింది, ఆయుష్ 67 నిమిషాల్లో టాప్ సీడ్, మరియు ప్రపంచ 6వ ర్యాంకర్ చౌ టియెన్ చెన్‌ను 21-23, 21-15, 21-14 తేడాతో ఓడించాడు. తైపీ ఓపెన్ సెమీఫైనల్లో అతను చెన్ చేతిలో ఓడిపోయాడు. అలాగే మహిళల సింగిల్స్ ఫైనల్లో తన్వి శర్మ 46 నిమిషాల్లో అమెరికాకు చెందిన టాప్ సీడ్ బీవెన్ జాంగ్ చేతిలో 11-21, 21-16, 10-21 తేడాతో ఓడిపోయి యుఎస్ ఓపెన్ 2025 వరల్డ్ టూర్ టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచింది. అన్‌సీడెడ్ టీనేజర్ యుఎస్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరుకున్న అతి చిన్న వయస్కురాలైన భారతీయ ప్లేయరుగా రికార్డు సృష్టించింది. ఆమె తొలి రౌండ్‌లో 21-19, 21-9 తేడాతో 2వ సీడ్ వియత్నామీస్ క్రీడాకారిణి న్గుయెన్ తుయ్ లిన్హ్‌పై వరుస సెట్ల విజయంతో తన ప్రచారాన్ని ప్రారంభించింది. రెండవ రౌండ్‌లో థాయిలాండ్‌కు చెందిన మాజీ జూనియర్ ప్రపంచ ఛాంపియన్ ఒపట్నిపుత్‌పేను 21-18, 21-16 తేడాతో ఓడించింది. అలాగే తన్వి మలేషియాకు చెందిన కరుపతేవన్ లెట్షానాను 21-13, 21-6 తేడాతో ఓడించింది. సెమీఫైనల్లో తన్వి 21-14, 21-16 తేడాతో ఉక్రెయిన్‌కు చెందిన ఏడో సీడ్ పోలినా బుహ్రోవాపై ఆధిపత్య విజయం సాధించింది.






# 3 ఫార్మాట్లలో నం 1 హీరోలు

## టాప్3లో కోహ్లీ, బుమ్రాకు స్థానం

**న్యూఢిల్లీ:** సంవత్సరాలుగా, ఆటలో దిగ్గజాలుగా నిలిచిన క్రికెటర్లు చాలామంది ఉన్నారు. క్రికెట్‌లో హీరోలు ఉన్నప్పటికీ, కొంత మంది మాత్రమే టెస్ట్, వన్డేలు, టీ20లతో సహా ప్రతి ఫార్మాట్లో ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ పొజిషన్‌లోకి వస్తారు. కొంతమంది ఆటగాళ్ళు టెస్ట్‌లో నం1 ర్యాంక్స్‌ను సాధిస్తే, మరికొందరు వన్డేలు, ఇంకొందరు టి20ల్లో నంబర్ వన్‌గా నిలుస్తారు. అయితే ఈ మూడు ఫార్మాట్లలోనూ ముగ్గురు క్రికెటర్లు మాత్రమే నంబర్ వన్ ర్యాంక్స్ సాధించగలిగారు. ఈ ఎలైట్ జాబితాలో ఉన్న ఆటగాళ్లలో కోహ్లీ, బుమ్రా స్థానం సంపాదించారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్స్ క్రికెట్లో లెజెండ్‌గా పరిగణిస్తారు. తన కెరీర్లో 560 మ్యాచ్‌ల్లో 27483 పరుగులతో అన్ని ఫార్మాట్లలో అత్యధిక పరుగులు సాధించిన నాల్గవ ప్లేయర్‌గా ఉన్నాడు. టెస్ట్, వన్డేల్లో ఒక్కొక్కటి 13000 పరుగులతో, అతను ఆడిన 17 టీ20ల్లో 401 పరుగులతో రాణించాడు. ఫిబ్రవరి 2005లో ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో పాంటింగ్ 98 రన్స్ చేశాడు. ఈ ఫార్మాట్లో నంబర్ వన్ ర్యాంక్‌ను సాధించాడు. అంతేకాకుండా, రికీ 2005 నుండి 2007 వరకు వరుసగా మూడేళ్ల వన్డే ఫార్మాట్లో నంబర్1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతడు 2003లో తొలిసారిగా టెస్ట్‌లో నంబర్ ర్యాంకింగ్స్‌ను కూడా సాధించాడు. అలాగే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ భారత్ నుండి అన్ని ఫార్మాట్లలో అత్యధిక ఐసీసీఐ ర్యాంకింగ్ పొందిన మొదటి ఆటగాడు. అతను తొలిసారిగా 2013 నవంబర్‌లో ఒడిఐ ఫార్మాట్లో నంబర్ వన్ ర్యాంకింగ్స్‌ను సాధించాడు. ఆ తర్వాత, 50 ఓవర్ల ఫార్మాట్‌లోనూ అగ్రస్థానంలో ఉన్నాడు. 2017, 2018, 2019, 2020లో వరుసగా నంబర్ 1 ఒడిఐ బ్యాట్స్‌మెన్‌గా కొనసాగాడు. వన్డేలతో పాటు, కోహ్లీ వరుసగా 2014, 2016 టి 20 ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్స్‌ను గెలుచుకున్నాడు. అంతేకాకుండా రెండు ఏళ్లలో పొట్టి ఫార్మాట్లో నంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. టెస్ట్ ఫార్మాట్‌లో కోహ్లీ వరుసగా 2018, 2019లో పొడవైన ఫార్మాట్లో నంబర్ వన్ బ్యాటర్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఇక భారత స్టార్ ఫాస్ట్ బౌలర్‌లో జస్ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు తన తొమ్మిదేళ్ల అంతర్జాతీయ కెరీర్లో అనేక మైలురాళ్లను సాధించాడు. ఏళ్ల తరబడి భారత్ తరపున ముందంజలో ఉన్న ఫాస్ట్ బౌలర్‌గా, స్వింగింగ్ డెలివరీలకు ప్రసిద్ధి చెందాడు. జనవరి 2016లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేసిన బుమ్రా, జనవరి 2018లో స్వల్ప కాలానికే టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్ సాధించాడు. ఆ తర్వాత వన్డే ఫార్మాట్లో బ్యాట్స్మెన్లకు పీడకలగా మారాడు. 2018, 2019లో వరుసగా ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ వన్డే బౌలర్‌గా నిలిచాడు. టెస్ట్‌లో కూడా తనను తాను ప్రమాదకరమైన బౌలర్‌గా అభివృద్ధి చేసుకున్నాడు. 2023, 2024లో ఐసీసీ ర్యాంకింగ్స్ ద్వారా వరుసగా నంబర్ 1 టెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటికీ ఆ ఫార్మాట్లో ఆ నెంబర్ 1 స్థానాన్ని నిలుపుకొన్నాడు.

# రగ్బీ ప్రీమియర్ లీగ్ తొలి ఛాంపియన్‌గా చెన్నై బుల్స్

## ఫైనల్లో ఢిల్లీ రెడ్జ్‌పై 41-0 తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** రగ్బీ ప్రీమియర్ లీగ్ ఫైనల్‌లో చెన్నై బుల్స్ 41-0 తేడాతో ఢిల్లీ రెడ్జ్‌ను ఓడించి తొలి ఛాంపియన్‌గా నిలిచింది. లీగ్ తొలి సీజన్‌లో ఇది అతిపెద్ద విజయంగా రికార్డయింది. చెన్నై సెమీఫైనల్స్‌లో ఆపేసిన చోటు నుంచి పుంజుకుని, తొలి మ్యాచ్‌ల్లో ఢిల్లీ రెడ్జ్‌పై గట్టి దెబ్బలు తిన్నది. ఫైనల్‌లో వాఫాసే మాలికో తొలి ట్రైను సాధించాడు. ఫిలిపే సౌతురాగా గోల్‌గా మార్చాడు. కొన్ని క్షణాల తర్వాత, జోసెవా తలకోలో అద్భుతమైన ఎత్తుగడను పూర్తి చేయడంతో రెడ్జ్ బుల్స్ దాడితో విలవిల్లాడింది. మరో ఐదు పాయింట్లతో గోల్‌గా మార్చింది. మొదటి అర్ధభాగం ముగిసేలోపు, బుల్స్ తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. టెర్రీ కెన్నెడీ మరో రెండు ప్రయత్నాలు చేసి రెడ్జ్‌ను అధిగమించాడు. మరియు గౌరవ్ కుమార్ కిక్ నుండి




మరో రెండు ప్రయత్నాలు జోడించాడు. హాఫ్ టైం ముగిసే సమయానికి, బుల్స్ పూర్తి నియంత్రణలో ఉండి, 24-0 ఆధిక్యంలో ఉంది. విరామం తర్వాత కూడా ఆధిపత్యం కొనసాగింది, కెన్నెడీ అతనికి సెట్ వేసిన తర్వాత షానవాజ్ అహ్మద్ లైన్ దాటాడు. ఫిలిప్ సౌతురాగా మరో రెండు పాయింట్లు జోడించాడు. ఆట ముగియడానికి నాలుగు నిమిషాలు మిగిలి ఉండగా, ఆధిపత్యం చెలాయించే బుల్స్ 31-0 ఆధిక్యంలో ఉంది. ఇక హైదరాబాద్ హీరోస్ మూడో స్థానంలో నిలిచింది. బెంగళూరు బ్రేవ్‌హార్ట్స్ నుండి ఉత్సాహభరితమైన సవాలును ఎదుర్కొని, హైదరాబాద్ హీరోస్ 2025 రగ్బీ ప్రీమియర్ లీగ్‌లో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. తొలి దశలో వెనుకబడిన హీరోస్ పూర్తి శక్తితో పోరాడి బ్రేవ్‌హార్ట్స్‌ను 17-12 తేడాతో ఓడించింది. బ్రేవ్‌హార్ట్స్ తరపున టోన్ షియు మరియు ఫిలిప్ వోకోరాచ్ ట్రైలు సాధించగా, అకుయిలా రోకోలిసోవా ఒక కిక్‌ను గోల్‌గా మలిచారు, అన్నీ మొదటి అర్ధభాగంలోనే. మొదటి అర్ధభాగంలో జోజి నసోవా ట్రై మరియు మాన్యుయెల్ మోరెనో గోల్ చేయడం ద్వారా తిరిగి పోరాటం ప్రారంభించిన హీరోస్ జట్టుకు, కెవిన్ వెకేసా మరియు భూపిందర్ సింగ్ ఆటను మార్చే ప్రయత్నాలను జోడించారు.

# క్షీణించిన పారిశ్రామిక ఉత్పత్తి

## మే నెలలో 1.2% మాత్రమే!

**న్యూఢిల్లీ, జూన్ 30:** భారత్ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ మే నెలలో 1.2శాతం ఉన్నట్లు రికార్డయింది. అదే గత ఏప్రిల్‌నెలలో 2.7శాతం కంటే తక్కువ నమోదయింది. కేంద్ర అర్థగణాంక పథక అమలు శాఖ సోమవారం వివరాలను విడుదల చేసింది. 2024 సెప్టెంబరు నెలలో నమోదయిన 3.1శాతం తర్వాత అతి తక్కువ శాతం నమోదు కావడం ఇదే ప్రథమం. గత ఏడాది ఇదేనెలలో పారిశ్రామిక ఉత్పత్తి కార్యకలాపాలు 5.9శాతంగా నమోద య్యాయి. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ మే నెలలో 156.6 గా ఉంది. అంతకుముందు ఏడాది ఇదే నెలలో 154.7 పాయింట్లుగా ఉంది. అంటే సుమారు 2.6శాతం పెరిగింది. అంతకుముందు నెలలోచూస్తే మూడుశాతం ఉంది. అప్పటి నుంచి తగ్గింది. ఇదిలా ఉంటే గనుల తవ్వకాల పరంగా 0.1శాతం తగ్గింది. విద్యుత్ ఉత్పత్తికూడా 5.8శాతం క్షీణించింది. ఇక ఉత్పత్తి రంగాలపరంగా 23 కీలక రంగాల్లో 13 రంగాలు సానుకూల వృద్ధిని నమోదుచేస్తే మెషినరీ యంత్రసామగ్రి రంగం 11.8శాతం వృద్ధి నమోదుచేసింది. బేసిక్ మెటల్స్ 6.4శాతంగా ఉంది. ఇతర నాన్ మెటాలిక్ మినరల్ ఉత్పత్తులు 6.9శాతంగా ఉంది. సిమెంట్, గ్లాస్ వేర్, ఇతర కొన్ని ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులు కూడా ఈరంగంలో వృద్ధిని నమోదు చేసాయి. భారీ యంత్రసామగ్రి ఉత్పత్తులు 14.1శాంగా ఉంది. మౌలికవనరులు నిర్మాణరంగం ఉత్పత్తులు 6.3 శాతం పెరిగాయి. ఇక ఇంటర్మీడియేట్ ఉత్పత్తులు 3.5శాతంగా ఉంది. ప్రాథమికఉత్పత్తులు 1.9శాతం క్షీణించాయి. ఇక వినియోగరంగ ఉత్పత్తులు, వినియోగరంగం కిందికిరాని కేటగిరీలో 0.7శాతం, 2.4శాతం చొప్పున క్షీణించాయి.



# జిఎస్టీ వసూళ్లు రూ.22.08 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జూన్ 30:** వస్తుసేవల పన్ను వార్షిక పద్ధతిలో చూస్తే గడచిన ఐదేళ్లలో రెట్టింపు వసూళ్లు జరిగి ఆల్‌టైమ్ రికార్డుస్థాయిని నమోదు చేసాయి. 2024-25 సంవత్సరంలో 22.08 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. అదే 2021 ఆర్థిక సంవత్సరంలో అయితే 11.37లక్షల కోట్లు మాత్రమే వసూలు కాగా 2025 నాటికి 22.08 లక్షల కోట్లు వసూళ్లు జరిగినట్లు తేలింది. స్థూల జీఎస్టీ వసూళ్లు 2024-25 సంవత్సరంలోనే అత్యంత గరిష్టాన్ని తాకాయి. రూ.22.08 లక్షల కోట్లు వసూళ్లు జరిగితే 9.4శాతం వృద్ధిని నమోదు చేసాయి. నెలసరి సగటు వసూళ్లు 1.84 లక్షల కోట్లుగా ఉన్నట్లు తేలింది. 2024లో




సగటున 1.68 లక్షల కోట్లు, 2022 సంవత్సరంలో సగటున 1.51 లక్షల కోట్లు నెలవారీగా వసూళ్లు నమోదయ్యాయి. ఎనిమిదేళ్లలో జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు 65 లక్షలనుంచి 1.51 కోట్లకు పెరిగారు. జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచి కూడా సేవల పన్ను పటిష్టమైన వృద్ధిని నమోదు చేసింది. రెవెన్యూ వసూళ్లు, పన్ను బేస్‌ను కూడా విస్తరించింది. దీన్నిబట్టి చూస్తే భారత్ ఆర్థిక పటిష్టతను మరింతగా పెంచినట్లు తేలింది. పరోక్ష పన్నులు వరకూ చూస్తే మరింత పారదర్శకంగా ఉన్నట్లు తేలింది. జీఎస్టీ ప్రారంభించినప్పటి నుంచి సగటు వసూళ్లు 95 వేల కోట్లు తక్కువ కాకుండా వసూళ్లు జరిగాయి. 2017 జులై ఒకటవ తేదీని ప్రారంభించిన జీఎస్టీ ఇప్పటికి ఎనిమిదేళ్లు పూర్తి చేసుకుంది. జీఎస్టీ మొత్తం 17 స్థానిక పన్నులు, 13 సెస్‌లు విలీనం చేయడం ద్వారా ఐదు అంచెల పన్నుల వ్యవస్థను ప్రవేశపెట్టారు. నెలవారీ జీఎస్టీ వసూళ్లు రికార్డుస్థాయిలో వచ్చింది. 2025 ఏప్రిల్‌నెలలోనే 2.37 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. మేనెలలో చూస్తే 2.01 లక్షల కోట్లుగా ఉన్నాయి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతు కొనసాగుతున్నప్పటికీ.. ఫైనాన్షియల్, ఆటోమొబైల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, రిలయన్స్ షేర్లు సూచీలను కిందకు లాగాయి. దీంతో నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఓ దశలో 500 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,550 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 84,027.33 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,058.90) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 83,482.13 84,099.53 మధ్య చలించిన సూచీ.. చివరికి 452.44 పాయింట్ల నష్టంతో 83,606.46 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 120.75 పాయింట్ల నష్టంతో 25,517.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.74గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రాబ్యాంక్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ట్రెంట్, ఎస్‌బీఐ, బీఈఎల్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.58 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3299 డాలర్ల వద్ద కొనసాగింది.



# మిలీనియల్స్‌కు బీమాపై ఆసక్తి

**న్యూఢిల్లీ, జూన్ 30:** దేశంలోని జనరేషన్‌జెడ్, మిలీనియల్స్‌ల పెట్టుబడుల గురించి ఓ బీమా అగ్రిగేటర్ చేపట్టిన సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. జెన్‌జెడ్ సిప్, స్టాక్స్ వంటి వాటిలో పెట్టుబడుల పెట్టేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు తేలింది. అయితే మిలీనియల్స్ లో ఎక్కువ శాతం మంది హెల్త్, టర్మ్ ఇన్సూరెన్స్ వంటి రక్షణ సాధనాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఇష్టపడుతున్నారని సర్వేలో వెల్లడైంది. జెన్‌జెడ్ వారికి ఇప్పటికీ బీమా రంగంపై అవగాహన చాలా తక్కువగా ఉంది. జెన్ జెడ్ లో 19 శాతం మంది సిప్‌లలో పెట్టుబడి పెడుతున్నారు. మిలీనియల్స్‌లో 14 శాతం మంది సిప్‌లలో ఇన్వెస్ట్ చేస్తున్నారు. స్టాక్స్‌లో 15 శాతం మంది జెన్‌జెడ్‌లు ఇన్వెస్ట్ చేయగా, మిలీనియల్స్ 13 శాతం మంది పెట్టుబడులు పెడుతున్నారు. అయితే బీమా వంటి రక్షణ సాధనాల విషయానికొస్తే జెన్ జెడ్‌లో తక్కువ ఆసక్తి ఉంది. 19 శాతం మంది మాత్రమే టర్మ్ ఇన్సూరెన్స్‌ను తీసుకోవాలని భావిస్తున్నారు. 35 శాతం మిలీనియల్స్ టర్మ్ ఇన్సూరెన్స్‌ను కొనుగోలు చేయడానికి ఇష్టపడుతున్నారు. ఇన్సూరెన్స్ పాలసీ విషయంలో మాత్రం మిలీనీయల్స్‌తో పోలిస్తే జెన్ జెడ్ చాలా వెనుకబడి ఉన్నారు. 4620 మందిపై సర్వే 2025 మే-జూన్‌లో దేశం అంతటా 4,620 మందిపై నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జెన్ జెడ్ (18 28 ఏళ్లు), మిలీనియల్స్ (2943ఏళ్లు)ల నుంచి బీమా అవగాహన, పెట్టుబడి అలవాట్లను తెలుసుకుంది. హెల్త్ ఇన్సూరెన్స్‌ను తీసుకునేందుకు జెన్ జెడ్, మిలీనియల్స్ ఇద్దరూ ఆసక్తి కనబరిచారు. జెన్ జెడ్‌లో 61 శాతం మంది, మిలీనియల్స్‌లో 63 శాతం మంది ఆరోగ్య బీమాను తీసుకున్నారు. హెల్త్ ఇన్సూరెన్స్‌పై 32 శాతం జెన్ జెడ్‌లు నమ్మకంగా ఉండగా, టర్మ్ ఇన్సూరెన్స్‌పై వీరికి అంతగా నమ్మకం లేదు. దీనికి విరుద్ధంగా టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ గురించి మిలీనియల్స్ ఎక్కువ మంది ఆసక్తి కనబరిచారు. జెన్ జెడ్‌లో ఒక సానుకూల ధోరణి ఉంది. అదేంటంటే వారు ఆరోగ్య బీమాను తీసుకోవాలని నమ్ముతున్నారు. దాదాపు 78 శాతం మంది జెన్ జెడ్‌లు ఆరోగ్య బీమా పొందడానికి అనువైన వయసు 30 ఏళ్లలోపేనని నమ్ముతున్నారు.



# ఇన్నోవా హైక్రాస్‌కు ఫైవ్‌స్టార్ రేటింగ్..!


**ముంబై, జూన్ 30:** టయోటా ఇన్నోవా హైక్రాస్ కారు సరికొత్త రికార్డు సృష్టించింది. భారత్ ఎన్‌క్యాప్ (న్యూకార్ అసెస్‌మెంట్ ప్రోగ్రాం)లో ఎంపీవీ విభాగంలో ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన తొలికారుగా నిలిచింది. ఈ రేటింగ్స్ పరీక్షి ంచి మూడు వరుసల సీట్లున్న కారులో ఈ స్థాయి స్కోరు సాధించింది కూడా ఇదే. దీంతో ఎంపీవీ విభాగంలో సురక్షి తమైనదిగా నిలిచింది. ఈ పరీక్షల్లో స్ట్రాంగ్ హైబ్రీడ్, నాన్ హైబ్రీడ్ మోడల్ కార్లు పాల్గొన్నాయి. పెద్దల భద్రతకు సంబంధించి 32కుగాను 30.47 పాయింట్లు, పిల్లల రక్షణకు సంబంధించి 49కు గాను 45 పాయింట్లు సాధించింది. పెద్దలకు సంబంధించి ఫ్రంట్, సైడ్ క్రాష్ టెస్ట్‌లో అత్యధికస్కోర్ దీనికి లభించింది. తల, కాళ్లు, నడుము కింద భాగానికి రక్షణ ఇచ్చింది. ఇక డ్రైవర్ ఛాతి, ఎడమ కాలుపై కూడా ప్రమాద తీవ్రతను అడ్డు కొంది. సైడ్ ఇంపాక్ట్ టెస్ట్‌లో దీనికి 16కు 16 పాయింట్లు లభించాయి. ఈ కారు బేస్ మోడల్ నుంచే ప్రయాణికుల భద్రతకు సంబంధించి చాలా ఫీచర్లను ఇచ్చారు. ఆరు ఎయిర్ బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ఏబీఎస్, హిల్ స్టార్ట్ అసిస్ట్, మూడు వరుసలకు సీట్‌బెల్ట్ రిమైండర్ ఇలా అన్ని వేరియంట్లకు ఉన్నాయి. ఇక హైఎండ్ మోడల్‌కు అడాస్, 360 డిగ్రీ కెమెరా వంటి ఫీచర్లు లభిస్తు న్నాయి. ఈ కారులో టయోటా ఫిఫ్త్ జనరేషన్ సెల్ఫ్ ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రీడ్ ఎలక్ట్రిక్ సిస్టమ్ ఇచ్చారు.



# వాణిజ్యం

## నేటి నుంచి అమల్లోకి వస్తున్న మార్పులు

**ముంబై, జూన్ 30:** చమురు కంపెనీలు ధరలను సవరిస్తున్నందున ప్రతి నెల ప్రారంభంలో గ్యాస్ సిలిండర్ ధరలు మారుతూ ఉంటాయి. ఈ విషయంలో జూలై 2025లో కూడా గ్యాస్ సిలిండర్ ధరలు మారుతాయని చెబుతున్నారు. పాన్ కార్డుకు ఆధార్ తప్పనిసరి: జూలై 1, 2025 నుండి పాన్ కార్డ్ (శాశ్వత ఖాతా సంఖ్య) పొందడానికి ఆధార్ తప్పనిసరి చేసింది. సిబిడిటి (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్) కొత్త నిబంధనల ప్రకారం.. పాన్ కార్డ్ పొందాలనుకునే వ్యక్తులు ఆధార్ కార్డు కలిగి ఉండటం తప్పనిసరి. దానితో పాటు,




పాన్ కార్డ్ కోసం ఆధార్ ధృవీకరణ కూడా తప్పనిసరి చేసింది. తత్కాల్ టికెట్ బుకింగ్: 2025 జూలై 1 నుండి తత్కాల్ టికెట్ బుకింగ్ కు ఆధార్ కార్డు తప్పనిసరి చేసింది భారతీయ రైల్వే. మొబైల్ యాప్ ద్వారా తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరి చేసింది. 2025 జూలై 15 నుండి ఆన్‌లైన్‌లో తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరి ఉండాలని రైల్వే పేర్కొంది. ఆదాయపు పన్ను దాఖలు: 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్ను దాఖలు చేయడానికి చివరి తేదీ జూలై 31, 2025. ఈ పరిస్థితిలో దీతీదీగ దాని గడువును పొడిగించింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 15, 2025ని చివరి తేదీగా ప్రకటించారు. ఏటీఎం ఛార్జీలు: ఐసీఐసీఐ బ్యాంక్ ఏటీఎం లావాదేవీలకు సంబంధించిన నియమాలను మార్చింది. ఇప్పుడు ఐసీఐసీఐ కస్టమర్లు ఏదైనా ఇతర బ్యాంకు ఏటీఎం నుండి నెలలో 3 సార్లు కంటే ఎక్కువ డబ్బును ఉపసంహరించుకుంటే, ప్రతి అదనపు ఆర్థిక లావాదేవీపై రూ.23, ఆర్థికేతర లావాదేవీపై రూ.8.50 ఛార్జీ విధించనుంది. ఇది ఏటీఎంను ఉపయోగించే ఖర్చును పెంచుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.